ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital

సంబరాల జీవితం సౌభాగ్యాల సౌరభం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
17-12-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 316 పేజీలు: 16 వెల: 6.50

# భారీగా కొత్త కానిస్టేబుళ్లు

**ట్రైనీ కానిస్టేబుళ్లకు స్టైపెండ్ రూ.12,500కు పెంపు**

**రాజకీయ ముసుగులో నేరాలు చేసే వారిపట్ల జాగ్రత్త**

**నూతన కానిస్టేబుళ్ల నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు**

**ఎంపికైన 5,757 మందికి నియామక పత్రాలు అందించిన సిఎం, డిప్యూటీ సిఎం**



మంగళవారం మంగళగిరిలో కానిస్టేబుళ్ల నియామక పత్రాలు అందజేస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో డి.సిఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి అనిత ఉన్నారు

**విజయవాడ, డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, ప్రజా భద్రతకే కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యత ఇస్తోందని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పోలీసుల గౌరవాన్ని పెంచేబాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని, ప్రజలకు రక్షణ ఇచ్చే బాధ్యత పోలీసులదని అన్నారు. పోలీసింగ్‌లో ప్రిడిక్షన్, ప్రివెన్షన్, ప్రొటెక్షన్ విధానాన్ని అవలంభించాలని, రాజకీయ ముసుగులో నేరాలు చేసే వారి పట్ల పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సిఎం సూచించారు. మంగళగిరి ఏపీఎస్పీ 6 బెటాలియన్ పరేడ్ గ్రౌండ్‌లో కానిస్టేబుళ్ల నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, హోం మంత్రి అనితతో కలిసి కానిస్టేబుళ్లుగా ఎంపికైన 5,757 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. కొత్తగా విధుల్లో చేరినవారు నిబద్ధతతో పనిచేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. అలాగే శిక్షణలో ఉన్న కానిస్టేబుళ్లకు స్టైపెండ్ రూ.12,500కు పెంచుతున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబుమాట్లాడుతూ.. "గత ప్రభుత్వ అసమర్థపాలనతోరాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. రాష్ట్రాన్ని పునర్నిర్మించి, యువ >>2

**ఖాకీ దుస్తుల గౌరవాన్ని కానిస్టేబుళ్లు నిలబెట్టాలి** 7లో

**మా నాన్న కానిస్టేబుల్‌గానే మాకు ఈ జీవితాన్ని ఇచ్చాడు: డి.సిఎం పవన్**



మంగళవారం విశాఖలో తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఏర్పాటు ఒప్పంద కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు, మంత్రి నారా లోకేష్

# విశాఖలో ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ

**మంత్రి నారా లోకేష్ సమక్షంలో జిఎంఆర్ గ్రూపు, మాన్సాస్ ట్రస్టు ఒప్పందం**

**హాజరైన గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖనుఐటీకారిడార్‌గా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. ప్రభుత్వం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మిస్తున్న భోగాపురం ప్రాంతాన్ని తొలి ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్, ఇన్నోవేషన్ హబ్‌గా నిలపనుంది. దీనిలో భాగంగా విజయనగరం-విశాఖపట్నం సరిహద్దుల్లో దేశంలోనే తొలి >>2

**గాంధీ ఉపాధి పథకానికి చెల్లు చీటీ!**

**మంటల్లో బస్సులు దగ్ధం: 13 మంది మృతి**

**కోల్‌కతా మెస్సీ ఘటన: క్రీడామంత్రి రాజీనామా**

**నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా రాహుల్‌కు ఊరట**

5లో

# తిరుపతిలో ఇంటెగ్రేటెడ్ టౌన్‌షిప్

**తిరుమలలో రహదారులు, ప్రధాన కూడళ్లకు భక్తాగ్రేసరుల పేర్లు**

**టిటిడి అర్చకులు, పరిచారకుల వేతనాలు పెంపు**

**ముంబై బాంద్రాలో రూ.14.40కోట్లతో శ్రీవారి ఆలయం: టిటిడి బోర్డు నిర్ణయాలు**

**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల విజన్ 2047 కార్యరూపం దాల్చేందుకు ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం భక్తులకు వసతి సౌకర్యాల పెంపుపై "ఇంటెగ్రేటెడ్ టౌన్‌షిప్"పేరుతో తిరుపతిలో మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు నిర్ణయించింది. ఇందుకు కార్యాచరణ రూపొందించారు. తిరుపతి అలిపిరి వద్ద 20 ఎకరాల్లో ఇంటెగ్రేటెడ్ టౌన్‌షిప్ నిర్మించాలని భావించారు. ఇక్కడే భక్తులకు వసతితో బాటు టిక్కెట్ కౌంటర్లు, అన్నప్రసాదాలు పంపిణీ చేయాలని నిర్ణయించారు. దేశవిదేశాల నుండి తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరుగుతుండటంతో వసతికి అవస్థలు తప్పడంలేదు. ఈ నేపథ్యంలో అలిపిరి వద్ద ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ ఏర్పాటుచేయాలని మంగళవారం టిటిడి ధర్మకర్తలమండలి ఆమోదించింది. తిరుమల అన్నమయ్య భవనంలో మంగళవారం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన >>2

**ధ్వజస్తంభం కోసం పవిత్ర వృక్షాల వనం** 2లో



# పరకామణిలో నేరం చోరీ కంటే పెద్దది

**టిటిడి నిర్వహణలో ఎఐ ఉపయోగించండి: హైకోర్టు కీలక వ్యాఖ్యలు**

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి పరకామణిలో జరిగిన నేరం, దొంగతనం కంటే పెద్దదని హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా చూడాలని సూచించింది. బాధ్యతారాహిత్యంతోనే పరకామణి చోరీ ఘటన జరిగిందన్న హైకోర్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగికి బాధ్యత ఉండదని అభిప్రాయం వ్యక్తం చేసింది. టిటిడిలో ఔట్‌సోర్సింగ్ నియామకాలు సరికాదన్న న్యాయస్థానం విరాళాల లెక్కింపు వద్ద టేబుళ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. విరాళాల లెక్కింపు కోసం భక్తులను ఎందుకు తీసుకోకూడదని న్యాయస్థానం ప్రశ్నించింది. టిటిడి నిర్వహణలో ఎఐని ఉపయోగించాలని హైకోర్టు సూచించింది. తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన హుండీ కానుకల లెక్కింపు కేంద్రం పరకామణిలో దొంగతనం కేసు విచార >>2



VISAKHAPATNAM: VARUN MOTOR - SIRIPURAM: 9966739777, PENDURTHI: 7799224440 GAJUWAKA: 7799122258, MURALINAGAR: 9052267733 | JAYABHERI AUTOMOTIVES MADDILAPALEM :8008333557, GOPALAPATNAM :7780636899 | SRIKAKULAM: VARUN MOTOR: 8886521999 | VIZIANAGARAM: JAYABHERI AUTOMOTIVES: 8886662205 | RAJAHMUNDRY: SB MOTOR (AUTO NAGAR) : 9885173738 | VARUN MOTORS (HUKUMPETA) : 8886616717 | KAKINADA: SB MOTOR : 8886661920.

17-12pg2exHMNWJQE.qxd:17-12pg2exHMNWJQE.qxd 1/1/02 6:30 AM Page 1





సిఆర్‌డిఎ భవనంలో ఏర్పాటు చేసిన బుద్ధుని బొమ్మ

## ఆకట్టుకున్న సిఆర్డీఎ భవనంలోని బుద్ధుని బొమ్మ

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:**రాజధాని అమరావతి లోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన బుద్ధుడి విగ్రహమిది. విగ్రహాన్ని ముందు,వెనుకగా సరళరేఖ మార్గంలో చూస్తూ అక్కడేమీ కనిపించదు. కాస్త పక్కకు జరిగి చూస్తే అక్కడో చక్కటి బుద్ధుడి విగ్రహం కనువిందు చేస్తుంది. పల్చటి స్టెయిన్‌లెస్ స్టీల్ రేకులను పొందికగా అమర్చితే ఈ కళాఖండం ఏర్పడింది. కార్యాలయం ఎదురుగా స్వాగతం పలుకుతున్న ఈ ప్రతిమ సందర్శకులను ఆకట్టుకుంటోంది.

# ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ

>> ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఏర్పాటు చేయనుంది. విశాఖలో మరో ప్రతిష్టాత్మక సంస్థ ఏర్పాటుకు నాంది పడింది. దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యు సిటీకి జీఎంఆర్ గ్రూప్, మాన్సాస్ ట్రస్ట్ ఒప్పందం చేసుకున్నాయి. ఇది రాడిసన్ బ్లూ రిసార్టులో రాష్ట్ర మంత్రి లోకేష్ సమక్షంలో జరిగింది. విశాఖ వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో గోవా గవర్నర్ అశోక్‌గజపతి రాజు, కేంద్రమంత్రి రామ్మోహనాయుడు, శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు, ఐటీ, విద్యాశాఖ మంత్రి లోకేష్ పాల్గొన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ప్రథమస్థానంలో ఉంచే బాధ్యత మాదని లోకేష్ చెప్పారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనేది మా లక్ష్యమని స్పష్టం చేశారు. 99 పైసలకు భూములిస్తామంటే చాలామంది ఎగతాళి చేశారని ఆ నిర్ణయంతో కాగ్నిజెంట్, టిసిఎస్ వచ్చాయని వంద రోజుల్లో కనీసం మరో రెండు ఐటీ కంపెనీలు తీసుకొస్తామని చెప్పారు.

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అందంగా సిద్ధం చేస్తున్నామని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. వచ్చే నెలలో ట్రయల్ రన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రాజెక్టు ప్రారంభ కార్యక్రమంలో రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ వచ్చే ఏడాది జూన్ నాటికి ఎయిర్‌పోర్టును ప్రారంభించాలనుకున్నామని కానీ ఒక నెల ముందుగానే అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఎడ్యుసిటీ ఉంటే ఎన్నో విద్యాలయాలు, యూనివర్సిటీలు పెట్టుకోవచ్చన్నారు. ఏవియేషన్ రంగంలో శిక్షణ ఇచ్చేందుకు ఇది ఉపకరిస్తుందన్నారు,.

**జీఎంఆర్ మాన్సాస్ ఎడ్యు సిటీ**

అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మిస్తున్న భోగాపురం ప్రాంతాన్ని తొలి ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్, ఇన్నోవేషన్ హబ్‌గా ప్రభుత్వం నిలపనుంది. దీనిలో భాగంగా విజయనగరంవిశాఖపట్నం సరిహద్దుల్లో దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఏర్పాటు చేయనుంది. ఈ ఏవియేషన్ వర్సిటీ రాకతో ఇంటర్నేషనల్ శిక్షణ పొందవచ్చని విజయనగరం ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి అన్నారు. ఇలాంటి గొప్ప సాంకేతిక విద్యాసంస్థ మన ప్రాంతానికి రావడం ఎంతో సంతోషమని తెలిపారు. గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ అవకాశాలు అందిపుచ్చుకోవడంలో సీఎం ముందుంటారన్నారు.

భోగాపురం ఎయిర్‌పోర్టు మూలకేంద్రంగా యూనివర్సిటీ పని చేస్తుందని వివరించారు. ఇటీవలే విశాఖలో 9 ఐటీ కంపెనీలకు శంకుస్థాపనలు జరిగాయన్నారు. సభాపతి అయ్యన్నపాత్రుడు ఉత్తరాంధ్రకు మహర్దశ పట్టిందన్నారు. ఎన్టీఆర్ హయాంలో ఉత్తరాంధ్రకు గుర్తింపు వచ్చిందని, నేడు మళ్లీ చంద్రబాబు హయాంలో అభివృద్ధి వచ్చిందని ఆయన అన్నారు. దేశంలోని తొలిసారి ఏవియేషన్ శిక్షణ కేంద్రం మొదలవుతోందన్నారు. ఏవియేషన్ రంగంలో నైపుణ్యం ఉన్నవారి కొరత ఉందని, కేవలం మన దేశంలోనే కాదు ఇతర దేశాల్లోనూ మంచి ఉపాధి అవకాశాలున్నాయని జీవీఎస్ రాజు పేర్కొన్నారు.

# భారీగా కొత్త కానిస్టేబుళ్లు

>> తకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం. మీకు ఉద్యోగం వస్తే నాకు, మిత్రులు పవన్ కల్యాణ్‌కు మంచి పేరు వస్తుందని 31 కేసులు వేశారు. వాటిని అధిగమించాం. కోర్టు కేసులు పరిష్కరించి నియాకమ పత్రాలను అందించాం. 6100 మంది రిక్రూట్మెంట్ కోసం నోటిఫికేషన్ ఇస్తే అందులో 6014 మంది సెలక్ట్ అయ్యారు. ఇందులో 5757 మంది ట్రైనింగ్‌కు ఎంపిక అయ్యారు. వీరిలో సివిల్ కానిస్టేబుళ్లుగా 3,343 మంది, ఏపీఎస్పీ కానిస్టేబుళ్లుగా 2,414 మంది ఎంపికయ్యారు. సివిల్‌లో మహిళా కానిస్టేబుళ్లు 993 మంది ఉన్నారు. మగవారికి ఏ విషయంలోనూ మహిళలు తీసి పోకూడదనే ఉద్దేశంతో గతంలోనే ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేశాను. ఆర్టీసీలో మహిళలను కండెక్టర్లుగా నియమించాం. అలాగే ఉమ్మడి శ్రీకాకుళం, విశాఖ, తూర్పుగోదావరి జిల్లాల్లో 183 మంది ఆదివాసీ అభ్యర్థులు ఎంపిక కావడం గర్వంగా ఉందని సిఎం చంద్రబాబు అన్నారు. శిక్షణలో ఉన్న కానిస్టేబుళ్లకు స్టైపెండ్ ను రూ.12,500కు పెంచుతున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు సభా వేదిక నుంచి ప్రకటించారు.

**పారదర్శకంగా కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియ**

“గత ప్రభుత్వం నిరుద్యోగ యువతను మభ్య పెట్టడానికి మొక్కుబడిగా నోటిఫికేషన్ ఇచ్చింది. కూటమి ప్రభుత్వం రికార్డ్ టైమ్‌లోనే పరీక్షలు, రిక్రూట్మెంట్ ప్రక్రియ నిర్వహించి 60 రోజుల్లోనే ఫలితాలు ప్రకటించింది. అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాం. నియామకాల్లో టెక్నాలజీ సాయాన్ని తీసుకున్నాం. మానవ జోక్యం అనేది లేకుండా అన్ని ఫిజికల్ ఈవెంట్స్‌లో టెక్నాలజీని వినియోగించాం. డిజిటల్ మీటర్లతో ఎత్తు, ఛాతీ కొలతలు తీసుకున్నాం. లైవ్‌గా రికార్డ్ చేసి సర్వర్లలో భద్రపరిచాం. ఆర్ఎఫ్ ఐడీ చిప్‌లతో 100 మీటర్లు, 1600 మీటర్ల పరుగులు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించాం. కానిస్టేబుళ్ల ఉద్యోగాలకు ఎంపికైన ఒక్కొక్కరిది ఒక్కో గాధ. వారికి విద్యను, విలువల్ని నేర్పిన వారి తల్లితండ్రులకు అభినందనలు తెలియచేస్తున్నాను. కానిస్టేబుల్‌గా ఎంపికైన గిరిజన యువకుడు బాబూరావు తన సొంత గ్రామానికి రహదారి వేయాలని సామాజిక హితం కోసం కోరారు. దీనికి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రియల్ టైమ్ లోనే అనుమతులను, నిధుల్ని మంజూరు చేయించారు. అల్లూరి జిల్లా జీకేవీధిలోని వెలుగురాతిబండ తిమ్మల బండ గ్రామానికి రోడ్డు నిర్మించేందుకు రూ.3.90 కోట్లు మంజూరు చేయడం ప్రజా సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని సిఎం చంద్రబాబు అన్నారు. ఉద్యోగాలు రావాలంటే ఎన్డీఏ రావాలని ప్రజలు ఆకాంక్షి ంచి మమ్మల్ని గెలిపించారు. నేను ముఖ్యమంత్రిగా ఇప్పటివరకూ పోలీస్ శాఖలో 23,676 ఉద్యోగాలు ఇచ్చాను. రాష్ట్రంలో 58 వేల మంది కానిస్టేబుళ్లు ఉండగా వారిలో 24 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చినందుకు గర్వ పడుతున్నాను. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాల కల్పనకు కట్టుబడి ఉన్నాం. ఇప్పటికే మెగా డీఎస్సీ ద్వారా 15,591 ఉద్యోగాలు ఇచ్చాం. అన్ని శాఖల్లో కలిపి 4 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయి. 18 నెలల పాలనలో రూ. 8.5 లక్షల పెట్టుబడులకు ఆమోదం ఇచ్చాం. విశాఖలో 538 ఎంఓయూలు చేస్తే రూ.11.38 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. 735 పరిశ్రమలు, రూ.19 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయి” అని ముఖ్యమంత్రి తెలిపారు.

**నేరాల నియంత్రణకు పిపిపి విధానం**

కూటమి ప్రభుత్వం వచ్చాక సమర్థవంతమైన పోలీస్ వ్యవస్థకు శ్రీకారం చుట్టాం. విజిబుల్ పోలీసింగ్ -ఇన్విజిబుల్ పోలీస్ విధానంతో ముందుకు వెళుతున్నాం. నేరాల నియంత్రణలో పోలీసులు టెక్నాలజీని వాడాలి. అప్పుడే క్రిమినల్స్ ఆటలు కట్టించవచ్చు. నేరాలను తగ్గించేందుకు అవసరమైన ప్రణాళికలు అమలు చేయాలి. ముందు జాగ్రత్తల ద్వారా, అప్రమత్తత ద్వారా నేరాలను తగ్గించవచ్చు. డాటా, టెక్నాలజీ ద్వారా నేరాలను నియంత్రించే అవకాశం రావాలి. నేరం జరిగిన వెంటనే మీరు వేగంగా స్పందించాలి. ఒకప్పుడు నేరస్తులు రాజకీయాల్లో ఉండేవారు కాదు. నేడు రాజకీయ ముసుగులో నేరాలు చేసే వాళ్లు తయారు అయ్యారు. రాష్ట్రంలో లేడీ డాన్లను కూడా చూసే పరిస్థితి వచ్చింది. గత పాలనలో శాంతిభద్రతలు ఎంతగా దిగజారాయో ఇది ప్రత్యక్ష ఉదాహరణ. వివేకా హత్య కేసులో నాపై ఆరోపణలు చేశారు. గుండె పోటు అని చెప్పి ముఖ్యమంత్రిగా నన్నే ఏమార్చారు. గదిలో రక్తపు మరకలు కడిగించినా సిఐ ఉన్నతాధికారులకు చెప్పలేదు. కానీ సిబిఐ తన దర్యాప్తులో గూగుల్ టేకవుట్ వంటి సాంకేతిక విధానాలను వినియోగించడం ద్వారా వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. అలాగే పాస్టర్ ప్రవీణ్ మృతిలో సిసి కెమేరాల ఆధారాలు లేకపోయి ఉంటే హత్య అని చెప్పి ప్రభుత్వంపై నెపం వేసేవారని సిఎం అన్నారు.

**ప్రాణాపాయం వచ్చినా విధినిర్వహణలో వెరవలేదు**

శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నాం. సమైక్యాంధ్రలో నేను ముఖ్యమంత్రిగా ఫ్యాక్షనిజం, రౌడీయిజం, నక్సలిజం అణిచివేశాం. మత కలహాలను అరికట్టాం. ప్రజలకు నష్టం కలిగించే వారిని ఉపేక్షి ంచలేదు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక నేరాలు అదుపులోకి వచ్చాయి. గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపాం. సైబర్ క్రైమ్, ఆర్థిక నేరాలు, డ్రగ్ మాఫియా, మహిళలపై అఘాయిత్యాలను పూర్తిగా అరికట్టాలి. ప్రజలకు, వారి ఆస్తులు భద్రత ఉందంటే అందుకు పోలీసులు రక్షణగా ఉండటమే కారణం. పోలీసులు పూర్తి స్వేచ్ఛతో పని చేసి రాష్ట్రాన్ని ఒక రోల్ మోడల్ గా నిలబెట్టాలి. అలాగే హోంశాఖను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్న వంగలపూడి అనితను అభినందిస్తున్నాను. 2047 స్వర్ణాంధ్ర సాధన లక్ష్యంగా సుపరిపాలన అందిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. అంతకుముందు సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ర్యాంపులపై డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, హోం మంత్రి అనితతో కలిసి సిఎం నూతనంగా ఎంపికైన కానిస్టేబుళ్ల చెంతకు వెళ్లి వారికి అభివాదం తెలియచేశారు. నియామక ప్రక్రియలో టాపర్లుగా నిలిచిన వారికి శాలువా కప్పి నియామకపత్రాన్ని, రాజ్యాంగ ప్రతిని ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి అందించారు. సభావేదికపై టాపర్లుగా నిలిచిన వారి కుటుంబ పరిస్థితుల దృశ్యమాలికను వీక్షి ంచిన ముఖ్యమంత్రి చలించి పోయారు. వారు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షి ంచారు.

# చోరీ కంటే పెద్దది

>> ఐలో భాగంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు, సూచనలు చేసింది. విరాళాల లెక్కింపులో అవకతకవలు అత్యంత తీవ్రమైనవిగా పేర్కొంది. ఇది కోట్ల మంది భక్తుల విశ్వాసానికి ప్రతీకగా అభిప్రాయపడింది. పరకామణిలో జరిగిన నేరం దొంగతనం కంటే మించిందనే భావనను వ్యక్తం చేసింది. భక్తుల నమ్మకాన్ని దెబ్బతీసే ఇలాంటి ఘటనలను ఎంత మాత్రం ఉపేక్షి ంచలేమని స్పష్టం చేసింది. హైకోర్టులో ఈ కేసు విచారణలో భాగంగా ఇరుపక్షాల న్యాయవాదుల మధ్య వాదోపవాదనలు జరిగాయి. సందర్భంగా హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. కానుకల రూపేణా వచ్చిన సొమ్ము చోరీకి గురైతే కోట్లాదిమంది భక్తుల మనో భావాలు దెబ్బతింటాయని తెలిపింది. పరకామణిలో కానుకల లెక్కింపు ప్రక్రియను ఆధునీకీకరించాల్సి న అవసరముందని వెల్లడించింది. మనుషుల ప్రమేయాన్ని తగ్గించి, యంత్రాలు, ఎఐ టెక్నాలజీని వినియోగించాలని తిరుమల తిరుపతి దేవస్థానానికి సూచించింది. తిరుమల తిరుపతి దేవస్థానంలో ఇలాంటి చోరీ ఘటనలు తరచూ జరుగుతున్నా కానుకలు లెక్కించేందుకు పాత విధానాన్ని అనుసరించడం సరికాదని ధర్మాసనం స్పష్టం చేసింది.విరాళాల లెక్కింపు, భద్రత, పర్యవేక్షణ వంటి అంశాల్లో ఎఐ ఆధారిత వ్యవస్థ లను అమలు చేస్తే మానవతప్పిదాలు, అక్రమాలకు తావు ఉండదని న్యాయ స్థానం సూచించింది. భక్తుల సమక్షంలో లెక్కింపు జరిగితే పారదర్శకత పెరుగుతుందని నమ్మకం మరింత బలపడుతుందని అభిప్రాయపడింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు విజిలెన్స్ వ్యవస్థను పూర్తిగా ఆధునికీకరించాలని సూచించంది. కానుకలు లెక్కింపునకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను వినియోగించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఈ విషయంలో తగిన సూచనలు, సలహాలతో తమ ముందుకు రావాలంటూ కేసు విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది.ఏప్రిల్ 2023లో టిటిడికి చెందిన ఒక మఠం ఉద్యోగి సి.వి. రవికుమార్ పరకా మణి హాల్‌లోసుమారు 900 అమెరికన్‌డాలర్లను దొంగిలిస్తూ విజిలెన్స్ అధికా రులకు పట్టుబడ్డారు. ఈ దొంగతనం కేసులో విచారణ జరపకుండానే, నిందితుడు రవికుమార్ తిరుపతి చెన్నైలోని తనకున్న 7 ఆస్తులను టిటిడికి విరాళంగా ఇచ్చేలా సెప్టెంబర్ 2023లో లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదిర్చారు. ఈ రాజీ వెనుక ఉన్న అక్రమాలపై ఏపీ హైకోర్టు ఆదేశాల మేరకు సీఐడీ, ఏసీబీ దర్యాప్తు చేపట్టాయి. రెండు సంస్థలకు కేసు నమోదు చేసి, పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని హైకోర్టు ఆదేశించింది.ఈ కేసులో ప్రధాన ఫిర్యాదుదారుడైన మాజీ ఎవిఎస్‌ఒ వై.సతీష్ కుమార్ గత నెల 13వ తేదీన అనంతపురం జిల్లాలో రైల్వే ట్రాక్‌పై మరణించి కనిపించారు. ఇది ఆత్మహత్యగా భావించినప్పటికీ, దీనిపై హైకోర్టు సమగ్ర విచారణకు ఆదేశించింది. పోస్టుమార్టం నివేదికను సమర్పించాలని కోరింది.

# తిరుపతిలో ఇంటెగ్రేటెడ్ టౌన్‌షిప్

>> సమావేశం జరిగింది. టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు జి.భానుప్రకాశ్‌రెడ్డి, సి.దివాకర్‌రెడ్డి, పనబాకలక్ష్మి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, జ్యోతులనెహ్రూ, శాంతారాం, నరేశ్, ఎంఎస్‌రాజు, నర్శిరెడ్డి, జంగా కృష్ణ మూర్తి, జానకీదేవి తదితరులు పాల్గొన్నారు. దాదాపు 60అంశాలపై చర్చించి ఆమోదించిన వివరాలను ఛైర్మన్ బిఆర్‌నాయుడు మీడియా ప్రతినిధులకు వెల్లడించారు. తిరుమలకు వస్తున్న భక్తులకు వసతిసదుపాయం మెరుగుపరిచేందుకు తిరుపతిలో అన్ని హంగులతో మెరుగైన వసతి అనువుగా ఏర్పాటుకు ఆమోదించారు. అవసరమైన టౌన్‌ప్లానింగ్, ఆర్కిటెక్ నియామకానికి ఆమోదం తెలిపారు. ముంబై బాంద్రాలో 14.40కోట్ల రూపాయలతో శ్రీవారి ఆలయ నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరుచేశారు. టిటిడి ఆలయాల్లో ధ్వజస్తంభాలు, రథాల తయారీకి అవసరమైన కలపకోసం చిత్తూరుజిల్లా పలమనేరులో వంద ఎకరాల్లో దివ్య వృక్షాలను పెంచే ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. తిరుమల ఆలయ పోటులో నిబంధనల మేరకు కొత్తగా 18మంది పర్యవేక్షకులు(సూపర్‌వైజర్)పాచక పోస్టుల భర్తీకి ప్రభుత్వానికి నివేదించాలని నిర్ణయించారు. కలియుగవైకుంఠం తిరుమలలో రహదారులు, ముఖ్యకూడళ్ళ పేర్లను వైష్ణవ పురాణాలు, ఆళ్వార్లు, అన్నమాచార్య సంకీర్తనల్లోని శ్రీవారి నామాలు వంటి పేర్లతో మార్చేందుకు కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం దూర విద్యకేంద్రం డైరెక్టర్ డాక్టర్ చక్రవర్తి రంగనాధన్, అన్నమాచార్యప్రాజెక్టు ప్రత్యేక అధికారి డాక్టర్ మేడసాని మోహన్, పురాణ ఇతిహాస ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి డాక్టర్ డి.ప్రభాకర్ కృష్ణమూర్తి ఉన్నారు. తిరుమల శ్రీవారి ఆలయంలో ఒక ప్రధాన సన్నిధి యాదవతోబాటు అదనంగా మరోసన్నిధి యాదవ పోస్టు ఏర్పాటుచేసి భర్తీకి ఆమోదం తెలిపారు. తెలంగాణ జగిత్యాల జిల్లా కొండగట్టులోని వీరాంజనేయస్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం వసతి సముదాయం నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నారు. టిటిడి అనుబంధ ఆలయాల్లో పనిచేస్తున్న 62మంది అర్చక, పరిచారక,పోటు



మంగళవారం తిరుమలలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షత జరిగిన సమావేశం

వర్కర్లు, ప్రసాదం పంపిణీ చేసేవాళ్లకు వేతనాలు పెంచాలని ధర్మకర్తలమండలి నిర్ణయించింది. అర్చకులకు ప్రస్తుతం 25వేల రూపాయలు వేతనం ఇస్తుండగా 45వేల రూపాయలకు పెంచారు. పరిచారకులకు 23,140 రూపాయల నుండి 30వేల రూపాయలు చేశారు. పోటు కార్మికులకు 24,279 రూపాయల నుండి 30వేల రూపాయలు పెంచారు. ఆలయంలోపల ప్రసాదం పంపిణీ చేసే వారికి 23,640 రూపాయల నుండి 30వేల రూపాయలకు పెంచారు. తిరుపతిలో శ్రీపద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో అత్యాధునిక సౌకర్యాలు కల్పించేందుకు అదనంగా 48కోట్ల రూపాయలు మంజూరు చేయడానికి ఆమోదం తెలిపారు. దాతల కాటేజీల నిర్వహణ, నిర్మాణాలపై నూతన సమగ్ర విధానం తీసుకురావాలని నిర్ణయించారు. టిటిడి ఇంజనీరింగ్ విభాగంలో నాలుగు కేటగిరిలలో ఖాళీగా ఉన్న 60 పోస్టులకు ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్ ఆధారంగా త్వరలో భర్తీచేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. టిటిడి జూనియర్ కళాశాలల్లోనూ డేస్కాలర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలుచేయాలని నిర్ణయించారు.

## వారం - వర్జ్యం

17-12-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం
త్రయోదశి రా.2.32
విశాఖ సా.5.10, మూలా కార్తె
వర్జ్యం : రా.9.39-11.27
దు.ఉ.11.42-12.27,
శుభసమయం: 6.30-7.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:**చిన్ననాటి మిత్రుల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు. నూతన వస్తువులు కొనుగోలు. మిత్రుల కలయిక.

**వృషభం:** పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. నూతన పెట్టుబడులకు అనుకూలం.శుభకార్యాలు.

**మిథునం:**కుటుంబ సభ్యులతో స్వల్ప విభేదాలు తలెత్తుతాయి. ఇంటా బయటా మీదే పై చేయిగా ఉంటుంది.

**కర్కాటకం :**సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతారు.క్రయ విక్రయాలలో లాభాలు.

**సింహం:**కొత్త వ్యాపార, విద్యా సంబంధితమైన విషయములకు, గృహ నిర్మాణాలకు అనుకూలం. మిత్రుల కలయిక.

**కన్య :** సన్నిహితుల సహకారము పూర్తిగా లభించుట వలన కొన్ని కార్యక్రమములలో విజయాలను చవిచూస్తారు.

**తుల :**ఆర్థిక పరిస్థితులు మెరుగుపడుట వలన మానసిక ఉల్లాసమును కలిగి యుంటారు. వస్త్రా లాభాలు.

**వృశ్చికం:** అధికారుల అండదండలు లభించుటవలన వృత్తి యందు రాణించ గలుగుతారు. ప్రయాణాలు లాభిస్తాయి.

**ధనుస్సు:** సంతాన, ఆధ్యాత్మిక విషయములు సంతృప్తిని ఇస్తాయి. భార్యవైపు బంధువులకు సాయం చేస్తారు.

**మకరం:**అధికారులతో సహోద్యోగులతో స్నేహ భావముతో మెలగండి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**కుంభం:** వ్యాపారములో, వృత్తిలో మీరు చూపించే నైపుణ్యమునకు గాను, మంచి అభివృద్ధిని సాధిస్తారు.మిత్రుల కలయిక.

**మీనం :** విదేశియానములకు, ఉద్యోగ ప్రయత్నములకు మీరు చేసే కృషి సానుకూల పడుతుంది. కాంట్రాక్టులు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



మంగళవారం డి.సిఎం పవన్ కల్యాణ్‌తో భేటీ అయిన యుఎస్ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ తదితరులు

## డి.సిఎం పవన్‌తో యుఎస్ కాన్సుల్ జనరల్ భేటీ

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను యు.ఎస్. కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో పలు అంశాలు చర్చకు వచ్చాయి. భేటీలో పవన్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధికి పెట్టుబడులు అత్యంత అవసరమన్నారు.ఇందు కోసం ముందుకు వచ్చేవారికి సిఎం చంద్రబాబు నేతృత్వంలోని తమ ప్రభుత్వం భారీగా ప్రోత్సాహకాలు, రాయితీలు అందిస్తుందన్నారు. సాంకేతిక రంగంలో తమ రాష్ట్రం మంచి అభ్యున్నతిని సాధిస్తుందన్నారు.యుఎస్ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ మాట్లాడుతూ ఆయా రంగాల్లో ఎపి అభివృద్ధికి అన్ని విధాలుగా సహకారం అందిస్తామన్నారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధికి సహకరిస్తామన్నారు.ఈ సమావేశంలో యుఎస్ ఎంబసీకి చెందిన మెరెడిత్ మెట్జులర్, యు.ఎస్ పబ్లిక్ డిప్లమసీ ఆఫీసర్ అబ్దుల్ రెహ్మాన్ హబీబ్, పొలిటికల్ స్పెషలిస్ట్ శ్రీమాలి కారి, ఎకనమిక్ స్పెషలిస్ట్ శిబా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభం కోసం పవిత్ర వృక్షాల వనం

### దేశంలోనే తొలిసారిగా వంద ఎకరాల్లో టిటిడి నూతన ప్రాజెక్టు

**తిరుమల, డిసెంబరు16, ప్రభాతవార్తప్రతినిధి:**ప్రపంచంలోనే అతిపెద్ద హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం దేశంలోనే తొలిసారిగా వంద ఎకరాల్లో దివ్యవృక్షాల ప్రాజెక్టు నెలకొల్పేం దుకు కార్యాచరణ రూపొందించింది. దివ్యవృక్షాలతో ఆలయాల్లో ధ్వజస్తంభాలు తయారీ, రథాల తయారీకి వినియోగించే కలప లభిస్తుంది. ఈ దివ్యవృక్షాల వనం విషయంలో టిటిడి బోర్డు కూడా సానుకూలంగా నిర్ణయించింది. చిత్తూరుజిల్లా పలమనేరు వద్ద వంద ఎకరాల్లో ఈ పవిత్ర వృక్షాలను టిటిడి స్వయంగా అభివృద్ధి చేసి, ఆధ్యాత్మికతతోపాటు పర్యావరణ పరిరక్షణ చేయాలని భావించింది. టిటిడి ఆలయాలకు అవసరమైన కలపను అందిస్తూ, భవిష్యత్ తరాలకు సంప్రదాయాలను, ప్రకృతిని అందించాలని ఈ వినూత్న కార్యక్రమం చేపడుతోంది. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు స్వయంగా ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు.మంగళవారం జరిగిన బోర్డు సమావేశంలో ఆమోదించారు. ప్రాచీన ఆగమశాస్త్రాలకు అనుగుణమైన హిందూ దేవాలయాల్లో అత్యంత ప్రాముఖ్యమైన ధ్వజస్తంభాల నిర్మాణానికి అవసరమైన దివ్యవృక్షాలను టిటిడి స్వయంగా పెంచాలని నిర్ణయం. ఆగమ సాంప్రదాయాల ప్రకారం ధ్వజస్తంభాల తయారీలో సాధారణంగా టేకు,ఏగిశా,టెర్మినేలియా, షోరియా జాతికి చెందిన వృక్షాలను వినియోగిస్తారు. ఇవి బలంగా, దీర్ఘకాలికంగా నిటారుగాపెరిగే స్వభావం కలిగిఉంటాయి. అందువల్ల ధ్వజస్తంభాలకు అనుకూలంగా ఉంటాయి. ఆ వృక్షాన్ని పూజించి, ఆపై ధ్వజస్తంభంగా రూపకల్పన చేస్తారు. అనంతరం దానిని కవచంతో కప్పి, పవిత్రమైన ఆలయాల్లో స్వర్ణకవచంతో అలంకరిస్తారు. దేశవ్యాప్తంగా 60కిపైగా ఆలయాలను టిటిడి నిర్వహిస్తోంది. భవిష్యత్తులో వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాలు నిర్మించాలని దృష్టిలో ఉంచుకుని ఈ దివ్యవృక్షాల ప్రాజెక్టును దూరదృష్టితో టిటిడి నిర్మించనున్న ఆలయాలకు ధ్వజస్తంభాల కోసం పవిత్రమైన కలపను ముందుగానే సిద్ధం చేయడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశ్యం. దివ్యవృక్షాలను పెంచే దేశంలోనే టిటిడి చరిత్రలో నిలిచిపోనుంది.

## ప్రజలపై వైద్యఖర్చుల భారం తగ్గిస్తాం

### డిజిటల్ హెల్త్ కార్డులు సంజీవని ద్వారా రూపొందిస్తున్నాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజారోగ్య పరిరక్షణకు మెరుగైన విధానాలను అవలంబిస్తూ ప్రజలకు సేవలు అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు అందుబాటులో ఉన్న టెక్నాలజీని వినియోగించుకోవడంతోపాటు... నిపుణుల సలహాలను తీసుకోవాలని సిఎం సూచించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో వైద్యారోగ్య శాఖపై సమీక్షి ంచారు. ఈ మేరకు గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి వైద్యారోగ్య రంగంలో ప్రభుత్వం అమలు చేస్తోన్న సంజీవని సహా వివిధ ప్రాజెక్టులపై సిఎం చంద్రబాబు చర్చించారు. ఏపీలో మెరుగైన ప్రజారోగ్య నిర్వహణకు గేట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వైద్యారోగ్య రంగంలోని నిపుణులతో కూడిన 10 మంది సభ్యుల బృందాన్ని ఏర్పాటు చేశారు. యూఎన్ఎయిడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీటర్ పాయిట్, ప్రపంచ ఆరోగ్య సంస్థ సీనియర్ శాస్త్రవేత్త సౌమ్య స్వామినాథన్, ఎఐజీ ఛైర్మన్ డి.నాగేశ్వర్ రెడ్డి, సింగపూర్ నేషనల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ ఇక్ ఇంగ్ టియో, రిటైర్డ్ ఐఎఎస్ ఆర్తి అహూజా, సైటెస్ ఛైర్ పర్సన్ రిజ్వాన్ కొయిటా, కోస్లా ల్యాబ్స్ వ్యవస్థాపకుడు శ్రీకాంత్ నాదముని, గేట్స్ ఫౌండేషన్ జీనోమిక్స్ అండ్ ఎపిడామిలజీ డైరెక్టర్ డాక్టర్ గగన్ దీప్ కాంగ్, పబ్లిక్ హెల్త్ నిపుణురాలు మార్గరెట్ ఎలిజిబెత్, ఢిల్లీ ఎయిమ్స్ ఎండోక్రినాలజీ విభాగాధిపతి డాక్టర్ నిఖిల్ టాండన్ అత్యుతన్నతస్థాయి నిపుణుల సలహా బృందంలో ఉన్నారు. అత్యున్నత స్థాయి నిపుణుల సలహా బృందం సభ్యులు వర్చువల్‌గా ఈ సమీక్షకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎం మాట్లా డుతూ..“వైద్యారోగ్య రంగంలో వివిధ ప్రమాణాలను అందుకునేలా డబ్ల్యూహెచ్ఓ లాంటి సంస్థలు నిర్దేశించిన అంశాలను అమలు చేస్తున్నాం. ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను సంజీవని ప్రాజెక్టు ద్వారా రూపొందిస్తున్నాం. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పం, చిత్తూరు జిల్లాల్లో డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా ఈ వివరాలను సేకరించి ఇంటిగ్రేట్ చేశాం. రియల్ టైమ్ లోనే వారి వివరాలు తెలుసుకునేలా సంజీవని ప్రాజెక్టు పని చేస్తుంది. వివిధ అంశాల్లో ప్రజలకు సంబంధించిన ఆరోగ్య సమాచారం అందుబాటులో ఉంటుంది.త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రాజెక్టును అమలు చేస్తాం”అని చెప్పారు.

**ప్రభుత్వంతో కలిసి గేట్స్ ఫౌండేషన్ ముందుకు..**

రాష్ట్రంలో గ్లోబల్ స్థాయి ప్రమాణాలతో వైద్యారోగ్య నిపుణులు ఉండేలా రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి గేట్స్ ఫౌండేషన్ పనిచేస్తోందని .. ఆ సంస్థ కంట్రీ డైరెక్టర్ అర్చనా వ్యాస్ అన్నారు. ప్రజారోగ్య పర్యవేక్షణ కోసం ఓ హెల్త్ సెక్రటేరియట్ ఏర్పాటు చేసుకుని పర్యవేక్షి ంచేలా కార్యాచరణ రూపొందిస్తామని ఆమె స్పష్టం చేశారు. వైద్యారోగ్య రంగాన్ని విప్లవాత్మకంగా మార్చేందుకు అవసరమైన సూచనల్ని నిపుణుల బృందం చేసిందని ..వారి సిఫార్సులు హెల్తీ వెల్తీ హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధన కోసం ఉపకరిస్తాయని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. నిపుణుల సలహాలను మరింత లోతుగా చర్చించి వాటిని ఏపీలో అమలు చేస్తామని సత్యకుమార్ అన్నారు. సీఎం చంద్రబాబు తరచూ ప్రజారోగ్యం రంగాన్ని ఎలా పటిష్ట పరచాలన్న అంశాలపైనే ఆలోచన చేస్తారని మంత్రి వివరించారు. ఇకపై ఏడాదిలో రెండుసార్లు నిపుణుల బృందంతో భేటీ అవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు. నిపుణులు ఇచ్చిన సలహాలను.. సూచనలను క్రోడీకరించి యాక్షన్ ప్లాన్ తయారు చేసే బాధ్యతను గేట్స్ ఫౌండేషన్ కంట్రీ డైరెక్టర్ అర్చనా వ్యాస్‌కు సిఎం అప్పగించారు.

## పిజి మెడికల్‌లో అదనంగా 36 సీట్లు మంజూరు!

**విజయవాడ, డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పిజి వైద్య విద్యలో అదనంగా 36 సీట్లను జాతీయ వైద్య కమిషన్ మంజూరు చేసింది. తొలివిడతలో ఇంతకుముందే 60 సీట్లను ఎన్ఎంసి మంజూరు చేసింది. మరికొన్ని సీట్ల మంజూరు కోసం కూటమి ప్రభుత్వం అవసరమైన నియామకాలు చేపట్టడమే కాకుండా మౌలిక సదుపాయాలను సదరు కళాశాలల్లో కల్పించింది. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారుల సూచనల మేరకు ఏలూరు, రాజమహేంద్రవరం, నంద్యాల, విజయనగరం, మచిలీపట్నం కళాశాలల ప్రిన్సిపాళ్లు ఎన్ఎంసీకి దరఖాస్తు చేశారు. ఇదే సమయంలో మంత్రి సత్యకుమార్ తనకు ఉన్న విస్తృత పరిచయాల మేరకు అదనపు సీట్ల మంజూరుపై చేసిన విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఈ మేరకు ఏలూరు వైద్య కళాశాలకు12, రాజమహేంద్రవరం 4, మచిలీపట్నం 8, నంద్యాల 4, విజయనగరం కళాశాలకు 8 చొప్పున సీట్లను పీజీ వైద్యవిద్యలో ఎన్ఎంసీ కేటాయించినట్లు మంగళవారం డిఎంఇ డాక్టర్ రఘునందన్ ఓ ప్రకటనలో తెలిపారు.

## పిపిపి విధానంలోనే వైద్యకళాశాలు: మంత్రి సత్య కుమార్

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఎవ్వరు ఎన్ని అపవాదులు వేసినా,అడ్డంకుల పెట్టాలనుకున్న ఏపీలో పీపీ విధానంలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తామని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు,రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థలో మార్పు తీసుకురావడం జరుగుతుందని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. 10 వ్యాధులను మ్యాపింగ్ చేసి ఎక్స్‌పర్ట్స్ ఆలోచనలకు అనుగుణంగా ట్రీట్‌మెంట్ చేయటం జరుగుతుందని వెల్లడించారు. జాతీయ, అంతర్జాతీయ ఎక్స్‌పర్ట్స్‌తో ఉండే శాస్త్రవేత్తలు ఈ గ్రూప్‌లో ఉన్నారని తెలిపారు. దేశ విదేశాలలో ఉన్న ఈ సైంటిస్ట్‌లు వర్చువల్ విధానంలో మొటి సమావేశానికి హాజరయ్యారన్నారు. వ్యక్తిగత చికిత్స అందించేందుకు ప్రతిష్టాత్మకంగా ఈ ఎక్స్‌పర్ట్స్ గ్రూప్ పనిచేస్తుందని అన్నారు. ఆరోగ్య వ్యవస్థను పటిష్టత చేసే యోచనలో ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఫీల్డ్ విజిట్ చేయటం జరుగుతుందని మంత్రి తెలిపారు.

# ఎపిలో ఆరు జోన్లు, రెండు మల్టీ జోన్లు

## 26 జిల్లాల ఆధారంగా గెజిట్ నోటిఫికేషన్

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్త ప్రతినిధి:** పబ్లిక్ ఎంప్లాయిమెంట్ ఆర్డర్ 1975 ప్రకారం ఉన్న జోనల్ నిబంధనలు కేంద్రం సవరించింది. ప్రత్యక్ష నియామకాల్లో స్థానికత కేడర్,జోనల్,మల్టీ జోనల్‌పై స్పష్టతనిస్తూ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. 26 జిల్లాల ప్రకారం ఆరు జోన్లుగా ప్రకటించింది. వాటిని రెండు మల్టీ జోన్లుగా విభజించింది. ఏడేళ్ళు ఒకే చోట చదివిన ప్రాంతాన్ని స్థానికంగా పరిగణనలోకి తీసుకోనున్నట్లు పేర్కొంది. జోన్-1లో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, మన్యం,విశాఖపట్నం,అనకాపల్లి జిల్లాలు ఉంటాయి.జోన్-2లోన అల్లూరిసీతా రామరాజు,తూర్పుగోదావరి,కాకినాడ,డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలు ఉంటాయి, జోన్-3లోపశ్చిమ గోదావరి,ఏలూరు,ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలు ఉంటాయి,జోన్-4లో గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం,శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలు ఉన్నాయి.. జోన్-6లో నంద్యాల, అనంతపురం, కర్నూలు, శ్రీసత్యసాయి జిల్లాలు ఉంటాయి. రెండు మల్టీ జోన్లు ఉంటాయి.

# వైజాగ్, కాకినాడతో అన్ని పోర్టులలో లాండింగ్ చట్టం అమలు

### కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్



**రాజంపేట, డిసెంబరు 16 ప్రభాత వార్త:** రాష్ట్రంలోని వైజాగ్, కాకినాడ సహా అన్ని పోర్టులలో ఎగుమతులకు సంబంధించి బిల్లుల లాడింగ్ చట్టం అమలు జరుగుతుందని ఓడరేవులు, షిప్పింగ్ జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్ వెల్లడించారు. మంగళవారం రాజ్యసభలో జరిగిన చర్చలో కేంద్ర అంశాలను వైసీపీ రాజ్యసభ సభ్యులు ఎంపి మేడా రఘునాధ్ రెడ్డి ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పెద్ద, చిన్న ఓడరేవులలో బిల్స్ ఆఫ్ లాడింగ్ చట్టం, 2025లోని నిబంధనలు అమలుచేయబడతాయా, పోర్ట్ అధికారులు ఎగుమతిదారులకు శిక్షణ సామర్థ్య నిర్మాణ మాడ్యూల్స్ ప్రణాళిక చేయబడ్డాయా అని ప్రశ్నించారు. విశాఖపట్నం, కాకినాడ ఓడరేవులలో వాణిజ్య లాజిస్టిక్స్‌పై అంచనా వేసిన ప్రభావాలని తెలపాలని కోరారు. ఈ ప్రశ్నకు సమాధానంగా సర్బానంద సోనోవాల్ అన్ని ఓడరేవులకు వర్తించే బిల్స్ ఆఫ్ లాడింగ్ చట్టం 10.09.2025 నుండి అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఈ చట్టం నిబంధనల భాషను సరళీకృతం చేసిందని, స్పష్టతను పెంచి, అవగాహన సౌలభ్యాన్ని ప్రోత్సహించిందని విశాఖపట్నం, కాకినాడతో సహా అన్ని ఓడరేవులలో మెరుగైన లాజిస్టిక్స్ కోసం సున్నితమైన అమలును అనుమతిస్తుందని తెలియజేసారు.

# హాయ్‌ల్యాండ్‌లో మూల్యాంకనం నిజమే!

### గ్రూప్-1 హైకోర్టుకు నివేదించిన జస్టిస్ శంకర్ కమిటీ

### - కేసు విచారణ 29కి వాయిదా

**విజయవాడ, డిసెంబర్ 16:** ఏపీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 ప్రధాన పరీక్ష జవాబు పత్రాలను మంగళగిరి,సమీపం లోని హాయ్‌ల్యాండ్ రిసార్ట్స్‌లో మూల్యాంకనం చేసినట్లు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కేజీ శంకర్ నేతృత్వం లోని స్వతం త్ర కమిటీ తేల్చింది. ఓఎంఆర్ షీట్లపై మార్కులు నమోదు చేశారని పేర్కొంది. ఈ మేరకు నివేదికను హైకోర్టుకు సమర్పించింది.ఈ నివేదిక ప్రతులను ఇరుపక్షాల న్యాయవాదులు రిజిస్ట్రీ నుంచి పొందేందుకు వెసులుబాటు ఇచ్చింది. మరో వైపు మూల్యాంకనంలో గతంలో వాదనలు ముగిం పు తీర్పును రిజర్వు చేసిన ధర్మాసనం,విచారణను తిరిగి ప్రారంభించాలంటూ ఉద్యోగాలు పొందిన కొందరు అభ్యర్థులు వేసిన అనుబంధ పిటీషన్‌ను అనుమతించింది. ఈ కేసుకు సంబంధించి కోర్టు వద్ద ఉన్న రికార్డుల ధృవపత్రాలు పొందేందుకు న్యాయవాదులకు వీలు కల్పించింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్,జస్టిస్ హరిహరనాథ శర్మతో కూడిన ధర్మాసనం...తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది. 2018 నాటి నోటిఫికేషన్ ఆధారంగా నిర్వహించిన గ్రూప్-1 ప్రధాన పరీక్ష జవాబుపత్రాల మాన్యువల్ మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయన్న కారణంగా పరీక్షను రద్దు చేసి,తాజాగా నిర్వహించాలని హైకోర్టు సింగిల్ జడ్జి 2024 మార్చి 13న తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ తీర్పును సవాలు చేస్తూ ఏపీపీఎస్సీ ఉద్యోగాలు పొందిన వారు,పొందని వారు ధర్మాసనం ముందు వేర్వేరుగా అప్పీళ్ళు వేశారు. వీటిపై విచారణ జరిపిన ధర్మాసనం...నివేదిక ఇచ్చేందుకు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కేజీ శంకర్ చైర్మన్‌గా,బార్ కౌన్సిల్ మాజీ చైర్మన్ గంటా రామారావు,ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పూర్వ వీసీ,ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్ సభ్యులుగా స్వతంత్ర కమిటీని నియమించింది.

# జగన్‌కు న్యాయస్థానాలంటే గౌరవం లేదు: సిఎం చంద్రబాబు



**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్‌కు న్యాయస్థానాలంటే గౌరవం లేదని, లెక్కలేనట్లు మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన సీఎం.. న్యాయస్థానాల పట్ల జగన్ వ్యవహార శైలిని తప్పుపట్టారు. జగన్ తన అక్రమాస్తుల కేసుల్లో కోర్టుకు గైర్హాజరవుతాడు. సుప్రీంకోర్టు ఉత్తర్వులను అమలు చేస్తున్నా అభ్యంతరం వ్యక్తం చేస్తాడు. న్యాయస్థానాలంటే జగన్‌కు ఏమాత్రం లెక్కలేదు, అంటూ విమర్శలు గుప్పించారు సీఎం. పరకామణి చోరీ కేసును సాధారణ కేసుగా చూడటాన్ని హైకోర్టు కూడా తప్పు పట్టిందని గుర్తు చేశారు సీఎం. భక్తులు కానుకగా సమర్పించిన సొమ్ము చోరీ కావటం సెంటిమెంట్‌తో ముడిపడిన అంశం అని.. పరకామణి లెక్కింపులో కూడా ఏఐ వాడాలని న్యాయస్థానాలు చెప్పటం శుభ పరిణామం అన్నారు.పీపీపీ వైద్య కళాశాలల విషయంలో వైసీపీ ఎంపీలు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను సైతం తప్పుదోవ పట్టించే యత్నం చేశారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పీపీపీ విధానంపై తనను తప్పుదోవ పట్టించే యత్నం చేయవద్దని కేంద్ర ఆర్థిక మంత్రి గట్టిగా చెప్పటంతో వారు వెనుదిరిగారన్నారు. పీపీపీ అనేది ప్రపంచ వ్యాప్తంగా అమలవుతున్న సక్సెక్ మోడల్ అని.. అన్ని రంగాల్లోనూ ఇది అమలవుతోందన్నారు సీఎం. దీని కారణంగా సీట్లు పెరగటంతో పాటు పేదలకు కార్పొరేట్ వైద్యం అందుతుందన్నారు. కుటుంబ సభ్యుల మధ్య ఉద్యోగ నియామక పత్రాలు అందచేయటం అభ్యర్థులకు గొప్ప అనుభూతినిస్తుందన్నారు ముఖ్యమంత్రి. నాడు డీఎస్సీ, నేడు యువగళం పేరిట పోలీసు కానిస్టేబుల్ నియామకాలు ఈ తరహా విధానం అందుకే అనుసరిస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు,జగన్‌ను ప్రజలు విశ్వసించడం లేదు. అతని నిజస్వరూపం గమనించిన తరువాతే గట్టి బుద్ధి చెప్పారు.

# పరకామణి లెక్కింపుల్లో యంత్రాలు, ఎఐ వినియోగంపై హైకోర్టు కీలక సూచనలు

## - ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు చెక్

**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి భక్తులు మొక్కుబడులుగా హుండీకి సమర్పించే కానుకల లెక్కింపు పరకామణిలో పాతపద్ధతులు అనుసరించడం సరికాదని హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భారీగా చోరీలు జరుగుతున్నప్పటికీ పాత పద్ధతులకు మానవప్రమేయాన్ని తగ్గించి, పూర్తిగా స్వస్తిచెప్పి యంత్రాలు, మానవకృత్రిమ మేధ(ఎఐ)వంటినూతన సాంకేతికతను వినియోగించాలని టిటిడికి సూచించింది. తిరుమల పరకామణి భవనంలో చోరీ కేసు మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల చోటుచేసుకున్న అనేక పరిణామాల నేపథ్యంలో చోరీ కేసును తీవ్రంగా పరిగణించి కీలక వ్యాఖ్యలు చేసింది. తిరుమల ఆలయంలో శ్రీవారి హుండీ కానుకల లెక్కించే పరకామణి భవనంలో చోటుచేసుకునే దొంగతనాలను సాధారణ దొంగతనాలుగా పరిగణించలేమని స్పష్టం చేసింది. ఇది కోట్లాదిమంది భక్తుల మనోభావాలకు ముడిపడిన సున్నితమైన విషయంగా అభిప్రాయం వెలువడించింది. పరకామణిలో కానుకల లెక్కింపు ప్రక్రియను వెంటనే ఆధునీకరించాల్సిన అవసరం ఉందని హైకోర్టు పేర్కొంది. మానవ ప్రమేయాన్ని తగ్గించి కృత్రిమ మేధస్సును వినియోగించాలని స్పష్టం చేసింది. కానుకల లెక్కింపుకు సేవాభావంతో పాల్గొనే భక్తులను దుస్తులు లేకుండా తనిఖీ చేయడం సరికాదని సూచించింది, వారిని అవమానించడం మంచిదికాదని పేర్కొంది. అంతేగాక ఎంతో అమూల్యమైన పరకామణి లెక్కింపు ప్రక్రియలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను వినియోగించవద్దని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ విషయంగా మరింతగా తగిన సూచనలు, సలహాలతో హైకోర్టు ముందుకు రావాలని నిందితుడు తరపున న్యాయవాదులను, టిటిడి తరపున న్యాయవాదులను ఆదేశించింది. తదుపరి 18వతేదీకి విచారణ వాయిదా వేసింది. ఇప్పటికే తిరుమల పరకామణిలో 920 అమెరికన్ డాలర్లు చోరీకేసు తదనంతరం చోటుచేసుకున్న పరిణామాలు, నిందితుడు నుండి గిఫ్ట్‌డీడ్‌లుగా ఆస్తులు రాయించుకోవడం, లోక్అదాలత్‌లో మధ్యవర్తిత్వంతో రాజీచేయడం వంటివి హైకోర్టు దృష్టిలో ఉన్నాయి. ఇప్పుడు ఈ కేసును తీవ్రమైన నేరంగా పరిగణించడంతో ఎలాంటి చర్యలు ఉంటాయనేది ఆందోళనకలిగించే అంశం.

# టిడిపి అధిష్ఠానం మరో కీలక నిర్ణయం జిల్లాల పార్టీ అధ్యక్షులు ఖరారు

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభా తవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధిష్టానం మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలోని పలు జిల్లాలకు అధ్యక్షులను దాదాపుగా ఖరారు చేసినట్లు సమాచారం. ఈ మేరకు నియోజకవర్గ ఎమ్మెల్యేలతోపాటు జిల్లా పార్టీ నేతలకు అధిష్టానం సమాచారం ఇచ్చినట్లు ఒక ప్రచారం జరుగుతుంది.టీడీపీ జిల్లా అధ్యక్షులు జాబితాను గమనిసే తిరుపతి జిల్లా: పనబాక లక్ష్మి చిత్తూరు జిల్లా: షణ్ముగం అన్నమయ్య జిల్లా: సుగవాసి ప్రసాద్ ప్రకాశం జిల్లా: ఉగ్ర నరసింహారెడ్డి అనంతపురం జిల్లా: కాలవ శ్రీనివాసులు శీసత్యసాయి జిల్లా: ఎంఎస్ రాజు నంద్యాల జిల్లా: ధర్మవరపు సుబ్బారెడి విజయనగరం జిల్లా: కిమిడి నాగార్జున ఏలూరు జిల్లా: బడేటి చంటి కాకినాడ జిల్లా: జోత్యుల నవీన్ బాపట్ల జిల్లా: సలగల రాజశేఖర్ పల్నాడు జిల్లా: కొమ్మాలపాటి శ్రీధర్ గుంటూరు జిల్లా: పిల్లి మాణిక్యాలరావు ఎన్టీఆర్ జిల్లా: గద్దె అనురాధ కృష్ణా జిల్లా: వీరంకి గురుమూర్తి పశ్చిమ గోదావరి జిల్లా: రామరా తూర్పుగోదావరి జిల్లా: వెంకటరమణచౌదరి సీమ జిల్లా: గుత్తుల సాయి విశాఖ జిల్లా: చోడే పట్టాభిరావ్ అనకాపల్లి జిల్లా: బత్తుల తాతబ్బాయ్ కర్నూలు జిల్లా: వహీద్ నెల్లూరు జిల్లా: బీదా రవిచంద్ర కడప జిల్లా: భూపేశ్ రెడ్డిలను నియమించినట్లు సమాచారం.

# పోక్సోకేసులో ఆటోడ్రైవర్ అరెస్ట్

**తిరుపతి,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో ఓ విద్యార్థినికి మాయమాటలు చెప్పించి రూమ్‌కు తీసుకెళ్ళి అత్యాచారం చేసిన ఫోక్సో కేసులో ఆటోడ్రైవర్ సాయికుమార్‌ను అలిపిరి పోలీసులు అరెస్ట్ చేశారు. గతనెలలో హాస్టల్ మారే సమయంలో పాలిటెక్నిక్ విద్యార్థినితో పరిచయం కావడం, సహాయం పేరుతో అత్యాచారానికి పాల్పడటం అలిపిరి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుడు ఆటోడ్రైవర్ సత్యసాయిజిల్లా పుట్టపర్తికి చెందిన సాయికుమార్‌ను అలిపిరి సిఐ రామకిశోర్ మంగళవారం అరెస్ట్ చేశారు. కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు.

# అంబేద్కర్ స్టడీ సర్కిళ్ల ద్వారా పేద విద్యార్థులకు సివిల్స్ ఉచిత శిక్షణ

### - మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి




**విజయవాడ, డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఐ.ఏ.ఎస్ కావాలన్న పేద విద్యార్థుల కలను సాకారం చేసేందుకే అంబేద్కర్ స్టడీ సర్కిళ్ల ద్వారా సివిల్స్ ఉచిత శిక్షణనిస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం నాడు విజయవాడ అంబేద్కర్ స్టడీ సర్కిల్లో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు సివిల్స్ ఉచిత శిక్షణను మంత్రి డా. స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత వైసీపీ ప్రభుత్వం అంబేద్కర్ స్టడీ సర్కిళ్లను నిర్వీర్యం చేసింది. ఐ.ఏ.ఎస్ కావాలన్న పేద విద్యార్థుల కలను సాకారం చేసేందుకే అంబేద్కర్ స్టడీ సర్కిళ్ల ద్వారా సివిల్స్ ఉచిత శిక్షణనిస్తున్నాం. రాష్ట్రంలో విజయవాడ, విశాఖ, తిరుపతి అంబేద్కర్ స్టడీ సర్కిళ్లలో 340 మందికి సివిల్స్ ఉచిత శిక్షణనిస్తున్నాం. శిక్షణ కాలంలో అభ్యర్థులకు స్టడీ మెటీరియల్స్‌తో పాటు భోజనం, వసతి ఉచితంగా కల్పిస్తున్నాం. ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదని పేద విద్యార్థుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల చేయూతనిస్తోంది. సివిల్స్ కోచింగ్ అభ్యర్థులు కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలి. పేద పిల్లలు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పం. డా.బిఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిళ్ల ద్వారా పేద విద్యార్థుల్ని పెద్ద మెత్తంలో ఐఏఎస్ చేయాలన్న సంకల్పంతో ముందుకెళ్తున్నాం. విశాఖ కేంద్రంగా రాష్ట్రంలోని అభ్యర్థులందరికీ సివిల్స్ ఉచిత శిక్షణిచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్టు మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఐ.ఏ.యస్ వి. ప్రసన్న వెంకటేష్, సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ ఐ.ఏ.యస్ బి. లావణ్యవేణి, ఐ.ఏ.యస్ సదా భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# 22న విజయవాడలో క్రిస్మస్ హై టీ ముఖ్య అతిథిగా సిఎం చంద్రబాబు

**విజయవాడ, డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో ఈనెల 22వ తేదీన క్రిస్మస్ హై టీ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. మంగళవారం తాడేపల్లిలోని న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో హైటీ ఏర్పాట్లపై మంత్రి ఫరూక్ సమీక్షి ంచారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తు వేడుకల్లో భాగంగా హైటీ కార్యక్రమాన్ని విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారని, పొరపాట్లు లేకుండా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జాగ్రత్తగా ఏర్పాటు చేయాలని అధికారులు, సిబ్బందిని మంత్రి ఫరూక్ ఆదేశించారు. ఈ సమావేశంలో క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి ఏ. శేఖర్, మైనార్టీ కార్పొరేషన్ ఎండి యాకుబ్ భాష,వక్ఫ్ బోర్డు సీఈవో మహమ్మద్ అలీ, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గౌస్ పీర్, మైనారిటీ కమిషన్ కార్యదర్శి నిజాముద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్ల టెండర్లలో ఇకపై సింగిల్ బిడ్‌కు ఆమోదం - ప్రభుత్వం తాజా నిర్ణయం

**విజయవాడ, డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా యుద్ధ ప్రాతిపదికన రహదారుల మరమ్మతుల పనులు చేపడుతున్నామని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో త్వరితగతిన రోడ్ల అభివృద్ధి పనులు పూర్తి చేసి, వెహికల్ మూవెంట్ తీసుకురావడమే లక్ష్యంగా ఆర్ అండ్ బీ శాఖ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్ అండ్ బి శాఖలో రహదారుల అభివృద్ధికి సంబంధించిన కాంట్రాక్ట్ పనులకు టెండర్లు పిలిచే క్రమంలో.. సాధారణంగా టెండర్లకు ఒకే బిడ్ వచ్చే సందర్భంలో.. తిరిగి టెండర్లు రీకాల్ చేయడం ఆనవాయితీ.. అయితే దీని కారణంగా తిరిగి మళ్లీ, మళ్లీ నూతనంగా టెండర్లు పిలవడం, బిడ్‌లు సమర్పించడం.. వాటిని ఫైనల్ చేసి, ఒప్పందాలు పూర్తిచేసి పనులు చేపట్టడానికి దాదాపు 45 రోజులు పైగా సమయం పడుతోంది. దీంతో పనులు సకాలంలో ప్రారంభం కాకపోవడంతో, అధ్వాన్నంగా మారిన రోడ్లతో ప్రజలు మరింత ఎక్కువకాలం ఇబ్బందులు పడే దారుణ పరిస్థితి నెలకొంటుంది. ఈ జాప్యాన్ని నివారించి, ప్రజా సౌకర్యార్థం, త్వరితగతిన రహదారుల మరమ్మతులు - అభివృద్ధి పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా.. ఆర్ అండ్ బీ శాఖలో తొలిసారి టెండర్లు పిలిచినప్పుడు, కేవలం ఒక్క బిడ్ మాత్రమే వచ్చినప్పటికీ.. రీకాల్‌కు ఆస్కారం లేకుండా.. దానిని పరిగణలోకి తీసుకుని, టెండర్ ఫైనల్ చేసి, పనులు ప్రారంభించేందుకు వెసులుబాటు కల్పిస్తూ, ఆర్ అండ్ బీ శాఖ నిర్ణయం తీసుకుందన్నారు.. తద్వారా అనవసర తాత్సారాన్ని నివారించడంతో పాటు, వేగవంతంగా పనులను పూర్తి చేసి, ప్రజలకు సకాలంలో మెరుగైన రహదారులు కల్పిస్తూ.. భద్రతతో కూడిన, సాఫీ ప్రయాణానికి కారణమవుతుందన్నారు.

# తిరుమల సమాచారం

## తిరుప్పావై ప్రవచనామృతంతో భగవంతుని కటాక్షం :పెదజీయర్‌స్వామి



**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసంలో తిరుప్పావై ప్రవచనామృతంతో భగవంతుని కృపా కటాక్షాలకు పాత్రులు కావచ్చని పెద్దజీయం స్వామి అనుగ్రహభాషణం చేశారు. శ్రీవారి వైభవాన్ని పాశురాల ద్వారా వ్యాప్తిచేసిన 12మంది ఆళ్వార్లలో గోదాదేవి ఒకరని చెప్పారు. ధనుర్మాసం ఆరంభసూచకకంగా తిరుమల ఆలయంలో,తిరుపతిలోనిస్థానిక ఆలయాల్లో తిరుప్పావై ప్రవచనాల పారాయణం మొదలైంది. ఏడుకొండల వేంకటేశ్వం స్వామి ఆలయంలో వేకువ జామున సుప్రభాతం సేవ స్థానంలో తిరుప్పావై పారాయణం చేస్తారు. తిరుప్పావై ప్రవచనాలు పారాయణం మొదలైంది. ఈ సందర్భంగా పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి అనుగ్రహభాషణం చేస్తూ భగవంతుని ఆరాధనకు భాషతో పనిలేదని, భావన ముఖ్యమని చెప్పారు. వేదాల సారమే తిరుప్పావై అని, ధనుర్మాసంలో 30రోజుల పాటు భక్తుల హృదయాల్లో జ్ఞానజ్యోతులు వెలిగించేందుకు తిరుప్పావై ప్రవచనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పవిత్రమైన వైకుంఠ ఏకాదశిఈ మాసంలోవస్తుందన్నారు. ఈ మాసంలో బ్రహ్మముహూర్తంలో భగవంతుని ఆరాధిస్తే మంచి ఫలితం వస్తుందని చెప్పారు.గోదాదేవి అమ్మవారు పూలమాలలతోపాటు పాశురాల మాలను శ్రీరంగనాథస్వామికి సమర్పించారని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రవచనకర్త చక్రవర్తి రంగనాధన్, అన్నమాచార్యప్రాజెక్టు ప్రత్యేక అధికారి డాక్టర్ మేడసాని మోహన్, టిటిడి ఎస్టేట్ అధికారి సువర్ణమ్మ పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక నగరంలో మొదలైన ధనుర్మాస వేడుకలు




**తిరుపతి,డిసెంబర్ 16ప్రభాత వార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం తిరుపతిలో పవిత్రమైన ధనుర్మాసం వేడుకలు మంగళవారం వేకువజామున ఆరంభమయ్యాయి. ఈ వేడుకల్లో భాగంగా తిరుపతిలో కోదండరామ స్వామి ఆలయ మాఢవీధుల్లో రామలసీమ రంగస్థలి కళాసంస్థ ఛైర్మన్ గుండాల గోపీనాధరెడ్డి ఆద్వర్యంలో కళాకారులు,భజనమండళ్ళు చిత్రపు హనుమంతరావుప, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి,కృష్ణయ్య, కస్పాపద్మనాభం, కర్నాట మురళి, కేశవరెడ్డి, సురేశ్‌స్వామి, లోకప్రభాకర్‌నాయుడు, తిరుపాల ఆచారి, శారద,నిర్మల, భాగవతుల విజయలక్ష్మి, రంగనాథన్, రాజశేఖర్‌రెడ్డి, కెఎన్‌రాజ,కృష్ణమూర్తిరెడ్డి తదితరులు స్వాగత భజనలు, శ్రీరామ నామసంకీర్తనలు జరిగాయి. భక్తులకు ప్రత్యేక ప్రసాద వితరణ చేశారు.

## హిమగిరులను తలపిస్తున్న సప్తగిరులు - వణికిస్తున్న చలి




**తిరుమల,డిసెంబర్ 16ప్రభాత వార్తప్రతినిధి:** తుఫాన్ కారణంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలతో సప్తగిరులు హిమగిరులను తలపించేలా వాతావరణం మారింది. మంగళవారం ఉదయం చిరుజల్లులు కురవడంతో ఒక్కసారిగా తిరుమలలో వాతావరణం లో చలిగాలులు వీస్తున్నాయి. చల్లటి గాలులతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆలయంపైన, తిరుమల అంతటా పొగమంచు కమ్ముకుంది. చలిగాలులకు ఆలయం లోపలకు వెళ్ళే భక్తులు,ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు వణికిపోతున్నారు. భక్తులు తగిన జాగ్రత్తలు, స్వెట్టర్‌లు, తలకు టోపీలు ధరించకుంటే బయటకు రాలేని పరిస్థితి మారింది. ఈ వాతావరణం భక్తులకు మంచి ఆహ్లాద అనుభూతిని కలిగిస్తోంది. సూర్యుడు కనిపిస్తేగానీ ఎండప్రభావం ఉండటంలేదు.

# రాష్ట్ర స్థాయి వక్తృత్వం,శలాకా పోటీల ముగింపు కార్యక్రమం

**తిరుపతి విద్య, డిసెంబర్ 16 ప్రభాతవార్త** జాతీయ సంస్కృత వర్శిటీ లో రాష్ట్ర స్థాయి వక్తృత్వం , శలాకా పోటీల ముగింపు కార్యక్రమం (2025-26) వాగ్వర్ధిని పరిషత్ నిర్వహించబడింది.ఈ రెండు రోజులలో మొత్తం 36 పోటీలు నిర్వహించబడ్డాయి. ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ నుండి వివిధ సంస్కృత సంస్థలు,గురుకులాల నుండి విద్యార్థులు ఈ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు, వారి వాక్చాతుర్యం, పాండిత్య గభీరత , సంస్కృత అభ్యాసంపై పాండిత్యాన్ని ప్రదర్శించారు. తన ప్రత్యేక ప్రసంగంలో, రాష్ట్రపతి అవార్డు గ్రహీత , విద్యా వ్యవహారాల మాజీ డీన్ ప్రొ. కొంపెల్ల రామసూర్యనారాయణ మాట్లాడుతూ సంస్కృత భాష , సాంప్రదాయ జ్ఞాన వ్యవస్థలను సంరక్షి ంచడం , ప్రోత్సహించడం పట్ల వారి విశ్వాసం, వ్యక్తీకరణ స్పష్టత ,నిబద్ధతకు తార్కాణమని పాల్గొన్నవారిని అభినందించారు.సంస్కృత విద్యలో సమగ్ర బోధనా సాధనాలుగా వాక్చాతుర్యం , శలాకా (మౌఖిక పరీక్ష) ప్రాముఖ్యతను ఎన్.ఎస్.యు విద్యా వ్యవహారాల డీన్ ప్రొ. రజనీకాంత్ శుక్లా తెలిపారు. విద్యార్థులలో మేధో క్రమశిక్షణ, ఉచ్చారణ నైపుణ్యాలు , సాంస్కృతిక విలువలను అభివృద్ధి చేయడంలో వాటి పాత్రను నొక్కి చెప్పారు. రాష్ట్ర స్థాయిలో యువ పండితులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి నిరంతరం వేదికను అందిస్తున్నందుకు వారు జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయాన్ని ప్రశంసించారు. ముగింపు సెషన్‌లో వక్తృత్వం మరియు శలాకా , ఇతర పోటీలలో విజేతలు పాల్గొన్నవారికి సర్టిఫికెట్లు , నగదు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో వాగ్వర్ధిని కోఆర్డినేటర్లు డా. భరత్ భూషణ్ రథ్, డా.ప్రదీప్ కుమార్ భాగ్, వాగ్వర్ధిని అదనపు కో ఆర్డినేటర్ డా.ఉదయన హెగ్డే ,అధ్యాపకులు పాల్గొన్నారు.

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో రెసర్జెంట్ ఇండియా ప్రతినిధిభేటీ



**విజయవాడ, డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలోని రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో రెసర్జెంట్ ఇండియా లిమిటెడ్ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో ఈవీ మొబిలిటీ నెట్‌వర్క్ అభివృద్ధి, బస్ టెర్మినల్స్ ఆధునీకరణ, ఆర్థిక సహకారం ప్రాజెక్ట్ అడ్వైజరీ అంశాలపై చర్చిస్తూ తమ ప్రతిపాదనలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. డెట్ సిండికేషన్, స్ట్రక్చర్డ్ ఫైనాన్సింగ్, గ్రీన్ బాండ్లు, పీపీపీ మోడళ్ల ద్వారా పూర్తి స్థాయి ఆర్థిక సహకారం అందించేందుకు సిద్ధమని తెలియజేశారు. అదేవిధంగా విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌తో పాటు విశాఖపట్నం, తిరుపతి, రాజమహేంద్రవరం, కర్నూలు బస్ టెర్మినల్స్ ఆధునికీకరణకు అవకాశాలున్నాయని పేర్కొంటూ, ఈవీ మొబిలిటీతో సమగ్ర రవాణ.

# ఇడి కేసులను వాదించడానికి ప్రత్యేక ఎపిపిగా 'వెన్నా'

**విజయవాడ కార్పొరేషన్, డిసెంబరు 16,ప్రభాత వార్త:** ఇడి కేసులను వాదించేందుకు గాను విజయవాడకు చెందిన ప్రస్తుతం సిబిఐ కేసులను వాదిస్తున్న స్పెషల్ పిపి వెన్నా కళ్యాణ్ చక్రవర్తిని నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈడీకి స్పెషల్ పిపిగా నియామకం కావడంతో దేశం లోని రెండు ప్రతిష్టాత్మక కేంద్ర సంస్థలకు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఏకకాలంలో సేవలు అందించే అరుదైన అవకాశాన్ని కళ్యాణ చక్రవర్తి దక్కించు కున్నారు.

**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY**
Rayapudi, Amaravati - 522 237 (A.P.)

**E PROCUREMENT TENDER NOTICE**

NIT No. 102/PROC/MAU61-USI0HB(OTH)/378/2025-HB, Dated: 16-12-2025
Name of the work: RFP for "Selection of Agency for Liaisoning and Obtaining Environmental Clearances for Desilting on Fore Shore area of Prakasam Barrage on Krishna River".
The bid can be downloaded on AP e-procurement portal from 17.12.2025 to 24.12.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid is 24.12.2025 up to 15.00 Hrs. Technical bid opening 24.12.2025 @ 16.00 Hrs. The prebid Meeting on 20/12/2025.

**E PROCUREMENT TENDER NOTICE (THIRD CALL)**

NIT No. 81/MAU61-EE0ED(OTH)/16/2025-DP/3rd call, Dated: 16-12-2025
Name of Work: APCRDA - "RFP for Engagement of Developers for Development of the 30.34 Acres Land Parcel Located in Rayapudi Village, Amaravati Through PPP Mode".
The bid can be downloaded on AP e-procurement portal from 17.12.2025 to 01.01.2026 up to 14.00 Hrs. Due date for submission of Bid is 01.01.2026 up to 15.00 Hrs, Technical bid opening 01.01.2026 @ 16.00 Hrs.

For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.

**EMPLOYMENT NOTIFICATION No.26/2025**

Rc.No.MAU61-OPCS0CNTE(APPT)/31/2025-HR, Dt.15-12-2025
Notification is hereby issued for engagement of services of (01) Server Administrator Infrastructure and One (01) ICT Executive-Application Support in the Information Systems division in APCRDA, Vijayawada on contract basis.
Online application is available in the APCRDA website in careers tab and can be submitted from dt. 17.12.2025 to dt. 30.12.2025. For further details, please visit https://crda.ap.gov.in

Sd/- Commissioner, APCRDA, Amaravati

వార్త


ఐకమత్యమైన విశ్వాసాలకు, నైతిక సూత్రాలకు కట్టుబడని వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఆ పార్టీకి కూడా క్షేమం కలగదు.

-అండర్సన్

# ప్రకృతితో చెలగాటాలొద్దు

మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒకదాని వెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ప్రాణా, ఆస్తి నష్టాలకు కారణమవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న అనేక మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు ముందుగా నిందించాల్సింది, తప్పుపట్టాల్సింది మానవుడినే. మానవుని పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సానికి, విపత్తులకు కారణమవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే మానవుడి మనుగడే భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే చెబుతూ ఆందోళన వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే నాధుడే లేకుండాపోతున్నాడు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి దానికి తూట్లు పొడవడం దురదృష్టకరం. ఫలితంగా మానవాళిపై ప్రకృతి చేస్తున్న విలయతాండవంతో అతలాకుతలం అవుతున్నారు. సముద్రాలు పొంగి దేశాలకు దేశాలే కనుమరగయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. తాజాగా తువాలా దేశం కనుమరగయ్యే ప్రమాదంలోకి చేరుకోవడంతో ఆ దేశ వాసులకు ఆస్ట్రేలియా ఆశ్రయం కల్పించేందుకు అంగీకరించింది. దశలవారీగా వారిని తమ దేశంలోకి అనుమతించి అన్ని వసతులు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆస్ట్రేలియా ఇప్పటికే ప్రకటించింది. దీంతో ఒక్కసారిగా మూడువేల మంది తువాలా దేశస్థులు దరఖాస్తులు చేసుకున్నారు. అయితే దశల వారీగా వారిని అనుమతిస్తామని ప్రస్తుతం మొదటి విడతగా 280మందిని మాత్రమే అనుమతికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆ దేశం ప్రకటించింది. సముద్ర తీరంలో ఉన్న అనేక దేశాల పరిస్థితి రానురాను ఆందోళనకరంగా తయారవుతున్నది. పర్యావరణాన్ని మానవుడు ఎంతటి విఘాతం కల్పిస్తున్నాడో అంతకు రెట్టింపు స్థాయిలో ప్రకృతి విరుచుకుపడుతున్నది. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాలు కూడా పర్యావరణానికి చేటుతెస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల నుంచి మొదలుపెడితే కొండలను తొలచి, ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంట పొలాలను జనావాసాలుగా మార్చడం ఒక్కటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్నిమార్గాల్లో నిత్యం అన్వేషణ, విధ్వంసం కొనసాగుతూనే ఉన్నది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం మరో ఏడెనిమిదేళ్లలో ఇండియా జనాభా 150 కోట్లకుపైగా చేరుకుంటుందని అందుకు తగినట్టుగా సహజవనరులపై ఒత్తిడి పెరుగుతుందని ముఖ్యంగాఅటవీ సంపద హరించుకుపోతుందని స్పష్టం చేసింది. ఇప్పటికే భారతదేశంలో దాదాపుప్రతిరోజూ మూడువందల ముప్ఫై ఎకరాలకుపైగా అటవీ భూమి అదృశ్యమైపోతున్నదని ఐక్యరాజ్యసమితి నివేదికలో వెల్లడించింది. బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు, నదీలోయలోప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కల్పిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్ సంచి మట్టిలో కలిసిపోవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుంది. కొన్ని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినా అవి కాగితాలకే పరిమితమైపోతున్నది. ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి ఎంతటినష్టం చేకూరుస్తున్నదో ప్రజల్లోఅవగాహన కల్పించడంలోఅధికార వర్గాలు విఫలమవుతున్నాయని చెప్పొచ్చు. ఇక పెట్రోలు, డీజిల్ వంటి ఇంధనాల వాడకం గురించి చెప్పక్కర్లేదు. పరిశ్రమలు వదులుతున్న పొగ, ధూళికణాలు, తదితరవన్నీ కలిసి వాయు కాలుష్యాన్ని పెంచుతున్నాయి. తాజాగా ఢిల్లీలో వాయుకాలుష్యం తారస్థాయికి చేరుకున్నది. ఎన్నో పరిమితులు విధించారు. డీజిల్ వాహనాలు తిరగకుండా నిషేధం విధించారు. మరొకపక్క పాఠశాలలకు సెలవులు ప్రకటించి వర్క్‌ఫ్రమ్ హోమ్‌లో నడుపుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఉష్ణోగ్రత పెరిగిప్రపంచంలోని తీర ప్రాంతాలు, దీవులతోసహా అనేక దేశాలు ముంపునకుగురయ్యే ప్రమాదం ఉందని ఏనాడోపర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరించారు. మరొకపక్క పర్యా వరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా వర్షాలు కురవక పోవడం, కురిస్తే ఒకే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం ఇటీవల కాలంలో పెరిగిపోయింది. అంతేకాదు వరదలు, తుఫాన్‌లు, భూకంపాలు లాంటివి ఉపద్రవాలు చోటు చేసుకుంటున్నాయి. యేటా 380కిపైగా ప్రపంచవ్యాప్తంగా ఉపద్రవాలు సంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్ల డిస్తున్నాయి. లక్షలాది మంది ఈఉపద్రవాలతో ప్రాణాలు పోగొట్టుకుంటుంటే కోట్లసంఖ్యలో రోగపీడితులు అవుతున్నారు. పాకిస్థాన్, ఇరాన్, హైతి, న్యూజిలాండ్ నేపాలు, జపాన్, జర్మనీ లాంటి దేశాల్లో గత నాలుగైదేళ్లుగా వస్తున్న భూకంపాలు ప్రళయాలనే సృష్టిస్తున్నాయని చెప్పొచ్చు. మొన్న ఆ మధ్య సిరియాలో భూకంపం కారణంగా దాదాపు తొమ్మిదివేల మందికిపైగా అసువులు బాసారు. మొరాకలో వచ్చిన ప్రకంపనాలతో దాదాపు నాలుగువేల మంది జీవితాలు సజీవ సమాధి అయిపోయాయి. పశ్చిమ పాకిస్థాన్‌లో తరుచుగా వస్తున్న భూకం పాలకు అక్కడిప్రజలు వణికిపోతున్నారు. భారత దేశానికి సంబంధించి కూడా అనేక ప్రాంతాల్లో భూప్రకంపనాలు కన్పిస్తూనే ఉన్నాయి. పాలకులు తీసుకుంటున్న ముందు జాగ్రత్తల వల్ల ఉపద్రవాలకు సంబంధించి ప్రాణ, ఆస్తుల నష్టం కొంతవరకు నియంత్రించగలుగుతున్నారు. కానీ పర్యావరణ సమతుల్యత దెబ్బతిన్న కారణంగా ఏర్పడుతున్న ప్రకృతి విజృంభణకు అడ్డుకట్టవేయలేకపోతున్నారు. ఏదిఏమైనా ఈఉపద్రవాలనియంత్రణకుపర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.

లోకులు తొందరగా నిందిస్తారు. అంతే త్వరగా అభినందిస్తారు కూడా. అందువల్ల ఇతరులు నిన్ను గురించి అనుకునే మాటలకు అంత విలువ ఇవ్వొద్దు.



రామకృష్ణ పరమహంస

మూర్ఖుని హృదయం నాలుక మీద ఉంటుంది. వివేకవంతుని నాలుక హృదయంలో ఉంటుంది.



ఫ్రాంక్లిన్

# ఆర్థికపంథా మారితేనే ముందడుగు

*ప్రజలందరూ జీవించడానికి కనీసమౌలిక సదుపాయాలు కావాలి. పరిశుభ్రమైన త్రాగునీరు, వ్యవసాయానికి సాగునీరు పుష్కలంగా అందుబాటులో ఉండాలి. రైల్వే, రోడ్డు, సదుపాయాలు మరింతగా మెరుగుపడాలి. గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ప్రజలందరికీఉచిత విద్య అందించాలి. ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఆకలితో తనువు చాలించే పరిస్థితులు మారాలి. ఉచిత పథకాల వలన ప్రజలపైమోయ లేనివన్నుల భారంపడతుండడం సముచి తంకాదు. గతంలో పోల్చిచూస్తే భారత్‌లోఉపాధి అవకాశాలు పెరిగిన మాటవాస్తవం. సర్వీసు రంగం, తయారీ రంగం పుంజుకున్న మాటయథార్థం. అయితే నేటికీ భారత్‌ను అభివృద్ధి చెందుతున్న దేశంగానే పరిగణిస్తున్నారే తప్పఅభివృద్ధి చెందిన దేశంగా భావించడం లేదెందుకు? ఈ పరిస్థితులను బేరీజు వేసుకుని భారత్ తన ఆర్థికపంథాను నిర్ణయించుకోవాలి. దేశంలోని సహజ సంపదను, యువశక్తిని సద్వినియోగం చేసుకుని ప్రపంచ దేశాలకుధీటుగా ఎదగాలి.*



సుంకవల్లి సత్తిరాజు

అంకెలు అభివృద్ధిని సూచిస్తాయా? అంచనాలు అభివృద్ధికి సంకేతాలా? అనే మీమాంస ప్రజల్లో కలగడం సహజం. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా చెప్పుకుంటున్న అమెరికా లాంటి దేశాలే అనేక ఆర్థిక ఒడిదుడుకులనుఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఇతర దేశాల బలహీనతలను ఆసరాగా చేసుకుని ఆయా దేశాల్లోని విలువైన ఖనిజ సంపదను కొల్లగొట్టి, తన ఆర్థికవ్యవస్థను చక్కదిద్దుకోవడానికి అమెరికా చేస్తున్న ప్రయత్నాలే ఇందుకు ప్రత్యక్ష తార్కాణం. కొన్ని దేశాలు ఆర్థికంగా దివాలాతీసి, అప్పులతో నెట్టుకొస్తున్నా వాటిని కూడా ఆర్థికంగా ఉన్నతమైన దేశాలుగా కొన్ని ప్రపంచ ప్రఖ్యాత ఆర్థిక అంచనా సంస్థలు పేర్కొనడం వర్తమానంలో జరుగుతున్న ఒక ప్రహసనంగా పేర్కొనవచ్చు. ఈ నేపథ్యంలో అభివృద్ధికి, బలమైన ఆర్థిక వ్యవస్థకు నిజమైన నిర్వచనం అన్వేషించవలసిన పరిస్థితులు ఉత్పన్నమైనాయి. జర్మనీ, జపాన్ దేశాలు రెండవ ప్రపంచ యుద్ధానంతరం వేగంగా అభివృద్ధి చెందడం జరిగింది. వినాశనం నుండి అభివృద్ధి సాధన దిశగా ఈ రెండు దేశాలు పరివర్తన చెందడానికి ప్రధాన కారణం ఆయా దేశాలు అనుసరించిన ఆర్థిక, పారిశ్రామిక, సాంకేతిక విధానాలే కారణం. ఎన్నో ఆర్థిక సంక్షోభాలు ఎదుర్కొంటున్నా నేటికీ అమెరికా డాలర్ విలువ పెరుగుతూనే ఉంది. ప్రపంచాన్ని డాలర్ శాసిస్తూనే ఉంది. 30.5 ట్రిలియన్ల డాలర్లతో అమెరికా ప్రపంచంలో అగ్ర ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతూనే ఉంది. చైనా 19.23 ట్రిలియన్ డాలర్లతో, జర్మనీ 4.74 ట్రిలియన్ల డాలర్లతో, జపాన్ 4.19 ట్రిలియన్ల డాలర్లతో బలమైన ఆర్థిక వ్యవస్థలను కలిగిఉన్నాయి. ఐ.ఎం.ఎఫ్ అంచనా ప్రకారం జపాన్ 4.186 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను అధిగమించి స్వల్ప వ్యత్యాసంతో ఇండియా 4.187 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో నాల్గవ ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. రాబోయే రెండు మూడేళ్లలో భారత్ జర్మనీని అధిగమించి మూడవ ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని నీతి ఆయోగ్ అంచనా వేసింది. అయితే భారత్‌లో ప్రజల జీవన ప్రమాణాల స్థాయి ఆశించినంతగా పెరగలేదనే అంచనాలున్నాయి. జపాన్ జనాభా 12కోట్లు, జర్మనీ 8.5 కోట్లు. ఈ రెండు దేశాలు ఎన్నో దశాబ్దాల క్రిందటే అభివృద్ధిబాటలో కొనసాగుతున్నాయి. 140 కోట్ల జనాభా గల భారత దేశం జపాన్, జర్మనీ ఆర్థిక వ్యవస్థలను అధిగమించడంలో ఆశ్చర్యంలేదు. ఎందుకంటే ఇవి భారత్‌తో పోల్చిచూస్తే జనాభా పరంగాను, భూవిస్తీర్ణంలోను చిన్నదేశాలు. అయినప్పటికీ ఈదేశాలుబలమైన పారిశ్రామిక దేశాలుగా ఎదిగాయి. భారత్ కంటే ఎన్నో రెట్లు భూవిస్తీర్ణం కలిగి, తక్కువ జనాభాతో అన్నిరంగాల్లో ముందంజలో ఉండి బలమైన ఆర్థిక వ్యవస్థగా ఉన్న అమెరికాను ఢీకొట్టడం భారత్‌కు ఇప్పట్లో సాధ్యమయ్యే పని కాదు. భారత దేశం బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదగాలంటే చైనాతో పోటీపడాలి. చైనా మాదిరి క్రమశిక్షణతో అన్ని రంగాల్లో స్వయం స్వావలంభన సాధించగలగాలి. అప్పులను తగ్గించుకోవాలి. ప్రజలపైభారం పడకుండా దేశంలోని అన్నిరాష్ట్రాలు తమ ఆదాయ మార్గాలను పెంచుకోవాలి. అనవసరమైన ఉచిత పథకాలకు స్వస్తి చెప్పాలి. ఇందుకు అన్ని రాజకీయ పక్షాలు అంగీకారం తెలపాలి. అప్పుల భారం తగ్గించుకుని ఆర్థిక వృద్ధి రేటును పెంపొందించుకోవాలి. భారత దేశం అప్పు 192 శాతం పెరిగింది. గతపదేళ్లలో 62లక్షల కోట్ల నుండి 181లక్షల కోట్లకు అప్పుపెరిగిందని 2025 ప్రథమంలో పేర్కొన్నారు. 2026నాటికి 196197 లక్షల కోట్లకు అప్పు చేరుతుందనే అంచనా ఉంది. అయితే కేంద్రం



మాత్రం అప్పుల భారం తగ్గిందని, ఆర్థిక వ్యవస్థ పుంజుకుందని పేర్కొనడంలో గల ఔచిత్యం ఏమిటో తెలియదు. ఐ.ఎం.ఎఫ్ అంచనాల ప్రకారం భారత్ అప్పు 212 లక్షల కోట్లు ఉంటుందని అవగతమవుతున్నది. భారత దేశ జి.డి.పిలో 83శాతం అప్పులే ఉండవచ్చని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. అయితే 2026నాటికి భారత్ అప్పు 200 లక్షల కోట్లు ఉంటుందని మరో అంచనాఉంది. భారత ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటుందనే ఆనందం అప్పుల కారణంగా ఆవిరైపోతున్నది. డాలర్ విలువ పెరిగిపోతూ భారతీయ రూపాయి వెలవెలపోవడం ఆందోళన కలిగిస్తున్నది. భారతీయ రూపాయితో పోల్చితే అమెరికా డాలర్ 90రూపాయలు దాటడం దేనికి సంకేతం? భారతీయుల ప్రస్తుత తలసరి ఆదాయం 2.4 లక్షలని అనధికార అంచనా. 2026 నాటికి భారతదేశ తలసరి జి.డి.పి 3200 డాలర్లుగా ఉండొచ్చని అంచనా. భారత దేశంలో ప్రతీవ్యక్తి మీద అప్పుభారం 2026 నాటికి 1.4లక్షలు ఉండవచ్చని అంచనా. ప్రభుత్వ అప్పులతో కలిపి దీనిపరిమాణం 2.2లక్షలకు చేరవచ్చు. భారత్ నాలుగవ ఆర్థిక వ్యవస్థగా అవతరించినా ట్రంప్ భారత్‌ను డెడ్ ఎకానమీగా అభివర్ణించడంలో గల ఆంతర్యమేమిటి? భారత్ ఆర్థికవ్యవస్థ ముఖ చిత్రం ఎలా ఉంది అనే నిజంతెలియాలి. దేశంలో హైవేలు పెరిగాయి. ప్రజలకు ఉపాధి అవకాశాలు లభిస్తున్న మాట వాస్తవం. ప్రపంచ దిగ్గజ కంపెనీలు భారత్‌కు రావడానికి ఎదురుచూస్తున్న సంగతిని కాదనలేము. ఒకప్పుడు భారత్ ను హేళన చేసిన దేశాలు ప్రస్తుతం భారత్ పట్ల సానుకూల దృక్పథం కలిగి ఉండడమే కాకుండా, భారత్‌తో ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాల కోసం ఎదురుచూస్తున్న మాట వాస్తవం. భారత్ జనాభా, యువత దేశానికివరం. అయితే ట్రంప్ భారత్‌పై అక్కసుతో విబేధాలు పెంచుకుంటున్నాడు. ప్రతీకార సుంకాలు పెంచుకుంటూపోతున్నాడు. రష్యాతో స్నేహం వద్దని భారత్‌ను హెచ్చరిస్తున్నాడు. అనేక రకాలుగా బెదిరిస్తున్నాడు. ఉగ్రవాద కార్యకలాపాలతో బెదిరించి, భారత్ చేతిలో చావు దెబ్బతిన్న పాక్ మాత్రం తన ధోరణి మార్చుకోకపోయినా, అమెరికా మాత్రం పాక్‌కు వంతపాడుతూ, ఆదేశానికి సహాయం అందించడానికే ప్రాధాన్యతనిస్తున్నది. ఇజ్రాయిల్ అరాచకత్వాన్ని అమెరికా ప్రోత్సహించింది. ఇరాన్ పై ప్రత్యక్ష దాడికి దిగింది. ఆ తర్వాత క్రమంలో ఇజ్రాయెల్ ఇరాక్‌ల మధ్య శాంతి ఒప్పందం కుదిరింది. ఉక్రెయిన్‌ను రెచ్చగొట్టి రష్యాపై ఇంతకాలం యుద్ధం కొనసాగించడానికి అమెరికా కారణమైనా, ప్రపంచ దేశాలు అమెరికాను నిందిం చడం లేదు. అమెరికాకు మిత్ర దేశంగా కొనసాగుతున్న భారత్‌ను ప్రస్తుతం ట్రంప్ శత్రువులా చూస్తున్నాడు. డోనాల్డ్ ట్రంప్ చేష్టలను భారత్ ఖండించడంలేదు కదా కనీసం స్పందించడం కూడాలేదు. ఇటీవల రష్యా అధ్యక్షుడు పుతిన్‌భారత్‌ను సందర్శించి ద్వైపాక్షిక సంబంధాలను మరింత మెరుగుపరచుకోవడమే కాకుండా, ఆయుధ ఒప్పందాలను కూడా కుదుర్చుకోవడం కూడా జరిగింది. యథాశక్తి అమెరికా తనఅక్కసు వెళ్ళగక్కుతూనే ఉంది. అయినా భారత్‌కు రష్యాతో గల చిరకాల స్నేహాన్ని భారత్ విడనాడలేదు. ట్రంప్ టారిఫ్ యుద్ధాన్ని తట్టుకుంటూనే, అమెరికాకు ఎదురు చెప్పకుండానే, భారత్ నొప్పించక తానొవ్వక... అనే రీతిలో తన వ్యూహాన్ని నిశ్శబ్దంగా అమలు పరచుకుంటూపోతున్నది. భారత్ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో దూసుకుపోతున్నా, అభివృద్ధి సాధిస్తున్నా, సాధించిన అభివృద్ధి ఫలాలు మధ్యతరగతికి అందడం లేదనే భావన వ్యాపించింది. కార్పొరేట్లు మరింత కుబేరులుగా మారుతున్నారన్నఅభిప్రాయం సర్వత్రా నెలకొన్నది. భారత్‌లో నేటికీ పేదరికం కొనసాగుతూనేఉంది. ప్రజలు ఆర్థికంగా బలోపేతమైతేనే నిజమైన అభివృద్ధిసాధించినట్టుగా భావించాలి. అభివృద్ధికి అర్థవంతమైన నిర్వచనం కావాలి. ప్రజలందరూ జీవించడానికి కనీసమౌలిక సదుపాయాలు కావాలి. పరిశుభ్రమైన త్రాగు నీరు, వ్యవసాయానికి సాగునీరు పుష్కలంగా అందుబాటులోఉండాలి. రైల్వే, రోడ్డు, సదుపాయాలు మరింతగా మెరుగుపడాలి. గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ప్రజలందరికీఉచిత విద్య అందించాలి. ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఆకలితో తనువు చాలించే పరిస్థితులు మారాలి. ఉచిత పథకాల వలన ప్రజలపై మోయలేని పన్నుల భారంపడతుండడం సముచి తంకాదు. గతంలో పోల్చిచూస్తే భారత్‌లోఉపాధి అవకాశాలు పెరిగిన మాట వాస్తవం. సర్వీసు రంగం, తయారీ రంగం పుంజుకున్న మాటయథార్థం. అయితే నేటికీ భారత్‌ను అభివృద్ధి చెందుతున్న దేశంగానే పరిగణిస్తున్నారే తప్పఅభివృద్ధి చెందిన దేశంగా భావించడం లేదెందుకు? ఈ పరిస్థితులను బేరీజు వేసుకుని భారత్ తన ఆర్థికపంథాను నిర్ణయించుకోవాలి. దేశంలోని సహజ సంపదను, యువశక్తిని సద్వినియోగం చేసుకుని ప్రపంచ దేశాలకుధీటుగా ఎదగాలి. ●

# పెన్షనర్ల సమస్యలకు ఏదీ పరిష్కారం?

మేకిరి దామోదర్

ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య అనుసంధాన కర్తలుగా మూడు-నాలుగు దశాబ్దాల పాటు అంకితభావంతో పనిచేసిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు పదవీ విరమణ అనంతరం పొందే పెన్షన్ అనేది దానం కాదు చట్టబద్ధ హక్కు. వారి చెమట, శ్రమ, అనుభవం దేశ నిర్మాణానికి పునాది. ఇలాంటి వృద్ధ ఉద్యోగుల కోసం ప్రతి సంవత్సరం డిసెంబర్ 17న జాతీయ పెన్షనర్స్ డే జరుపుకుంటారు. ఇది కేవలం ఒక ఉత్సవం కాదు వారికి గౌరవం, కృతజ్ఞత చాటి చెప్పే రోజు. ఈ సందేశాన్ని గుర్తు చేసుకుంటున్న వేళ, తెలంగాణలో పెన్షనర్లు ఎదుర్కొంటున్న పరిస్థితులు మాత్రం హృదయ విదారకంగా ఉన్నాయి. చెల్లించాల్సిన బకాయిలు శూన్యం. 2024 మార్చి నుంచి ఇప్పటి వరకు సుమారు 16 వేలమంది ఉద్యోగ-ఉపాధ్యాయ పెన్షనర్లకు చట్టబద్ధంగా ఇవ్వాల్సిన రిటైర్మెంట్ బకాయిలు, గ్రాట్యుటీ, కమ్యూటేషన్, జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐ, సరెండర్ లీవ్, లీవ్ ఎన్‌కాష్‌మెంట్ ఇవన్నీ ఒక్కరూపాయి కూడా విడుదల కాకపోవడం ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యానికి నిదర్శనం. జీవితాంతం క్రమశిక్షణతో సేవ చేసిన ఉద్యోగులకు రిటైర్మెంట్ రోజునే ఇవ్వాల్సిన మొత్తాన్ని ఎటూ తేల్చకుండా నెలల తరబడి నిలిపి వేయడం అమానవీయం కాదా? ఈ మొత్తాలు గృహం నిర్మించుకోవడానికి, వైద్యచికిత్సకు, అప్పుల చెల్లింపులకు ఉపయోగపడతాయని ఆశించిన వృద్ధులు నేడు అప్పుల దెబ్బకు, ఈఎంఐల ఒత్తిడిలో, అనారోగ్యంతో, మానసిక వేదనతో కుమిలిపోతున్నారు. వృద్ధాప్యంలో ఇలాంటి అవమానకర పరిస్థితి ఎవరికి రాకూడదు. ఆవేదనలో ఒత్తిడి గురైన కారణంగా ఇప్పటి వరకు సుమారు 28మంది పెన్షనర్లు మరణించడం ఈ సమస్య భయంకర తీవ్రతను చూపుతుంది. అయినప్పటికీ





ప్రభుత్వం స్పందించకపోవడం మరణాల కంటే భయంకరమైన విషయం. పెన్షనర్ల జీర్ణించుకోలేకపోతున్నారు. సేవలో ఉన్నప్పుడు ఉద్యోగుల కోసం పోరాడిన సంఘాలు, నేడు అదే పెన్షనర్ల సమస్యలపై నోరు విప్పకపోవడం ఘోర అవమానం. వారి డిమాండ్లు అధికారిక జాబితాల్లో కూడా లేకపోవడం పెన్షనర్లలో తీవ్ర వేదన కలిగిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉద్య మం ఈ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా 2024మార్చి తర్వాత పదవీ విరమణ చేసిన వృద్ధపెన్షనర్లు జిల్లాల వారీగా ఐక్యమై రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ -తెలంగాణ (2024-25) రూపంలో రాష్ట్రస్థాయిలో బకాయిల సాధన సమితిని ఏర్పాటు చేశారు. వైద్య సమస్యలతో, వయస్సుతో బాధపడుతున్నా ప్రజాస్వామ్య పద్ధతిలోఎమ్మెల్యేలు, మంత్రులు, సీఎంఒ వరకు వినతిపత్రాలు సమర్పించారు. వాగ్దానాలకే పరిమితమై, అమలు మాత్రం కనిపించకపోవడం నిరాశ కలిగిస్తోంది. డిసెంబర్ 17 నాడు మనం పెన్షనర్లకుకృతజ్ఞత తెలియజేసే వేళ తెలంగాణలో వేలాదిపెన్షనర్లు తమ హక్కుల కోసం రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఉండటం ఎంత దురదృష్టకరం? జాతీయ పెన్షనర్స్‌డే సందేశం స్పష్టం చేస్తుంది. పెన్షన్ భిక్షకాదు హక్కుదేశ నిర్మాణానికి సేవ చేసిన పెద్దలను తల్లిదండ్రుల్లా గౌరవించి వారికి రావాల్సిన బకాయిలను వెంటనే అందించడమే నిజమైన మానవీయ పాలనకు నిదర్శనం. ప్రజాప్రతినిధులు తమ వేతనాలు, అలవెన్సులు నిలిపివేస్తే? ఒకరోజు కూడా తట్టుకోవటం కష్టం. అయితే వేలాది వృద్ధుల రిటైర్మెంట్ బకాయిలను ఆర్థికలోటు పేరుతో నిలిపివేయడం ఎంత వరకు న్యాయం? రెండు మూడు పెన్షన్లు తీసుకునే వారు ఉన్న చోట, ఒక్క పెన్షన్‌కూ నోచుకోని వృద్ధులకు రిటైర్మెంట్ బకాయిలు ఆలస్యం కావడం మానవత్వానికి ప్రశ్న. ప్రజాస్వామ్యంలో చట్టబద్ధంగా ఇవ్వాల్సిన బకాయిలను ఇవ్వ కపో వడం వల్ల పెన్షనర్ల మరణాలకు ప్రభుత్వం బాధ్యత వహించాల్సిన పరిస్థితి నెలకొంటోంది. జాతీయ పెన్షనర్స్ డే సందేశాన్ని గౌరవించాలంటే రిటైర్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి. ప్రభుత్వం మాటలు కాదు? కార్యా చరణ చూపాలి. ●

# ప్రజావాక్కు



## దీర్ఘకాలిక సవాళ్లు

**భూవాతావరణంలో** చోటుచేసుకుంటున్న వేగవంతమైన మార్పులు ప్రకృతి విపత్తులను అరుదైన ఘటనలుగా కాకుండా, తరచూ ఎదురయ్యే సాధారణ ప్రమాదాలుగా మార్చేశాయి. ఈఏడాది దక్షిణాసియాలో కురిసిన అసాధారణవర్షాలు, వరదలు థాయిలాండ్, ఇండోనేషియా, శ్రీలంక వంటి దేశాలను తీవ్రంగా దెబ్బతీశాయి. వందలాది ప్రాణ నష్టం సంభవించగా, వేలకుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. ఈ విధ్వంసం, ప్రకృతి పట్ల మనం వ్యవహరించిన నిర్లక్ష్యానికి పర్యవసానమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారతదేశంలో మాత్రంప్రభుత్వయంత్రాంగం అనుభవం, ముందస్తు హెచ్చరికలు, సకాలంలో ప్రజలను తరలించడం, రక్షణ బృందాల సంసిద్ధ వలన ప్రాణ నష్టం కొంత వరకు తగ్గింది. ప్రజల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం ఒక సానుకూల పరిణామం.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## విద్యార్థులపై ఒత్తిడి పెంచకండి

**ప్రభుత్వ** పాఠశాలలు, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలను ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు నిర్వహించాలి. వాటి నిర్వహణ తీరును చూసి ప్రభుత్వ అనుమతితో, ఎలాంటి లాభాపేక్ష లేకుండా నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ హెక్టార్లలో నడపబడుతున్న ప్రైవేటు కార్పొరేట్ స్కూల్స్ ప్రభుత్వం విధిస్తున్న మార్గదర్శకాలు విధిగా పాటించాలి. కానీఅందుకు విరుద్ధంగా ఈరోజుల్లో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు తీరును ప్రభుత్వ పాఠశాలల్లో కళాశాలల్లో విద్యార్థిని విద్యార్థుల మీద ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మీద రుద్దాలని ఉన్నతాధికారులు చూడడం సరి అయినది కానే కాదు.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## రైజింగ్ తెలంగాణ

**స్థానిక సంస్థలు** ఎన్నికలు ఒకరకంగా ప్రభుత్వానికి హెచ్చరికలు పంపుతున్నాయి. ఎంఎల్ఏల ఇలాకాలలో కూడా విపక్షం జెండా ఎగురుతున్న నేపథ్యాలు చూస్తున్నాం. భారత రాష్ట్ర సమితికి మళ్లీ జీవం పొసే దిశగా ఈ ఫలితాలు ఉంటున్నాయి. భారత రాష్ట్ర సమితిని శాసన సభ ఎన్నికలలో ఓడించిన గ్రామీణ ప్రజానీకం ఇప్పుడు అధికార పార్టీకి హెచ్చరికలు పంపుతున్నారు.

- భారత అవినాష్, జనగామ్

## నిజాయితీకి తూట్లు..

**ఆంధ్రప్రదేశ్** ఇంటర్ విద్యా వ్యవస్థలో రెగ్యులర్, ఎం.టి.ఎస్, పార్ట్ టైం, కాంట్రాక్ట్, గెస్ట్ అని ఐదు రకాల నియామకాలతో ప్రభుత్వం ద్వారా తరగతులు నడుస్తున్నాయి. అందరు చేసేది పని ఒకటే. కాని వేతనాల వ్యత్యాసం కొండకు కొమ్మకు ఉన్నంత ఉంటుంది. వీరిలోనే అన్నిరకాల ఉన్నత విద్యావంతులున్నప్పటికీ గౌరవ మర్యాదల్లో కూడా చాలా వ్యత్యాసముంటుంది. ఏదో ఒక రూపంలో పని చేయించుకొని పబ్బం గడుపుకొనే ధోరణే తప్ప మానవతా దృక్పథంతో ఆలోచించేవారు లేరు. అంతేకాదు గెస్ట్‌లెక్చరర్ల వంటి కొన్ని నియామకాలు, అనుభవానికి, ఉన్నత విద్యలకు, అవకాశమివ్వాలని ఉన్నతాధికారుల గైడెన్స్ ఉన్నప్పటికీ, ప్రజాప్రతినిధులు సిఫారసు చేసినప్పటికీ లక్ష్యపెట్టక అక్కడి అధికారులు లంచాలు, బంధుప్రీతితో తన జాబులో పనిలా తమకనుకూలురను నియమించుకొని నిజాయితీకి తూట్లు పొడిచారు.

- డి. అప్పలనాయుడు, చీపురుపల్లి

## మాతృభాషలో విద్యకు ప్రాధాన్యమివ్వాలి

**భారత** విద్యావ్యవస్థలో రోటు లెర్నింగ్ పద్ధతి ఇంకా ప్రబలంగా ఉంది. విద్యార్థులు పాఠ్యాంశాలను కంఠస్థం చేయడంలోనే పరిమితం అవ్వడంతో, వారిఆలోచన శక్తి, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు పరిమితమవుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చేందుకు సృజనాత్మకత, లేటరల్ థింకింగ్, సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి అత్యవసరం. విద్య పరీక్షల మార్కులకు మాత్రమే పరిమితం కాకుండా, విద్యార్థుల మేధో వికాసానికి దోహదపడేలా ఉండాలి. ప్రపంచంలోని ఉత్తమవిద్యా విధానాలు వ్యక్తిత్వ వికాసం, భారత విద్యలో కూడా ఇలాంటి మార్పులు అవసరం. పాఠ్యాంశాల్లో సృజనాత్మక ప్రాజెక్టులు, ఆవిష్కరణాత్మకపనులు, సమస్యల పరిష్కారంపై కార్యకలాపాలుండాలి..

- కె.ఎల్.రామారావు, హైదరాబాద్

## వైద్యులకు సదుపాయాలు కల్పించాలి


**వైద్యుడు** మనిషి ప్రాణం కాపాడేదేవుడు. ఆ అవకాశం అందరికీ రాదు. వైద్య విద్య తర్వాత ఉన్నత పట్టా పొందిన వారికి సీనియారిటీ, మెరిట్ ప్రకారం వైద్యుల ఖాళీలు గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో కూడా ఉండొచ్చు. ఆ పోస్టులకు వారిని నియామకం జరిగినప్పుడు పట్టణ ప్రాంతాల్లో ఉన్న సదుపాయాలు అక్కడ ఉండవు. అక్కడి ప్రజలకు ప్రభుత్వ వైద్యశాలే శరణ్యం. విధి నిర్వహణ ఒక అవకాశంగా తీసుకొని, సేవ చేయాలి.

-బి. మేఘానాధం, విశాఖపట్నం

# కనురెప్పలే కాటేస్తే కాపెవ్వరు కంటికి!

పూసాల సత్యనారాయణ

ప్రజా ప్రతినిధులే ప్రభుత్వ భూములు ఆక్రమించితే ప్రజలకు రక్షణ సంక్షేమం ఇంకెక్కడా? హైదరాబాద్ జిహెచ్ఎంసి పరిధిలోని చెరువులు పార్కులు, లేఅవుట్‌లోని ఖాళీస్థలాలు, ఆటస్థలాలు, నాలాలు, రహదారులు, ఫుట్‌పాత్‌లు, క్రమేణా ఆక్రమణలకు గురై ప్రజానీకానికి నష్టంజరుగుతూఉంటే పాలకులు బాహుబలి సినిమాలా చూస్తున్నారా? రాజకీయాలకు అతీతంగా చెప్పాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రాను ఏర్పాటు చేసి 'డేర్‌అండ్ డైనమిక్ లీడర్'అనిపించుకున్నారు. నీతి నిజాయితీగా పనిచేసి రాష్ట్రపతి గ్యాలంటరీ అవార్డ్ తీసుకున్న రంగనాథ్ గారిని హైడ్రా కమిషనర్ నియమించడం హర్షించదగిన విషయం. హైదరాబాద్ ప్రభుత్వ భూములకు రక్షణ కవచంగా పనిచేస్తుందని ప్రసార మాధ్యమాలు చేసే రుజువు చాలదా! రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా 50,000 కోట్లు విలువైన ప్రభుత్వ భూములను ఆక్రమణదారుల నుండి తిరిగి స్వాధీనం చేసుకోవడం అంటే చరిత్ర తిరిగి రాసినట్లే కదా! ఫిర్యాదులు రాగానేవెంటనే స్పందించి చర్యలు చేపట్టే ఉన్నతాధికారులు జల్లెడ పట్టినా కనబడ్డారా! ఒక్క రంగనాథ్ హైడ్రా కమిషనర్ తప్ప. ప్రభుత్వ ఖజానా ఖాళీ చేసే వారేకాని ఆదా చేసి ప్రజా సంక్షేమాలకు ఖర్చు పెట్టే పాలకులు ఉంటే ఒట్టు. అప్పులు చేసిగ్యారంటీ పథకాలు కూడా అమలు చేయని రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు? నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటడానికేనా? తళుకు బెళుకు ఉన్నతాధికారులు ఎంత మంది ఉంటే ఏమి లాభం? కొరడా ఝళిపించి ప్రభుత్వానికి ఆదాయం తెచ్చి పెట్టడం ఒక్కటే కాదు నీటి కొరత తీర్చుకుంటూ వరద ముప్పు నుండి కాపాడు దృశ్యాలు కొనియాడదగినవికాదా? ప్రకృతిని కొల్లగొట్టే వారే కాని దానికి పాలిచ్చి పెంచిపోషించే వారేరి? రక్షించే వారు ముక్కోటి దేవతలు కళ్ళముందు కదలాడే హైడ్రానే నండోయి ! అభివృద్ధి పేర కొండలు కోనలు, నదులు ధ్వంసం చేసేది ఎవరు? భూకంపాలు సునామీ సృష్టించే వారెవ్వరు? ప్రజోపకరమైన పనులు చేస్తుంటే రాజకీయాలకతీతంగా వెన్నుతట్టి ప్రోత్సహించే వారేరి? భారీ వర్షాల్లో వరదలు ముప్పు తప్పించిన ప్రభుత్వాలు ఉన్నాయా! హాల్‌చల్ చేసి సైలెంట్‌గా ఉండే అధికారులే కదా ! అందుకే 'యాదర్థ వాది లోక విరోధి'



అన్నారు. బాల్ లింగంపల్లి, శ్రీనగర్ బస్తీ వాసులు ర్యాలీలుతీసి హైడ్రాకు అభినందనలు తెలుపుతూ ప్లకార్డులు ప్రదర్శించడం హైడ్రా విజయానికి సంకేతమే మరి ! వర్షంపడితే నడుం లోతు నీటిలో బస్తీనీ వరద ముంచెత్తేది. హైడ్రాకు ఫిర్యాదు చేయగానే వరద ముప్పు తప్పించి దశాబ్దాలుగా ఉన్న సమస్యను పరిష్కారం చేసినారని కాలని వాసులు హైడ్రా చర్యలను అభినందనలతో ముంచెత్తి దసరా దీపావళి సంబరాలు చేసుకున్నారే? స్థానిక ప్రజా ప్రతినిధులు వరద కాలువను ఆక్రమించి మళ్లించడం వలన వరదలు ఇంటిలోకి రావడంతో ఇబ్బంది పడ్డామని బాధితులు చెప్పడం స్థానిక నాయకులకు సిగ్గుచేటు కాదా ! హైదరాబాద్ శివారు ప్రాంతంలోని చెరువు కుంటలు, నాలాలు, కబ్జాల నుండి విముక్తి చేయడం ఎవరి తరం? వందల కోట్ల రూపాయల ప్రభుత్వ ఆక్రమణ భూములను విడిపించి తెలంగాణ కోటి రత్నాల వీణ మీటింది ఎవరు? ఆ ఘనత హైడ్రాకు కాక ఇంకెవ్వరికీ ? భాగ్యనగరానికి చెరువులు, కుంటలు అందమైన అలంకారం ఆకర్షణీయం కాదా ? గండిపేట మండలం మణికొండ మునిసిపాలిటీ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో ఉన్న 1600 గజాల స్థలంలోని పార్కును ఆక్రమణ నుండి విముక్తి చేయిస్తే స్థానికుల కళ్లలో ఆనందం వెల్లివిరియలేదా ? ఆక్రమణ దారుల గుండెల్లో రైళ్లు పరుగులు తీయించింది హైడ్రానే కదా! ర్యాలీలు ప్రదర్శనలతో హైడ్రా పై దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టింది ప్రజలే కదా ? చెరువులు, కుంటలు, కబ్జా చేసుకొని వ్యాపారం చేసే బడాబాబులు వరద ముంపునకు కారణం కాదా ?వారిని దేశద్రోహులు అనవచ్చా ! భారత శిక్షా స్మృతి ప్రకారం ఏ నేరం కింద పరిగణించవచ్చు? కఠిన శిక్షలకు దుబాయ్‌లోని రాజుల వద్దనేర్చుకోవాలి. పేదలు మాత్రం బఫర్ జోన్‌లోనే గుడిసెలు వేసుకొని చెరువులను ఏడిపించడం ఎందుకు? వారికి మద్దతుగా రాజకీయ నాటకాలుచేసే పార్టీలు మాత్రం అధికారంలో ఉన్నప్పుడు చేసిన నిర్వాకంఏమి? బతుకమ్మకుంట, తమ్మిడి కుంట, నల్లచెరువు, సున్నం చెరువులకు జీవంపోసి పూర్వవైభవానికి దారులు చూపింది 'హైదరాబాద్ డిసాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ'కాదా ? చెరువు, కుంటలు నిండు కుండాలా ఉండాలి. బతుకమ్మ బోనాల పండుగలు మత్తడి దుంకాలి. దీపావళి దసరాలు గుస్సాడి నాట్యం చెయ్యాలి. రంజాన్, క్రిస్టమస్ ప్రార్థనలు ఆకాశంలో మార్మోగాలి. మూసినదీ మురుగు వాసన లేక మురిసి మురిసి పోవాలి. హైడ్రా అంటే అభయహస్తమే నండోయి! హై డ్రామా మాత్రం కాదండోయ్ ! ●

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

17-12Pg5.qxd:17-12Pg5.qxd 1/1/02 6:05 AM Page 1



# కోల్‌కతా మెస్సీ ఘటన: క్రీడామంత్రి రాజీనామా



**కోల్‌కతా, డిసెంబర్ 16:** అర్జెంటీనీ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి పర్యటన వేళ కోల్‌కతా స్టేడియంలో ఉద్రిక్తతలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనపై బెంగాల్ ప్రభుత్వం దర్యాప్తు చేస్తున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర క్రీడల మంత్రి అరూప్ బిశ్వాస్ తన పదవికి రాజీనామా చేశారు. స్టేడియంలో గందరగోళం విషయంలో ఆయనపై తీవ్ర విమర్శలు వస్తుండడంతో ఈ ఘటనపై న్యాయబద్ధంగా దర్యాప్తు జరిగేందుకు వీలుగా తాను రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి తన రాజీనామా లేఖను పంపినట్లు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న విచారణ కమిటీ సూచనల మేరకు బెంగాల్ ప్రభుత్వం డిజిపి రాజీవ్‌కుమార్, బిధాన్‌నగర్ పోలీస్ కమిషనర్ ముఖేశ్‌కుమార్, యువజన వ్యవహారాలు క్రీడాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజేశ్ కుమార్ సిన్హాలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఘటనలో లోపాలపై 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. బిధాన్‌నగర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అనీష్ సర్కార్‌ను విధుల నుంచి సస్పెండ్ చేసి, శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వెల్లడించారు. భారత పర్యటనలో భాగంగా కోల్‌కతా స్టేడియానికి వచ్చిన మెస్సి కొన్ని నిమిషాల్లోనే అక్కడి నుంచి వెళ్లిపోవడంతో ప్రేక్షకులు ఆగ్రహానికి గురయ్యారు. కొంత మంది బారికేడ్లను దాటి మైదానంలోకి దూసుకెళ్లారు. క్రీడాశాఖమంత్రి అరూప్ బిశ్వాస్, ఈవెంట్ నిర్వాహకుడు శతద్రు దత్తాను అరెస్టు చేయాలని నినాదాలు చేశారు. దీంతో ఈ ఘటనపై దర్యాప్తుకు రాష్ట్ర ప్రభుత్వం విచారణ కమిటీని ఏర్పాటు చేసింది.

# ఐదేళ్లూ సిఎం నేనే..

## అసెంబ్లీలో సిద్ధరామయ్య ప్రకటన

**బెంగళూరు, డిసెంబరు 16:** కర్ణాటక రాజకీయాల్లో ముఖ్యమంత్రి పదవి మార్పుపై జరుగుతున్న ప్రచారానికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అసెంబ్లీ వేదికగా ముగింపు పలికారు. ప్రజలు తనను ఐదేళ్ల కాలానికి ఎన్నుకున్నారని, పూర్తికాలం తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని మంగళవారం శాసనసభలో ఆయన తెగేసి చెప్పారు. ఉప ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ సీఎం రేసులో ఉన్న నేపథ్యంలో సిద్ధరామయ్య చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. గతంలో సీఎం పదవి మార్పుపై అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటానని చెప్పిన సిద్ధరామయ్య, ఇప్పుడు అందుకు భిన్నంగా మాట్లాడటం గమనార్హం. అసెంబ్లీ సమావేశాల్లో డీసీసీ బ్యాంకుల ద్వారా రైతులకు రుణాల పంపిణీలో వివక్ష జరుగుతోందన్న అంశంపై చర్చ జరిగింది. ముఖ్యంగా సిద్ధరామయ్య సన్నిహితుడు కేఎన్ రాజన్న ప్రాతినిధ్యం వహిస్తున్న మధుగిరి, డీకే శివకుమార్ మద్దతుదారుడైన హెచ్‌డీ రంగనాథ్ ప్రాతినిధ్యం వహిస్తున్న కుణిగల్ నియోజక వర్గాల ప్రస్తావన వచ్చింది. ఈ సమయంలో జోక్యం చేసుకున్న ప్రతిపక్ష నేత ఆర్. అశోక్, ఇది కాంగ్రెస్‌లోని అంతర్గత కలహాల ఫలితమేమోనని వ్యాఖ్యానించారు. దీనికి సిద్ధరామయ్య బదులిస్తూ అగ్నికి ఆజ్యం పోసే పనులు చేయవద్దని హితవు పలికారు. అయితే, పార్టీలో అగ్గి ఉందని ముఖ్యమంత్రే ఒప్పుకున్నారని అశోక్ ఎద్దేవా చేశారు. తాను కేవలం సామెత మాత్రమే చెప్పానని సిద్ధరామయ్య స్పష్టం చేసినప్పటికీ, బీజేపీ ఎమ్మెల్యేలు ఈ అంశాన్ని వదల్లేదు. కాంగ్రెస్‌లో కొందరు నేతలు సీఎం అయ్యేందుకు ప్రత్యేక పూజలు, యాగాలు చేస్తున్నారని అశోక్ విమర్శించారు. దీనిపై సిద్ధరామయ్య తీవ్రంగా స్పందిస్తూ, తమ ప్రభుత్వానికి ఎలాంటి ధోకా లేదని, 140 మంది ఎమ్మెల్యేలు తనతోనే ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా తమ నేతలు రెచ్చిపోరని అన్నారు. ఈ క్రమంలో అశోక్ సూటిగా మీరు నిజంగా పూర్తికాలం సీఎంగా ఉంటారా అని ప్రశ్నించారు. దీనికి సిద్ధరామయ్య బదులిస్తూ, వినండి ప్రజలు మమ్మల్ని ఐదేళ్లపాటు ఆశీర్వదించారు. పూర్తికాలం నేనే ముఖ్యమంత్రిగా ఉంటానని నిక్కచ్చిగా తేల్చిచెప్పారు.

# ఇమ్రాన్‌ను జైల్లో పెట్టి.. మునీర్‌కు సర్వాధికారాలా?

## ఐక్యరాజ్యసమితిలో పాక్‌ను ఎండగట్టిన భారత్



**న్యూయార్క్, డిసెంబరు 16:** ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో దాయాది పాకిస్థాన్‌ను భారత్ మరోసారి ఎండగట్టింది. శాంతి గురించి బహిరంగంగా చర్చ సందర్భంగా జమ్మూ కాశ్మీర్ అంశాన్ని ప్రస్తావించిన పాక్‌కు భారత్ గట్టిగా బదులిచ్చింది. పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను జైలుకు పంపి.. అతడికి విరోధి అయిన ఆసిమ్‌మునీర్‌కు సర్వాధికారాలు ఇచ్చిన ఘనత ఆ దేశానికే దక్కుతుందంటూ చురకలంటించింది. 'లీడర్‌షిప్ ఫర్ పీస్' అనే అంశంపై ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో బహిరంగ చర్చ జరిగింది. ఈ చర్చ సందర్భంగా పాక్ ప్రతినిధి ఆసిమ్ ఇఫ్తికార్ అహ్మద్ మాట్లాడుతూ.. జమ్మూకాశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు. అంతేకాదు సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ ఏకపక్షంగా నిలిపివేసిందంటూ ఆరోపణలు చేశారు. పాక్ వ్యాఖ్యలపై భారత్ ధీటుగా బదులిచ్చింది. ఈ మేరకు ఐరాస భారత్ శాశ్వత ప్రతినిధి హరీశ్ పర్వతనేని మాట్లాడుతూ.. జమ్మూ కాశ్మీర్, లద్దాఖ్‌లు భారత్‌లో అంతర్భాగమని, వాటిని విడదీయలేమని పునరుద్ఘాటించారు. భారత్‌కు, దేశంలోని ప్రజలకు హానికలిగించడంపైనే పాక్ దృష్టి ఉంటుందని విమర్శించారు.ఇక సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ ఎందుకు ముగించిందో కూడా ఈ సందర్భంగా హరీశ్ పర్వతనేని వివరించారు. భారత్ 65 యేళ్ల కిందట విశ్వాసం, సంకల్పం, స్నేహ స్ఫూర్తితో సింధూ జలాల ఒప్పందం కుదుర్చుకుందని గుర్తు చేశారు. ఈ ఆరున్నర దశాబ్దాలుగా భారత్‌పై పాక్ మూడు యుద్ధాలు, వేలాది ఉగ్రదాడులకు పాల్పడి ఒప్పందాన్ని ఉల్లంఘించిందని మండిపడ్డారు. గత నాలుగు దశాబ్దాల్లో పాక్ జరిపిన ఉగ్రదాడుల్లో పదివేల మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పారు. ఈ యేడాది ఏప్రిల్‌లో జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని కూడా పర్వతనేని హరీశ్ ప్రస్తావించారు. ఈ దాడిలో ఓ విదేశీయుడు సహా 26 మంది పౌరులు మరణించినట్లు గుర్తు చేశారు. అందుకే ప్రపంచ ఉగ్రవాదానికి కేంద్రంగా ఉన్న పాకిస్థాన్.. ఉగ్రవాదానికి మద్దతు ముగించే వరకూ ఈ ఒప్పందాన్ని నిలుపుదల చేస్తామని ప్రకటించినట్లు వివరించారు. పాక్ ఉగ్రవాదం ఏ రూపంలో వచ్చిన భారత్ దాన్ని శక్తిమంతంగా ఎదుర్కొంటుందన్నారు.

# ఎంజిఎన్‌రేగా పేరు మార్పుపై ప్రియాంక తీవ్ర నిరసన

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ లోక్‌సభలో వికసిత్ భారత్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్లు2025ను ప్రవేశపెట్టారు. ఈ బిల్లును కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకించింది. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా ఈ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లోక్‌సభలో రూల్ 72(1) కింద ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు ప్రియాంక తెలిపారు. గత 20 ఏళ్లుగా గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పిస్తూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిన చట్టాన్ని బలహీనపరిచే కొత్త బిల్లును మేం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. కొత్త చట్టం ప్రకారం డిమాండ్ ఆధారిత నిధుల కేటాయింపు విధానాన్ని రద్దు చేసి, కేంద్రమే ముందుగా నిధులు నిర్ణయించేలా మార్పులు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. దీనివల్ల గ్రామ సభల పాత్ర కూడా బలహీనపడుతుందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.

చాలా రాష్ట్రాలకు కేంద్రం వాటాను 60 శాతానికి తగ్గించడం వల్ల ఇప్పటికే జీఎస్టీ బకాయిల కోసం ఎదురుచూస్తున్న రాష్ట్రాలపై మరింత భారం పడుతుందని ప్రియాంక ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ట్రెజరీ బెంచీల నుంచి కుటుంబం గురించి ఒకరు వ్యాఖ్యానించగా మహాత్మా గాంధీ నా కుటుంబ సభ్యుడు కాదు, కానీ నా కుటుంబ సభ్యుడి లాంటి వారు. దేశం మొత్తం అలాగే భావిస్తుందని ఆమె గట్టిగా బదులిచ్చారు. మరోవైపు, ఈ విమర్శలపై ప్రభుత్వ వర్గాలు స్పందిస్తూవికసిత్ భారత్ 2047 లక్ష్యానికి అనుగుణంగానే ఈ బిల్లును రూపొందించినట్లు తెలిపాయి.

# గాంధీ ఉపాధి పథకానికి చెల్లుచీటీ!



**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** దేశ గ్రామీణ ఉపాధి వ్యవస్థలో భారీ మార్పులకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రెండు దశాబ్దాలుగా అమల్లో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో సరికొత్త చట్టాన్ని తీసుకురానుంది. "వికసిత భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్)" బిల్లు, 2025 పేరుతో రూపొందించిన ఈ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. వికసిత భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా గ్రామీణ ఉపాధి, అభివృద్ధి కార్యక్రమాలను తీర్చిదిద్దడమే ఈ కొత్త చట్టం ముఖ్య ఉద్దేశం. ఉపాధి హామీ చట్టం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపడినప్పటికీ, దాని అమలులో అనేక నిర్మాణాత్మక లోపాలు ఉన్నాయని కేంద్రం భావిస్తోంది. నిధుల దుర్వినియోగం, డిజిటల్ హాజరును పక్కదారి పట్టించడం, చేపట్టిన పనులకు, పెట్టిన ఖర్చుకు పొంతన లేకపోవడం వంటి సమస్యలు వ్యవస్థను బలహీనపరిచాయని పేర్కొంది. ఈ నేపథ్యంలోనే పాత చట్టాన్ని రద్దు చేసి, మరింత ఆధునిక, పారదర్శక విధానాలతో కూడిన కొత్త చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఏర్పడిందని వివరించింది. ప్రస్తుత ఉపాధి హామీ పథకం కింద ప్రతి గ్రామీణ కుటుంబానికి ఏడాదికి 100 రోజుల పని దినాలు కల్పిస్తుండగా, కొత్త బిల్లులో దీనిని 125 రోజులకు పెంచారు. నైపుణ్యం అవసరం లేని పనులు చేయడానికి ముందుకొచ్చే వయోజన సభ్యులకు ఈ గ్యారెంటీ వర్తిస్తుంది. నిధుల కేటాయింపులో మార్పు: ప్రస్తుతం అమల్లో ఉన్న ఉపాధి హామీ చట్టం ప్రకారం, నైపుణ్యం లేని కార్మికుల వేతనాల ఖర్చును పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరిస్తోంది. పనులకు అవసరమైన సామగ్రి ఖర్చులో నాలుగింట మూడు వంతులు (75 శాతం), నైపుణ్యం కలిగిన, పాక్షిక నైపుణ్యం ఉన్న కార్మికుల వేతనాల్లో నాలుగింట మూడు వంతుల వాటాను కూడా కేంద్రమే అందిస్తోంది. సాధారణ రాష్ట్రాల్లో కూలీల వేతనాల చెల్లింపులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా 60:40 నిష్పత్తిలో ఉంటుంది. ప్రత్యేక కేటగిరీ ప్రాంతాలకు ఇది 90:10గా ఉంటుంది. నిరుద్యోగ భృతిని మాత్రం రాష్ట్రాలే చెల్లించాల్సి ఉంటుంది.

### ఆ స్థానంలో కొత్త పథకం తెస్తున్న ఎన్డీయే సర్కారు

వ్యవసాయ పనులు ఎక్కువగా ఉండే కాలంలో కూలీల కొరతను నివారించేందుకు రాష్ట్రాలకు కొత్త అధికారాన్ని కల్పించారు. ఒక ఆర్థిక సంవత్సరంలో గరిష్ఠంగా 60 రోజుల పాటు పనులను నిలిపివేయవచ్చు. ఈ 60 రోజులు నిరంతరాయంగా ఉండాల్సిన అవసరం లేదు. మిగిలిన రోజుల్లో కార్మికులకు పూర్తి 125 రోజుల పని కల్పించాల్సి ఉంటుంది. కూలీలకు ప్రతి వారం వేతనాలు చెల్లించాలని, గరిష్ఠంగా పదిహేను రోజులకు మించి ఆలస్యం చేయరాదని బిల్లులో స్పష్టంగా పేర్కొన్నారు. కొత్త వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు ఆధునిక సాంకేతికతను వినియోగించనున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత మోసాల గుర్తింపు, జీపీఎస్, మొబైల్ ఆధారిత పర్యవేక్షణ, రియల్‌టైమ్ డాష్‌బోర్డులు, మెరుగైన సోషల్ ఆడిట్‌లు వంటివి అమలు చేయనున్నారు. కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో పర్యవేక్షణ కమిటీలు కూడా ఏర్పాటు కానున్నాయి. ఈ చట్టం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉత్పాదక ఆస్తుల కల్పన, నీటి భద్రత, మౌలిక వసతుల కల్పన పెరుగుతుంది. తద్వారా గ్రామీణుల ఆదాయాలు పెరిగి, ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది. వలసలు తగ్గుముఖం పడతాయి. విత్తనాలు వేసే, పంట కోతల సమయంలో 60 రోజుల పాటు పనులకు విరామం ఇవ్వడం వల్ల వ్యవసాయ పనులకు కూలీల కొరత ఉండదు. నీటిపారుదల పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల భూగర్భ జలాలు పెరిగి, ఎక్కువ కాలం పంటలు పండించే అవకాశం కలుగుతుంది. 125కి పెరగడంతో కూలీల వార్షిక ఆదాయం పెరుగుతుంది. ప్రతి వారం వేతనాలు చెల్లించడం, గరిష్ఠంగా పదిహేను రోజుల్లోపు చెల్లింపులు పూర్తిచేయాలనే నిబంధన వారికి ఆర్థిక భరోసా ఇస్తుంది.

# నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌కు ఊరట

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. ఈ సందర్భంగా దర్యాప్తు తీరుపై న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈడీ అధికారులు ఏ ఎఫ్ఐఆర్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారని కోర్టు ప్రశ్నించింది. కేవలం బీజేపీ నేత సుబ్రమణియన్ స్వామి ఇచ్చిన ప్రైవేట్ ఫిర్యాదు ఆధారంగా నమోదైన కేసులో ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోలేమని స్పష్టం చేసింది. మేజిస్ట్రేట్ ఇచ్చిన సమన్ల ఆదేశాల మేరకు కాకుండా, ఎఫ్ఐఆర్ ఆధారంగానే కేసు విచారణ జరగాలని పేర్కొంది. అయితే, ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగించడానికి ఈడీకి న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. దర్యాప్తును నిలిపివేయలేదని స్పష్టం చేసింది.

అదే సమయంలో, ఈ దశలో నిందితులుగా ఉన్న సోనియా, రాహుల్ గాంధీలకు ఎఫ్ఐఆర్ కాపీని పొందే అర్హత లేదని కూడా కోర్టు పేర్కొనడం గమనార్హం. తాజా పరిణామంతో గాంధీ కుటుంబానికి ఈ కేసులో కొంత ఉపశమనం లభించినట్లయింది.

# అత్యవసర లాండింగ్‌లో కుప్పకూలిన విమానం

## ఏడుగురు సజీవదహనం



**మెక్సికోసిటీ, డిసెంబరు 16:** మెక్సికోలో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. అత్యవసర ల్యాండింగ్ చేసేందుకు ప్రయత్నిస్తూ ఓ ప్రైవేట్ విమానం కుప్పకూలిన ఘటనలో ఏడుగురు దుర్మరణం పాలయ్యారు. ఈ విషయాన్ని మెక్సికో స్టేట్ సివిల్ ప్రొటెక్షన్ కోఆర్డినేటర్ అడ్రిన్ హెర్నాండెజ్ అధికారికంగా ధ్రువీకరించారు. మెక్సికో సిటీకి పశ్చిమాన సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న టొలుకా ఎయిర్‌పోర్ట్‌కు సమీపంలోని శాన్ మాటియో అటెంకో అనే పారిశ్రామిక ప్రాంతంలో ఈ దుర్ఘటన జరిగింది. పసిఫిక్ తీరంలోని అకాపుల్కో నుంచి బయల్దేరిన ఈ విమానంలో ఇద్దరు సిబ్బంది, ఎనిమిది మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రమాదం జరిగిన చాలా గంటల తర్వాత కూడా ఏడు మృతదేహాలను మాత్రమే గుర్తించినట్లు అధికారులు తెలిపారు. సమీపంలోని సాకర్ మైదానంలో విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేసేందుకు పైలట్ ప్రయత్నించినట్లు తెలుస్తోంది. అయితే, అదుపుతప్పిన విమానం ఓ వాణిజ్య భవనం పైకప్పును బలంగా ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా భారీగా మంటలు చెలరేగాయి. ముందుజాగ్రత్త చర్యగా ప్రమాద స్థలం నుంచి సుమారు 130 మందిని ఖాళీ చేయించినట్లు శాన్ మాటియో అటెంకో మేయర్ అనా మునిజ్ వెల్లడించారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

## బ్రెజిల్‌లో ఈదురుగాలులకు కూలిపోయిన

# 'స్టాట్యూ ఆఫ్ లిబర్టీ'

**బ్రాసిలియా, డిసెంబరు 16:** బ్రెజిల్‌లో భారీ ఈదురు గాలుల కారణంగా ఓ షాపింగ్ స్టోర్ వెలుపల ఏర్పాటు చేసిన స్టాట్యూ ఆఫ్ లిబర్టీ నమూనా విగ్రహం కుప్పకూలింది. గ్వాబా నగరంలో నిన్న ఈ ఘటన చోటుచేసుకుంది. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. పోర్టో అలెగ్రె మెట్రోపాలిటన్ ప్రాంతంలోని "హవన్" రిటైల్ స్టోర్ కార్ పార్కింగ్ ఏరియాలో ఈ 24 మీటర్ల ఎత్తైన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆ ప్రాంతంలో గంటకు 90 కిలోమీటర్లకు పైగా వేగంతో బలమైన గాలులు వీచాయి. ఈ గాలుల ధాటికి తట్టుకోలేక విగ్రహం నెమ్మదిగా పక్కకు ఒరిగి, పార్కింగ్‌లో ఉన్న వాహనాల సమీపంలో కూలిపోయింది. ఈ ఘటనపై హవన్ స్టోర్ యాజమాన్యం ఒక ప్రకటన విడుదల చేసింది. దేశంలో నిర్దేశించిన సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగానే విగ్రహాన్ని నిర్మించామని, అయినప్పటికీ అంతర్గత విచారణ జరుపుతున్నామని తెలిపింది. ప్రమాదాన్ని ముందే పసిగట్టి ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించడం వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని పేర్కొంది. బ్రెజిల్ అధికారులు కూడా ఈ ఘటనపై విచారణ చేపట్టారు. స్థానిక అధికారులు వేగంగా స్పందించారని గ్వాబా మేయర్ మార్సెలో మరానటా ప్రశంసించారు. వాతావరణ శాఖ ముందుగానే ఈ ప్రాంతంలో తుపాను హెచ్చరికలు జారీ చేసింది. శీతల గాలుల ప్రభావంతో ఈ పరిస్థితి ఏర్పడిందని, ఇవాళ్టి నుంచి వాతావరణం మెరుగుపడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# మంటల్లో కాలి బస్సులు బుగ్గి.. 13 మంది మృత్యువాత

**లక్నో, డిసెంబరు 16:** ఉత్తరప్రదేశ్‌లోని మథుర వద్ద ఢిల్లీ-ఆగ్రా ఎక్స్‌ప్రెస్ హైవేపై ఘోర ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. మంగళవారం తెల్లవారుజామున పొగమంచు కారణంగా బస్సులు, కార్లు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. ఆ తర్వాత భారీగా మంటలు చెలరేగి.. వాహనాలు దగ్ధమయ్యాయి. ఈ దుర్ఘటనలో మృతుల సంఖ్య 13కు పెరిగినట్లు అధికారులు తాజాగా తెలిపారు. ఈ ప్రమాదంలో సుమారు 80 మంది గాయపడినట్లు వెల్లడించారు. మంగళవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో ఢిల్లీ-ఆగ్రా ఎక్స్‌ప్రెస్ హైవేపై పది బస్సులు, పలు కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. దీంతో బస్సులకు మంటలు అంటుకున్నాయి. పెద్ద ఎత్తున అగ్నికీలలు ఎగసిపడటంతో ఏడు బస్సులు, కార్లు కాలి బూడిదయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని 11 అగ్నిమాపక శకటాలతో మంటలను అదుపు చేశారు.

# బిబిసిపై ట్రంప్ రూ.90వేల కోట్లకు దావా



**మియామి, డిసెంబరు 16:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రఖ్యాత మీడియా సంస్థ బీబీసీ మధ్య వివాదంమరింతగారాజుకుంది. 2021 జనవరి 6వ తేదీన ఆయన చేసిన ప్రసంగాన్ని బీబీసీ ఛానల్ తప్పుడు అర్థం వచ్చేలా మార్చేసి ప్రసారం చేయడం వల్లే క్యాపిటల్ హిల్‌లో అల్లర్లు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో బీబీసీకి ట్రంప్ తాజాగా గట్టి షాకిచ్చారు. సంస్థపై పరువు నష్టం దావా వేశారు. 10 బిలియన్ డాలర్ల నష్టపరిహారం డిమాండ్ చేశారు. మియామిలోని ఫెడరల్ కోర్టులో ట్రంప్ దావా వేశారు. భారత కరెన్సీలో ఈ పది బిలియన్ డాలర్లు అంటే సుమారు 90 వేల కోట్ల రూపాయలు అన్న మాట. భారీ మొత్తం డిమాండ్‌చేస్తూ ట్రంప్ బిబిసి పనిపడతామన్నట్లుగా ఈ దావా దాఖలుచేసినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే, 2020లో జరిగిన దేశాధ్యక్ష ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత 2021 జనవరి 6న వాషింగ్టన్‌లోని క్యాపిటల్ హిల్‌పై ఆయన మద్దతుదారులు దాడి చేశారు. ఆ సందర్భంగా ట్రంప్ దాదాపు గంటసేపు ప్రసంగించారు. దీనిపై బీబీసీ ప్రసారం చేసిన డాక్యుమెంటరీలో తన ప్రసంగాన్ని వక్రీకరించారని ట్రంప్ ఆరోపిస్తున్నారు. ఇక ఈ వివాదం నేపథ్యంలో ట్రంప్‌కు బీబీసీ క్షమాపణలు కూడా చెప్పింది. బీబీసీ చైర్మెన్ సమీర్ షా వైట్‌హౌజ్‌కు ప్రత్యేకంగా లేఖ రాశారు. ట్రంప్ ప్రసంగాన్ని ఎడిట్ చేసిన అంశంలో తనతో పాటు సంస్థ క్షమాపణలు చెబుతున్నట్లు పేర్కొన్నారు. తాము ప్రసారం చేసిన ఆ వివాదాస్పద డాక్యుమెంటరీని మళ్లీ ప్రసారం చేసే ప్రణాళిక లేదని బీబీసీ వెల్లడించింది. తాము ఎడిట్ చేసిన ట్రంప్ ప్రసంగం తప్పుదోవ పట్టించే రీతిలో ఉన్నట్లు అంగీకరిస్తున్నామని బీబీసీ చెప్పింది. దీన్ని ఫేక్ న్యూస్‌గా అభివర్ణించారు. వార్తల తయారీలో ఏఐ వినియోగంపై అమెరికా, ఐరోపా దేశాల్లో ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇదే సమయంలో చైనా, మానవ హక్కుల అంశంపై స్పందిస్తూ హాంకాంగ్ మీడియా వ్యాపారి జిమ్మీ లై కేసును తాను నేరుగా అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రస్తావించారు.

# సంక్షిప్తంగా..

## భర్తపై సెలీనా జైట్లీ రూ.100 కోట్ల పరిహారం కోరుతూ కేసు



ముంబయి, డిసెంబరు 16: బాలీవుడ్ నటి సెలినా జైట్లీ తన భర్త, ఆస్ట్రియాకు చెందిన హోటల్ వ్యాపారి పీటర్ హాగ్‌పై ముంబై కోర్టులో గృహ హింస కేసు దాఖలు చేశారు. 15 ఏళ్ల తమ వైవాహిక జీవితంలో భర్త నుంచి శారీరక, మానసిక, లైంగిక వేధింపులు ఎదుర్కొన్నానని ఆమె ఆరోపించారు. పరిహారంగా రూ.100 కోట్లతో పాటు, నెలకు రూ.10 లక్షల భరణం ఇప్పించాలని ఆమె కోర్టును అభ్యర్థించారు. సెలినా జైట్లీ నవంబర్ 25న అంధేరి మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో ఈ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం, ఇరుపక్షాలనూ తమ ఆదాయ వివరాలతో కూడిన అఫిడవిట్లను జనవరి 27లోగా సమర్పించాలని ఆదేశించింది. గృహ హింస చట్టం కింద దాఖలైన ఈ ఫిర్యాదుపై సమాధానం ఇవ్వాలని పీటర్ హాగ్‌ను కోర్టు ఆదేశించింది. తన పిటిషన్‌లో సెలినా పలు తీవ్ర ఆరోపణలు చేశారు.

## గ్రీన్‌కార్డు ఇంటర్వ్యూకు వెళ్లిన భారత సంతతి మహిళ అరెస్ట్



**వాషింగ్టన్, డిసెంబర్ 16:** అమెరికాలో 30 ఏళ్లుగా నివసిస్తున్న 60 ఏళ్ల భారత సంతతి మహిళ, తన గ్రీన్ కార్డ్ ఇంటర్వ్యూ చివరి దశలో ఉండగా ఇమ్మిగ్రేషన్ అధికారుల చేతిలో అరెస్టయ్యారు. బబ్లీజీత్ కౌర్ అలియాస్ బబ్లీ అనే ఈ మహిళ, గ్రీన్ కార్డ్ దరఖాస్తుకు సంబంధించిన బయోమెట్రిక్ స్కాన్ అపాయింట్‌మెంట్‌కు వెళ్లినప్పుడు ఈ సంఘటన జరిగింది. 1994 నుంచి అమెరికాలో ఉంటున్న బబ్లీజీత్ కౌర్ ఈనెల 1న యూఎస్ ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ కార్యాలయానికి వెళ్లారు. ఆమె ఫ్రంట్ డెస్క్ వద్ద ఉండగా, పలువురు ఫెడరల్ ఏజెంట్లు భవనంలోకి ప్రవేశించి, ఆమెను గదిలోకి పిలిచి అరెస్ట్ చేస్తున్నట్లు చెప్పారని కుమార్తె జ్యోతి తెలిపారు. అటార్నీతో ఫోన్‌లో మాట్లాడేందుకు అనుమతి ఇచ్చినప్పటికీ, ఆమెను అదుపులోకి తీసుకున్నారు.

## ఇదే మెషిన్‌పై నాలుగుసార్లు గెలిచా .. ఇవిఎంలపై సుప్రియాసూలె

**మహారాష్ట్ర , డిసెంబర్ 16:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరుపై ఎన్నికల సమయాల్లో ప్రతిపక్షాలు విమర్శలు చేయడాన్ని ఎన్సీపి ఎంపి సుప్రియా సూలె తప్పుబట్టారు. మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి విజయానికి ఇవిఎంలు, వివిప్యాట్‌లను అనుమానించలేనని అన్నారు. మహారాష్ట్రలోని బారామతి నుంచి తాను అదే మెషిన్‌పై నాలుగుసార్లు గెలిచానన్నారు. ఎన్నికల సంస్కరణలపై జరిగిన చర్చలో సుప్రియా సూలె ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంస్కరణల చర్చలో కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకు బిజెపి ఎన్నికల కమిషన్‌ను వాడుకుంటోందని ఆరోపించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో ఇవిఎం రిగ్గింగ్ జరిగిందంటూ ఆరోపించారు. ఎన్నికల కమిషనర్లను నియమించే ఎంపిక ప్యానెల్ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిని ఎందుకు తొలగించారని ప్రశ్నించారు.

## బెంగాల్‌లో 58 లక్షల ఓట్లు తొలగింపు!

**కోల్‌కతా, డిసెంబరు 16**: పశ్చిమబెంగాల్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) చేపట్టిన విషయం తెలిసిందే. ప్రత్యేక ఓటరు సర్వే తర్వాత ముసాయిదా ఓటర్ల జాబితాను అధికారులు మంగళవారం విడుదల చేశారు. అయితే అ జాబితా నుంచి 58 లక్షలకుపైగా ఓట్లను అధికారులు తొలగించారు. అందులో 24 లక్షల మంది మరణించారని, మరో 19 లక్షల మంది ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డారని అధికారులు గుర్తించారు. మరో 12 లక్షల మంది తప్పిపోయారని, 1.3 లక్షల పేర్లు నకిలీవిగా గుర్తించారు. ఈ మేరకు జాబితా నుంచి ఆ పేర్లను తొలగించారు. ఈ వ్యవహారం ప్రస్తుతం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది,

## ఆకును ఉమ్మినందుకు రూ.30 వేల జరిమానా

**లండన్, డిసెంబరు 16:** వైద్యుడి సలహా మేరకు వాకింగ్ కు వెళ్లిన ఓ వృద్ధుడికి చేదు అనుభవం ఎదురైంది. పార్క్ లో నడుస్తుండగా గాలికి ఎగిరొచ్చిన ఓ ఆకు వృద్ధుడి నోట్లో పడింది. వెంటనే ఆయన ఉమ్మేయడం ద్వారా దానిని బయట పారేశారు. ఇది గమనించిన ఇద్దరు ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు ఆ వృద్ధుడికి ఏకంగా రూ.30 వేల జరిమానా విధించారు. ఇంగ్లాండ్ లోని లింకన్ షైర్ లో 86 ఏళ్ల వృద్ధుడికి ఈ జరిమానా విధించారు. వాకింగ్ చేయాలన్న వైద్యుడి సలహా మేరకు సౌత్ పరేడ్ కార్ పార్క్ లో నిత్యం నడకకు వెళుతుండేవాడు. ఒకరోజు వాకింగ్ పూర్తి చేసుకుని అక్కడున్న బెంచీపైన కూర్చున్నపుడు బాగా గాలి వీయడంతో ఓ ఆకు ఎగిరి వచ్చి మార్ష్ నోట్లో పడటంతో వెంటనే దానిని బయటకు ఉమ్మేశారు. ఇది గమనించిన ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు మార్ష్ కు 250 పౌండ్ల జరిమానా విధించారు.

17-12Pg6exHMNWJQE.qxd:17-12Pg6exHMNWJQE.qxd 1/1/02 6:06 AM Page 1





# గౌరమ్మ దర్శనం

## మహిళా భక్తుల సంబరం

శ్రీకాళహస్తి, డిసెంబరు 16 ప్రభాతవార్త: దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో నెల నెలా ఓ ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ధనుర్మాసం నెల రోజుల పాటు గొబ్బెమ్మను గ్రామోత్సవం నిర్వహించటం ఆనవాయితి. ధనుర్మాసం సందర్భంగా అమ్మవారిని గొబ్బెమ్మగా ఊరేగించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో మంగళవారం ధనుర్మాసం సందర్భంగా అమ్మవారు గొబ్బెమ్మగా అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. అలంకార మండపంలో దేవేరిని కన్నుల పండువగా అలంకరించి బోయిలు మోసుకుంటూ శివయ్య మండపం నుంచి రాజగోపురం గుండా వాహనాల మండపం వద్దకు చేర్చారు. అక్కడ నుంచి వాహనంపై అమ్మవారిని గ్రామోత్సవం నిర్వహించారు. గొబ్బెమ్మ పట్టణంలో గ్రామోత్సవం రావటంతో ఇంటింటా నాలుగు మాడ వీధుల్లో అమ్మవారికి హారతులందించి మొక్కులు తీర్చుకున్నారు. నాలుగు మాడావీధుల్లోని ఇంటింటి ముందు మహిళలు చక్కగా సంప్రదాయం ఉట్టిపడేటట్లు ముగ్గులు వేసి మధ్యలో గొబ్బెమ్మను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఉత్సవంతోపాటు ఆలయానికి చెందిన ఇన్‌స్పెక్టర్లు హాజరయ్యారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధనుర్మాసం సందర్భంగా దర్శన వేళలు మార్పు చేసినట్లు ఇఓ ఇఓ డి.బాపిరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16 నుంచి జనవరి 15 వరకు దర్శన వేళలను ఉత్సవాల వివరాల్ని ఆయన ప్రకటించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే అభిషేకాల్లో శివయ్య జన్మదిన నక్షత్రం సందర్భంగా నిర్వహించే అభిషేకాన్ని అరుద్రాభిషేకం అంటారు. ఈ అభిషేకం జనవరి 3న నిర్వహించనున్నట్లు వివరించారు.



# గుడిమల్లం ఆలయం మరమ్మతులు

## ఫిబ్రవరి 22న బాలాలయం

శ్రీకాళహస్తిరూరల్, డిసెంబరు 16 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని చారిత్రాత్మక ప్రసిద్ధి చెందిన పురావస్తుశాఖ పర్యవేక్షణలోని ఆనందవల్లి సమేత పరశురామేశ్వరాలయంలో జీర్ణోద్ధారణ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మంగళవారం పురావస్తు శాఖ అధికారులు ఆలయ చైర్మన్ బత్తల గిరినాయుడు, ఆలయ ఇఓ రామచంద్రారెడ్డి సారథ్యంలో మరమ్మత్తులు చేపట్టారు. ప్రధానార్చకులు వంశీకృష్ణ, పురావస్తుశాఖకు చెందిన సిఏ బాలకృష్ణారెడ్డిలు పూజలు జరిపి పనులకు శ్రీకారం చుట్టారు.

ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బత్తలగిరి నాయుడు, ఇఓ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఆలయ మరమ్మత్తులు చేపట్టామని ఫిబ్రవరి 22న బాలాలయం చేయటానికి నిర్ణయించినట్లు వివరించారు. ప్రస్తుతం ఆలయ ఉపరితల భాగంలో పురాతన కాలం నాటి శ్లాబ్‌ను తొలగించి కొత్తగా శ్లాబ్ వేయబడుతుందన్నారు. అంతా సంప్రదాయ పద్దతిలో సున్నం, బెల్లం, కరక్కాయలుతో కలసిన చూర్ణంతో పనులు చేపట్టారన్నారు. ఏప్రిల్ మొదటి వారంలో కుంభాభిషేకం చేయటానికి నిర్ణయించినట్లు చైర్మన్ బత్తలగిరి నాయుడు వివరించారు.

# 22ఎ కేసుల పరిష్కారంపై ఏలూరులో ప్రత్యేక వేదిక

● జిల్లాలోని 22ఎ భూ సమస్యలలో 90శాతం పరిష్కరిస్తాం ● దేవాదాయ భూములపై అధికారులు చర్యలు తీసుకుంటారు

● ప్రజల నుండి వినతులు స్వీకరించి వాటిని అక్కడికక్కడే పరిష్కరించిన జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి నాదెండ్ల మనోహార్

ఏలూరు, డిసెంబరు 16 ప్రభాతవార్త: రాష్ట్రంలోనే మొదటి సారిగా ఏలూరు జిల్లాలో 22ఎ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక పరిష్కార కార్యక్రమాన్ని చేపట్టిందని, ఈ కార్యక్రమం ద్వారా ఏలూరు జిల్లా మార్గదర్శకం అవుతుందని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక కలెక్టరేట్‌లో మంగళవారం మెగా 22ఎ భూ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజలు, రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించి, వాటి పరిష్కారానికి అక్కడికక్కడే చర్యలు తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జెసి అభిషేక్ గౌడ, శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, డా. కామినేని శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు, ప్రభృతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన రాజకీయ కక్షల కారణంగా రాష్ట్రంలో 22ఎ భూ సమస్యలు అతి పెద్ద సమస్యగా రూపొందాయని, ప్రైవేట్ భూములను కూడా ఉద్దేశ్యపూర్వకంగా 22ఎ జాబితాలో చేర్చారని, గత ప్రభుత్వ నేతలకు అనుకూలంగా లేని వారి భూములను 22ఎ, చుక్కలు భూములు వంటి వివాదాస్పద భూముల జాబితాలో చేర్చారన్నారు. దీని కారణంగా సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాష్ట్రంలో అతి పెద్ద సమస్యగా గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం రెవిన్యూ శాఖ ప్రక్షాళనకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అందిన ప్రతీ అర్జీని



పరిశీలించి 90శాతం వరకు అదేరోజు పరిష్కరించడం జరుగుతుందన్నారు. దేవాదాయ భూములు, వంటి సమస్యలు ఉన్న భూములను సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో 1 లేదా 2 వారాలలో తప్పనిసరిగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, రమణ, జిల్లా సర్వే అధికారి అన్సారీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకీదేవి, కలెక్టరేట్ ఏఓ నాంచారయ్య, జిల్లాలోని 27 మండలాల తహసీల్దార్లు, రెవిన్యూ సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.

# అమెరికాకు ప్రత్యామ్నాయంగా యూరప్, రష్యా మార్కెట్

● భారతీయ ఎగుమతులపై అమెరికా సుంకాల ప్రభావాన్ని అంచనా వేయండి ● ఆక్వా ఎగుమతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

● ఇతర మార్కెట్లకు ఎగుమతులు పెంచేందుకు పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు ఇవ్వాలి ● లోక్ సభలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ఏలూరు, డిసెంబరు 16 ప్రభాతవార్త: ఇటీవల అమెరికా విధిస్తున్న భారీ సుంకాల ప్రభావంపై అంచనా వేసేందుకు పారిశ్రామికవేత్తలు, వివిధ ఆర్థిక సంస్థలతో చర్చిస్తున్నట్లు కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద తెలిపారు. భారతీయ ఎగుమతులపై అమెరికా సుంకాల ప్రభావంపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. కేంద్ర మంత్రి ఇచ్చిన వివరాల ప్రకారం, భారతదేశం నుంచి అమెరికాకు ఎగుమతుల పరిమాణం 2023 ఏప్రిల్ నవంబర్‌లో 278.80 బిలియన్ డాలర్లు ఉండగా ఇదే కాలానికి 2024లో 284.60 బిలియన్ డాలర్లుగా, 2025 ఏప్రిల్ - నవంబర్‌లో 292.07 బిలియన్ డాలర్లుగా నమోదైంది. అంటే స్వల్పంగా వృద్ధి నమోదైనట్లు తెలుస్తోంది. ఆక్వా ఉత్పత్తులకు సంబంధించి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రత్యేకంగా ప్రశ్నించగా.. భారతదేశం నుంచి గత ఏడాది ఏప్రిల్ నవంబర్లో 4.95 బిలియన్ డాలర్ల విలువైన ఆక్వా ఉత్పత్తిల ఎగుమతి జరగగా 2025 ఏప్రిల్ నవంబర్ మధ్య 5.75 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగినట్లు మంత్రి తెలిపారు. ఆక్వా ఎగుమతుల పరంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ స్వల్పంగా వృద్ధి నమోదవ్వటం విశేషం. పదేళ్ల కిందటితో పోల్చితే భారతీయ ఆక్వా ఎగుమతులు రెట్టింపు అయ్యాయి. 2013 14 ఏడాదిలో 30,213 కోట్ల విలువైన ఎగుమతులు జరగగా, 2024 25లో 62,408 కోట్ల విలువైన ఎగుమతులు జరిగాయని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి 2023-24 ఏడాదిలో మొత్తంగా 19,759.86 మిలియన్ డాలర్ల ఎగుమతులు జరగగా 2024-25 ఏడాదికి 20,782.81 మిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయి. ఎగుమతి దారులను ప్రోత్సహించేందుకు క్రెడిట్ గ్యారెంటీ పథకం, నేషనల్ క్రెడిట్ గ్యారెంటీ ట్రస్ట్ కంపెనీ లిమిటెడ్ (ఎన్‌సిజిటిసి) ద్వారా 100శాతం క్రెడిట్ గ్యారెంటీ సౌకర్యం కల్పించినట్లు మంత్రి తెలిపారు. ఈ పథకం భారతీయ ఎగుమతిదారు ల ప్రపంచ పోటీ తత్వాన్ని పెంచుతుందని, కొత్తగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలోకి ప్రవేశించేందుకు ప్రోత్సహిస్తుందని మంత్రి తెలిపారు. భారతీయ ఎగుమతులను 1 ట్రిలియన్ డాలర్ల స్థాయికి పెంచాలనే లక్ష్యం దిశగా వివిధ దేశాలతో, వాణిజ్య కూటములతో 15 స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు మరియు 6 ప్రాధాన్యత వాణిజ్య ఒప్పందాలపై భారత్ సంతకం చేసినట్టు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. అమెరికా సుంకాల పెంపు చర్యల యొక్క పరిమాణ ప్రభావాన్ని అంచనా వేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి జితిన్ ప్రసాద తెలిపారు. అమెరికా సుంకాల ప్రభావం ముఖ్యంగా ఆక్వా పరిశ్రమపై ఏ విధంగా ఉందంటూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానమిస్తూ గతంలో మత్స్య సంపద ఎగుమతులు అమెరికాకు అధిక స్థాయిలో ఉండగా సుంకాల ప్రభావంతో యూరోపియన్ దేశాలు, రష్యాకు ఎగుమతులు పెంచేందుకు ప్రయత్నిస్తున్నట్టు కేంద్ర మంత్రి తెలిపారు.

# జనాభా దామాషాలో బిసిలకు రిజర్వేషన్లు ఇవ్వాలి

## హోంమంత్రి అమిత్ షాకు శంకరరావు వినతి

విజయవాడ, డిసెంబరు 16 ప్రభాతవార్త: రాష్ట్ర శాసనసభ, స్థానిక సంస్థలు, పార్లమెంటుల్లో ఓబీసీల జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు కేటాయించాలని, అందుకు రాజ్యాంగ సవరణ చేసి పెంచిన రిజర్వేషన్లను షెడ్యూల్ తొమ్మిదిలో చేర్పించడం ద్వారా సంపూర్ణ రాజ్యాంగ రక్షణ కల్పించి, ఓబీసీల అన్ని ప్రధాన డిమాండ్ల పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కేంద్ర ప్రభుత్వాన్ని పార్లమెంటును డిమాండ్ చేశారు. మంగళవారం దేశవ్యాప్త ఓబీసీ సంఘ నాయకులందరితో కలిసి ఢిల్లీ లో ఆ మేరకు వారు ప్రధాని, హోంమంత్రి తో పాటు పార్లమెంటు సభ్యులందరికీ మెమోరాండం లు సమర్పించారు. ఈ సందర్భంగా కేసన మీడియాతో మాట్లాడుతూ, ఆనాడు బీపీ మండల్ నివేదిక మేరకున్న ఓబీసీల 52 శాతం జనాభా, ఈనాటికి 60 శాతం మించిపోయినా రాజ్యాంగ పీఠికలోనే వారికి సామాజిక న్యాయం అందించాలని అంబేద్కర్ తో సహా రాజ్యాంగ కర్తలందరూ కోరినప్పటికీ,ఏ రంగంలోనూ సామాజిక న్యాయం వారికి అందడం లేదన్నారు.73,74 రాజ్యాంగ సవరణల ద్వారా ఓబీసీలకు పంచాయతీలు మునిసిపాలిటీలలో రిజర్వేషన్లు ఎంతని తేల్చకుండానే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించుకోవచ్చున్నాయన్నారు. తీరా ఆయా రాష్ట్రాలు స్థానిక సంస్థలకు ఓబీసీల రిజర్వేషన్లు కేటాయించుకోగానే, బీసీ ఎస్సీ ఎస్టీ మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించిపోయాయంటూ, అసంబద్ధరాజ్యాంగ విరుద్ధ సుప్రీంకోర్టు పరిమితి ఆటంకం కారణంగా, ఓబీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఆ విధంగా స్థానిక సంస్థలకు గత ఏపీ ప్రభుత్వం ఓబీసీలకు కేటాయించిన 34 శాతం కాకుండా, 24 శాతంతోనూ, గత తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన 24 శాతాన్ని తగ్గించుకుని,17 శాతంతో ఎన్నికలు జరిగాయన్నారు. ఇప్పటి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ప్రకటించిన 42 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్ల గతి ఏమైందో కూడా మనందరకు తెలుసన్నారు. వాస్తవంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పేరిట కేంద్ర ప్రభుత్వం 103 వ రాజ్యాంగ సవరణ చేసి మరీ, అగ్రవర్ణ పేదలకు కేటాయించిన 10 శాతం రిజర్వేషన్లతోనే సుప్రీం 50 శాతం పరిమితి మించి పోయిందన్నారు. ఎస్సీ ఎస్టీల వలెనే ఓబీసీలకు కూడా వారి జనాభా దామాషాలో రిజర్వేషన్లు కేటాయించాలని, అందుకు ప్రధాన అడ్డంకిగా ఉన్న 50 శాతం పరిమితిని అధిగమించేందుకు, రాజ్యాంగ సవరణ చేసి పెంచిన ఓబిసి రిజర్వేషన్లను షెడ్యూల్9 లో చేర్చి, రాజ్యాంగ పర రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. భారత ప్రజాస్వామ్యంలో మెజారిటీ ప్రజలుగా ఉన్న ఓబీసీలకు అన్ని రంగాలలో అన్ని పార్టీలు సామాజిక న్యాయం చేయాలని, కానీ తద్విరుద్ధంగా వ్యవహరించడం అన్యాయమన్నారు. మహిళా రిజర్వేషన్ చట్టానికి సవరణ చేసి,ఓబీసీ మహిళలకు సబ్ కోటా కేటాయించాలని, ఓబీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, హైకోర్టు సుప్రీంకోర్టుల నియామకాలలో కూడా ఓబీసీ రిజర్వేషన్లు ఉండాలని, ఓబీసీ బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ప్రైవేటు రంగంలో కూడా ఓ బి సి,ఎస్ సి,ఎస్ టి లకు రిజర్వేషన్లు కేటాయించాలన్నారు.

# ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా రుషికొండ ప్యాలెస్‌ను వినియోగిస్తాం

- కేబినెట్ సబ్‌కమిటీ స్పష్టీకరణ - సచివాలయంలో భేటీ.. విస్తృత చర్చ - వివరాలు వెల్లడించిన మంత్రులు



సచివాలయం, డిసెంబరు 16 ప్రభాతవార్త: పర్యాటక శాఖకు ఆదాయం వచ్చేలా,ప్రజలకు కూడా ఉపయోగపడేలా రుషికొండ ప్యాలెస్‌పై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. రుషికొండ ప్యాలెస్‌ను ఏవిధంగా వినియోగించాలన్న అంశంపై నిర్ణయం తీసుకునేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ రెండో భేటీ మంగళవారం వెలగపూడి సచివాలయం రెండో బ్లాక్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. భేటీలో మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, డోలా బాల వీరాంజనేయస్వామి, పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్, టూరిజం ఎండి, ఎపిటిఏ సీఈవో అమ్రపాలి సుదీర్ఘంగా చర్చించారు. గత భేటిలో సూచనల మేరకు ప్రజలు, స్టేక్ హోల్డర్స్ అభిప్రాయాన్ని పర్యాటక శాఖ అధికారులు సబ్ కమిటీ ముందుంచారు. రుషికొండ ప్యాలెస్‌ను ఏవిధంగా వినియోగించాలన్న అంశంపై వెబ్‌సైట్‌లో స్పందన కోరగా 1517మంది ప్రజలు, 44మంది స్టేక్ హోల్డర్స్ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారని తెలిపారు. అత్యధిక శాతం ప్రజలు గత ప్రభుత్వం చేసిన తప్పును త్వరితగతిన సరిదిద్ది ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని కోరారని వెల్లడించారు. మరి కొందరు హోటల్, రిసార్ట్, మ్యూజియం, ఆర్ట్ గ్యాలరీ, సైన్స్‌ప్లానిటోరియం, మైస్, వెల్‌నెస్ సెంటర్‌గా, ప్రభుత్వ కార్యాలయంగా వినియోగిస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తంచేసినట్లు సబ్ కమిటీ వెల్లడించింది. అంతిమంగా సంస్థల సమర్థతను పరిగణనలోనికి తీసుకొని ప్రజలకు ఉపయోగపడుతూనే, ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టేలా రుషికొండ ప్యాలెస్‌ను వినియోగించేలా నిర్ణయం తీసుకుంటామని సబ్ కమిటీ పేర్కొంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఫలక్‌నామా ప్యాలెస్ కట్టడాన్ని సహజత్వం కోల్పోకుండా ఏవిధంగా వినియోగిస్తున్నారనే అంశాన్ని ఉదహరించారు. ఈ సందర్భంగా మంత్రులు పయ్యావుల, కందుల, డోలా మాట్లాడుతూ గత ప్రభుత్వం రుషికొండపై పర్యాటక శాఖకు అధిక ఆదాయాన్ని చ్చే హరిత రిసార్ట్స్ స్థానంలో విజయనగర, కళింగ, చోళ, పల్లవ, గజపతి, వేంగి, ఈస్టర్న్ గంగ తదితర పేర్లతో కూడిన 7బ్లాక్‌లతో 19,968చ.మీ రాజప్రాసాదంలాంటి ప్యాలెస్‌ను నిర్మించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వ నిర్ణయం వల్ల ప్రస్తుతం ప్రతినెలా 25-30లక్షల మెయింటెనెన్స్ చార్జీల భారం పడుతోందన్నారు. ఈ నేపథ్యంలో త్వరితగతిన వినియోగంలోనికి తీసుకొచ్చేందుకు ప్రజలు, స్టేక్ హోల్డర్స్ అభిప్రాయాన్ని తీసుకున్నామని, త్వరలోనే దీన్ని పర్యాటక శాఖకు ఆదాయం వచ్చేలా ప్రజలకు ఉపయోగపడేలా సముచిత నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇప్పటికే టాటా,అట్మోస్ఫియర్ కోర్, ఐహెచ్‌సిఎల్, హెచ్‌ఈఐ తదితర సంస్థలు ప్యాలెస్‌ను ఏ విధంగా వినియోగిస్తే బాగుంటుందో తమ అభిప్రాయాన్ని స్పష్టంగా వెలిబుచ్చాయని, మరికొని విదేశీ సంస్థలు కూడా అభిప్రాయాన్ని వ్యక్తంచేశాయన్నారు. కొన్నింటికి పూర్తిస్థాయి స్పష్టం రావాల్సి ఉందన్నారు. మరో భేటికి పూర్తి స్పష్టత వస్తుందని, అనంతరం ప్రతిపాదనలు కేబినెట్ దృష్టికి తీస్కెళ్ళి ఆ తర్వాత సీఎం చంద్రబాబు సూచనల మేరకు తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. సాధ్యమైనంత త్వరగా రుషికొండ ప్యాలెస్‌పై కీలక నిర్ణయం తీసుకుంటామని సబ్ కమిటీ పేర్కొంది. సమావేశంలో పర్యాటక శాఖ అధికారులు రుషికొండ ప్యాలెస్‌కు సంబంధించిన ప్రజంటేషన్ ఇచ్చారు.

# 820 ఎకరాల వక్ఫ్ భూమిని రక్షించాం

## డిజిటలైజేషన్‌తో అదనంగా 15,618 ఎకరాల వక్ఫ్ భూమిని గుర్తించాం

## ఎపి వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్



విజయవాడ, డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: విజయవాడ కాళేశ్వర రావు మార్కెట్ వద్ద గల ఏపీ వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన 9 వ బోర్డ్ సమావేశం జరిగింది. ఈ మేరకు ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ఏడాది కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు పనితీరు దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఏపీ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. వక్ఫ్ పాలనలో పూర్తిస్థాయి పారదర్శకత, చట్టబద్ధత, బాధ్యతాయుత పరిపాలన తీసుకొచ్చామని ఆయన తెలిపారు. వక్ఫ్ ఆస్తుల రక్షణే ప్రధాన లక్ష్యంగా అక్రమ ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. ఈ కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 953 అక్రమ ఆక్రమణ నోటీసులు జారీ చేసి, దాదాపు 820 ఎకరాల వక్ఫ్ భూమిని రక్షించేందుకు చర్యలు చేపట్టామని, వీటి విలువ సుమారు రూ.2,000 కోట్లు ఉంటుందని తెలిపారు. అలాగే, కర్నూలు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో సుమారు రూ.650 కోట్ల విలువైన వక్ఫ్ భూమి విషయంలో జరిగిన 89 అక్రమ సేల్ డీడ్ల ను రద్దు చేయించామని తెలిపారు. వక్ఫ్ బోర్డు చరిత్రలో తొలిసారిగా ఈటెండరింగ్ విధానం అమలు చేసి, హుండీలు, వాణిజ్య ఆస్తుల ద్వారా గణనీయమైన ఆదాయం సమకూర్చామని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే రూ.3.50 కోట్ల అదనపు ఆదాయం సాధించి, దాదాపు 46 శాతం ఆదాయ వృద్ధి నమోదు చేసినట్లు వెల్లడించారు. సంక్షేమ రంగంలో భాగంగా ఇమామ్‌లు, మోజాన్లకు పెండింగ్‌లో ఉన్న 18 నెలల గౌరవ వేతనాలను రూ.1.35 కోట్లతో పూర్తిగా చెల్లించామని తెలిపారు. పేద ముస్లిం మహిళల కోసం తలీమ్‌ఎహునర్ వంటి నూతన పథకాలు ప్రారంభించడంతో పాటు, విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యంగా ప్రత్యేక ప్రోత్సాహక కార్యక్రమాలు అమలు చేయబోతున్నామని చెప్పారు. ఉమీద్ పోర్టల్ ద్వారా వక్ఫ్ ఆస్తుల డిజిటలైజేషన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే ముందంజలో నిలిచిందని తెలిపారు. వక్ఫ్ భూమి విస్తీర్ణం 65,784 ఎకరాల నుంచి 81,402 ఎకరాలకు పెరిగిందని, అదనంగా 15,618 ఎకరాల వక్ఫ్ భూమిని గుర్తించగలిగామని పేర్కొన్నారు. అలాగే 100 శాతం వక్ఫ్ ఆస్తుల నమోదు పూర్తయ్యిందని ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ స్పష్టం చేశారు.


# గంజాయి, మత్తు పదార్థాలు లేని సమాజ నిర్మాణమే లక్ష్యం

## - 'అభ్యుదయం సైకిల్ యాత్ర'లో విశాఖ డిఐజి గోపినాథ్ జట్టి



శ్రీకాకుళం, డిసెంబరు 16 ప్రభాతవార్త: విశాఖపట్నం డీఐజీ గోపినాథ్ జట్టి ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన, వాటి వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజల్లో చైతన్యం, అవగాహన కల్పించేందుకు విశాఖపట్నం రేంజ్ పరిధిలోని అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో ప్రారంభమైన 'అభ్యుదయం సైకిల్ ర్యాలీ' విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల మీదుగా విజయవంతంగా సాగి మంగళవారం శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళం పట్టణంలోకి చేరుకుంది. శ్రీకాకుళం జిల్లాలోకి ప్రవేశించిన రెండవ రోజు మంగళవారం శ్రీకాకుళం పట్టణంలో స్థానిక రామలక్ష్మణ జంక్షన్ వద్ద ముఖ్య అతిథిగా హాజరైన విశాఖపట్నం రేంజ్ డీఐజి గోపినాథ్ జట్టి, విశిష్ట అతిథులు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ప్రత్యేక అహ్వానితులుగా ఎమ్మెల్యేలు గొండు శంకర్, కూన రవికుమార్, బొగ్గ రమణమూర్తి అభ్యుదయ సైకిల్ యాత్ర బృందం సభ్యులను సాదరంగా ఆహ్వానించారు. ఈ యాత్ర రామలక్ష్మణ జంక్షన్ వద్ద ప్రారంభమై సూర్య మహల్, జీటి రోడ్డు, సెవెన్ రోడ్డు జంక్షన్ మీదుగా ఎన్టీఆర్ మున్సిపల్ మైదానం వరకు సాగింది. అక్కడ ఏర్పాటు చేసిన వివిధ శాఖల ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను ముఖ్య అతిథులు తిలకించారు. విద్యార్థులతో కలిసి మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డిఐజి గోపినాథ్ జట్టి మాట్లాడుతూ మంచి సమాజ నిర్మాణం మంచి వ్యక్తుల వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు పూర్తిస్థాయిలో చర్యలు చేపడుతున్నామని వివరించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖ చేపడుతున్న ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి భాగస్వాములవ్వాలని కోరారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి, ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణ మూర్తి, కూన రవి కుమార్ తదితరులు ప్రసంగిస్తూ... 'డ్రగ్స్ వద్దు- భవిష్యత్తు ముద్దు' అని నినాదం ఇచ్చారు. మున్సిపల్ మైదానంలో నిర్వహించిన అభ్యుదయ సైకిల్ యాత్ర ప్రజా అవగాహన కార్యక్రమంలో తన కుమారుడు మత్తు పదార్థాలకు బానిస కావడంతో ఎదుర్కొన్న బాధను ఓ తల్లి హృదయవిదారకంగా వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా పోలీసులు తమకు అందించిన సహాయం, మార్గనిర్దేశానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సిహెచ్ తిరుపతి నాయుడు, అదనపు ఎస్పీ పి.శ్రీనివాసరావు, శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూష, డీఎస్పీలు వివేకానంద, లక్ష్మణరావు, డిసిఎం చైర్మన్ అవినాష్, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ఉద్యోగులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైసిపి కోటి సంతకాల సేకరణ ఓ నాటకం: మంత్రి జనార్ధన్ రెడ్డి



విజయవాడ,డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలోని వైద్య కళాశాలల వ్యవహారంలో పీపీపీ విధానంలో వెళ్లాలని చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని వైసీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ.. ఆ పార్టీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించింది. అలాంటి వేళ పీపీపీ విధానంలో వైద్య కళాశాలల నిర్మాణంపై పార్లమెంట్ స్థాయి సంఘం పలు సిఫార్సులు చేసింది. దీనిపై రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మంగళవారం విజయ వాడలో మీడియా సమావేశంలో స్పందించారు. ఈ సిఫార్సులు వైసీపీకి చెంపపెట్టు అని ఆయన స్పష్టం చేశారు. వైద్య విద్య ఖర్చు విపరీతంగా పెరిగిపోతున్న క్రమంలో ఎక్కువ మందికి వైద్య విద్య అందించా లంటే ఈ విధానం తప్ప మరో ప్రత్యామ్నా యం లేదని కేంద్రం స్పష్టం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ నాటక మంతా ఒక బూటకమని అభి వర్ణించారు. మెడికల్ కాలేజీల నిర్మాణా నికి ప్రవేటీకరణకు ఉన్న వ్యత్యాసాన్ని సైతం గుర్తించకుండా దుష్ప్రచారం చేస్తోందంటూ వైసీపీపై ఆయన నిప్పులు చెరిగారు. ఈ పీపీపీ విధానం వల్ల కలిగి ప్రయోజనాలను ఆయన సోదాహరణగా వివరించారు. 151 సీట్లతో ప్రజలు అధికారం కట్టబెడితే, 17 మెడికల్ కాలేజీలు నిర్మించలేని.. మీరు నేడు ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటు అంటూ వైసీపీ నేతల వైఖరిని ఆయన ఎండగట్టారు.

## మాజీ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్‌పై ఫిర్యాదు

# చర్యలు తీసుకోండి

## కర్నూలు ఎస్పీకి ఎస్సీ కమిషన్ ఆదేశం

కర్నూలు, డిసెంబరు 16 ప్రభాతవార్త: కర్నూలు మాజీ శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్ పై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఆదేశించింది. ఆ మేరకు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌కు సిఫార్సు చేసింది. ఇప్పటికే హాఫీజ్ ఖాన్ పై కొన్ని వివాదాలు ఉన్న తరుణంలో.. తాజాగా ఎస్సీ కమిషన్ ఆదేశాలు మరింత చర్చనీయాంశమయ్యాయి. గత ఐదు సంవత్సరాల క్రితం మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎలక్షన్ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో.. కార్పొరేటర్ సీట్‌తో పాటు, డిప్యూటీ మేయర్ పదవి ఇప్పిస్తానని తనకు హామీ ఇచ్చాడని బ్యూటీషియన్ శోభారాణి ఆరోపిస్తోంది. అంతేగాక తనకు కార్పొరేటర్ సీటుతోపాటు డిప్యూటీ మేయర్ పదవి ఇచ్చేందుకుగాను తన నుంచి రూ.3.7 కోట్లు డబ్బు తీసుకున్నాడని ఆమె చెబుతోంది. అదే క్రమంలో వివిధ కారణాలతో తనతో తాంత్రిక పూజలు సైతం చేయించాడని ఆపై తనపై లైంగిక దాడి కూడా చేశారని శోభారాణి తాజాగా ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు స్పందించిన కమిషన్ హాఫీజ్ ఖాన్‌పై చర్యలు తీసుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంతపాటిల్‌ను ఆదేశించింది.

17-12P◻g7exHMNWJQE.qxd:17-12P◻g7exHMNWJQE.qxd 1/1/02 6:33 AM Page 1



# ఖాకీ దుస్తుల గౌరవాన్ని కానిస్టేబుళ్లు నిలబెట్టాలి

- కానిస్టేబుల్ ఉద్యోగం పోలీస్ వ్యవస్థకు మూల స్తంభం
- మీరు ప్రజలకు రక్షణ కల్పించండి.. అండగా మేము ఉంటాం
- కానిస్టేబుళ్ల నియామక పత్రాల ప్రదానం కార్యక్రమంలో డి.సిఎం
- మా నాన్న కానిస్టేబుల్‌గానే మాకు ఈ జీవితం ఇచ్చాడన్న పవన్



విజయవాడ, డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: "కానిస్టేబుల్ ఉద్యోగం పోలీస్ వ్యవస్థకు మూల స్థంభం లాంటిది. మీరు లేకపోతే పోలీస్ వ్యవస్థకు జీవం లేదు. ధైర్యమూ ఉండదు. మీ ఒంటిపై ఉన్న ఖాకీ డ్రస్సు కనబడితే ప్రజలకు ఎక్కడ లేని ధైర్యం వస్తుంది. ఖాకీ.. సమాజానికి రక్షణ కవచం వంటిది. అలాంటి ఖాకీ గౌరవాన్ని తగ్గించుకోవద్దు" అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. శాంతిభద్రతలపైనే దేశాభివృద్ధి అయినా, రాష్ట్రాభివృద్ధి అయినా ఆధారపడి ఉంటుందన్నారు. అలాంటి శాంతిభద్రతలను పరిరక్షి ంచే మీరు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు చోదక శక్తులన్నారు. నియామక పత్రాలు స్వీకరించిన కానిస్టేబుళ్లంతా శాంతి భద్రతల పరిరక్షణ బాధ్యతలు స్వీకరించి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షి ంచారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తాను అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన మొదటి రోజునే పాలనలో సుస్థిరత కోసం, యువత భవిష్యత్తు కోసం నిలబడతామని మాటిచ్చాం. మేము అధికారంలోకి వచ్చేనాటికి అవినీతి వ్యవస్థీకృతమై ఉంది. వ్యవస్థీకృతమైన అవినీతిని పారదోలేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నాం. అందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి.. పంచాయతీరాజ్ శాఖలో పది వేల పైచిలుకు ఉద్యోగులకు ఒకేసారి పదోన్నతులు కల్పించాం. చంద్రబాబు దార్శనికత, సలహాలు, సూచనలతోనే అత్యతం పారదర్శకంగా ఈ ప్రక్రియను పూర్తి చేయగలిగాం. అదే కోవలో ఈ రోజున ఆరు వేల మందికి ఒకేసారి నియామక పత్రాలు అందిస్తున్నాం. సంఘటిత నేరాల నియంత్రణపై దృష్టి సారించండి, పోలీస్ ఉద్యోగం ఎంతో బాధ్యతతో కూడిన ఉద్యోగం. పోలీస్ విధుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, ప్రజల పట్ల సేవాభావం ముఖ్యం. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా, వారి హక్కులకు భంగం వాటిల్లినా, అన్యాయం జరిగినా మొదట గుర్తుకు వచ్చేది పోలీసులే. శాంతి భద్రతల నిర్వహణ, నేరాల నియంత్రణ మీ చేతుల్లోనే ఉంటాయి. మీ విధులు మీరు సక్రమంగా నిర్వహిస్తే సమాజం ప్రశాంతంగా ఉంటుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు 15 శాతం ఆర్థికాభివృద్ధి లక్ష ్యంగా పని చేయాలని మాకు చెబుతూ ఉంటారు. శాంతి భద్రతలు బలంగా ఉంటేనే అది సాధ్యపడుతుంది. ఫిర్యాదు చేసేందుకు స్టేషన్ కి వెళ్తే పోలీసులు ఇబ్బందిపెడతారేమో అన్న భావన ప్రజల నుంచి పోవాలి. అదే సమయంలో విధి నిర్వహణలో ఉన్న పోలీస్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంది. ఇటీవల మాజీ ముఖ్యమంత్రి పోలీసు ఉన్నతాధికారులకు నేరుగా హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఉన్నతాధికారులను కూడా బెదిరించే స్థాయికి వెళ్లారు. ఇలాంటి వ్యవస్థల్లో మార్పు తెచ్చేందుకు మేము బలంగా నిలబడతాం. అందుకు మీ నుంచి సంపూర్ణ మద్దతు కోరుకుంటున్నాం. ఏ రాజకీయ నాయకుడు కూడా పోలీస్ అధికారులను బెదిరించినా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఉపేక్షి ంచదు. చాలా బలంగా తీసుకుంటుంది. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు. మీరు ప్రజలకు అండగా ఉండండి. మీకు మేము అండగా ఉంటాం. కూటమి ప్రభుత్వం ప్రజల మానప్రాణ సంరక్షణ, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తుంది. మరీ ముఖ్యంగా మహిళల భద్రత అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. శాంతి భద్రతల పరిరక్షణలో తరతమ భేదాలు చూడం. కులం, మతం, ప్రాంతీయత అనే తేడాలు చూడం. కొత్త కానిస్టేబుళ్లంతా అదే పంథాను అనుసరించాలి. మీ ఉద్యోగ జీవితంలో మీరు మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి" అన్నారు.

# నేడు, రేపు కలెక్టర్ల సదస్సు

- 18 నెలల పాలనపై సమీక్ష
- నూతన లక్ష్యాలు, కార్యాచరణపై సిఎం మార్గదర్శనం

విజయవాడ, డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షి ంచుకుని.. లక్ష్యాలకు అనుగుణంగా పని చేసేలా రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్ జరగనుంది. రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాకులో బుధవారం ఉదయం 10 గంటలకు 5వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ ప్రారంభం కానుంది. తొలి రోజు సీసీఎల్ఏ స్వాగతోపన్యాసంతో మొదలు కానున్న కలెక్టర్ల కాన్ఫరెన్సులో పరిపాలనకు సంబంధించిన కీలకాంశాలపై సీఎం చంద్రబాబు జిల్లాల కలెక్టర్లకు, ఉన్నతాధికారులకు దిశా నిర్దేశం చేయనున్నారు. సుపరిపాలనసుస్థిరాభివృద్ధిసంక్షేమం అజెండాగా రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్ జరగనుంది. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్, అభివృద్ధి లక్ష్యాలు వంటి వాటిపై తొలి రోజు సమావేశంలో కీలక చర్చ జరగనుంది. దీనికి అనుగుణంగా జిల్లా కలెక్టర్లు ఆయా రంగాల్లో ఎలా పని చేయాలనే విషయమై సీఎం సూచనలు చేయనున్నారు. అలాగే వివిధ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమల్లో ప్రజల సంతృప్త స్థాయి ఏ మేరకు ఉందనే అంశం పైనా తొలి రోజు సమావేశంలో సీఎం సమీక్షి ంచనున్నారు. అలాగే ఇఆఫీస్, ఫైళ్ల పరిష్కారం, ప్రజా ఫిర్యాదులు, డేటా డ్రివెన్ గవర్నెన్స్ వంటి అంశాలపై ఐటీ సెక్రటరీ కాటమనేని భాస్కర్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఇక కేంద్ర ప్రాయోజిత పథకాల అమలుపై ప్రభుత్వం పూర్తి స్థాయి ఫోకస్ పెట్టింది. ఈక్రమంలో పథకాల అమలు ఏ విధంగా జరుగుతోంది. కేంద్ర నిధులను ఏ మేరకు వినియోగించారు... వీటికి సంబంధించిన యూసీలు ఆయా శాఖలు ఎంత వరకు జారీ చేశారనే అంశంపై సీఎం సమీక్షి ంచ నున్నారు. దీంతోపాటు పెట్టుబడులకు సంబంధించిన ప్రతిపాదనలు... వాటిని అమలు చేసే అంశంపై జిల్లా కలెక్టర్లు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నారు. సంక్షేమం ద్వారా సాధికారత సూపర్ సిక్స్ అమలు వంటి అంశాలపై సమీక్షతో తొలి రోజు కలెక్టర్ల కాన్ఫరెన్స్ ముగియనుంది.

### సక్సెస్ స్టోరీస్... బెస్ట్ ప్రాక్టీసెస్.....

వివిధ జిల్లాల్లో ఉత్తమ పద్ధతులు అవలంభించిన జిల్లాల కలెక్టర్లు రెండో రోజైన గురువారం ఉదయం ప్రజెంటేషన్లు ఇవ్వనున్నారు. అలాగే స్వర్ణ ఆంధ్ర:2047 – పది సూత్రాలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి వంటి అంశాలపై అధికారులు ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. దీంతో పాటు... రెండో రోజు కలెక్టర్ల కాన్ఫరెన్సులో కీలకమైన రెవెన్యూ, ఆదాయార్జన శాఖలపై కీలక చర్చ జరగనుంది. మధ్యాహ్నం నుంచి శాంతి భద్రతలపై సీఎం సమీక్షి ంచనున్నారు. ఈ సమావేశంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, హోం కార్యదర్శి విశ్వజిత్ సహా వివిధ జిల్లాల ఎస్పీలు పాల్గొననున్నారు. చివరిగా ముఖ్యమంత్రి

# వైజాగ్ వస్తున్న వరల్డ్ ఛాంపియన్‌లు

**ఎవరో వెల్లడించిన మంత్రి లోకేష్**

**21 నుంచి భారత్, శ్రీలంక టీ 20 సిరీస్**

**తొలి రెండు మ్యాచ్‌లకు వైజాగ్ ఆతిథ్యం**

**టీమిండియాకు స్వాగతం పలుకుతూ ట్వీట్**

విజయవాడ, డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: మహిళల ప్రపంచకప్ గెలిచి చరిత్ర సృష్టించిన భారత జట్టు,ఆ ఘనత తర్వాత తమ తొలి సిరీస్‌ను ఆడేందుకు సిద్ధమైంది. ఈ సిరీస్‌లో భాగంగా తొలి రెండు మ్యాచ్‌లకు విశాఖపట్నం వేదిక కానుంది. ఈ నేపథ్యంలో ఏపీ మంత్రి నారా లోకేష్ భారత జట్టుకు స్వాగతం పలుకుతూ సోషల్ మీడియాలో ఆసక్తికర పోస్ట్ చేశారు. భారత్,శ్రీలంక మహిళల జట్ల మధ్య ఈ నెల 21 నుంచి 30 వరకు టీ20 సిరీస్ జరుగుతుంది. ఇందులో తొలి రెండు మ్యాచ్‌లు డిసెంబరు 21,23 తేదీల్లో విశాఖలోని ఏపీఎ.వీడీసిఏ స్టేడియంలో జరగనున్నాయి. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ లోకేష్ తన సంతోషాన్ని పంచుకున్నారు. భారత మహిళల జట్టు వరల్డ్ కప్ ప్రయాణం విశాఖ నుంచే ప్రారంభమైందని ఆయన గుర్తు చేశారు. 'ఛాంపియన్లకు స్వాగతం.భారత మహిళల జట్టు వరల్డ్ కప్ ప్రయాణం మన విశాఖలో నెల రోజుల క్యాంపుతోనే మొదలైంది. ఇప్పుడు విశ్వవిజేతలుగా తమ తొలి మ్యాచ్‌లను ఇక్కడే ఆడుతున్నారు' అని లోకేష్ తన పోస్టులో పేర్కొన్నారు. కాగా,కొద్ది రోజుల క్రితం 'వైజాగ్‌కు వరల్డ్ ఛాంపియన్లు వస్తున్నారు. ఎవరో చెప్పుకోండి' అంటూ ఆయన చేసిన ట్వీట్ ఆసక్తి రేపిన విషయం తెలిసిందే. ప్రపంచ కప్ గెలిచిన తర్వాత టీమిండియా ఆడుతున్న తొలి సిరీస్ కావడంతో ఈ మ్యాచ్‌లపై అంచనాలు పెరిగాయి.

# స్వర్ణ చతుర్భుజితో రహదారుల వ్యవస్థకు కొత్త రూపునిచ్చిన వాజ్‌పేయి

**మచిలీపట్నంలో వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి నారా లోకేష్**



విజయవాడ, డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: తన జీవితాన్ని దేశానికే అంకితం చేసిన గొప్ప వ్యక్తి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి అని, ఆయన పేరు చెబితేనే నమ్మకం, అభివృద్ధి, సుపరిపాలన గుర్తుకు వస్తాయని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కొనియాడారు. భారతరత్న వాజ్ పేయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా, ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా మచిలీపట్నంలో నిర్వహించిన ఖిఅటల్ సందేశ్‌మోదీ సుపరిపాలనఖి బస్సు యాత్రలో లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యూ హౌసింగ్ బోర్డ్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన వాజ్ పేయి కాంస్య విగ్రహాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో లోకేశ్ మాట్లాడుతూ.. వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొని, ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. "చాలామంది నన్ను స్వర్గీయ ఎన్టీఆర్, చంద్రబాబులలో ఎవరిని ఆదర్శంగా తీసుకుంటారని అడుగుతారు. కానీ ఒక మత్స్యకార గ్రామాన్ని అభివృద్ధి చేసిన సింగపూర్ ప్రధాని లీ క్వాన్ యూ, భారతదేశాన్ని సమైక్యంగా ముందుకు నడిపిన అటల్ బిహారీ వాజ్ పేయిలే నాకు స్ఫూర్తి" అని లోకేశ్ స్పష్టం చేశారు. సమాజంలో నైతిక విలువలు అంటే ఏంటో ఆచరణలో చూపిన గొప్ప వ్యక్తి వాజ్ పేయి అని, ఆయనకు రాజకీయంగా ప్రతిపక్షమే లేదని అన్నారు. చిన్న వయసులోనే కవిత్వానికి, దేశానికి తన జీవితాన్ని అంకితం చేసి, 18 ఏళ్లకే క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లిన మహనీయుడని గుర్తు చేసుకున్నారు. వాజ్ పేయి మూడుసార్లు ప్రధానిగా బాధ్యతలు చేపట్టారని, తొలిసారి 13 రోజులకే మెజారిటీ లేకపోవడంతో నైతిక విలువలకు కట్టుబడి రాజీనామా చేశారని, ఆ తర్వాత ఆయనకు తిరుగులేకుండా పోయిందని లోకేశ్ వివరించారు. దేశ భద్రత కోసం పోఖ్రాన్‌లో అణుపరీక్షలు నిర్వహించి, కార్గిల్ యుద్ధంలో పాకిస్థాన్ దురాక్రమణను సమర్థంగా తిప్పికొట్టిన ధీశాలి అని ప్రశంసించారు. ఓ వైపు దేశ భద్రత, మరోవైపు అభివృద్ధికి ఆయన పెద్దపీట వేశారని తెలిపారు. స్వర్ణ చతుర్భుజి ద్వారా దేశంలో రహదారుల వ్యవస్థకు కొత్త రూపునిచ్చారని, చంద్రబాబు కోరిక మేరకు టెలికాం రంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారని, ఈనాడు మనం చూస్తున్న ఆధునిక విమానాశ్రయాలకు కూడా ఆయన సంస్కరణలే కారణమని అన్నారు. వాజ్‌పేయికి, చంద్రబాబుకు మధ్య తండ్రీకొడుకుల అనుబంధం ఉండేదని లోకేశ్ గుర్తుచేసుకున్నారు. "ఆనాడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఢిల్లీకి వెళితే, సొంత కొడుకు వచ్చినంతగా వాజ్ పేయి ఆనందపడేవారు. 1998లోనే ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడింది. ఈ రోజు హైదరాబాద్ అభివృద్ధి చెందిందంటే దానికి కారణం వాజ్ పేయినే. ఐఎస్‌బీ, బీమా నియంత్రణ సంస్థను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసి, ఆఫ్రోఏషియన్ గేమ్స్‌కు నిధులు కేటాయించారు. అందుకే తెలుగు జాతి ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటుంది" అని లోకేశ్ ఉద్ఘాటించారు. వాజ్ పేయి చూపిన మార్గంలోనే ప్రధాని నరేంద్ర మోడీ పయనిస్తున్నారని, అందుకే ఏపీలో ఇప్పుడు డబుల్ ఇంజన్ కాదు, బుల్లెట్ ట్రైన్ వేగంతో ప్రభుత్వం నడుస్తోందని అన్నారు. ఆర్థికంగా ఎదగడమే కాకుండా, నైతిక విలువలు కూడా ముఖ్యమని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నైతిక విలువలపై బోధన ప్రారంభిస్తామని తెలిపారు. తన నియోజకవర్గం మంగళగిరిలో వాజ్ పేయి భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, బీజేపీ నేత సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, మండలి బుద్ధప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భవానీ దీక్షల విరమణ



ఇంద్రకీలాద్రి, డిసెంబరు 16 ప్రభాతవార్త: ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో శ్రీభవానీ దీక్షల విరమణ కార్యక్రమాలు అత్యంత వైభవంగా విజయవంతంగా నిర్వహించడం పట్ల ఇఓ వికె శీనా నాయక్, ఛైర్మన్ రాధాకృష్ణ, పాలకమండలి, అధికా రులు, సిబ్బందికి ఎమ్మెల్యే సుజనా చౌదరి అభినందనలు తెలిపారు. ఆయన మంగళవారం దుర్గమ్మవారిని దర్శించు కున్నారు. ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. ఆలయం నూతన శోభను సంతరించుకుంది. ఇఓ వికె శీనానాయక్ ఆలయ ప్రాంగణ మంతా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 రోజుల పాటు మెరుగైన పారిశుద్ధ్యం నిర్వహణ, ఆలయ ప్రాంగణమంతా రంగులు వేయించి ముస్తాబు చేశామన్నారు.



# టూరిజం హబ్‌గా పోలవరం

**లేఔట్ ప్లాన్ డిజైన్ చేస్తున్నట్లు మంత్రి నిమ్మల వెల్లడి**

విజయవాడ, డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: పోలవరం ప్రాజెక్టులో లైడార్ సర్వే చేసి గుర్తించిన 9900 ఎకరాల ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా మార్చబోతున్నామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ఇందుకు సంబంధించి లేఅవుట్ ప్లాన్ డిజైన్ చేస్తున్నామన్నట్లు ఆయన పేర్కొన్నారు. అమరావతి సచివాలయంలో మంగళవారం పోలవరం స్పిల్ వే బ్యూటిఫికేషన్‌కు సంబంధించి, ఆర్కిటెక్ట్స్, ఏజెన్సీ ప్రతినిధులతో మంత్రి సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ తెలుగుదనంతో పాటు రాష్ట్ర ఔన్నత్యం చాటేలా పోలవరం స్పిల్ వే ఉండాలని సూచించారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో పోలవరం లెఫ్ట్ బ్యాంకును కలుపుతూ వంతెనల నిర్మాణానికి సైతం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. జాతీయ రహదారులు 365 బిబి నుంచి 516ఈ ని అనుసంధానం చేయాలన్నారు. ఇందుకుగాను రోడ్డు రవాణా సౌకర్యం ఉండేలా ప్రతిపాదనలు సిద్ధం చేయమని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఉన్నతాధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు, ఆర్కిటెక్ట్స్ పాల్గొన్నారు.

# గ్లోబల్‌సౌత్ పటిష్టతకు ఇథియోపియా భారత్ కీలక భాగస్వామి

**ఇథియోపియా ప్రధాని స్వయంగా కారు నడిపి మోడీని హోటల్‌కు తోడ్కొని వెళ్లిన అడ్డీస్**



అబాబా(ఇథియోపియా), డిసెంబరు 16: మూడుదేశాలపర్యటనలోభాగంగా ప్రధాని మోడీ మంగళవారం తూర్పుఆఫ్రికా దేశం అయిన ఇథియోపియాలో పర్యటన ప్రారంభించారు. నోబెల్ శాంతిపురస్కార గ్రహీత ఇథియోపియా ప్రధానమంత్రి అబీఅహ్మద్ అలీ స్వయంగా ప్రధాని మంత్రికి ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికి ప్రదాని బసచేసే హోటల్‌కు తోడ్కొని వెళ్లారు. మార్గ మధ్యంలో నగరంలోని సైన్స్‌మ్యూజియం, ఫ్రెండిషప్ పార్క్‌లు ప్రధాని సందర్శించారు. నాగరికత పరంగా రెండుదేశాలో ప్రాచీన స్వాభావిక నాగరికతతో ఉన్నాయని మోడీ సందర్భంగా తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసారు. ఇథియేపియో ఒక గొప్పచరిత్ర ఉన్న దేశమని, సంస్కృతి సాంప్రదాయాలకు విలువలిచ్చే దేశంగా మోడీ కొనియాడారు. జోర్డాన్ పర్యటనను ముగించుకున్న ప్రధాని అక్కడి నుంచే నేరుగా ఇథియోపియాకు చేరుకున్నారు. తన జోర్డాన్ పర్యటన సత్ఫలితాలిచ్చిందని భారత్ జోర్డాన్ ఫలితాలు మరింత పటిష్టం కాగలవని ఆకాంక్షిస్తున్నట్లు ప్రధాని తన పోస్టులో పేర్కొన్నారు. మంగళ, బుధవాల్లో జరిగే ఇథియోపియా టూర్‌లోప్రధాని అబి అహ్మద్ అలీతో విస్తృతస్థాయిలో ద్వైపాక్షిక భేటీ నిర్వహిస్తారు. ఆఫ్రికా కూటమికి ప్రధాన కేంద్రంగా కూడా ఉన్న అడ్డీస్ అబాబా పర్యటన తనకు ఎంతో ప్రత్యేకమని మోడీ పేర్కొన్నారు. 2023లో జి20 అధ్యక్ష స్థానంలో ఉన్నపుడు ఆఫ్రికన్‌యూనియన్‌ను జి20లో శాశ్వత సభ్యదేశంగా ఆహ్వానించిన అంశాన్ని గుర్తుచేసుకున్నారు. పార్లమెంటు ఉభయసభలను ద్దేశించి మోడీ ప్రసంగిస్తారు. అలాగే భారత సంతతి కుటుంబాలను కూడా కలుసుకుంటారు. గ్లోబల్‌సౌత్ దిశగా భారత్ ఇథియోపియాల సహకారం వర్ధిల్లుతుందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. మోడీ పర్యటన లో ఈ సారి ఆయా దేశ అధ్యక్షులు యువరాజులు స్వయంగా తమ వాహనంలో మోడీని తోడ్కొని రావడం విశేషంగా భావిస్తున్నారు. ప్రపంచ దేశాల్లో భారత ప్రతిష్ట ఇనుమడిస్తోందనడానికి ఇదొక ఉదాహరణగా నిలిచింది.

# జోజినగర్‌లో 42 ఇళ్లు కూల్చివేతపై సిబిఐతో విచారణ జరిపించాలి

**- మాజీ సిఎం వైఎస్ జగన్... బాధితులను పరామర్శించిన వైసిపి అధినేత**



విజయవాడ, డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం పేదల భూములను భూకబ్జాదారులకు కట్టబెడుతుందని మాజీ సీఎం, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ ఆరోపించారు. విజయవాడ నడిబొడ్డున ఖరీదైన భవానీపురం, జోజినగర్‌లో భూకబ్జాపై, 2016లోనే కన్నేశారని, అందుకే అప్పుడు 1981 నాటి డేట్‌తో ఒక ఫేక్ సొసైటీ ఏర్పాటు చేశారని స్పష్టం చేశారు. అప్పుడు టీడీపీ ప్రభుత్వం ఉందని గుర్తు చేసిన ఆయన, ఇప్పుడు ఏకంగా జోజినగర్‌లో 42 ఇళ్ల నిర్దాక్షి ణ్యంగా కూల్చేశారని, కాబట్టి ఇందులో కూటమి పెద్దల కుట్ర స్పష్టంగా తెలుతోందని వెల్లడించారు. అందుకే జోజినగర్‌లో ఇళ్ల కూల్చివేతపై సీబీఐ విచారణ జరగాలని వైయస్ జగన్ డిమాండ్ చేశారు. అప్పుడే అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని తేల్చి చెప్పారు. జోజినగర్ బాధితుల బ్యాంక్ రుణాలు ప్రభుత్వమే చెల్లించాలని, కూల్చివేతలో ఇళ్ల కోల్పోయిన ఆ 42 కుటుంబాలకు తిరిగి ఇళ్లన్నీ కట్టించి ఇవ్వాలని వైయస్ జగన్ కోరారు. లేని పక్షంలో తమ ప్రభుత్వం రాగానే విచారణ జరిపించి, ఈ ఘటనకు బాధ్యులను బోనులో నిలబెట్టి తీరుతామని వెల్లడించారు. జోజినగర్ బాధితులకు పూర్తి అండగా నిలబడతామని, వారి న్యాయ పోరాటానికి పార్టీ తోడుగా ఉంటుందని ప్రకటించారు. బెంగళూరు నుంచి గన్నవరం చేరుకున్న వైయస్ జగన్, నేరుగా విజయవాడ, భవానీపురం జోజినగర్ వెళ్లారు. అక్కడ ఇటీవల 42 ఇళ్లు కూల్చివేయగా, రోడ్డున పడ్డ ఆ కుటుంబాల బాధితులను ఆయన పరామర్శించారు. కోర్టు ఉత్తర్వులున్నా, ఏకపక్షంగా తమ ఇళ్లు కూల్చివేశారని, ఎంత చెప్పినా వినకుండా, పోలీసులు తమ బ్రతుకులు రోడ్డు పాల్జేశారని వారు గోడు వెళ్లబోసుకున్నారు. వారి అంతులేని ఆవేదన, బాధలన్నీ సావధానంగా విన్న వైయస్ జగన్ ఓదార్పునిచ్చారు. ప్రభుత్వ తీరును తీవ్రంగా తప్పుబట్టారు. భవానీపురం జోజినగర్ ఇళ్ల కూల్చివేత అధికార దుర్వినియోగానికి పరాకాష్ట. సుప్రీంకోర్టులో కేసు విచారణలో ఉండగానే ఇళ్ల కూల్చివేత దారుణం. ఈ కూల్చివేతలో సీఎం చంద్రబాబు, ఆయన కుమారుడు నారా లోకేష్, ఎంపీ కేశినేని చిన్నితో పాటు, స్థానిక జనసేన కార్పొరేటర్ సోదరుడి ప్రమేయం ఉంది. సుప్రీంకోర్టులో కేసు విచారణలో ఉండగానే ఇళ్లు ఎలా కూల్చేస్తారు? పేదలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వమే వారికి వ్యతిరేకంగా అఫిడవిట్లు, పిటిషన్లు వేయడం దుర్మార్గం. విజయవాడ జోజినగర్‌లో 42 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. వారు 25 ఏళ్ల నుంచి ఇళ్లు కట్టుకుని ఉంటే, ఒకేసారి వచ్చి ధ్వంసం చేశారు. సుప్రీంకోర్టులో ఈ స్థలం గురించి న్యాయపోరాటం జరుగుతోంది. దీనిపై విచారణ కొనసాగుతోంది. డిసెంబరు 31 వరకు, 42 కుటుంబాలకు సుప్రీంకోర్టు ఊరటనిచ్చింది. ఒకవైపున సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా, ఈనెల 31 వరకు ఊరట ఉండగానే, ఒకేసారి 200 మందికి పైగా పోలీసులు వచ్చి, ప్రైవేటు పార్టీకి మద్దతు తెలుపుతూ, ఈ 42 ఇళ్లకు సంబంధించిన వారిని నిర్దాక్షి ణ్యంగా, వాళ్ల ఇళ్లలో ఉండగానే, ఇళ్లన్నీ పడగొట్టి రోడ్డున పడేశారు.ప్రభుత్వ పెద్దల ప్రమేయం, వారి సహకారం, వారి ఆశీస్సులతోనే ఇదంతా జరిగింది. అందుకే ఇంత అకస్మాత్తుగా. ఈ నెలాఖరు వరకు గడువు ఉందని తెలిసినా కూడా, అధికార దుర్వినియోగం చేస్తూ, వీరిని రోడ్డు పాల్జేశారుఇక్కడ 2 ఎకరాల 17 సెంట్లకు సంబంధించి చూస్తే, దీని ప్రస్తుత మార్కెట్ విలువ రూ.150 కోట్లకు పైగానే. దీంట్లోకి ప్రైవేటు వ్యక్తులు వచ్చారు. 2016లో ఒక ఫేక్ సొసైటీ పెట్టారు. అప్పుడు కూడా సీఎం చంద్రబాబు. 1981 డేట్‌లో ఒక తప్పుడు సొసైటీ ఏర్పాటు చేసి, ఈ ప్రాంతాన్ని కబ్జా చేయడానికి కుట్ర చేశారు. సీఎం చంద్రబాబు, నారా లోకేష్, ఎంపీ కేశినేని చిన్ని, జనసేన కార్పొరేటర్ సోదరుడికి కూడా ఇందులో ప్రమేయం ఉంది. ఇది విచ్చలవిడి అధికార దుర్వినియోగం. సుప్రీంకోర్టులో కేసు విచారణలో ఉండగా, 200 మంది పోలీసులు వచ్చి, ఇంత మందిని రోడ్డు పాల్జేశారు.ఈ 2 ఎకరాల 17 సెంట్లలో 2001కి ముందు నుంచి వీరు ఇక్కడ నివాసం ఉంటున్నారు. ఇందులో చాలా మంది ఇళ్లు కట్టుకున్నారు. వాటికి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి కూడా ఇచ్చింది. ఈ ఇళ్లకు కరెంటు, డ్రైనేజీ కనెక్షన్లు కూడా ఉన్నాయి. అన్నింటికీ అన్ని అనుమతులు ఉన్నాయి. బ్యాంకులు కూడా లోన్లు ఇచ్చాయి. చాలా మంది లోన్‌లో ఇళ్లు కట్టుకున్నారు. మరి ఇక్కడ స్థలాలు వేరేవారివైతే, ఎలా అనుమతి ఇచ్చారు? ఎలా రిజిస్ట్రేషన్ చేశారు? బిల్డింగ్ ప్లాన్ ఎలా అనుమతించారు? బ్యాంకులు లోన్లు ఎలా ఇచ్చాయి? వాటర్, పవర్ కనెక్షన్లు ఎలా ఇచ్చారు? ఇన్ని ఉన్నా, ఎలాంటి నోటీసు కూడా ఇవ్వకుండా, ప్రైవేటు వ్యక్తులకు మద్దతు ఇస్తూ, పోలీసులు వచ్చి, జేసీబీలతో ఇళ్లు ఎలా కూల్చేశారు? గతంలో ఇక్కడ ఇళ్ల క్రయ, విక్రయాలు జరిగినప్పుడు, పత్రికా ప్రకటనలు కూడా ఇచ్చారు. అభ్యంతరాలు ఉంటే చెప్పాలని. కానీ, ఎవరూ, ఎక్కడా అభ్యంతరాలు రాలేదు.అయినా, ప్రైవేటు వ్యక్తులకు మేలు చేసేందుకు పోలీసులు ఇళ్లు కూల్చేశారు. అసలు ఈ ప్రభుత్వం ఎవరి కోసం పని చేస్తోంది? ఇక్కడి వారు సీఎం చంద్రబాబును, ఆయన కుమారుడు లోకేష్‌ను మూడుసార్లు కలిశారు. ఎవరికైతే వీరు అర్జీలు ఇచ్చారో.. వారే కుట్ర పన్ని, వీళ్లకు అన్యాయం చేశారు. ఇక్కడే కాదు. రాష్ట్రమంతా ఇదే కొనసాగుతోంది. అనేక చోట్ల.. ఎక్కడైనా చిన్న చిన్న లిటిగేషన్లు ఉంటే, టీడీపీ నాయకులు ఎంటర్ అవుతున్నారు. ల్యాండ్ కబ్జా చేస్తున్నారు. ఇంకా కొన్ని చోట్ల వారే స్వయంగా లిటిగేషన్లు పెట్టి, కబ్జా చేస్తున్నారు. నేను ఒకటే కోరుతున్నాను. ఈ వ్యవహారంపై వెంటనే సీబీఐ దర్యాప్తు జరిపించాలి. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ఎంపీ కేశినేని చిన్ని, జనసేన కార్పొరేటర్ ఎలా, ఏం చేస్తున్నారో.. ప్రజలకు తెలియాలి.ఇక్కడ 1981 డేట్‌తో ఫేక్ సొసైటీని 2016లో ఏర్పాటు చేశారు. అది కూడా బయటకు రావాలి. ప్రభుత్వం పేదలకు అండగా ఉండాల్సింది పోయి, వారికి వ్యతిరేకంగా అఫిడవిట్లు, పిటిషన్లు వేసింది. అందుకే ఇక్కడి మొత్తం వ్యవహారంపై విచారణ జరగాలి. వాస్తవాలు బయటకు రావాలి అని జగన్

17-12pg10.qxdo/p:17-12pg10.qxd 1/1/02 6:40 AM Page 1



# కోట్లు కురిపించిన మినీ వేలం



## కామెరూన్ ఆల్ టైమ్ రికార్డ్
## రూ.25.20 కోట్లకుకొన్న కోల్‌కతా

**న్యూఢిల్లీ:** 2026 సీజన్‌కు సంబంధించిన ఐపీఎల్ మినీ వేలంలో గత రికార్డులన్నీ బద్దలయ్యాయి. మొదట్నుంచి అనుకున్నట్లుగానే ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ కామెరూన్ గ్రీన్‌కు భారీ డిమాండ్ ఏర్పడింది. అతడిని కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు రూ.25.20 కోట్ల భారీ ధరకు దక్కించుకుంది. దీంతో ఐపీఎల్ మినీ వేలం చరిత్రలో అత్యధిక ధర పలికిన ఆటగాడిగా గ్రీన్ ఆల్ టైమ్ రికార్డ్ కొట్టాడు. అయితే ఈ వేలంలో యువక్రికెటర్లు కోట్లు కొల్లగొడుతుంటే, గత సీజన్లలో దంచేసిన ఆటగాళ్లకు మాత్రం చుక్కెదురైంది. కనీస ధరకు కూడా వీళ్లను కొనేందుకు ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపించలేదు. గతంలో మ్యాచ్ విజేతలుగా పేరొందిన రచిన్ రవీంద్ర, బెయిర్‌స్టో, విజయ్ శంకర్, డెవాన్ కాన్వే, బెయిర్‌స్టో, లివింగ్‌స్టోన్ వంటి హిట్టర్లను కనీస ధరకు కూడా ఎవరూ కొనలేదు. ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అర్ధ శతకాలతో రెచ్చిపోయిన పృథ్వీ షా, సర్ఫరాజ్ ఖాన్‌లను సైతం ఫ్రాంచైజీలు పట్టించుకోలేదు. తెలుగు కుర్రాడు శ్రీకర్ భరత్ ను సైతం వదిలేశారు. వీరిలో పాటు న్యూజిలాండ్, ఆస్ట్రేలియా ప్లేయర్లకు కూడా వేలంలో బిగ్ షాక్ తగిలింది. జమ్ముకశ్మీర్ పేసర్ అకీబ్ దార్ రూ.8.40 కోట్లు పలకగా, ఉత్తరప్రదేశ్ కుర్రాడు ప్రశాంత్ వీర్ ఏకంగా రూ.14.20 కోట్లు కొల్లగొట్టాడు. మరో యంగ్‌స్టర్ కార్తిక్ శర్మను సైతం రూ.14.20 కోట్లకు చెన్నై సూపర్ కింగ్స్ దక్కించుకుంది. శ్రీలంక ఫాస్ట్ బౌలర్ మతీషా పతిరానా కోసం ఢిల్లీ, లక్నో జట్లు పోటీపడ్డాయి. చివరకు కోల్‌కతా రూ.18కోట్లకు వేలంలో దక్కించుకుంది.

## షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో..
# మను, సిమ్రాన్‌కు స్వర్ణాలు



**న్యూఢిల్లీ:** డాక్టర్ కర్ణి సింగ్ షూటింగ్ రేంజ్‌లో జరిగిన 68వ జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల లో వరుసగా సీనియర్, జూనియర్ మహిళల 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ ఈవెంట్‌లలో డబుల్ ఒలింపిక్ పతక విజేత మను భాకర్, ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ కప్ ఫైనల్ 2025 బంగారు పతక విజేత సిమ్రాన్‌ప్రీత్ కౌర్ బ్రార్ అత్యుత్తమ ప్రదర్శనలు ఇచ్చి బంగారు పతకాలు గెలుచుకున్నారు. ఫైనల్లో మను 36 పాయింట్లు సాధించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. కర్ణాటకకు చెందిన దివ్య టిఎస్ 32 పాయింట్లతో రజతం గెలుచుకుంది. 28 టార్గెట్లను ఛేధించిన తర్వాత అంజలి చౌదరి కాంస్య పతకాన్ని గెలుచుకుంది. ఇక జూనియర్ మహిళల 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ ఫైనల్లో సిమ్రాన్‌ప్రీత్ కౌర్ బ్రార్ తన అద్భుతమైన ప్రదర్శనతో 39 పాయింట్లు సాధించి బంగారు పతకాన్ని గెలుచుకుంది. ద్వారం ప్రణవి రజతం గెలుచుకోగా, హర్యానాకు చెందిన పాలక్ 20 పాయింట్లతో కాంస్యం గెలుచుకుంది. షూట్‌ఆఫ్‌లో ఓడిపోయిన తర్వాత తను శ్రీ తోమర్ (19) నాల్గవ స్థానంలో నిలిచాడు. ఆ తర్వాత సెజల్ రాజు కాంబ్లే (14), మేగానా సాదులా (11), లావణ్య కన్వర్ (7) ఉన్నారు. ఫైనల్‌లో పరిష రాణించలేదు. మహిళల టీమ్ 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ ఈవెంట్‌లో, మహారాష్ట్ర జట్టు శీతల్ ప్రీతమ్ దేశాయ్ (577-12+), అభిద్న్యా అశోక్ పాటిల్ (575-13+), రాహి సర్నోబత్ (574 -15+) కలిసి 1726-40+స్కోరుతో బంగారు పతకాన్ని గెలుచుకుంది.

# టీమిండియాలో వైస్ పోరు!

## శుభ్‌మన్ సీటుకే ఎసరు
## పోటీ పడుతున్న ప్లేయర్లు



**న్యూఢిల్లీ:** టీమిండియాలో వైస్ కెప్టెన్ కోసం ప్లేయర్ల మధ్య పోరు జరుగుతోంది. టీమిండియా యువ స్టార్, టీ20 వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కెరీర్ ప్రస్తుతం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటోంది. ఒకవైపు టీమ్ ఇండియా దక్షి ణాఫ్రికాపై విజయాలు సాధిస్తున్నప్పటికీ, గిల్ వ్యక్తిగత ప్రదర్శన మాత్రం అత్యంత పేలవంగా ఉందంటూ సాటి ప్లేయర్లే తెరవెనుక రాజకీయం చేస్తున్నారు. దీంతో 2025 సంవత్సరం గిల్ పాలిట ఒక పీడకలలా మారింది. కేవలం జైస్వాల్ మాత్రమే కాదు, అభిషేక్ శర్మ, సంజు శాంసన్ కూడా ఓపెనింగ్ స్లాట్ కోసం పోటీ పడుతున్నారు. సంజు శాంసన్ కూడా స్మాట్‌లో అద్భుతంగా రాణిస్తున్నాడు. దీంతో 2026 టీ20 వరల్డ్ కప్ నాటికి గిల్ తన ఫామ్‌ను నిరూపించుకోకపోతే, వైస్ కెప్టెన్సీ మాట దేవుడెరుగు జట్టులో స్థానమే గల్లంతయ్యే ప్రమాదం ఉంది. ఈ ఏడాది గిల్ గణాంకాలు చూస్తే ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే. ఒక ఓపెనర్‌గా, అందులోనూ వైస్ కెప్టెన్‌గా ఉన్న గిల్ ప్రదర్శన ఏమాత్రం ఆశాజనకంగా లేదు. ఈ ఏడాది ఇప్పటివరకు ఆడిన దాదాపు 15 టీ20 మ్యాచ్‌లలో గిల్ ఒక్క హాఫ్ సెంచరీ (50) కూడా నమోదు చేయలేకపోయాడు. అంతేకాకుండా ఈ ఏడాది అతని బ్యాటింగ్ సగటు కేవలం 24.25 మాత్రమే. ఇక స్ట్రైక్ రేట్ చూస్తే టీ20 ఫార్మాట్‌కు అవసరమైన వేగం గిల్ బ్యాటింగ్‌లో లోపించింది. దీంతో కెరీర్ రికార్డు పెద్ద ఆశాజనకంగా లేదు. ఇప్పటివరకు 35కి పైగా టీ20 మ్యాచ్‌లు ఆడినా, అతని కెరీర్ సగటు ఇంకా 30 లోపే (సుమారు 28.03) ఉండటం గమనార్హం. వీటన్నింటి దృష్ట్యా గిల్ స్థానానికి ఎసరు పెట్టేందుకు కొందరు పావులు కదుపుతున్నారు. గిల్ విఫలమవుతున్న వేళ, దేశవాళీ క్రికెట్‌లో పరుగుల వరద పారిస్తున్న మరో యువ ఓపెనర్, డేంజర్ బ్యాటర్ యశస్వి జైస్వాల్ రూపంలో గిల్‌కు పెద్ద ముప్పు పొంచి ఉంది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ లో ముంబై తరపున ఆడుతున్న జైస్వాల్, హర్యానాపై అద్భుతమైన సెంచరీ (101 పరుగులు) బాది సెలెక్టర్లకు గట్టి సంకేతాలు పంపాడు. జైస్వాల్ వంటి విధ్వంసకర ఆటగాడు ఫామ్‌లో ఉండగా, నిలకడ లేని గిల్‌ను వైస్ కెప్టెన్ హోదాలో ఎన్నాళ్లు కొనసాగిస్తారనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. అలాగే వైస్ కెప్టెన్ లైన్లో సంజు, అభిషేక్ కూడా పోటీ పడుతున్నారు. కేవలం జైస్వాల్ మాత్రమే కాదు, అభిషేక్ శర్మ, సంజు శాంసన్ కూడా ఓపెనింగ్ స్లాట్ కోసం పోటీ పడుతున్నారు. సంజు శాంసన్ కూడా స్మాట్‌లో అద్భుతంగా రాణిస్తున్నాడు. గిల్ తన బ్యాటింగ్ శైలిని మార్చుకోకపోతే, డగౌట్‌లో కూర్చోక తప్పదనే భావన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో రాబోయే మ్యాచ్‌లే గిల్ భవిష్యత్తును నిర్ణయించనున్నాయి.

## భారత్ 315 రన్స్‌తో
# భారీ విజయం
## 93 పరుగులకే కుప్పకూలిన మలేసియా

**న్యూఢిల్లీ:** అండర్19 ఆసియా కప్ 2025లో భారత్ 315 పరుగుల తేడాతో మలేషియాను చిత్తుగా ఓడించింది. దుబాయ్ వేదికగా మంగళవారం టాస్ గెలిచి భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించిన మలేషియా జట్టు భారీ మూల్యం చెల్లించుకుంది. ఆరంభం నుంచి హిట్టింగ్ ప్రారంభించిన టీమిండియా పవర్ ప్లేలో బౌండరీల మోత మోగించింది. అదే సమయంలో వికెట్లు కూడా చేజార్చుకుంది. కెప్టెన్ ఆయుష్ మాత్రే, ఫస్ట్ డౌన్ బ్యాటర్లు విహాన్ మల్హోత్రా త్వరగా వికెట్లు కోల్పోగా, వైభవ్ సూర్యవంశీ 50 పరుగులు చేసి అవుటయ్యాడు. వేదాంత్ త్రివేది కూడా నిలకడగా



ఆడి సెంచరీ మిస్ చేసుకున్నాడు. అయితే మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌కి వచ్చిన టీమిండియా వికెట్ కీపర్ అభిగ్యాన్ కుందు మలేషియా బౌలర్లకు చుక్కలు చూపెట్టాడు. 125 బంతులు ఆడిన అభిగ్యాన్ 17 ఫోర్లు, 9 సిక్సర్లతో 209 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. వేదాంత్, అభిగ్యాన్ నాలుగో వికెట్‌కు ఏకంగా 209 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఆఖర్లో కనిష్క్ చౌహాన్ అభిగ్యాన్ 36 బంతుల్లో 87 పరుగులు బాదడంతో టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 408 పరుగులు చేసింది. మలేషియా బౌలర్ మొహమ్మద్ అక్రమ్ ఐదు వికెట్లు తీసుకున్నాడు. ఇక లక్ష్య ఛేదనలో మలేషియా 93 పరుగులకే కుప్పకూలింది. ఆ జట్టులో హంజా పంగి (35) టాప్ స్కోరర్ కాగా, డియాజ్ పాత్రో (13), ముహద్ అఫినిద్ (12) పరుగులు చేశారు. అజీజ్ వాజ్జి, మహ్మద్ హైరిల్, మహమ్మద్ అక్రమ్ డకౌట్ అయ్యారు. ముహమ్మద్ అలీఫ్ (1), మహమ్మద్ ఫతుల్ ముయిన్ (6), ఎన్ సత్నకుమారన్ (5) ఇలా వచ్చి అలా పెవిలియన్‌కు చేరారు. భారత్ బౌలర్లలో దీపేశ్ దేవేంద్రన్ (5/22) మలేషియా పతనాన్ని శాసించాడు. ఉదవ్ మోహన్ 2, కిషన్ కుమార్ సింగ్, ఖలాన్ పటేల్, కాన్షిక్ చౌహాన్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

## నేటి సౌతాఫ్రికా సిరీస్:
# టీమిండియాకు షాక్
## అక్షర్ స్థానంలో షాబాజ్ అహ్మద్





**న్యూఢిల్లీ:** ధర్మశాల వేదికగా దక్షిణాఫ్రికా జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో విజయం సాధించి జోష్‌లో ఉన్న భారత జట్టుకు షాక్ తగిలింది. స్టార్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ దక్షిణాఫ్రికాతో ఈ నెల 17 నుండి జరగనున్న చివరి రెండు టీ20 మ్యాచ్‌లకు దూరం అయ్యాడు. ఈ విషయాన్ని బీసీసీఐ వెల్లడించింది. అతడు అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలిపింది. అతడి స్థానంలో లెఫ్టార్మ్ స్పిన్ ఆల్‌రౌండర్ షాబాజ్ అహ్మద్ ను ఎంపిక చేసింది. బెంగాల్‌కు చెందిన 31 ఏళ్ల షాబాజ్ అహ్మద్ టీమిండియా తరఫున ఇప్పటి వరకు 3 వన్డేలు, 2 టీ20లు ఆడాడు. మొత్తం 5 వికెట్లు పడగొట్టాడు. ఇక ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ప్రస్తుతం భారత్ 2-1తో ఆధిక్యంలో ఉంది. ఈ నెల 17న లక్నో వేదికగా భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య నాలుగో టీ20 మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లోనూ విజయం సాధించి సిరీస్‌ను మరో మ్యాచ్ ఉండగానే గెలుచుకోవాలని భారత్ భావిస్తోంది. మరోవైపు ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి సిరీస్‌ను సమం చేయాలని సౌతాఫ్రికా పట్టుదలగా ఉంది. చివరి రెండు టీ20ల కోసం నవీకరించిన టీమిండియాలో సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ (వికెట్ కీపర్), సంజు శాంసన్ (వికెట్ కీపర్), జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్, షాబాజ్ అహ్మద్ ఉన్నారు.

# ఆల్‌టైమ్ కనిష్టానికి రూపాయి




## డాలర్ వర్సెస్ భారత్ రూపీ 91.14

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** డాలరుతోరూపాయి చెలామణీ మరింతగా క్షీణించింది. విదేశీ కరెన్సీ మార్పిడి కౌంటర్లలో భారత్‌రూపాయి ముందురోజు 90.78 వద్ద చెలామణి అయితే మంగళవారం మరికొంత క్షీణించింది. 90.98రూపాయలవద్ద చెలామణి కొనసాగింది. ఉదయం 12 గంటలప్రాంతంలో 36 పైసలు క్షీణించి రూ.91.14వద్ద ఆల్‌టైమ్ కనిష్టానికి పడిపోయింది. పది ట్రేడింగ్ సెషన్లలో రూపాయివిలువ 90 నుంచి 91కి క్షీణించడం పతనాన్ని మరింతగా సూచిస్తోంది. భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందం జాప్యం కావడంతో ఇన్వెస్టర్లు సెంటిమెంట్ దెబ్బతిన్నట్లు కనిపిస్తోంది. ఈ ప్రభావంతో మార్కెట్లనుంచి డాలర్‌పెట్టుబడులు కూడా ఎక్కువ విత్‌డ్రా అవుతున్నాయి. ఫలితంగా డాలర్ రోజురోజుకూ పటిష్టం అయి రూపాయి క్షీణతకు కారణం అవుతోంది. మార్కెట్ల ఒడిదొడుకులుకూడా ఇందుకు కారణం అవుతున్నట్లు అంచనా. ట్రేడింగ్‌ముగిసే సమయానికి 35 పైసలు క్షీణించిందని కరెన్సీ నిపుణులు చెపుతున్నారు. 2025లో ఇప్పటివరకూ రూపాయి 6.3శాతం క్షీణించింది. ఒక్క డిసెంబరులోనే భారత్ కరెన్సీ 1.72శాతం క్షీణించింది. ఈనెల 3వ తేదీ కూడా రూపాయి 90 దిగువకు పడిపోయిన సంగతి తెలిసిందే. దీనికితోడు కరెంటుఖాతా లోటుకూడా కనిపిస్తోంది. దేశ వాణిజ్యలోటు కూడా ఐదునెలల కనిష్టానికి అంటే 24.53 బిలియన్ డాలర్లకు చేరింది. కొంతలో కొంత ఎగుమతులు పెరగడంతో వాణిజ్యలోటు కొంత ఊరటనిచ్చిందని అంచనా. అయితే ఈక్విటీ మార్కెట్లలో ఇన్వెస్టర్లు మాత్రం 1.61 లక్షలకోట్లు ఇప్పటివరకూ విత్‌డ్రాచేసారు. అంటే పెట్టుబడులు ఉపసంహరించుకున్నారు. ఒక్క డిసెంబరులోనే ఇప్పటివరకూ రూ.17,821కోట్లు విత్‌డ్రా అయ్యాయి. ప్రధాన ఆర్థిక సలహాదారు వి.అనంత నాగేశ్వరన్ గత వారం మాట్లాడుతూ వచ్చే ఏడాది మార్చినాటికి భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందం ఖరారు కావచ్చని అంచనావేస్తూ చేసిన వ్యాఖ్యలు రూపాయిక్షీణతను కొంత కట్టడిచేసాయి.


# నష్టాల్లోనే ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ



## ఇండో యుఎస్ ట్రేడ్ డీల్ డిలే ఎఫెక్ట్!
## ఆల్‌టైమ్ కనిష్టానికి రూపాయి మూలం

**ముంబయి, డిసెంబరు 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాలతో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, దేశీయంగా మెటల్, రియల్టీ, ఫైనాన్షియల్ రంగాల షేర్లలో వెల్లువెత్తిన అమ్మకాల ఒత్తిడి సూచీలపై తీవ్ర ప్రభావం చూపింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 533.50 పాయింట్లు నష్టపోయి 84,679.86 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 167.20 పాయింట్లు క్షీణించి 25,860.10 వద్ద ముగిసింది. సెన్సెక్స్ షేర్లలో యాక్సిస్ బ్యాంక్, ఎటర్నల్ అత్యధికంగా 5 శాతం వరకు పతనమయ్యాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫైనాన్స్, ఎన్టీపీసీ వంటి హెవీవెయిట్ షేర్లు కూడా ఒక శాతానికి పైగా నష్టపోయాయి. మరోవైపు, టైటాన్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు మాత్రం ఒక శాతానికి పైగా లాభపడి మార్కెట్‌కు కొంత మద్దతునిచ్చాయి. ఎంఅండ్ఎం, ఏషియన్ పెయింట్స్, ట్రెంట్ షేర్లు కూడా స్వల్ప లాభాలతో గ్రీన్‌లో ముగిశాయి. విస్తృత మార్కెట్లోనూ ఇదే ధోరణి కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 0.83 శాతం, స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.92 శాతం నష్టపోయాయి. రంగాల వారీగా రియల్టీ, ప్రైవేట్ బ్యాంక్, పిఎస్‌యూ బ్యాంక్, ఐటీ సూచీలు నష్టాల్లో ముగియగా, కన్స్యూమర్ డ్యూరబుల్స్, మీడియా రంగాల షేర్లు మాత్రమే లాభపడ్డాయి. మరోవైపు, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ మరింత క్షీణించి 91.14 వద్ద చారిత్రక కనిష్ఠ స్థాయికి చేరింది. మార్కెట్ నిపుణుల ప్రకారం, నిఫ్టీ 25,870 కీలక సపోర్ట్ స్థాయిని కోల్పోవడం వల్ల ప్రతికూల సెంటిమెంట్ పెరిగింది. స్వల్పకాలంలో నిఫ్టీ 25,700 స్థాయికి దిగివచ్చే అవకాశం ఉందని, ఎగువన 25,95026,000 జోన్ కీలక నిరోధకంగా పనిచేయవచ్చన్న అంచనాలున్నాయి. బిఎస్ఇలో మొత్తం 1654 షేర్లు పెరిగితే 2523 షేర్లు క్షీణించాయి. 170 కంపెనీల షేర్లు మాత్రం యధాతథంగా కొనసాగాయి. బిఎస్ఇ స్మాల్‌క్యాప్‌సూచీ 0.69శాతం క్షీణిస్తే మిడ్‌క్యాప్‌సూచీ 0.78శాతం పడిపోయింది.

## ఛాట్‌జిపిటిలో కొత్త ఫీచర్
# 'అడల్ట్ మోడ్'



**శాన్‌ఫ్రాన్సిస్కో, డిసెంబరు 16: :** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో సంచలనాలు సృష్టిస్తున్న ఓపెన్‌ఎఐ, తన ఛాట్‌జిపిటిలో మరో కొత్త ఫీచర్‌ను తీసుకురాబోతోంది. ప్రత్యేకించి వయోజనులను లక్ష్యంగా చేసుకుని 'అడల్ట్ మోడ్'ను ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించింది. ఈ కొత్త ఫీచర్ 2026 మొదటి త్రైమాసికంలో అందుబాటులోకి వస్తుందని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఓపెన్‌ఎఐ అప్లికేషన్స్ సిఇఒ ఫిడ్జీ సిమో, కొత్త జిపిటి5.2 మోడల్‌పై జరిగిన సమావేశంలో ఈ విషయాన్ని ప్రకటించారు. 'అడల్ట్ మోడ్' అనేది వయసు ధ్రువీకరించబడిన వయోజనులకు మాత్రమే అందుబాటులో ఉంటుందని ఆమె స్పష్టంచేశారు. మైనర్లు దీనిని వినియోగించకుండా కఠినమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందుకోసం ఎంపిక చేసిన కొన్ని దేశాల్లో ఇప్పటికే వయసు నిర్ధారణ ప్రక్రియను పరీక్షిస్తున్నట్లు వివరించారు. ఈ ఫీచర్ వినియోగదారులందరికీ డిఫాల్ట్‌గా ఆఫ్ చేయబడి ఉంటుంది. అవసరమైన వారు ప్రత్యేకంగా అభ్యర్థించి, వయసు ధ్రువీకరణ ప్రక్రియను పూర్తి చేస్తేనే అడల్ట్ మోడ్ కంటెంట్‌ను యాక్సెస్ చేయగలరు. ఈ మోడ్‌కు కొన్ని పరిమితులు ఉంటాయని సంస్థ తెలిపింది. ఓపెన్‌ఎఐ సిఇఒ శామ్ ఆల్ట్‌మన్ సైతం తన ఎక్స్ ఖాతా ద్వారా ఈ అప్‌డేట్‌పై స్పందించారు. సున్నితమైన కంటెంట్ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించేందుకే ఈ పటిష్ఠమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# 600 బిలియన్ డాలర్లతో మస్క్ టాప్ బిలియనీర్



**న్యూయార్కు, డిసెంబరు 6:** టెక్ దిగ్గజం, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ చరిత్ర సృష్టించారు. 600 బిలియన్ డాలర్ల నికర సంపదను సాధించిన తొలి వ్యక్తిగా ఆయన రికార్డు సృష్టించారు. ఫోర్బ్స్ వెల్లడించిన వివరాల ప్రకారం స్పేస్ టెక్నాలజీ సంస్థ స్పేస్‌ఎక్స్ త్వరలో పబ్లిక్ ఇష్యూకి రానుందన్న వార్తలే ఈ భారీ పెరుగుదలకు కారణంగా నిలిచాయి. స్పేస్‌ఎక్స్‌ను సుమారు 800 బిలియన్ డాలర్ల వాల్యుయేషన్‌తో పబ్లిక్ లిస్టింగ్ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. స్పేస్‌ఎక్స్‌లో మస్క్‌కు దాదాపు 42 శాతం వాటా ఉంది. ఈ వాల్యుయేషన్ ప్రకారం ఒక్క స్పేస్‌ఎక్స్ నుంచే ఆయన సంపదకు 168 బిలియన్ డాలర్లు అదనంగా చేరతాయి. దీంతో సోమవారం నాటికి ఆయన మొత్తం సంపద 677 బిలియన్ డాలర్లకు చేరినట్లు ఫోర్బ్స్ అంచనా వేసింది. గత అక్టోబర్‌లోనే మస్క్ 500 బిలియన్ డాలర్ల మార్క్‌ను దాటిన విషయం తెలిసిందే. మస్క్ సంపద పెరగడానికి టెస్లా, ఎక్స్‌ఎఐ కంపెనీలు కూడా దోహదం చేస్తున్నాయి. టెస్లాలో ఆయనకు 12 శాతం వాటా ఉండగా, ఈ ఏడాది ఆ కంపెనీ షేర్లు 13 శాతం పెరిగాయి. డ్రైవర్ సీటులో సేఫ్టీ మానిటర్ లేకుండా రోబోట్యాక్సీలను పరీక్షిస్తున్నామని మస్క్ ప్రకటించడంతో సోమవారం టెస్లా స్టాక్ దాదాపు 4 శాతం లాభపడింది. మరోవైపు మస్క్‌కు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంస్థ ఎక్స్‌ఎఐ కూడా 230 బిలియన్ డాలర్ల వాల్యుయేషన్‌తో 15 బిలియన్ డాలర్ల నిధుల సమీకరణకు చర్చలు జరుపుతోంది. ఈ పరిణామాలపై వ్యాఖ్యానించేందుకు మస్క్, టెస్లా, స్పేస్‌ఎక్స్, ఎక్స్‌ఎఐ సంస్థలు వెంటనే స్పందించలేదని రాయిటర్స్ తెలిపింది.




# ఎటిఎం, యుపిఐలతో పిఎఫ్ విత్‌డ్రా

**న్యూఢిల్లీ,డిసెంబరు 16:** వచ్చే ఏడాది మార్చిలోగా ఎటిఎం, యూపిఐ ద్వారా పిఎఫ్ ఉపసంహరణ సదుపాయాన్ని అందుబాటులోకి తెస్తామని కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ వెల్లడించారు. ఇపిఎఫ్ఓ చందాదారులు పిఎఫ్ నిధుల ఉపసంహరణ ప్రక్రియను సులభతరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగా ఎటిఎం, యూపిఐ ఉపసంహరణ సదుపాయం తీసుకొస్తామని గతంలోనే ప్రకటించింది. పిఎఫ్ సొమ్ము ఉద్యోగులదేనని, ఈ మొత్తాన్ని ఉపసంహరించుకునే ప్రక్రియను సులభతరం చేయాలని చూస్తున్నామని అన్నారు. ఎటువంటి కారణం చూపకుండా 75 శాతం వరకు పిఎఫ్‌ను ఉపసంహరించుకోవచ్చని స్పష్టం చేశారు. ఎటిఎం ద్వారా పిఎఫ్ ఉపసంహరణకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోందని అన్నారు. 2026 మార్చిలోపు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఇపిఎఫ్ఓ ఖాతాలో ఉన్న సొమ్మును ఉపసంహరించుకోవడానికి ఉద్యోగులు ఎన్నో పత్రాలు సమర్పించవలసి వస్తోందని అన్నారు. ఇప్పటికే ఆధార్, యూఎఎన్ అనుసంధానమయ్యాయని గుర్తు చేశారు. పిఎఫ్ ఖాతాను బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేయడం ద్వారా డెబిట్ కార్డుతో ఎటిఎంలో ఉపసంహరించుకునే సదుపాయం అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు.

# భారత్ కరెన్సీని దేశంలోకి అనుమతించిన నేపాల్

## రూ.200, రూ.500 నోట్లు తెచ్చుకునే సౌలభ్యం




**ఖాట్మండు, డిసెంబరు 16:** భారత్-నేపాల్ మధ్య ప్రయాణించే వారికి నేపాల్ ప్రభుత్వం శుభవార్త అందించింది. భారత కరెన్సీకి చెందిన రూ.200, రూ.500 నోట్లను తమ దేశంలోకి తీసుకురావడానికి, తీసుకెళ్లడానికి అనుమతిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం నేపాల్, భారత పౌరులిద్దరికీ వర్తిస్తుంది. కేబినెట్ సమావేశం నేపాల్‌సమాచార మంత్రి జగదీశ్ ఖరేల్ ఈ వివరాలు వెల్లడించారు. భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) నవంబరు 28న జారీ చేసిన నోటిఫికేషన్‌కు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. దీని ప్రకారం, ఇరు దేశాల పౌరులు రూ.25 వేల పరిమితి వరకు ఈ నోట్లను తమ వెంట ఉంచుకోవచ్చు. ఈ నిర్ణయం వల్ల వైద్య చికిత్సల కోసం భారత్‌కు వచ్చే నేపాల్ పౌరులకు, అలాగే నేపాల్‌ను సందర్శించే భారత పర్యాటకులకు, యాత్రికులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని నేపాల్ రాష్ట్ర బ్యాంక్ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఇప్పటి వరకు రూ.100 కంటే ఎక్కువ విలువైన భారత నోట్లను కలిగి ఉండటం నేపాల్‌లో చట్టవిరుద్ధం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. 2016 నవంబర్‌లో భారత్ రూ.500, రూ.1000 నోట్లను రద్దు చేసిన తర్వాత నేపాల్ కూడా ఆ నోట్ల వినియోగాన్ని నిషేధించింది. ఆ సమయంలో మార్పిడి కాని సుమారు రూ.5 కోట్ల విలువైన పాత నోట్లు ఇప్పటికీ నేపాల్ బ్యాంకింగ్ వ్యవస్థలోనే ఉన్నాయని అక్కడి సెంట్రల్ బ్యాంక్ గణాంకాలు చెబుతున్నాయి. తాజా నిర్ణయంతో సరిహద్దు ప్రాంతాల ప్రజల దైనందిన కార్యకలాపాలు సులభతరం కానున్నాయి.

\ Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు 26
వార్త
బుధవారం 17, డిసెంబర్ 2025




# విశాఖలో మంత్రి నారా లోకేష్ 78వ రోజు ప్రజాదర్బార్

## ప్రజలను కలిసి అర్జీలు స్వీకరణ

విశాఖపట్నం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ విశాఖ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉదయం 78వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న వారి నుంచి అర్జీలు స్వీకరించారు. విశాఖపట్నం కంచరపాలెంలోని ఓల్డ్ ఐటీఐలో ట్రైనింగ్ ఆఫీసర్‌గా పనిచేసి పదవీ విరమణ పొందిన తనకు రిటైర్ మెంట్ బెనిఫిట్స్ త్వరితగతిన అందజేసేలా చర్యలు తీసుకోవాలని లంకిరెడ్డి 10వ పేజీలో

# విశాఖ వేదికగా సరికొత్త అధ్యాయానికి శ్రీకారం

**జీఎంఆర్ మాన్సాస్ సంయుక్త ఆధ్వర్యంలో ఏవియేషన్ ఎడ్యుసిటీకి అంకురార్పణ -కేంద్ర, రాష్ట్ర మంత్రుల సమక్షంలో ఒప్పంద పత్రాలు మార్చుకున్న సంస్థల ప్రతినిధులు -ఉత్తరాంధ్ర అభివృద్ధి దిశగా కీలక అడుగులు : గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు -ఇది చారిత్రాత్మక దినం - ఉత్తరాంధ్ర అభివృద్ధికి నూతన అధ్యాయం : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**


10లో

## ఉత్తరాంధ్ర అభివృద్ధికి స్వర్ణయుగం..

## యువతకు ఉజ్వల భవిష్యత్తు

### ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి స్వర్ణయుగం మొదలైందని, రాబోయే తరాలకు అద్భుతమైన భవిష్యత్తును అందించడమే కూటమి ప్రభుత్వ ఏకైక లక్ష్యమని ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఉద్ఘాటించారు. 1983 సంవత్సరంలో రాజకీయాల్లోకి ప్రవేశించిన నాటి నుంచి రాష్ట్ర రాజకీయాలను, అభివృద్ధిని సమీపంగా గమనిస్తున్నానని రాష్ట్ర స్పీకర్ అయ్యన్న పాత్రుడు వివరించారు. ఆ అనుభవంతో చెప్పగలను - ఇప్పుడే ఉత్తరాంధ్రకు నిజమైన మహర్దశ వచ్చిందన్నారు. ఉత్తరాంధ్రకు ఒక ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిన వారు దివంగత మహానేత ఎన్.టి.రామారావు అని వివరించారు. ఆ బాటలోనే నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం నిత్యం అప్రమత్తంగా పనిచేస్తూ మమ్మల్ని కూడా నిద్రపోనివ్వడం లేదన్నారు. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని, ఇంతటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నప్పటికీ కొన్ని పార్టీలు అడ్డంకులు సృష్టించడం బాధాకరమని వ్యాఖ్యానించారు. రాజకీయ పార్టీలు వేరైనా, మంచి కార్యక్రమాలకు మాత్రం అందరి ప్రోత్సాహం ఉండాలన్నదే ప్రజల ఆకాంక్ష అని తెలిపారు. జీఎంఆర్ సంస్థ అధినేత మల్లికార్జున రావు ఢిల్లీలో ఒక సందర్భంలో చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. "నా స్వస్థలంలోనే విమానాశ్రయం నిర్మించే అదృష్టం నాకు దక్కింది" అని ఆయన చెప్పారని 10వ పేజీలో

## అనుభవజ్ఞుల మార్గదర్శకత్వంలో

## అభివృద్ధి దిశగా ఏపీ

### రాష్ట్ర మంత్రి నారా లోకేష్



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

జీఎంఆర్ మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ఈ రోజు ఏపీలో మీరు చూస్తున్నది ఓ చరిత్ర అని, ప్రపంచ సివిల్ ఏవియేషన్ వర్క్ ఫోర్స్ లో 25 శాతం తెలుగువారు ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బీహార్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన సందర్భంగా, ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయన్నారు. గడిచిన 18 నెలల్లో ఆంధ్రప్రదేశ్‌లో ఒక మ్యాజిక్ జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా మిసైల్స్ టెక్నాలజీ, జీపీఎస్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను సమన్వయంతో వినియోగిస్తూ, తలసరి ఆదాయం తక్కువగా ఉన్నప్పటికీ ప్రజల భవిష్యత్తు కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోంది. రాష్ట్రంలో ఐటీ రంగానికి విశేష ప్రాధాన్యం ఇస్తూ, అన్ని ప్రముఖ ఐటీ కంపెనీలు భీమిలి ప్రాంతానికి తరలి వస్తుండటం అభివృద్ధికి నిదర్శనంగా నిలుస్తోంది. జీఎంఆర్ సంస్థ అధినేత జీవిత ప్రయాణం యువతకు స్ఫూర్తిదాయకం. 10వ తరగతి ఫెయిల్ అయిన ఆయన, అనంతరం మాన్సాస్‌లో చదువు పూర్తి చేసి, నేడు ప్రపంచవ్యాప్తంగా విమానాశ్రయాల నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని" మంత్రి లోకేష్ అన్నారు. శంషాబాద్ విమానాశ్రయం నిర్మాణ సమయంలో "విమానాశ్రయానికి ఐదు వేల ఎకరాల 10వ పేజీలో

# ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



విశాఖపట్నం, డిసెంబర్ 16, ప్రభాతవార్త:

విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధి జీవీఎంసీ జోన్ 4 కార్యాలయంలో సోమవారం ఉదయం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ పబ్లిక్ గ్రీవెన్సీ నిర్వహించారు. వివిధ వార్డుల నుంచి వచ్చిన అర్జీలను ఆయన స్వయంగా స్వీకరించి.. ఆయా ప్రభుత్వ శాఖల ప్రతినిధులకు అందచేశారు, అనంతరం వివిధ రకముల అనారోగ్య సమస్యలతో బాధపడిన పేద కుటుంబాలకు చెందినవారు చికిత్స అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి(సీ ఎం ఆర్ ఎఫ్)కి దరఖాస్తు చేసుకోగా, ముఖ్యమంత్రి సదరు కుటుంబాల వారికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తము చెక్కుల ద్వారా ఆర్థిక సహాయం అందజేసారు, ఈ చెక్కులను దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే, విశాఖ జనసేన పార్టీ నగర అధ్యక్షులు వంశీ కృష్ణ 10వ పేజీలో

# ఒరుగంటి నరేష్ కుమార్‌కు ఏయూ డాక్టరేట్

## అవార్డును ప్రదానం చేసిన ఏయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.పి.రాజశేఖర్

విశాఖపట్నం, డిసెంబర్ 16, ప్రభాతవార్త:

నగరంలోని ప్రముఖ వ్యక్తి.. రుషికొండ ఐటీ పార్క్ అసోసియేషన్, వైజాగ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్, సింబియోసిస్ టెక్నాలజీస్ సిఇఒ ఓరుగంటి నరేష్ కుమార్‌కు ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టరేట్ ను ప్రదానం చేసింది. నరేష్ కుమార్ 'ఐటీ రంగంలో వర్క్‌ప్లేస్ డైనమిక్స్ అండ్ ఛాలెంజెస్ పోస్ట్-పాండమిక్ - ఆంధ్రప్రదేశ్‌లో వర్క్-ఫ్రమ్-హోమ్ పై కేస్ స్టడీ' అనే అంశంపై చేసిన పరిశోధనకు ఏయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.పి. రాజశేఖర్ నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ. నరసింహారావు పర్యవేక్షణలో నిర్వహించిన ఈ పరిశోధన, మహమ్మారి కార్యాలయ గతిశీలతపై ప్రభావం, ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను అన్వేషిస్తుంది. విశాఖపట్నంలో విద్య, ఆరోగ్య 10వ పేజీలో



# గుడివాడ అమర్నాథ్ వ్యాఖ్యలు పూర్తిగా రాజకీయ దుష్ప్రచారమే..

## ప్రజలను తప్పుదారి పట్టించొద్దు : వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్



విశాఖపట్నం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

ఐటీ పెట్టుబడులు, పరిశ్రమల అభివృద్ధి జరిగితేనే రాష్ట్రానికి ఉద్యోగాలు, ఆదాయం వస్తాయన్న సత్యాన్ని కోడిగుడ్డు మంత్రి అమర్నాథ్ కావాలనే విమరిస్తున్నారని వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ పేర్కొన్నారు. సత్వ సంస్థకు భూమి కేటాయింపు పూర్తిగా పారదర్శకంగా, నిబంధనల ప్రకారమే జరిగిందని, ఇందులో ఎలాంటి అక్రమాలు లేవు అని వివరించారు. రియల్ ఎస్టేట్ అని ముద్ర వేయడం ద్వారా పెట్టుబడిదారులను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రూ.2.66 లక్షల కోట్ల అప్పులు చేసింది జగన్ ప్రభుత్వం, ఆ అప్పులతో ఒక్క పరిశ్రమ కూడా రాలేదని, ఇప్పుడు అభివృద్ధి మొదలైతే తట్టుకోలేక విమర్శలు చేస్తున్నారన్నారు. జగన్ పాలనలో ప్రజా ఆస్తులు ఎవరి చేతుల్లోకి వెళ్లాయో రాష్ట్ర ప్రజలకు తెలుసని, అవినీతి, అప్పులు, విధ్వంసం తప్ప వైసీపీ పాలనలో ఏమీ జరగలేదన్నారు. విశాఖను ఐటీ హబ్‌గా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అభివృద్ధిని అడ్డుకునే వారి ప్రయత్నాలను ప్రజలే తిప్పికొడతారన్నారు. మెరుగైన విద్యకు పీపీపీనే ఉత్తమమని పార్లమెంటరీ స్థాయి సంఘు స్పష్టం చేసిందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్యాలె స్ కట్టాడు కానీ ఒక్క మెడికల్ కాలేజ్ కూడా కట్టలేకపోయాడని ఆరోపించారు.

# సింహాద్రినాథుని సన్నిధిలో మ్రోగిన నెలగంట


## సింహాచల క్షేత్రంలో వైభవంగా ధనుర్మాస ప్రారంభం



సింహాచలం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి సన్నిధిలో మంగళవారం ధనుర్మాస మహోత్స వాలు అత్యంత వైభవోపేతంగా, ఆధ్యాత్మిక సౌరభంతో ప్రారంభమయ్యాయి. సింహగిరి అంతటా భక్తి వాతావరణం వెల్లివిరియగా, ఆలయ ప్రాంగణం మంత్రోచ్చారణలతో, ప్రతిధ్వ నించింది. ఆలయ ఈ.ఓ.ఎస్.సుజాత ఆదేశాల మేరకు ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి కె.తిరుమలేశ్వర రావు, పర్యవేక్షణలో ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, సీతా రామాచార్యులు, అర్చక స్వాములు, వేద పండితులు, నాదస్వర వేద మంత్రాలతో మధ్యాహ్నం గం. 1:01 నిమిషాలకు శాస్త్రోక్తంగా 'నెలగంట' ఉత్సవం నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో మ్రోగిన నెలగంట శబ్దం ధనుర్మాస ఆగమనానికి ఆధ్యాత్మిక ప్రకటనగా నిలిచి, భక్తుల హృదయాలలో పరమానందాన్ని నింపింది. వేద మంత్రాల ఘోష, నడుమ జరిగిన ఈ కార్యక్రమం భక్తులకు అపూర్వమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. ధనుర్మాసం అంతటా స్వామివారికి నిర్వహించబోయే ప్రత్యేక సేవలు, నిత్య పూజలు, ఉత్సవాలకు ఇది శుభారంభంగా భావించబడుతోంది. ఈ పవిత్ర కార్యక్రమంలో ల్యాండ్స్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి, ఆలయ పర్యవేక్షణ అధికారి కె.వెంకటేశ్వరరావు, పి.ఆర్.ఓ నాయుడు తదితరులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. భక్తులు హాజరై ధనుర్మాస శుభారంభాన్ని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# వైభవంగా ప్రారంభమైన ధనుర్మాస వేడుకలు ప్రారంభం


10లో

# జిల్లాలకు టీడీపీ 'బాస్'ల నియామకం

## విశాఖ రథసారధిగా పట్టాభిరామ్, అనకాపల్లికి బత్తుల తాతబ్బాయ్



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

రాష్ట్రంలో టీడీపీ బలోపేతంపై ఆ పార్టీ అధినేత, సీఎం నారా చంద్రబాబునాయుడు దృష్టిసారించారు. కష్టపడే నాయకులు, కార్యకర్తలకు పెద్దపీట వేస్తూ.. పార్టీని మరింత బలోపేతం చేయడంపై ప్రధానంగా దృష్టిని కేంద్రీకరించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఎన్నికల అయిన ఏడాదిన్నర అనంతరం జిల్లాల వారీగా టీడీపీకి 'బాస్'లను నియామకం చేసేశారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన నేతలకు సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకొని.. జిల్లాలకు అధ్యక్షులుగా నియామకం చేస్తూ.. ఆ జాబితాను

## ఎస్‌బిఐ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



విశాఖపట్నం, డిసెంబర్ 16 ప్రభాతవార్త

భారతీయ స్టేట్ బ్యాంక్‌లో చేరి 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఉద్యోగులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా సంఘసేవ కార్యక్రమాలు పరిశరాలను శుభ్రంగా ఉంచుకొని మన ఆరోగ్యానికి బాటలు వేస్తున్న రహదారులు ఊడ్చే కార్మికులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. సమాజం వారిని వారి సేవలను గుర్తించి గౌరవించాల్సిన అవసరం తెలియజేశారు. దానితో పాటుగా ఆరాధనా చిల్డ్రన్ హోం ప్రజ్వల వాణి వెల్ఫేర్ సొసైటీ సంస్థలకు వంట దినుసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన ధనుర్మాస వేడుకలు ప్రారంభం

(నక్కపల్లి, ప్రభాతవార్త)

మండలంలోని ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతము పై స్వయం వ్యక్తం గా వెంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం మధ్యాహ్నం 1- 24 గంటలకు ధనుర్ లగ్న ప్రవేశంతో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ధనుర్మాస ఉత్సవా లలో భాగంగా మంగళవారం ఉదయం ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవమూర్తులకు గోదాదేవి అమ్మవారి ఉత్సవ మూర్తులకు తిరుమంజన (అభిషేకం) కార్యక్రమములు నూతన వస్త్ర అలంకరణలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ముందుగా విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనము నిర్వహించిన తర్వాత కొండపై గల మూలవిరాట్ కు కొండ దిగువున గల ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామి మరియు ఉపాలయములలోనూ నిత్య పూజాది కార్యక్రమములు,బాల భోగ నివేదనలు యధావిధిగా నిర్వహించారు. మధ్యాహ్నం గరుడాద్రి పర్వతంపై గల మూలవిరాట్ కు ప్రత్యేక అభిషేకము ధనుర్ లగ్న ప్రారంభ సూచికంగా ఘం టానాథము నిర్వహిం చారు. కొండ దిగువున గల ఆలయంలో విశేష ప్రసాద నివేదనలు తిరుప్పావై పాసర విన్నపములు నీరాజన మంత్ర పుష్పములు తీర్థ గోష్టి నిర్వహిం చారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను లక్క గరుడ వాహనము పైన గోదాదేవి అమ్మవారిని పల్లకీలోనూ అధిష్టింపజేసి స్వామివారి మాడవీధులలో తిరువీధి సేవ నిర్వహించారు. ఈ మేరకు గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధి వద్ద తిరుప్పావై లోని మార్గలి తింగల్ మొదటి పాశురముతో ప్రత్యేక నీరాజనాలు సమర్పించారు. అనంతరం తీర్థ గోష్టి భక్తులందరూ ప్రసాద్ వినియోగము నిర్వహించారు. మంగళవారం నుండి జనవరి 14వ తేదీ వరకు 30 రోజులు పాటు స్వామివారి ఉత్సవ మూర్తులు ,గోదాదేవి అమ్మవారు ఉత్సవమూర్తులతోనూ వేరువేరు వాహనములతో ప్రతిరోజు ఉదయం గ్రామా తిరువీధి సేవలు నిర్వహించడం జరుగుతుందని దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సంకర్షణ పల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు పీసపాటి వెంకట శేషాచార్యులు, భాగవతం గోపాలచార్యులు ,ఉపమాక వెంకట సత్య పవన్ తేజ, దేవస్థానం ఇన్స్పెక్టర్ కూర్మేశ్వరరావు గ్రామానికి చెందిన నందూరి వెంకట రాజగోపాల ఆచార్యులు, రేజేటి సింగరాచార్యులు, నున్న సుభాష్, వైష్ణవ గోష్టి, సభ్యులు పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

## పీతల మూర్తి యాదవ్ వ్యాఖ్యలు అజ్ఞానానికి పరాకాష్ట: కార్పొరేటర్ పి.వి. నరసింహం
## మేము ఆక్రమణదారులం కాదు.. హక్కుదారులం! -1955 నాటి ఆధారాలు ఉన్నా విమర్శలా? -బిఆర్‌టిఎస్ బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం

సింహాచలం, డిసెంబర్ 16, ప్రభాతవార్త



బిఆర్‌టిఎస్ భూసేకరణ బాధితులపై కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ చేస్తున్న అవాస్తవ ప్రచారాన్ని సింహాచలం కార్పొరేటర్ పి.వి. నరసింహం మరియు బాధితులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి పేరుతో ఇళ్లు కోల్పోయిన పేదలను 'ఆక్రమణదారులు' అనడం వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని మండిపడ్డారు.

### ఆధారాలు ఉన్నాయి.. ఆరోపణలు వద్దు..

సింహాచలం నుండి పాతఅడివివరం వరకు బి ఆర్ టి ఎస్ రోడ్డు విస్తరణలో 282 కుటుంబాలు రోడ్డున పడ్డాయని పి.వి. గుర్తు చేశారు. "బాధితుల దగ్గర 1955, 1961, 1977 నాటి పక్కా ఆధారాలు ఉన్నాయి. తరత రాలుగా నివాసం ఉంటున్న వారిని ఆక్రమణదారులు అనడం మూర్తి యాదవ్ అవివేకానికి నిదర్శనం. చట్టబద్ధంగా వచ్చే టిడిర్ (అభివృద్ధి హక్కుల బదిలీ) పత్రాలను అడ్డుకోవాలని చూడటం దుర్మార్గం" అని ధ్వజమెత్తారు.

### అందరూ నిరుపేదలే..
### బాధితుల్లో సింహభాగం పేదలేనని గణాంకాలను విడుదల చేశారు..

177 కుటుంబాలు కేవలం 75 చదరపు మీటర్ల కంటే తక్కువ భూమిని కోల్పోయిన వారే. 6 నుంచి 10 మీటర్లు కోల్పోయిన అత్యంత పేదలు 24 మంది ఉన్నారు. కేవలం 60 మంది మాత్రమే 100 మీటర్ల పైన భూమిని కోల్పోయారు. వీరందరికీ కూటమి ప్రభుత్వం జీవో నంబర్ 1466, 1366 ద్వారా న్యాయం చేస్తోందని ఆయన వివరించారు.

### నేతలకు కృతజ్ఞతలు

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, ఉన్నత స్థాయి కమిటీ ద్వారా పారదర్శకమైన విచారణ జరిపించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణలకు బాధితులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం పేదలను ఇబ్బంది పెడితే ప్రజలే బుద్ధి చెబుతారని పి.వి. నరసింహం హెచ్చరించారు. టీడీపీ వార్డ్ అధ్యక్షులు పంచదార్ల శ్రీనివాసరావు, బిజెపి అధ్యక్షులు ఆనంద వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలకు టీడీపీ 'బాస్'ల నియామకం

సోమవారం ప్రకటించారు. విశాఖ జిల్లా నూతన రథసారథిగా చోడే పట్టాభిరామ్‌ను నియామకం చేశారు. దాదాపు 25 సంవత్సరాలుగా పార్టీ కోసం ఆయన శ్రమిస్తున్నారు. 2007లో జరిగిన జీవీఎంసీ ఎన్నికల్లో కార్పొరేటర్‌గా ఎన్నికై.. ఆ పార్టీకి ఫ్లోర్ లీడర్‌గా వ్యవహరించారు. విశాఖ నగర కమిటీకి ప్రధాన కార్యదర్శి పదవితో పాటు రాష్ట్ర స్థాయిలో పార్టీపరంగా పలు పదవుల్లో కొనసాగారు. ఇటీవల టీటీడీ బోర్డు లోకల్ అడ్వైజర్ కమిటీ సభ్యుడిగా కూడా నియామకమయ్యారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా విశాఖ జిల్లా అధ్యక్షులుగా నియామకం చేశారు.

### అనకాపల్లికి బత్తుల తాతబ్బాయ్!

నకాపల్లి జిల్లాకు బత్తుల తాతబ్బాయ్‌ను పార్టీ అధిష్టానం నియామకం చేసింది. ఆయన కూడా పార్టీ బలోపేతానికి విశేషంగా కృషిచేశారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యే టిక్కెట్‌ను ఆశించినప్పటికీ.. ఆ టిక్కెట్ చేజారింది. అయినప్పటికీ.. ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపునకు కృషిచేశారు. దీంతో.. సీఎం చంద్రబాబు నాయుడితో పాటు మంత్రి నారా లోకేష్‌లు ఆయనకు సముచిత స్థానాన్ని కల్పిస్తూ.. అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షులుగా నియామకం చేశారు.

## గ్రేటర్ విశాఖ టైలర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వన సమారాధన



విశాఖపట్నం, ప్రభాతవార్త

నగరంలో వుడా పార్కులో గ్రేటర్ విశాఖ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు చుక్కా యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వన సమారాధన నిర్వహించారు ఈ సమారాధనలో టైలర్ సభ్యులు అధికసంఖ్యలో పాల్గొని తమ తమ సమస్యలను తెలుసుకొని, ఆటలు పాటలతో సమారాధనను విజయవంతం చేశారు. వేణు, సత్యనారాయణ, తిరుపతిరావు, ఇషాక్, ఆర్‌కె రాజు, శేషగిరిరావు, మోహన్ పాల్గొన్నారు.

## శబరిమలై యాత్రలో నిత్య దైవారాధికుడు



విశాఖపట్నం, ప్రభాతవార్త

అయ్యప్ప స్వామి మాలాదారకులు నిత్య ఆధ్యాత్మిక ఆరాధికులు అయిన మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆయన అల్లుడు శ్రావణ్ కుమార్‌లు ఇరుముడితో ఈరోజు శబరిమలయాత్ర నడియాడటం చేసారు. అనంతం స్వామి వారిని దర్శించుకొని విశేష పూజలు జరుపుకున్నారు.

## వాకాడ వాసు జ్ఞాపకార్థం పేద మహిళలకు చీరలు పంపిణీ

గాజువాక,డిసెంబర్ 16,ప్రభాతవార్త :



స్టాన్లీ ఫోటో స్టూడియో భాగస్వామి, విజ్ఞానమండలి యాదవ సంఘం మాజీ అధ్యక్షులు కీ.శే. వాకాడ వాసు ప్రధమ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్టాన్లీ ఫోటో స్టూడియో భాగస్వామి నానేపల్లి తాతారావు ఆధ్వర్యంలో మల్కాపురం హరిజనవీధిలోగల స్టాన్లీ ఫోటోస్టూడియో వద్ద , సన్ లైట్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో మల్కాపురం ప్రధాన రహదారి వద్ద మంగళవారం జరిగిన వర్ధంతి కార్యక్రమంలో స్నేహితులు, బంధువులు, అభిమానులు పాల్గొని వాసు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ ఆప్యాయంగా అందరితో కలిసి మెలిసి నవ్వుతూ ఉండే వాసు మన మధ్యన లేకపోవడం బాధాకరం అని అన్నారు. ఆయనఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుడుని ప్రార్థించారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు దారపు రామకృష్ణ, ధర్మ,ముకుంద్,ఈశ్వరావు, ప్రసాద్, శంకర్, కృష్ణ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

9వ పేజీ తరువాయి ..

శ్రీనివాస్ చేతులమీదుగా లబ్దిదారులకు అందజేశారు. 29వ వార్డుకు చెందిన చెన్న జీవ రత్నం కి రూ.2 లక్షలు, 31వ వార్డుకు చెందిన విరోతి రాజేష్ కి రూ.47,500లు, 32వ వార్డుకు చెందిన కమిరెడ్డి వెంకట మోహన్ రెడ్డి కి రూ, 1,26,868 చెక్కులను అందజేశారు. బాధితులతో పాటు ప్రభుత్వ అధికారులు, ఆయా వార్డులకు చెందిన కూటమి వార్డ్ కార్పొరేటర్లు, వార్డ్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుభవజ్ఞుల మార్గదర్శకత్వంలో

భూమి అవసరమా?" అంటూ కొందరు ఎగతాళి చేసినా, నేడు ఆ నిర్ణయం విలువను దేశం గుర్తిస్తోందన్నారు. ఒక గజం భూమి కోసం పోరాడుతున్న సమాజంలో, వేల కోట్ల రూపాయల విలువైన భూములను ప్రభుత్వానికి అంకితం చేసిన గజపతి కుటుంబం సేవాభావం అపూర్వమైనదని ప్రశంసించారు. భూమిలిచ్చే విషయంలో ఏపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రతిఫలం కూడా ఆశించకుండా 136.63 ఎకరాల భూమిని ఉచితంగా ఇవ్వడానికి ముందుకొచ్చిన ఆ కుటుంబ ఔన్నత్యం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

### ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ జీఎంఆర్

జీఎంఆర్ (గ్రంథి మల్లికార్జునరావు) ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ. ఇక్కడే మధ్య తరగతి కుటుంబంలో జన్మించారని మంత్రి లోకేష్ వివరించారు. ఆయన పదో తరగతి ఫెయిల్ అయ్యారని, తర్వాత పట్టుదలతో చదివి దేశానికే కాదు.. ప్రపంచానికే అతిపెద్ద పారిశ్రామిక వేత్తగా ఎదిగారన్నారు. జీఎంఆర్ శంషాబాద్ విమానాశ్రయం నిర్మించాలని భావించినప్పుడు చంద్రబాబుకి సందేహం ఉండేదన్నారు. తర్వాత ఆ సామర్థ్యం చూసి ఒప్పుకున్నారని, చంద్ర బాబుని ఒప్పించి ప్రపంచంలోనే నెం.1 ఎయిర్ పోర్ట్ నిర్మిస్తామని చెప్పారన్నారు. బెంగళూరు, చెన్నైలలో రెండో ఎయిర్ పోర్ట్ నిర్మించే పరిస్థితి ఏర్పడిందన్నారు. చంద్రబాబు విజన్ వల్ల హైదరాబాద్‌కు ఆ అవకాశం దక్కిందన్నారు. వచ్చే వందేళ్లను దృష్టిలో పెట్టుకుని నిర్మించారన్నారు.

### వేలాది ఎకరాలను ప్రజల కోసం అందించిన గొప్ప వంశీయులు 'పూసపాటి'

వరల్డ్ క్లాస్ ఇన్ స్టిట్యూట్ ను తీసుకువస్తే తాము ఉచితంగా భూమిలిచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పిన గొప్ప వ్యక్తి అదితి గజపతిరాజు అని మంత్రి లోకేష్ వివరించారు. వేలాది ఎకరాలు ప్రజల కోసం అందించిన గొప్ప కుటుంబం వారిదన్నారు. అయితే ఎంవోయూ ఫైల్ కు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలన్నారు. నేను ఫాలో అప్ చేస్తున్నప్పుడు సీఎం సెక్రటరీ నాకు ఫోన్ చేసి ఉచితంగా భూమి ఇస్తున్నారని ఫైల్ లో ఉందని, ఇది సాధ్యం కాదన్నారు. టోకెన్ అమౌంట్ కానీ, రూపాయి అయినా కట్టాల్సి వస్తుందేమోనని అన్నారు. అదితికి ఫోన్ చేసి చెప్పినప్పుడు రూపాయికి కూడా వారు ఒప్పుకోలేదన్నారు. గొప్ప మనసుతో వారు ఉచితంగా భూములు అందించారన్నారు. మా బ్లడ్ లోనే ఏవియేషన్ ఉంది అని, మాన్సాస్ పేరు పెడితే చాలని చెప్పారన్నారు. ఈ సభాముఖంగా అశోక్ గజపతిరాజుకి, అదితికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## విశాఖ వేదికగా సరికొత్త అధ్యాయానికి శ్రీకారం

విశాఖపట్నం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

ప్రసిద్ధిగాంచిన వ్యవస్థల రాకతో ఉత్తరాంధ్రలో అభివృద్ధి దిశగా కీలక అడుగులు పడుతున్నాయని గోవా గవర్నర్, మాన్సాస్ ట్రస్ట్ ఛైర్మన్ పూసపాటి అశోక్ గజపతి రాజు పేర్కొన్నారు. భూమిని సద్వినియోగం చేసుకోగలిగే సామర్థ్యం ఉన్న సంస్థలు అవసరమని, అలాంటి సంస్థే జీఎంఆర్ అని ప్రశంసించారు. అల్లూరి సీతారామరాజు జన్మించిన పాండ్రంగి గ్రామం ఎయిర్ పోర్టుకు సమీపంలోనే ఉందని, అలాంటి మహనీయుని పేరు మీద విమానా శ్రయం రావడం ఎంతో హర్షణీయమని, ఇది భావితరాలకు గొప్ప సందేశంగా నిలుస్తుందని అన్నారు. జీఎంఆర్ మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ అంకురార్పణ, ఒప్పందాల మార్పిడికి సంబంధించిన బృహత్తర కార్యక్రమం మంగళవారం స్థానిక రాడిషన్ బ్లూ రిసార్ట్ లో జరిగింది. కేంద్ర మంత్రి పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఇరు సంస్థలు ఒప్పంద పత్రాలు మార్చుకు న్నాయి. గోవా గవర్నర్, మాన్సాస్ ట్రస్టు చైర్మన్ అశోక్ గజపతి రాజు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు గురించి చిన్నప్పటి నుంచి వింటూనే ఉన్నామని, కానీ అది పూర్తవడం మాత్రం చూడలేకపోయామని అన్నారు. అయితే ప్రస్తుతం పోలవరం పనులు తిరిగి వేగంగా ప్రారంభమై, అనుకున్న విధంగా పురోగతి కనిపిస్తుండటం సంతోషకరమని పేర్కొన్నారు. తాను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా ఉన్న సమయంలో, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో విమానయాన రంగంలో దేశం గణనీయమైన ప్రగతి సాధించిందని గుర్తు చేశారు.

**ఇది చారిత్రాత్మక దినం -ఉత్తరాంధ్ర అభివృద్ధికి నూతన అధ్యాయం : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**

ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఏవియేషన్ ఎడ్యుసిటీ రావటం నిజంగా చారిత్రాత్మకమైన దినంగా కేంద్ర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఒకప్పుడు వెనుకబడిన ప్రాంతంగా, వలసలకు ప్రతీకగా ఉన్న ఉత్తరాంధ్ర, నేడు అభివృద్ధి పథంలో దూసుకెళ్తూ విశాఖపట్నం కేంద్రంగా ప్రపంచ దృష్టిని ఆకర్షించే స్థాయికి చేరుకుందన్నారు. "గడిచిన 18 నెలల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి వేగంగా సాగుతోంది. ముఖ్యంగా పౌర విమానయాన రంగం అత్యంత ప్రాముఖ్యత కలిగిన విభాగంగా ఎదగడం రాష్ట్రానికి గర్వకారణం. ఈ రంగానికి జాతీయ స్థాయిలో విశేష ప్రాధాన్యం లభించడానికి ప్రధాని నరేంద్ర మోదీ దూరదృష్టే కారణం. అలాగే, రాష్ట్రంలో యూనివర్సిటీలను 'ఎడ్యూ సిటీలుగా' మార్చి, ప్రపంచంలోని ఏ యూనివర్సిటీతోనైనా భాగస్వామ్యం చేసుకునే విధంగా రూపకల్పన చేశామని తెలిపారు.వలసలకు వెళ్లే రోజులు ముగిసి, ప్రపంచమే మన వద్దకు వచ్చే విధంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు.

**దూరదృష్టి నాయకత్వంతో రాష్ట్రాభివృద్ధి - కొత్త అవకాశాలకు బాటలు : ఎమ్మెల్యే గంటా**

కొత్త అవకాశాలను ముందుగా అందిపుచ్చుకోవడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడూ ముందుంటారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. హైదరాబాద్ నగరాన్ని దేశంలోనే ఒక ప్రముఖ ఐటీ హబ్‌గా అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఒక దశలో దేశ రాజకీయాలన్నీ ఏపీ భవన్ కేంద్రంగా నడిచిన రోజులు ఆయన నాయకత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంలో చంద్రబాబు కీలక పాత్రను గుర్తుచేస్తూ, నేడు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానిస్తూ విశ్వవిద్యాలయం, ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఏర్పాటు చేస్తున్న విధానాన్ని చూస్తే ఆయన దూరదృష్టి స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. ఎం.ఎస్.ఎం.ఈ., సెర్ప్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జి.ఎం.ఆర్. రాజు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఇతర ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, విజయనగరం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు అదితి గజపతిరాజు, కళా వెంకట్రావు, కోళ్ళ లలిత కుమారి, లోకం మాధవి, కోండ్రు మురళీమోహన్, నడుపూరి ఈశ్వరరావు, ఎమ్మెల్సీలు గాదె శ్రీనివాసులు నాయుడు, రఘురాజు, విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర అభివృద్ధికి స్వర్ణయుగం..

9వ పేజీ తరువాయి ..

గుర్తు చేశారు. ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు కోసం విలువైన భూములను అందించిన ఘనత అశోక్ గజపతి రాజుదే అని కొనియాడారు. పదివేల రూపాయల విరాళం ఇచ్చి లక్ష రూపాయల ప్రచారం చేసుకునే పరిస్థితుల్లో, వేలకోట్ల రూపాయల విలువైన భూములు, ఆస్తులను ప్రజల కోసం అంకితం చేసి కూడా సామాన్య జీవితం గడుపుతున్న మహానుభావుడు అశోక్ గజపతి రాజని కొనియాడారు. పెద్ద పెద్ద ప్రావీణ్యత కలిగిన, సమాజానికి సేవ చేసిన అనేక ప్రముఖులు మాన్సాస్ విద్యాసంస్థల నుంచే వెలుగులోకి వచ్చారని స్పీకర్ గుర్తు చేశారు.

## విశాఖలో మంత్రి నారా లోకేష్ 78వ రోజు ప్రజాదర్బార్

9వ పేజీ తరువాయి ..

సతీశ్వరరెడ్డి మంత్రి నారా లోకేష్ ను కలిసి కోరారు. కోనసీమ జిల్లా ఐ పోలవరం మండలం గుత్తెనదీవిలో తన 20 సెంట్ల భూమిని ఆక్రమించడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, విచారించి తగిన న్యాయం చేయాలని గాలి దుర్గమ్మ విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం కృష్ణంపాలెం గ్రామ భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని బాధితులు మంత్రి లోకేష్ ను కలిసి విన్నవించారు. 2008లో వీసీఐసీ ఫేజ్-1లో భాగంగా పరిశ్రమల అభివృద్ధి కోసం ఏపీఐఐసీ భూసేకరణ చేసి ఏళ్లు గడుస్తున్నప్పటికీ పునరావాసం కల్పించలేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. తమ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఫోర్జరీ డాక్యుమెంట్లతో విశాఖ ఏపీహెచ్ బీ లే అవుట్ లోని తమ 70వ నెంబర్ ఫ్లాట్ ను ఆక్రమించారని, విచారించి న్యాయం చేయాలని ఎస్.వెంకట లావణ్య కోరారు. ఆయా వినతులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

## ఒరుగంటి నరేష్ కుమార్‌కు డాక్టరేట్ అవార్డు

9వ పేజీ తరువాయి ..

సంరక్షణ కార్యక్రమాలు సహా ఐటీ పరిశ్రమ, సామాజిక కారణాలకు ఆయన చేసిన కృషిని గుర్తించి, డిపార్ట్‌మెంటల్ అధ్యాపకులు, పరిశోధకులు, శ్రేయోభిలాషులు నరేష్ కుమార్‌ను అభినందించారు. నరేష్ కుమార్ బిఈ, ఎంబీఏ, ఎంఫిల్ పట్టా పొందారు. విశాఖలో విద్య, ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలతో సహా ఐటీ పరిశ్రమ, సామాజిక కార్యక్రమాల్లో విశేషంగా కృషి చేస్తున్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు సిద్ధం

మాధవధార, డిసెంబర్ 16, ప్రభాతవార్త

జీవీఎంసీ వాటర్ సప్లై,యూజిడి ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు సిద్ధమని జీవీఎంసీ జోన్ -5 వాటర్ సప్లై కార్మికుల సంఘ కార్యదర్శి ఈశ్వర్రావు, జోన్ -5 వర్కింగ్ ఇన్స్పెక్టర్ సన్యాస అప్పారావు అన్నారు.మంగళవారం ఉదయం జీవీఎంసీ వాటర్ సప్లై,యూజిడి ఔట్ సోర్సింగ్ కార్మికులు 19,20 సెక్షన్ ఏఈను కలిసి వారి డిమాండ్స్‌ను వినతి రూపంలో అందించారు. జీవీఎంసీ కౌన్సిల్ తీర్మానాలు,ప్రభుత్వ జీవోలు అమలు పరచాలన్నారు.జీవీఎంసీ కౌన్సిల్ లో గత ఏడాది ఆగష్టులో చేసిన తీర్మానం ప్రకారం మూడు కేటగిరిలుగా విభజించి కేటగిరీల ప్రకారం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## విశాఖలో భద్రత, సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా "సెవెన్ డ్రీమ్స్"
### విశాఖ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ సమావేశంలో పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖలో భద్రత, సంక్షేమం, అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి "సెవెన్ డ్రీమ్స్" పేరిట దూరదృష్టి గల ప్రణాళికను వెల్లడించారు. మంగళవారం ఆయన వివిధ పరిశ్రమల సంస్థల ప్రతినిధులతో విశాఖ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సిపి మాట్లాడుతూ విశాఖను దేశంలోనే ఉత్తమ పోలీసింగ్ గల నగరంగా, ఆ తర్వాత ప్రపంచంలోనే ఉత్తమ పోలీసింగ్ నగరంగా తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. ఇది కేవలం పోలీస్ శాఖ కల మాత్రమే కాకుండా, నగర ప్రజలందరి కలగా మారాలని ఆయన ఆకాంక్షించారు. ఈ లక్ష్య సాధనలో విశాఖపట్నం భద్రతా మండలి కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని పోలీసు కమిషనర్ పేర్కొన్నారు.మొదటిది ట్రాఫిక్ వ్యవస్థను పూర్తిగా ఆధునీకరించాలని, ప్రణాళిక ప్రకారం 2026 ఏప్రిల్ 1 నుండి ఏఐ ఆధారిత ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను నగరంలో ప్రవేశపెడుతున్నామని, ఈ వ్యవస్థ ద్వారా ట్రాఫిక్ సిగ్నల్స్ సమాకలీకరణ జరిగి, వాహనాల సగటు వేగం పెరిగి ప్రజలు తక్కువ సమయంలోనే గమ్యస్థానాలకు చేరుకోగలుగుతారని తెలిపారు. ఆటోమేటిక్ నంబర్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించి, ఉల్లంఘనదారులకు ఇంటికి చేరకముందే చలాన జారీ అయ్యే విధంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ జరుగుతుందని చెప్పారు. ఈ విధానంతో ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బాధ్యత పూర్తిగా ఆధునిక సాంకేతికత తీసుకుంటుందని, ట్రాఫిక్ పోలీసులు, ట్రాఫిక్ నియంత్రణపై మాత్రమే దృష్టి సారిస్తారని తెలిపారు. ట్రాఫిక్ వాలంటీర్ల వ్యవస్థను బలోపేతం చేయాలని, అలాగే ట్రాఫిక్ సమస్యలపై స్వతంత్రంగా అంచనా వేయడంలో భద్రతా మండలి సహకారం అవసరమని పేర్కొన్నారు.రెండవది మహిళలపై జరుగుతున్న నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా భర్తలు లేదా కుటుంబ సభ్యులచే హింసకు గురైన మహిళలు, అలాగే పిల్లలతో విడిచిపెట్టబడిన మహిళలకు సమాజం అండగా నిలవాలని, భద్రతా మండలిలోని దాతలు మరియు దయాగుణం కలిగిన వ్యక్తుల సహకారంతో బాధిత మహిళలకు పునరావాసం కల్పించి, వారి పిల్లలకు విద్య అందించేలా నిధులు సమకూర్చాలన్నదే తమ ఆశయమని సీపీ వెల్లడించారు.మూడవది సమాజంలోని బలహీన వర్గాలకు జీవనోపాధి మరియు పునరావాసం కల్పించా లని, ఆశ్రయం లేని వారు, ట్రాన్స్‌జెండర్‌లు, జైలు నుంచి విడుదలైన మాజీ ఖైదీలు, డ్రగ్ మరియు మద్యం వ్యసనాల నుంచి కోలుకున్నవారు, నిరుద్యోగులైన పోలీస్ సిబ్బంది పిల్లలు మరియు రిటైర్డ్ హోమ్ గార్డులకు తగిన ఉపాధి కల్పిస్తే వారు తప్పుదారుల్లోకి వెళ్లే అవకాశాలు ఉండవని తెలిపారు. సమాజం అంగీకారం మరియు సహకారం లభిస్తే విశాఖపట్నం మరింత సురక్షితమైన నగరంగా మారుతుందని సీపీ తెలిపారు.నాలుగవది హోమ్ గార్డుల సంక్షేమంపై కమిషనర్ ఆవేదన వ్యక్తం చేస్తూ, హోమ్ గార్డులు 60 ఏళ్ల తర్వాత ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేకుండా పదవీ విరమణ చేయాల్సి వస్తోందని, ఉద్యోగ భద్రత లేకుండా, అనారోగ్యంతో ఉన్నప్పుడు వేతనం కూడా కోల్పోయే పరిస్థితిలో ఉన్నారని, అందుకే హోమ్ గార్డ్ వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేసి, వారికి, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య బీమా కల్పించేందుకు కృషి చేయాలనీ తెలిపారు.ఐదవది నగర భద్రతను మరింత పటిష్టం చేసే మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలని, ప్రతీ ప్రాంతంలో నైట్ విజన్ సదుపాయం కలిగిన సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, ఫుటేజ్‌ను క్లౌడ్‌లో భద్రపరచాలని, బీజీ కూడళ్లలో ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా జాతీయ లేదా రాష్ట్ర క్రైమ్ రికార్డ్స్ బ్యూరో డేటాబేస్‌లలో ఉన్న నేరస్థులను గుర్తించి వెంటనే స్థానిక పోలీసులను అప్రమత్తం చేసే విధానం అమలు చేస్తామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న డ్రోన్‌లతో పాటు, నిఘా, నేర నిరోధం, సైరన్ మరియు పబ్లిక్ అడ్రస్ వ్యవస్థలతో కూడిన ఆధునిక డ్రోన్‌లు, అలాగే విపత్తుల సమయంలో ఆహారం మరియు మందులు సరఫరా చేసే డ్రోన్‌లు మరింత అవసరమని, ప్రతి పోలీస్ స్టేషన్‌లో కనీసం ఒక డ్రోన్ ఉండాలన్నదే లక్ష్యమని వెల్లడించారు.ఆరవది బీచ్ భద్రత , ట్రాఫిక్ ఉపకరణాలపై దృష్టి సారించాలని, మునిగిపోయే అవకాశం ఉన్న ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులు, లైట్లు, లైఫ్ గార్డ్‌లు ఏర్పాటు చేయాలని, మునిగిపోతున్న వారిని రక్షించేందుకు రిమోట్ కంట్రోల్ ఇంటిగ్రేటెడ్ బోట్లు , లైఫ్ జాకెట్లు అవసరమని, అలాగే మద్యం సేవించి వాహనం నడిపే వారిని గుర్తించేందుకు మరిన్ని బ్రీత్ ఎనలైజర్‌లు, అతివేగాన్ని గుర్తించేందుకు స్పీడ్ లేజర్ గన్‌లు అవసరమని పేర్కొన్నారు.ఏడవది ప్రజల్లో అవగాహన, ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్న సీపీ , ప్రతి రకమైన సైబర్ నేరంపై తెలుగులో అవగాహన చిత్రాలను రూపొందించి, వాటిని వీధుల్లో మొబైల్ వాహనాల ద్వారా ప్రదర్శించాలని, వ్యసన విముక్తి కేంద్రాలు సరిపోవడం లేదని, ప్రతి డ్రగ్‌కు అనుగుణంగా ఉత్తమ చికిత్స అందించే కేంద్రం ఏర్పాటు చేయడానికి భద్రతా మండలి సహకారం అవసరమని తెలిపారు. ఆసుపత్రులకు దూరంగా ఉన్న ప్రాంతాలలో ప్రజా ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని, 9 నుంచి 14 ఏళ్ల బాలికలకు హెచ్పివి టీకాలు అందించి ప్రతి బాలికకు టీకా అందిన దేశంలో తొలి నగరంగా విశాఖపట్నాన్ని నిలపాలన్న లక్ష్యాన్ని వెల్లడించారు. అలాగే టైఫాయిడ్, న్యుమోనియా, ఇన్ఫ్లుయెంజా వంటి ముఖ్యమైన టీకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ నేరాలు, మహిళలపై ఆన్‌లైన్ నేరాలు, ఆస్తి నేరాలు, డ్రగ్స్, మానవ అక్రమ రవాణా మరియు ఆర్థిక నేరాలపై క్రమం తప్పకుండా ప్రజలకు చేరువయ్యే అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రజలు, పోలీసులు మరియు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం ద్వారా అద్భుతాలు సాధించవచ్చని కమిషనర్ పేర్కొన్నారు. చాలా కాలం నుండి భద్రతా మండలి నిద్రావస్థలో ఉందని, ఇకపై చురుకుగా పనిచేసే, తనను కూడా నిద్రపోనివ్వని సభ్యులు కావాలని,, పోలీస్ శాఖ తరఫున గాజువాక ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మరియు పోలీస్ కంట్రోల్ రూమ్ ఇన్‌స్పెక్టర్‌లను సమన్వయ‌ాధికారులుగా నియమించినట్లు తెలిపారు.


CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, VELUGULA ACHCHUTHAMANI W/O VELUGULA CHANTIBABU, previously called VELUGULA ATCHUTA R/O 1-20, MATLAPADU, ADDATEEGALA, ALLURI SITARAMA RAJU, now changed my name from VELUGULA ATCHUTA to VELUGULA ACHCHUTHAMANI. Henceforth I will be called as VELUGULA ACHCHUTHAMANI for all purposes. (Ro.No.34722)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



దీ ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

డి.నెం.50-40-1/1, పి & టి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం - 530013.
ఫోన్ నెం. 0891-2573432, E-mail: acub.sdbr@gmail.com

(అనుబంధం - 16)

ఇ-వేలం అమ్మకం నోటీసు

(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన చర & స్థిరాస్తుల అమ్మకము)

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, సీతమ్మధార బ్రాంచ్, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(4) ప్రకారం ఈ క్రింది ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలను వసూలు చేయడానికి క్రింద పేర్కొన్న సందర్భాలలో ఛార్జ్ చేయబడిన ఆస్తి/ఇల యొక్క ఇ-వేలం (SARFAESI చట్టం, 2002 ప్రకారం) "ఎక్కడ ఉందో అలాగే" మరియు "ఏదో అలాగే" మరియు ఇక్కడ పేర్కొన్న నిబంధనలు మరియు షరతులపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజానీకమునకు తెలియజేయబడింది.

సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్‌లో అమ్మకానికి సంబంధించిన నిబంధనలు మరియు షరతులు అప్‌లోడ్ చేయబడినవి

ఆస్తి "ఎక్కడ ఉందో అలాగే ఉన్నది మరియు ఏది ఉన్నదో అదే విధంగా" పద్ధతిలో తేది.22-01-2026న విక్రయించబడుతుంది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: 1. శ్రీమతి చింతకాయల శివ కుమారి, భర్త : చింతకాయల ఆనందరావు, డి.నెం.22-24-10, బుక్కా వీధి, కనకమహాలక్ష్మి గుడి, చెంగల రావు పేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530001. 2. శ్రీ చింతకాయల ఆనందరావు, తండ్రి : సిహెచ్. చిన్నారావు, డి.నెం.22-24-10, బుక్కా వీధి, కనకమహాలక్ష్మి గుడి, చెంగల రావు పేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530001.

ఆస్తులను విక్రయించుట ద్వారా రావలసిన బకాయి మొత్తం : MORTPUR A/c No.2 ఖాతా నెం.2కు చెంది బకాయి రూ.50,72,932/- (అక్షరాల యాభై లక్షల డెబ్బై రెండు వేల తొమ్మిది వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) + తేది.14.11.2023 నుండి నుండి వర్తించే వడ్డీ రేటు, వర్తించే రేటు మరియు ఖర్చులు మొదలైన వాటితో సహా ఇప్పటి వరకు అయిన ఖర్చులు మరియు ఇతర ఖర్చులు (ఖాతాలో ఏవైనా చెల్లింపులు జరిగితే తక్కువ) నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించవలెను.

బ్రాంచ్ పేరు మరియు చిరునామా, సెక్యూర్డ్ క్రెడిటార్ : ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, సీతమ్మధార, విశాఖపట్నం

బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల వివరములు

విశాఖపట్నం జాయింట్ సబ్ రిజిస్ట్రార్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ పరిధిలో, మార్కెట్ యార్డ్ టౌన్ సర్వే నెం.628, బ్లాక్ నెం.17, వుడ్ యార్డ్ వీధి ఏరియా వద్ద 700 చ।।గ।।లు మొత్తం విస్తీర్ణంలో 35 చ।।గ।।లు లేదా 29.264 చ।।మీ।।ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంలోని "సీలా కృష్ణ ప్లాజా" స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ।।అ।।ల కార్ పార్కింగ్‌తో మరియు మొదటి అంతస్తు నందు 1025 చ।।అ।।ల బిల్టప్ ఏరియాతో, ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం.112101 B200 315454, మున్సిపల్ ప్రాపర్టీ ట్యాక్స్ అసెస్మెంట్ నెం. 100000/40169, సమీప డోర్ నెం.26-14-297/2తో గల ఫ్లాట్ నెం.202 యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : కన్సర్వెన్సీ లేన్, దక్షిణం : ఈ ఆస్తికి మరియు శ్రీ గరుడ విశ్వేశ్వరరావు గారి ఆస్తికి మధ్య గల ఉమ్మడి గోడ, పడమర : వుడ్ యార్డ్ వీధి, ఉత్తరం : చక్కా దమయంతి మరియు చంకాయల ఆంజనేయులు గార్ల ఆస్తి. కొలతలు : తూర్పు : 44.50 అ।।లు లేదా 13.56 మీ।।లు, దక్షిణం : 144.00 అ।।లు లేదా 43.89 మీ।।లు, పడమర : 46.00 అ।।లు లేదా 14.02 మీ।।లు, ఉత్తరం : 144.00 అ।।లు లేదా 43.89 మీ।।లు,, మొదటి అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.202 హద్దులు: తూర్పు : లిఫ్ట్ కొంత భాగం మరియు ఓపెన్ స్పేస్ కొంత భాగం, దక్షిణం : ఓపెన్ స్పేస్, పడమర : ఓపెన్ స్పేస్, ఉత్తరం : కామన్ కారిడార్.

సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసిన మేరకు ఎన్‌కంబరెన్స్‌ల వివరములు : -- ఏమీ లేవు --

సెక్యూర్డు స్థిరాస్తి రిజర్వు ధర : రూ.35,10,000/- (అక్షరాల ముప్పై ఐదు లక్షల పది వేల రూపాయలు మాత్రమే)
ఇ.ఎం.డి (బయానా) : రూ.3,51,000/- (అక్షరాల మూడు లక్షల యాభై ఒక్క వేల రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల : రూ.10,000/- (అక్షరాల పది వేల రూపాయలు మాత్రమే)
బిడ్‌తో పాటు ఇ.ఎం.డి డిపాజిట్ చేయుటకు తేది.22-01-2026, మధ్యాహ్నం గం.03.00 వరకు వేలం తేది : 22-01-2026

సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసిన మేరకు గల బకాయిల వివరములు : ....ఏమి లేవు
బహిరంగ ఇ-వేలం సమయం మరియు స్థలం లేదా అమ్మకం పూర్తయిన సమయం తరువాత ఏదైనా ఇతర పద్ధతిలో జరుపబడును
(1) బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం : ఆస్తుల దిగువ తెలుపబడినది, (2) పొడిగింపు : నిరంతర బిడ్డింగ్ ప్రక్రియ కొనసాగే వరకు,
(3) బిడ్ కరెన్సీ & యూనిట్ కొలత : ఇండియన్ రూపాయలలో ఉండును.

ఇ-వేలం తేదీ: 22-01-2026 న ఉ।। 11.00 గం.ల నుండి సా।। 04.00 గం।। వరకు నిర్వహించబడుతుంది. అపరిమితంగా (10 నిమిషాల పొడిగింపు)
ఇ.ఎం.డి. చెల్లించవలసిన తేది & సమయం : తేది.22-01-2026 న మధ్యాహ్నం 03.00 గం.ల వరకు
ఆస్తి తనిఖీ కొరకు ఏదైనా బ్యాంక్ పని దినంలో తేది.17-12-2025 నుండి తేది.22-01-2026 వరకు
కార్యాలయ సమయాల్లో ముందస్తు సమాచారం మరియు పరస్పరం అంగీకరించిన సమయం మరియు తేదీతో సంప్రదించండి.

చెల్లింపు సమయం మరియు విధానం: విజయవంతమైన బిడ్డర్ ఇప్పటికే చెల్లించిన EMD (10%) ను సర్దుబాటు చేసిన తర్వాత, అమ్మకపు ధరలో 25% డిపాజిట్ చేయాలి, అంటే అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన తర్వాత వెంటనే, అదే రోజు లేదా తదుపరి పని దినం తర్వాత కాదు. అలా చేయకపోతే బిడ్డర్ డిపాజిట్ చేసిన ధనాన్ని జప్తు చేస్తారు. అమ్మకపు ధరలో మిగిలిన 75% సెక్యూర్డ్ ఆస్తి అమ్మకాన్ని నిర్ధారించిన 15వ రోజు లేదా అంతకు ముందు లేదా సెక్యూర్డ్ క్రెడిటార్ మరియు వేలం కొనుగోలుదారు మధ్య వేలం తేదీ నుండి మూడు నెలలకు మించకుండా వ్రాతపూర్వకంగా అంగీకరించబడిన పొడిగించిన వ్యవధిలో చెల్లించబడుతుంది. విక్రయించబడే స్థిరాస్తుల తనిఖీ తేది.17-12-2025 నుండి తేది.22-01-2026 వరకు కార్యాలయ సమయాల్లో ముందస్తు సమాచారం మరియు ఉద్దేశించిన బిడ్డర్లు మరియు వాటి వివరణ గురించి తమకు తామే తెలుసుకుని సంతృప్తి చెందాలి. మొబైల్ నంబర్‌లలో సంప్రదించవలసిన వ్యక్తులు : 1) శ్రీ ఎస్. త్రినాథ్, తండ్రి : ఎస్. అప్పల కొండ, అధీకృత అధికారి, ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ : సీతమ్మధార, విశాఖపట్నం. మొబైల్ నెంబర్ : 89787 93282, 2) శ్రీ బ్రహ్మానంద బిసాయి (అసోసియేట్, మెస్సర్స్ సూర్యాన్ష్ అసోసియేట్స్, బ్యాంక్ ఆమోదించిన రిజల్యూషన్ ఏజెంట్లు), మొబైల్ : 92466 11933.

ఇతర నిబంధనలు: (ఎ) ఈ-వేలం బ్యాంక్ ఆమోదించిన సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ SISL ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా వారి వెబ్ పోర్టల్ https://www.baanknet.com లో నిర్వహించబడుతుంది. ఆసక్తి గల బిడ్డర్లు ఈ-వేలం వెబ్‌సైట్‌లో నమోదు చేసుకున్నారని మరియు https://www.baanknet.com లో అందించిన మార్గదర్శకాల ప్రకారం సర్వీస్ ప్రొవైడర్ సృష్టించిన వర్చువల్ వాలెట్‌లో ఇంటర్న్ డబ్బును డిపాజిట్ చేశారని నిర్ధారించుకోవాలి. (బి) లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను సృష్టించడం, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్ పత్రాలను సమర్పించడం, శిక్షణ/ప్రదర్శన, ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్-డింగ్‌లో నిబంధనలు & షరతులు మొదలైన వాటిలో సహాయం, అవసరమైన ఆసక్తి గల బిడ్డర్లు https://www.baanknet.com వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చును. (సి) అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ (డి) https://www.aryapurambank.com మరియు వెబ్‌సైట్ https://www.baanknet.com లో అందించిన లింక్‌ను చూడండి & టోల్ ఫ్రీ నెంబర్ : 91 8291220220, ఇ-మెయిల్ : support.baanknet@psballiance.com.

SARFAESI చట్టంలోని నిబంధన 8 (6) క్రింద చట్టబద్ధమైన నోటీసు

పైన పేర్కొన్న తేదీన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం కోసం వేలం నిర్వహించడం గురించి SARFAESI చట్టం 2002 లోని నియమం 8(6) క్రింద పైన పేర్కొన్న ఋణం యొక్క ఋణగ్రహీతలు / హామీదారులకు ఈ ప్రకటన ద్వారా తెలియపర్చడమైనది.

తేది:16-12-2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి.,

vsp - 11_vsp - 11.qxd 12/16/2025 11:27 PM Page 1






## అనకాపల్లి రెవెన్యూ డివిజన్ కొనసాగించాలని
# ప్రతిపాదించిన ఎమ్మెల్యే విజయ్ కుమార్ ధన్యవాదాలు..కూటమి నేతలు..

**ఎలమంచిలి, డిసెంబర్ 16, (ప్రభాతవార్త)**

పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఎలమంచిలి నియోజకవర్గ కూటమి ముఖ్య నేతలు పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని కూటమి నేతలు జనసేన, తెలుగుదేశం పార్టీ, బీజేపీ చెందిన ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలమంచిలి జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బోడ్డపు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త రెవెన్యూ డివిజన్ ప్రతిపాదించినందున దీనివల్ల ఎలమంచిలి ప్రజలు ఎంతో నష్టపోతారని గమనించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సోమవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారని ఆ సమావేశంలో ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఎలమంచిలిని అనకాపల్లి రెవెన్యూ డివిజన్లో ఉంచాలని ప్రతిపాదన చేశారని దీనికి జిల్లా మంత్రులు కూడా మద్దతు తెలిపారని దీనికి సంబంధించిన పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి పంపేలా జిల్లా ఇన్చార్జి మంత్రిని కోరారని తెలిపారు. ప్రతిపక్ష పార్టీ చెందిన కొందరు లేనిపోని అపోహలు సృష్టించి ప్రజల్లోనే ఏదో జరిగిపోతుందని సృష్టిస్తున్నారని అన్నారు. జనసేన నాయకులు బైలపూడి శ్రీరామదాసు మాట్లాడుతూ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేయాలన్న దాని పైనే దృష్టి సారించారని, ఆయన చెప్పరని ఏదైనా ఉంటే చేసి చూపిస్తారు అనడానికి ఇదే నిదర్శనం అని అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లి రవీంద్రకు ఎలమంచిలి రెవెన్యూ డివిజన్ అనకాపల్లి రెవెన్యూ డివిజన్లోనే కొనసాగించాలంటూ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేల మద్దతుతో ప్రతిపాదన చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. రాంబిల్లి మండలం పంచదారల గ్రామంలో గల కొండను గ్రావెల్ ఈజ్‌కు ఇవ్వడాన్ని కూడా రద్దుచేయాలని ప్రతిపాదన



చేయడం ఎమ్మెల్యే స్వయంగా ఈ నిర్ణయం తీసుకోవడం, ఉత్తరాంధ్రలోనే ఎంతో వైభవం గల పంచదారల పుణ్యక్షేత్రాన్ని కాపాడడం ఒక్క ఎమ్మెల్యేకే సాధ్యమన్నారు. పంచదారల క్షేత్రం ఆనుకుని కొండను గత ప్రభుత్వ పాలకులు గ్రావెల్ దందా చేశారని ఇప్పుడు కూడా అదే కొనసాగించే విధంగా మైనింగ్ అధికారులు అనుమతులు మంజూరు చేయడంతో ఆ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వెంటనే లీజును రద్దు చేయాలని ప్రతిపాదన చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు లాలం సోమనాయుడు, మునగపాక తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు, పిఎసిఎస్ చైర్మన్ గోపీనాథ్, జనసేన నాయకులు కర్రీ ఝాన్సీ, కొటారు శ్రీనివాసరావు, పల్లా సత్యనారాయణ పాల్గొన్నారు.

## నిర్మాణంలో సాలిడ్ వేస్ట్ కేంద్రాన్ని సందర్శించిన ఎంపీడీవో

**ఎలమంచిలి, డిసెంబర్ 16, (ప్రభాతవార్త)**



నియోజకవర్గ రాంబిల్లి మండలం కృష్ణం పాలెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న సాలిడ్ వేస్ట్ (చెత్త నుండి సంపద) కేంద్రాన్ని ఎంపీడీవో బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న పనులను నాణ్యతను పరిశీలించి తొందరగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని సాలిడ్ వేస్ట్ కేంద్రాన్ని వినియోగం లోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పైలా సత్తిబాబు, పంచాయతీ సెక్రెటరీ అనురాధ పాల్గొన్నారు.

## ఏటికొప్పాక గ్రామంలో సచివాలయం సందర్శించిన ఎంపీపీ రాజాన శేషు

**ఎలమంచిలి, డిసెంబర్ 16, (ప్రభాతవార్త)**



మండలంలోని మేజర్ పంచాయతీ అయిన ఏటి కొప్పాక గ్రామాన్ని ఎంపీపీ రాజాన శేషు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయంలోని అధికారులు గ్రామంలో గల నాయకులతో పలు సమస్యలపై సమీక్షించారు. ప్రజలు సచివాలయానికి తమ సమస్యలపై వచ్చినప్పుడు వాటిని పూర్తిస్థాయిలో పరిష్క రించే దిశగా చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందికి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అమ్మాజీ అప్పినాయుడు, తెలుగుదేశం నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ కాండ్రకోట చిరంజీవి, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు కుమార్, గ్రామ ప్రజలు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..

**- 5ఏళ్ల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి: కమిషనర్ ప్రసాద్‌రాజు**

**ఎలమంచిలి, డిసెంబర్ 16, (ప్రభాతవార్త)**



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని సచివాలయ సిబ్బంది ఆరోగ్యశాఖ సిబ్బందితో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు మాట్లాడుతూ డిసెంబర్ 21న దేశవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నారని దీనిలో భాగంగా ఐదు సంవత్సరాలలోపు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించవలసిందిగా అధికారులు చిన్నారుల తల్లిదండ్రులకు తెలియజేయవలసిందిగా కోరారు. పోలియో నివారణకు ఈ చుక్కలు అత్యంత ప్రభావవంతమైన చర్య పేర్కొన్నారు. సచివాలయాలలో ఆరోగ్య శాఖ సిబ్బంది 22, 23 తేదీలలో గృహాల వద్దకు వెళ్లి పిల్లలకు చుక్కలు వెయ్యాలన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ లో రైల్వే స్టేషన్లు లో మార్కెట్ వంటి ప్రదేశాలలో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పౌరుడు తమ పరిసరాల్లోని పిల్లలందరికీ చుక్కలు వేయించడంలో సహకరించవలసిందిగా కోరారు.

## చిన దొడ్డిగల్లు శాఖ గ్రంథాలయం సందర్శించిన కార్యదర్శి కుమార్‌రాజు

**నక్కపల్లి, (ప్రభాతవార్త)**



ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి. కుమార్‌రాజు మండలంలోని చిన దొడ్డి గల్లు శాఖ గ్రంథాలయాన్ని మంగళవారం సాయంత్రం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి. కుమార్‌రాజు సందర్శించారు. గ్రంథాలయమునకు సంబంధించి 202425 సంవత్సరం వార్షిక తనిఖీ చేశారు. పలు రిజిస్టర్లు రికార్డులు తనిఖీ చేశారు. గ్రంథాలయాధికారి కే .జనార్ధన్ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు కార్యదర్శి వెంట ఎలమంచిలి గ్రంథాలయాధికారి వి.ఆనందరావు, గ్రంథాలయాధికారి వి. లక్ష్మణరావు, సిబ్బంది వి.రవణమ్మ, జి. నాగేశ్వరరావు లు ఉన్నారు.

## టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం.!

**నక్కపల్లి, (ప్రభాతవార్త)**



అనకాపల్లి జిల్లా టిడిపి అధ్యక్షులుగా రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు నాయుడు కు రెండోసారి ప్రకటించడంతో టీడీపీ శ్రేణులు ఉత్సాహం కనిపించింది. సమర్థవంతమైన నాయకుడిగా తాతయ్య బాబు నాయుడుకు పేరుందని అటువంటి నాయుడుకు రెండోసారి అవకాశం రావడం మరింతగా జిల్లాలో టిడిపి బలోపేతం అయ్యేందుకు అవకాశం ఉందని పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. ఆయనతోపాటు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మండల పార్టీ నాయకులు కర్రి వెంకట సత్యనారాయణ( కేవీ), టిడిపి మండల శాఖ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, మండల మహిళా అధ్యక్షురాలు మునిషా బేగం, మండల తెలుగు యువత అధ్యక్షులు కమ్మెళ శివరామకృష్ణంరాజు లతోపాటు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు, మండల రైతు నాయకులు అయినంపూడి అప్పలరాజు, మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ ,మార్కెట్ చైర్మన్ దేవర సత్యనారాయణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కురం దాసు శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి ఎంపీటీసీ గొణగాల రామకృష్ణ లతోపాటు పలువురున్నారు.

## రైతులకు యూరియా పంపిణీ.!

**నక్కపల్లి, (ప్రభాతవార్త)**



మండలంలోని జానకయ్య పేట గ్రామంలో ఉన్న రైతులకు యూరియా, మినుములు, పెసలు విత్తనాలు పంపిణీ చేశారు కూటమి నాయకులు,మాజీ జడ్పిటిసి కురుందాసు నూకరాజు, సర్పంచ్, జనసేన పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కురందాసు అప్పలరాజు,తులసిరావు,రైతులు పాల్గొన్నారు.

## ధనుర్మాస పూజ మహోత్సవాలు ప్రారంభం

**ఎస్.రాయవరం, (ప్రభాతవార్త)**



ఎస్.రాయవరం శ్రీశ్రీశ్రీ భూదేవి శ్రీదేవి సమేత శ్రీవైభవ వెంకటేశ్వరస్వామి వారి ఆలయం లో మంగళవారం నుంచి ధనుర్మాస పూజా మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. సాయంత్రం 5. 27 నిమిషాలకు ధనుర్మాస వ్రతము చేశారు. ప్రతీ రోజు ధనుర్మాస పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు చక్రవర్తి తెలిపారు.

## ఘనంగా ఆరంభమై నధనుర్మాసోత్సవాలు

**- వేడుకలలో పాల్గొన్న పట్టణ టిడిపి అధ్యక్షులు యాళ్ల వరహాల బాబు**

**పాయకరావుపేట, డిసెంబర్ 16, (ప్రభాతవార్త)**



అనకాపల్లి జిల్లా మండల కేంద్రం పాయకరావుపేట పట్టణంలో గల పవిత్ర తాండవ నది దరిన కొలువైన శ్రీరాధా రుక్మిణి సహిత శ్రీ పాండురంగ స్వామివారి ఆలయంలో మంగళవారం మధ్యాహ్నం 1.24 గంటలకు ధనుర్ లగ్న ప్రవేశంతో వేద పండితుల శాస్త్రోక్త మంత్రాల నడుమధనుర్మాస ఉత్సవాలు వైభవంగా ప్రారంభం అయ్యాయి. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఈ ఉదయం ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో స్వామివారు శ్రీ గోదాదేవి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు తిరుమంజన (అభిషేకం) కార్యక్రమాల అనంతరం నూతన వస్త్ర అలంకరణలు నిర్వహించారు. ఆతర్వాత ఆలయంలో ముందుగా విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనము నిర్వహించారు.తర్వాత మధ్యాహ్నం ఆలయంలో కొలువైన శ్రీ రాధా రుక్మిణి సమేత శ్రీ పాండురంగ స్వామి వారి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకం తర్వాత ధనుర్ లగ్న ప్రారంభ సూచికంగా ఘంటా నాథము నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పాండురంగ స్వామివారి ఆలయంలో విశేష ప్రసాద నివే దనలు సహా తిరుప్పావై పాసర విన్నపాలు,నీరాజన మంత్ర పుష్పాలు తీర్థగోష్టి నిర్వహించారు.

## ఉపాధ్యాయుల క్రీడా పోటీలో సత్తా చాటిన ఎస్ రాయవరం మండలం మహిళా త్రోబాల్ జట్టు

**ఎస్.రాయవరం, (ప్రభాతవార్త)**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న డివిజనల్ స్థాయి ఉపాధ్యాయుల క్రీడా పోటీలలో ఎస్. రాయవరం మండలం మహిళా ఉపాధ్యాయుల త్రోబాల్ జట్టు స్ఫూర్తిదాయ కమైన ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకుంది. నర్సీపట్నంలో నిర్వహించిన మహిళల త్రోబాల్ పోటీలలో పాల్గొన్న ఈ జట్టు డివిజనల్ స్థాయిలో ద్వితీయ బహుమతిని సాధించి తమ ప్రతిభను చాటుకుంది. మండల త్రోబాల్ జట్టుకు కెప్టెన్‌గా ప్రవల్లిక వ్యవహరించగా, వ్యాయామ ఉపాధ్యాయిని నిర్మల కోచ్‌గా అత్యుత్తమ బాధ్యతలను నిర్వర్తించారు. ఈ సందర్భంగా కోచ్ నిర్మల మాట్లాడుతూ, జట్టు సభ్యులు విసరడం, పట్టుకోవడం, ఫుట్‌వర్క్ మరియు చురుకుదనంలో మెరుగైన ప్రతిభ కనబరిచి విజయం సాధించారని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించడమే తమ లక్ష్యమని, అందుకు ఉపాధ్యాయ క్రీడాకారులు నిరంతర శిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. ఈ విజయంపై ఉప విద్యాశాఖ అధికారి అప్పారావు అలాగే ఎస్. రాయవరం మండలంలోని పాఠశాలల ఉపాధ్యాయులు జట్టు సభ్యులను అభినందించి ప్రశంసించారు.

## సముద్రపు నాచు పెంపకంతో మత్స్యకారులకు అదనపు ఆదాయం

**ఎస్.రాయవరం, (ప్రభాతవార్త)**



మండలంలో రేవు పోలవరం గ్రామంలో చేపల వేటలేని సమయంలో జీవనోపాధి కల్పించుకోవడానికి ఇది ఒక మార్గమని ఈ సముద్రపు నాచు అనేటువంటిది వాళ్ళు పెంచు కొని దానిని అభివృద్ధి చేసుకున్నట్లయితే ఆ సముద్రపు నాచురల్‌గా ఎక్కువ ఆదాయము సంపాదించడానికి వాళ్ళకి అవకాశం ఉంటుందని అని ఎమ్ పి డిఓపి. మీనాకుమారి తెలిపారు. అదేవిధంగా సముద్రపు నాచు వలన వివిధ రకాల ఔషధాలు బేకరీ ఐటమ్స్ మరియు రకరకాల సాసు ఇవన్నీ కూడా తయారు చేయడం జరుగుతుందన్నారు. దీనికి ఎక్కువగా డిమాండ్ ఉంది కాబట్టి ఇది సముద్రంలోనే పెరుగు తుంది. కాబట్టి దీనిని అందరూ కూడా సముద్రపు నాచుని పెంచవలసిందిగా ప్రభుత్వం నుండి ఆదేశాలు రావడం జరిగింది.అందువలన దీని ప్రకారము ప్రతి ఒక్క మత్స్యకారు కుటుంబంలో కూడా ఈ సముద్రపు నాచు పెంచుకొని దాన్ని ఎక్కువ ఆదాయ మార్గంలో సంపాదించుకొని జీవనోపాధి మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉన్నదని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం శివప్రసాద్, ఎన్ వెంకట రాజు, గుర్రం రామకృష్ణ, కె. లోవరాజు, అడవి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించాలి

**నర్సీపట్నం,డిసెంబర్ 16,(ప్రభాతవార్త)**




పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ రూ.6,400 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసే నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎస్ఐ ఆధ్వర్యంలో నర్సీపట్నంలో మంగళవారం విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విజయ్, జిల్లా ఉపాధ్యక్షులు గౌతమ్ మాట్లాడుతూ మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ ను కూటమి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ విద్యార్థులకు ఇవ్వాల్సిన స్కాలర్షిప్ చెల్లించడంలో విఫలమోతుందని ఆరోపించారు. స్కాలర్ షిప్ అందక విద్యార్థులు కళాశాల యాజమాన్యాల దగ్గర అనేక ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని వ్యాఖ్యానించారు. అదే విధంగా మాకవరపాలెంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలను పిపిపి విధానంలో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం వల్ల అనకాపల్లి జిల్లాలో ఉన్న విద్యార్థులు, ప్రజలు అనేక విధాలుగా నష్టపోతారన్నారు. మహిళా విద్యార్థులకు రక్షణ కల్పించడంలో ఈ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. నర్సీపట్నంలో ఎస్సీ, ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టలకు సొంత భవనాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా మెస్ ఛార్జీలు రూ.3వేలకు పెంచాలని, జీవో నెంబర్ 77ను రద్దుచేసి విద్యార్థులకు న్యాయం చేయాలని, అదే విధంగా ప్రతి ఒక్క విద్యాసంస్థలో కూడా విద్యార్థి నాయకులకు అనుమతినిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని వారి కోరారు. ఈ డిమాండ్స్ పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ నాయకులు మరెన్ని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మూర్తి, శ్రీను, వరుణ్, అవినాష్, చరణ్, ఆకాష్, చిన్నబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ పాటించని అధికారిపై ఫిర్యాదువైస్ ఎంపీపీ అప్పలరాజు

**ఎస్.రాయవరం, (ప్రభాతవార్త)**



తీర ప్రాంత గ్రామమైన రేవుపోలవరంలో జరిగిన సముద్రపు నాచు పెంపకం శిక్షణ కార్యక్రమానికి తనను పిలవకుండా ప్రోటోకాల్ పాటించలేదని స్థానిక మత్స్యశాఖ అధికారిపై ఫిర్యాదు చేయనున్నట్లు మండల వైస్ ఎంపీపీ చోడిపల్లి అప్పలరాజు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మత్స్య శాఖ ద్వారా జరుగుతున్న ఈ కార్యక్రమం ప్రభుత్వ కార్యక్రమం కాబట్టి ప్రోటోకాల్ ప్రకారం అదే గ్రామానికి చెంది, మండల వైస్ ఎంపీపీ గా ఉన్న తనను పిలవకపోవడం పట్ల ఆమెపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.ప్రభుత్వ కార్యక్రమాలు ఏదైనా ప్రజాప్రతినిధుల మీద తమను పార్టీ పరంగా కాకుండా ప్రజాప్రతినిధులుగా పిలవాల్సిన బాధ్యత ఆయా శాఖల అధికారులపై ఉంటుందన్నారు. ఆ బాధ్యతను విస్మరించిన మత్స్యశాఖ అధికారు పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఆర్థికంగా సంఘాలు బలోపేతం కావాలి:ఎంపీడీవో చైతన్య

**నక్కపల్లి, (ప్రభాతవార్త)**



మండలంలోఉన్న మండల మహిళా సమాఖ్య నందు మండల సమాఖ్య సభ్యులతో ఎంపీడీవో చైతన్య ముఖాముఖి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఏపిఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చైతన్య మాట్లాడుతూ మహిళలు తీసుకున్న రుణాలు జీవనోపాధికి ఉపయోగించడం ద్వారా ఆదాయం పెరిగి తద్వారా నికర స్థూల ఆదాయం పెరగడానికి దోహదం చేస్తారని వారికి తెలిపారు. గ్రామంలో మీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ స్కీమ్ నందు భాగస్వాములు కావాలని ప్రధానంగా పీఎం జెజెబివై (ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన)పథకం ప్రీమియం 436/ చెల్లిస్తే సహజ మరణం వయస్సు 18నుండి 50 సంవత్సరాల వరకు అదే విధంగా (ప్రధాన మంత్రి సురక్షా బీమాయోజన) అమోంట్ కేవలం 20/,18నుండి 70 సంవత్సరాల వయస్సు ఉన్న వారికి వర్తిస్తుందని చెప్పారు.అనకాపల్లి జిల్లా బ్యాంకు లింకేజిప్రాజెక్టు మేనేజర్ కుమారస్వామి మాట్లాడుతూ బ్యాంక్రుణాలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. మండల సమాఖ్యఅధ్యక్షులు అనంత లక్ష్మి ఉన్నారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**నర్సీపట్నం,డిసెంబర్ 16,(ప్రభాతవార్త)**

మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ టౌన్2 ఫీడర్ పరిధిలో బుధవారం విద్యుత్‌సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని నర్సీపట్నం విద్యుత్‌శాఖ డివిజనల్ ఇంజనీర్ ఏవీఎన్ ఎం.అప్పారావు తెలిపారు.చెట్లకొమ్మలు నరికివేయనున్న నేపథ్యంలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1వరకు అయ్యన్నకాలనీ,నీలంపేట,డిగ్రీకళాశాల ఏరియాలో సరఫరాను నిలిపివేస్తున్నామన్నారు.

## సౌకర్యమంతమైన విధులు నిర్వహణకు సెల్ఫోన్లు పంపిణీ

**- ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు**

**చోడవరం, డిసెంబరు 16,(ప్రభాతవార్త)**



అంగన్వాడి టీచర్లు సూపర్వైజర్లు విధి నిర్వహణలో సౌకర్యవంతమైన నిర్వహణకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెల్ ఫోన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు చెప్పారు. మంగళవారం రావికమతం ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపివో మంగతాయారు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన సేవలను అందించడం, పిల్లల పోషణ, బరువు, ఎత్తు కొలతలు వంటి వాటిని నమోదు చేయడంతో పాటు ప్రతి రోజూ బాల సంజీవని, పోషణ్ ట్రాకర్, మాతృవందన యోజన, తదితర యాప్‌ల ఆధారంగా సౌకర్యవంతంగా విధులు నిర్వర్తించాలానే ఆలోచనతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడి కార్యకర్తలకు, సూపర్వైజర్లకు 5జి మొబైల్ ఫోన్ల పంపిణీ చేయడం జరుగుతుందని వాటిని సద్వినియోపరుచు కోవాలన్నారు. ఈ సందర్భంగా రావికమతం మండ్నల లోని 294మంది అంగన్వాడి కార్యకర్తలు, ఏడుగురు సూపర్వైజర్లకు సెల్ ఫోన్లు పంపిణీ చేశారు.రావికమతం మండలాలలో మొత్తం అంగన్వాడీ మినీ వర్కర్స్ ను మెయిన్ వర్కర్స్ గా ఉన్నతీకరణకు అనుమతులు రాగా వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన కొండ నాయుడు ,విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు శంకరరావు,చోడవరం నియోజవర్గం మహిళా అధ్యక్షురాలు కోట నీలవేణి గోవిందరావు, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు గుట్టల చిన్న,సర్పంచులు గంజి మోదీ నాయుడు,శివ,ఎంపీటీసీలు గంజి సూర్యనారాయణ,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వరి మాగనులలో అపరాలు వేసుకోవాలి: ఏఓ ఉమా ప్రసాద్

**నక్కపల్లి, (ప్రభాతవార్త)**



మండలం లోని దేవవవరం, చినదొడ్డిగోళ్ళులో పొలం పిలుస్తోంది కార్యక్రమము మంగళవారం నిర్వహించారు. అర్హత ఉండి పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ లబ్ధి చేకూరని రైతులుకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండలంలో వరి సుమారు 5920 ఎకరాల్లో సాగు అయిందని సుమారు 5 కోతలు జరిగాయని.కోతకు వారం రోజులు ముందు వరి మాగనులలో రైతులు అపరాలు వేసు కోవాలని రైతులకు కావలసిన అపరాలు మండలంలో వివిధ ఆర్ ఎస్ కె లలో అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ తెలిపారు. రబీ సీజన్‌లో ఖాళీగా ఉండే పొలాలను సద్వినియోగం చేసుకోవడానికి ఉత్తమమైన పద్ధతి, పంట మార్పిడి ద్వారా చీడ పీడలు అరికడతాయని సూచించారు. ఈ కార్యక్రమములో ఏ ఎం సి చైర్మన్ దేవవరపు సత్యనారాయణ, వైస్ ఏం పి పి వెలగా ఈశ్వరరావు, మాజీ సర్పంచ్ వెలగా శ్రీనివాస్, డి సి సి బి బ్యాంకు అధికారులు డి ప్రసాద్, శిల్ప, ఏఈఓలు సత్యనారాయణ,సాయి, జ్యోస్న ,వందన, రూప రైతులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో పట్టుబడ్డ గంజాయి నలుగురిపై కేసు నమోదు

**గొలుగొండ డిసెంబర్ 16 (ప్రభాతవార్త)**



కృష్ణ దేవి పేట పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఈ ఎల్ పురం గ్రామ శివారు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా బైక్ పై తరలిస్తున్న గంజాయి పట్టుబడినట్లు ఎస్ ఐ ఋషికేశ్వరరావు తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు ప్రత్యేక వాహన తనిఖీలు చేపట్టగా రెండు ద్విచక్ర వాహనాలు పై వస్తున్న వ్యక్తులను తనిఖీ చేయగా వారి వద్ద నుండి 21 కేజీల గంజాయి పట్టుబడింది అన్నారు. గంజాయి తరలిస్తున్న నలుగురిలో ఇద్దరు మగవారు అల్లూరు జిల్లాకు చెందిన వంతల బాబురావు, పాంగి సత్తిబాబు కాగా, మరో ఇద్దరు మహిళలు మలర్సెల్వి, సంతార్వి తమిళనాడు రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించామన్నారు. ఏజెన్సీ నుండి రెండు వాహనాలపై గంజాయితో తరలివచ్చారని అన్నారు. 21 కేజీలు గంజాయి తో పాటు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నలుగురిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామన్నారు. ఈ తనిఖీల్లో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల క్రికెట్లో డివిజన్ విజేతగా నిలిచిన గొలుగొండ టీం..

**గొలుగొండ డిసెంబర్ 16, (ప్రభాతవార్త)**



డివిజనల్ స్థాయిలో నిర్వహించిన ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలో ఫైనల్ మ్యాచ్ లో వి మాడుగుల పై గొలుగొండ మండలం 64 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ టోర్నమెంట్‌లో ఆఖరిగా వి మాడుగుల గొలుగొండ ఫైనల్‌కు చేరుకున్నాయి. ఫైనల్ మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన గొలుగొండ మండల ఉపాధ్యాయుల జట్టు 153 పరుగులు చేసింది. అప్పలనాయుడు, సాయిలు హాఫ్ సెంచరీలతో చెలరేగారు. సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన వి మడుగుల భారీ స్థాయిలో ఉన్న లక్ష్యాన్ని చేదించడంలో విఫలం కావడంతో గొలుగొండ డివిజన్ విజేతగా నిలిచింది. అనంతరం గొలుగొండ కెప్టెన్ నాగభూషణం మాట్లాడుతూ జట్టులో ప్రతి సభ్యుడు విజయానికి మూలకారకుడుగా నిలుస్తాడని వంతు కృషిగా తన ప్రతిభను చాటాడు అన్నారు. అనంతరం డిప్యూటీ డిఇఓ అప్పారావు, గొలుగొండ మండల విద్యాశాఖ అధికారులు ఓ సత్యనారాయణ, కృష్ణ ప్రసాద్, టీం సభ్యులకు, పిడిలుకు, కోచ్ కు శుభాకాంక్షలు తెలిపారు. పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గోపీనాథ్, కురచ వెంకటరమణ, మండల ఉపాధ్యాయులు, నిర్వాహకులు, మండల ఉపాధ్యాయులు విజేతగా నిలిచిన టీంకు శుభాకాంక్షలు తెలియజేశారు. డిప్యూటీ డిఇఓ, నర్సీపట్నం జడ్పీటీసీ సుకల రమణమ్మ దంపతులు, వెలగ నారాయణ రావు, కౌన్సిలర్, పి గోవింద్, శ్రీ సత్య షాపింగ్ మాల్స్, మేనేజ్మెంట్, గొలుగొండ,నర్సీపట్నం మండల విద్యాశాఖ అధికారులు చేతుగా విజేతలకు షీల్డ్ అందజేసి బహుమతులు బహుకరించారు.

## చోడవరంలో ప్రారంభమైన ధనుర్మాసం ఉత్సవాలు

**చోడవరం, డిసెంబర్ 16, (ప్రభాతవార్త)**



ధనుర్మాసం, మకర సంక్రమణ పూజాదికాలు మంగళవారం మధ్యాహ్నం నుంచి శ్రీమన్నారాయణునుకి పూజా కార్యక్రమాలతో ప్రారంభించినట్లు పట్టణ వేద పండితులు తెలిపారు.వేకువ జాము నుండి శ్రీ లక్ష్మీ నారాయణులు, శ్రీదేవి భూదేవి సమేత కేశవుడు శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీరాములవారికి వారికి హరినామస్మరణతో నగర సంకీర్తనలు, మేలుకొలుపులు ప్రారంభిస్తారని తెలియజేశారు. కలియుగ ప్రత్యక్ష దైవం ఆపదహర శ్రీనివాస క్షేత్రంలో అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరునికి, శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కేశవస్వామికి తిరుప్పావై పాశురాలను పఠ్నిచడం, ప్రత్యేక కైంకర్యాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 30న వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఉత్తర ద్వారదర్శనం కల్పించబడునని, జనవరి 14వ తేదీన ధనుర్మాస ఘడియలు ముగుస్తాయని, ఈ నెల రోజులుపాటు భక్తులు, భాగవతులు అందరూ వచ్చి స్వామివారిని దర్శించుకొని,తీర్థ,ప్రసాదాలు తీసుకొని తరిస్తారని శ్రీదేవి భూదేవి సమేత శ్రీశ్రీశ్రీ కేశవస్వామి ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శనం సీతారామాచార్యులు, గుంటూరు శాంతాచార్యులు, గుంటూరు వాసు తెలిపారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు భక్తులు స్వీకరించారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

17-12 pg 9.qxd:17-12 pg 9.qxd 1/1/02 6:07 AM Page 1





జీవితం తమ కోసమే కాకపోవడంలో ఒక రకమైన సంతృప్తి, సాఫల్యం దాగి ఉంటాయి. సాధారణంగా తల్లిదండ్రులకు దక్కే అపురూపమైన అనుభూతి అది. చుట్టూ ఉన్న పిల్లల్ని తన వాళ్లగా భావించారామె. వాళ్లకి బంగారు భవిష్యత్తును అందించి జీవిత సాఫల్యాన్ని వెయ్యి రెట్లు పెంచుకున్నారు చావా అరుణ.

# పేద పిల్లల బంగారు భవిష్యత్తు కోసం..



నగరాల్లో చాలామందికి తమ చుట్టూ ఉన్న ఆకాశ నిర్మాణాలు కనిపిస్తాయి. కానీ వాటి నిర్మాణంలో దుమ్ము కొట్టుకుపోతున్న పిల్లల బాల్యాన్ని గమనించారు అరుణ. ఈమె ఉండేది హైదరాబాద్, కెపిహెచ్‌బిలో. వృత్తిరీత్యా న్యాయవాది. 20 ఏళ్ల కిందటి సంగతి.. అరుణ ఇంటి చుట్టూ పెద్ద భవనాలు కట్టేవారు. అక్కడ పనిచేసే కార్మికుల పిల్లల చదువుకోకుండా పనుల్లో తల్లిదండ్రులకు సాయపడేవారు. వాళ్లని చూసి అరుణ మనసు చివుక్కుమంది. ఎలాగైనా వాళ్లకు చదువు చెప్పించాలనుకున్నారు. తన ఆలోచనకు జయలక్ష్మి, అంజలి, దేవయాని, నందిని, వివేక్‌లతోపాటు కొంతమంది మహిళామండలి సభ్యుల మద్దతూ తోడైంది. వారితో కలిసి స్థానికంగా పాఠశాల ఏర్పాటు కోసం ప్రయత్నించారు. రెండు వేల గజాల విస్తీర్ణంలోని స్థానిక పార్కు స్థలం కబ్జాదారుల కోరల్లో చిక్కుకోగా.. పోరాటం చేసి 500 గజాల్ని పాఠశాల ఏర్పాటుకు కేటాయించేలా చేశారు. అప్పట్నుంచి ఏటా బడిబాట కార్యక్రమాన్ని ఓ యజ్ఞంలా చేసేవారు. సమీప జెఎన్‌టియూ విద్యార్థులు వచ్చి పిల్లలకు పాఠాలు బోధించేవారు.

**సరస్వతీ నిలయం ...** సేవా కార్యక్రమాల విస్తరణకు 2011లో 'డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ'ని స్థాపించారు అరుణ. పిల్లల్ని పాఠశాలలో చేర్పించాలని భవన నిర్మాణ కార్మికుల ఇళ్లకు వెళ్లి ఒప్పించే ప్రయత్నం చేశారు. తల్లిదండ్రుల నుంచి వ్యతిరేకత వచ్చేది. కానీ అరుణ బృందం పట్టువలదలకుండా ప్రయత్నించేది. కొద్దిరోజులకు వారి కృషి ఫలించి కొందరు తమ పిల్లల్ని బడికి పంపించారు. పాఠశాలకైతే వెళ్తున్నారు కానీ. పిల్లలకు భోజనం, బడి నుంచి వచ్చిన తర్వాత చదువులు చెప్పడం ఉండేవి కాదు. దీంతో తన మూడంతస్తుల ఇంటిని ట్యూషన్ సెంటర్‌గా మార్చేశారు. అక్కడ కొంతమంది ఉపాధ్యాయులను నియమించి ఉదయం, సాయంత్రం ట్యూషన్లు మొదలుపెట్టారు. అవసరమైన పిల్లలకు అల్పాహారం, భోజనమ అందించేవారు. చదువుతోపాటు క్రమశిక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, సంస్కృతీ సంప్రదాయాలపైన అవగాహన కలిగిస్తున్నారు. వారి ఆరోగ్యంపైనా దృష్టి పెడతారు.

**కరోనాలోనూ అండగా..** కొవిడ్ విజృంభించినప్పుడు.. స్థానికంగా ఆన్‌లైన్ తరగతులకు దూరమవుతున్న విద్యార్థులను గుర్తించి వాళ్లకు ఆఫ్‌లైన్లో తరగతులు చెప్పేవారు. 10 మంది విద్యార్థులతో తరగతులు ప్రారంభించగా.. ఆ సంఖ్య క్రమంగా 200కు చేరింది. అన్ని జాగ్రత్తలూ తీసుకుంటూనే కొన్ని నెలల పాటు క్లాసులు నిర్వహించారు. పిల్లల చదువు కోసం ఎంత కష్టాన్నైనా ఇష్టంగా భావిస్తారు అరుణ.కాలనీ నుంచి సమీప ప్రభుత్వ హైస్కూల్‌కు వెళ్లే విద్యార్థు లకు దాతల సాయంతో ప్రత్యేకంగా బస్సు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం సుమారు 40 మంది విద్యార్థులకు సొసైటీ సాయం అందిస్తోంది. ఇప్పటివరకు ఈ సంస్థ నీడన వెయ్యి మందికి పైగా విద్యార్థులు ఆశ్రయం పొందారు. తద్వారా వేలమంది జీవితాల్లో మార్పు తెచ్చారు.

# చక్కెర ఆకులు



చక్కెర ఆకులు స్వీటు తింటే కానీ ఆగలేం. కానీ బరువు గురించి, షుగర్ గురించి బెంగ. ఇలాంటి వారికోసం సరికొత్తగా మార్కెట్‌లోకి వచ్చాయి స్టీవియా ఆకులు. స్టీవియా రిబాండియానా అనే మొక్క ఆకులను ఎండబెట్టి, చూర్ణంగానూ అమ్ముతున్నారు. ఇందులో సహజమైన చక్కెరలుగా పిలుచుకునే స్టివియల్ గ్లైకోస్ ఐడ్ ఉంటాయట. ఎటువంటి కెలోరీలు ఉండని ఈ ఆకులు.. పంచదార కంటే తియ్యగా ఉంటున్నాయట. వీటిని కాఫీ.టీ వంటి పదార్థాల్లో మోతాదుకు మించకుండా వాడటం చక్కెరకు ప్రత్యామ్నాయం. వినియోగించిన తర్వాత బ్లడ్ షుగర్ స్థాయుల్లో పెద్దగా మార్పులు ఉండవట.

అయితే స్వీట్లలో అవసరమయ్యేంత ఎక్కువ మోతాదులో వాడొచ్చా అనేదానిపై పరిశోధనలు జరుగుతు న్నాయి. తొలుత ఉత్తర అమెరికాలో ఈ మొక్క ఆకులను వంటల్లోనూ, మందుల్లోనూ ఉపయోగించేవారు. తర్వాత మెల్లగా ఇతర దేశాలకు విస్తరించింది. చక్కెర వల్ల దంతాల ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది కదా..కానీ ఈ ఆకులతో ఆ సమస్య ఉండదట. సాధారణంగా వీటిని వాడటం మంచిదే అయినా కొందరిలో అలెర్జీలు వచ్చే అవకాశం ఉంది. అజీర్తి సమస్యలూ తలెత్తవచ్చు.

# తిరుప్పావై

## 2వ పాశురము

వైయత్తు వాల్వీర్గాళ్! నాముమ్
నమ్ పావైక్కు
షెయ్యుమ్ కిరిశైగళ్ కేళీరో,
పాఱ్కడలుళ్
పైయత్తుయిన్ఱ పరమ పడిసాడి,
నెయ్యుణ్ణోమ్ పాలుణ్ణోమ్
నాట్కాలే నీరాడి
మైయిట్టెళుతోమ్ మలరిట్టు
నాముడియోమ్
శెయ్యాదన శెయ్యోమ్ తీక్కుఱళై
చ్చెన్ఱోదోమ్,
ఐయుముమ్ పిచ్చెయు
మాన్దనైయుమ్ కైకాట్టి,
ఉయ్యుమాఱెణ్ణి యుకన్దేలో
రెమ్బావాయ్



ఈ లోకములో ఆనందం అనుభవింపదలచిన గోపికలారా! ఈ వ్రతమునకు చేయవలసిన కార్యక్రమములను వివరంగా వినండి. పాలసముద్రములో నిదురించుచున్న పరాత్పరుని యొక్క పాదముల గురించి మెల్లగా పాడుదాం. తెల్లవారు ఝూమునసే స్నానము చేసి, కన్నులను కాటుకతో అలంకరించక పూలను తలలోముడవక, ఇతరులకు, బాధలు కలిగించు. మాటలు అనక జ్ఞానులు తృప్తి పొందువరకు భిక్షను ఇచ్చి జీవించు విధానమును అలవాటు చేసుకొందము. ఇదంతా విని మీరు ఆనందించాలని నా కోరిక అని గోపిక ఇతర గోపికలను ఆహ్వానిస్తున్నది.

ఫలం: "మంచి చెడుల విషయం తెలుసుకొనే జ్ఞానం"

# శీతకాలంలో గ్లిజరిన్ సోయగం !

**చలికాలంలో** చర్మం పొడిబారడం, పెదాలు, పాదాల పగుళ్లు.. లాంటి సమస్యలు సాధారణం. సులువుగా దొరికే గ్లిజరిన్‌తో ఇంట్లోనే మీకు కావలసిన పరిష్కారాల్ని పొందొచ్చు.

**లిప్‌బామ్**: సాన నిష్పత్తిలో తేనె, గ్లిజరిన్ కలిపి రానరతిపూట పెదాలకు రాయండి. ఇలా కొన్ని రోజులు చేస్తే అవి గులాబీ రంగులోకి మారడంతోపాటు పగలడమూ తగ్గుతుంది.



**ఫుట్ క్రీమ్:** రెండు చెంచాల చొప్పున గ్లిజరిన్, రోజ్‌వాటర్ తీసుకుని దానికి చెంచా నిమ్మరసం కలిపి రోజూ రాత్రిపూట పాదాలకు రాయండి. ఇలా వారంలో మూడు నాలుగు సార్లైనా చేస్తే సరి. పగుళ్లు తగ్గి మడమలు మృదువుగా మారతాయి.

**హ్యాండ్‌క్రీమ్:** రెండు టీ స్పూన్ల గ్లిజరిన్‌కి చెంచా ఆలివ్ ఆయిల్, ఒక విటమిన్ ఈ క్యాప్సూల్ కలిపి చిన్నబాటిల్లో పెట్టండి. దీన్ని రోజూ చేతులు కడుక్కున్న తర్వాత రాసుకోండి. ఎంత కోమలంగా ఉంటాయో!

**హెయిర్ మాస్క్:** ఈ కాలంలో జుట్టు నిర్జీవంగా మారకుండా ఒక టేబుల్ స్పూన్ గ్లిజరిన్, ఒక గుడ్డు తెల్ల సొన, రెండు టేబుల్ స్పూన్ల తేనె కలిపి జుట్టుకు రాయండి. ఆపైన ఓ అరగంట ఉంచి తల స్నానం చేస్తే సరి. జుట్టు మెత్తగా మారుతుంది.

# ఆర్థికంగానూ అడుగేయండి..



**ఎన్నో ఆశలతో కొత్త జీవితంలోకి అడుగుపెడుతుంది జంట. అన్యోన్య దాంపత్యానికీ..కలిసి ఆనందంగా సాగడానికీ బోలెడు ప్రణాళికలు వేసుకుంటారు. వాటిలో డబ్బుకీ చోటివ్వండి అంటున్నారు నిపుణులు. అప్పుడే మనస్పర్థలకు తావుండదట.**

ఇల్లు నిర్వహణ నువ్వు.. సంపాదన సంగతి నేను.. ఇలా విభజించుకున్నప్పుడే సమస్యలు. ఇద్దరూ ఉద్యోగాలు చేసినా, చేయకపోయినా, పొదుపు, మదుపు, కొనుగోళ్లు వంటి నిర్ణయాలేవైనా ఇద్దరూ కలిసి తీసుకోవాలి. అప్పుడు ప్రతి రూపాయి లెక్క తెలియడమే కాదు. మెరుగైన ప్రణాళికకీ ఆస్కారం ఉంటుంది.

కొత్తలో కలిసి పర్యటనలు, షాపింగ్ వంటివి సహజమే. అలాగని మరీ ఖర్చు చేసుకుంటూ వెళ్లొద్దు. కొనేది ఏదైనా నిజంగా అవసరమేనా అని ప్రశ్నించుకుంటే దూబారాకి చోటుండదు. అలాగే ఒక పుస్తకాన్ని పెట్టుకోండి. ఎవరు ఎంత ఖర్చు పెడుతున్నారన్నది దానిలో రాయాలనే నియమం పెట్టుకోండి. దీని ద్వారా నెలకు ఎంత అవసరం అన్న సంగతే కాదు. అనవసర ఖర్చుల వివరాలూ తెలుస్తాయి. వీలైతే వాటిని తగ్గించుకొని పొదుపుగా మలుచు కోవచ్చు.


ఇద్దరూ సంపాది స్తోంటే.. ఏ బాధ్యతలూ లేక పోతే ఒకరి జీతాన్ని పూర్తిగా పక్కన పెట్టేయొచ్చు. భవిస్యత్తులో సొంతిల్లు స్థలం వంటివి ప్లాన్ చేసుకున్నా డబ్బుపరగా ఇబ్బంది ఉండదు.

నగరాల్లో ఉండేవారికి కరెంటు కోతలు పెద్దగా పరిచయం ఉండదు. ఇష్టమొచ్చినట్లుగా లైట్లు, ఫ్యాన్లు వేసి వదిలేస్తుంటారు. మీకూ ఆ అలవాటు ఉంటే తగ్గించుకోండి. ఇంట్లోకి వస్తువులు కొనేప్పుడూ కరెంటు ఆదా చేసేరకాలను ఎంచుకోండి. కరెంటు బిల్లు తగ్గుతుంది. ఇంకా ఇలాంటి వృథాలేం చేస్తున్నారో తెలుసుకున్నా చాలావరకూ ఆదా చేయొచ్చు.

## జీర్ణక్రియ మెరుగవ్వాలంటే..

ఫంక్షన్లు, పండగలప్పుడు కాస్త ఎక్కువగా తిన్నాం.. లేదంటే అరగట్లేదు అనిపిస్తుంటుది కదా! చాలా మంది అరగడానికి టానిక్‌లు, ట్యాబ్లెట్ల మీదా ఆధార పడు తుంటారు. ఈసారి ఈ చిట్కా ప్రయ త్నించండి. పావు స్పూను చొప్పున ధనియాలు, జీలకర్ర, వాము తీసుకోండి. వీటన్నింటినీ రోట్లో వేసి, చిటికెడు ఉప్పునీ చేర్చి.. కచ్చాపచ్చాగా దంచుకోండి. ఇప్పుడు ఒక గిన్నెలో గ్లాసు నీళ్లు పోసి వేడి చేయండి. ఆపై ఈ మిశ్రమాన్ని వేసి, నీళ్ల సంగం అయ్యేవరకూ మరిగించండి. స్టవ్ కట్టేసి, గోరువెచ్చగా అయ్యాక చిటికెడు వంటసోడా, స్పూను నిమ్మరసం చేర్చి తాగితే సరి. జీర్ణప్రక్రియ మెరుగవ్వడమే కాదు,ఉపశమనమూ దొరుకుతుంది. కావాలంటే ప్రయత్నించండి.

## రంగ వల్లి




18 చుక్కలు, 6 వరుసలు, ఇటు అటు వదిలి 6 వరకు



- శాంతి సర్వా
సరూర్‌నగర్

### ముగ్గులకు ఆహ్వానం



మా చిరునామా: ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్ ట్యాంక్‌బండ్, డిబిఆర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80. Gmail: cheli@vaartha.com
కృత్రిమ మేధతో రూపొందించిన ముగ్గులు పంపవద్దు

# తెర

# యువ ప్రొడక్షన్స్ కొత్త చిత్రం లాంచ్



బాబీ సింహా, హెబ్బా పటేల్, మెహర్ యరమతి, యువకృష్ణ, యువ ప్రొడక్షన్స్ కొత్త చిత్రం గ్రాండ్‌గా లాంచ్‌బాబీ సింహా, హెబ్బా పటేల్ హీరో, హీరోయిన్‌గా మెహర్ యరమతి దర్శకత్వంలో ఓ కొత్త చిత్రం రూపొందు తోంది. యువ ప్రొడక్షన్స్ బ్యానర్ పై యువ కృష్ణ నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ రోజు పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైయింది. ముహూర్తపు సన్నివేశానికి ఎస్కేఎన్ క్లాప్ కొట్టారు. వంశీ నందిపాటి కెమరా స్విచాన్ చేశారు. తనికెళ్ళ భరణి మేకర్స్ కి స్క్రిప్ట్ అందించారు. ఈ వేడుకలో సినిమా యూనిట్ అందరూ పాల్గొన్నారు.ఈ చిత్రంలో తనికెళ్ల భరణి, సూర్య శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జి కృష్ణ దాస్ డీవోపీగా పని చేస్తున్న ఈ చిత్రానికి సిద్ధార్థ సదాశివుని మ్యూజిక్. వివేక్ అన్నామలై ఆర్ట్ డైరెక్టర్.మూవీ లాంచింగ్ ఈవెంట్‌లో నిర్మాత యువకృష్ణ.. అందరికీ నమస్కారం. డైరెక్టర్ మెహర్ నా స్నేహితుడు. సినిమా కోసం చాలా కథలు విన్నాను. దర్శకుడు మెహర్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఇది నా దర్శకుడిగా ఇది నా తొలి సినిమా.మీ అందరి సపోర్టు కావాలని కోరుకుంటున్నాను. మా టీమ్ అందరికీ థాంక్యూ.

# 'ఉస్తాద్ భగత్ సింగ్' తొలి గీతం 'దేఖ్‌లేంగే సాలా'



24 గంటల్లోనే 29.6 మిలియన్లకు పైగా వీక్షణలతో సంచలనం సృష్టించిన 'దేఖ్‌లేంగే సాలా' 'గబ్బర్ సింగ్' వంటి సంచలన విజయం తరువాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, దర్శకుడు హరీష్ శంకర్ కలయికలో రూపొందుతోన్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి తొలి గీతంగా 'దేఖ్‌లేంగే సాలా' విడుదలై శ్రోతలను ఉర్రుతలూగిస్తోంది. కేవలం 24 గంటల్లోనే 29.6 మిలియన్లకు పైగా వీక్షణలతో రికార్డులను బద్దలు కొట్టి సరికొత్త చరిత్ర సృష్టించింది. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులను ఆకర్షించి, తక్షణ హిట్‌గా నిలిచింది. దేవి శ్రీ ప్రసాద్ సమ కూర్చిన సంగీతం ఎంతో ఆకర్షణీయంగా ఉండి, సంగీత ప్రియుల ప్రశంసలు అందుకుంటోంది. అలాగే, పవన్ కళ్యాణ్‌కి సరిగ్గా సరిపోయేలా దినేష్ మాస్టర్ సమకూర్చిన నృత్యరీతులు కూడా భారీ ప్రశంసలను అందుకుంటు న్నాయి. ఇక ప్రేరణాత్మకమైన, వాణిజ్యపరమైన అంశాల కలయికలో భాస్కరభట్ల రాసిన సాహిత్యం పాట విజయంలో కీలక పాత్ర పోషించింది.

# 'విష్ణు విన్యాసం' ఫిబ్రవరిలో రిలీజ్



కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు యూనిక్ అండ్ ఎక్సయిటింగ్ సబ్జెక్ట్స్ చేస్తూ ప్రతి సినిమాతో ప్రేక్షలకు అద్భుతమైన ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తున్నారు. ప్రస్తుతం కొత్త దర్శకుడు యదునాథ్ మారుతీ రావు దర్శకత్వంలో యూనిక్ ఎంటర్టైనర్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్ 3గా సుమంత్ నాయుడు జి నిర్మిస్తారు. హేమ షాలిని ఈ చిత్రాన్ని సమర్పిస్తారు, సాయి కృష్ణ బొబ్బా, రామాచారి ఎం సహ నిర్మాతలు. ఈ రోజు సినిమా టీం ఒక యానిమేషన్ వీడియో ద్వారా సినిమా టైటిల్‌ను అనౌన్స్ చేశారు. స్టైలిష్ యానిమేటెడ్ వీడియో ద్వారా టైటిల్‌ను రివిల్ చేశారు. ఈ వీడియో సినిమా నేపథ్యాన్ని కూడా ఆసక్తికరంగా పరిచయం చేస్తుంది. అర్బన్ సెటప్‌లో సాగే ఈ గ్లింప్స్‌లో, కస్టమ్ యెల్లో మోటార్‌సైకిల్‌పై నగర వీధుల్లో దూసుకెళ్తున్న శ్రీ విష్ణు మొదటి ఫ్రేమ్ నుంచే అలరించారు. ఈ సినిమాకు 'విష్ణు విన్యాసం' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ఇది శ్రీ విష్ణు ఎసెంట్రిక్ స్క్రీన్ పర్సోనాకు అద్దం పట్టేలా ఉంది. ఆయన ట్రేడ్‌మార్క్ హ్యూమర్‌ను హైలైట్ చేస్తూ, టైటిల్ రివీల్‌కు No Brakes Ð Just Laughs అనే క్యాచీ ట్యాగ్‌లైన్ మరింత అలరించింది.

# 'మిస్టీరియస్' క్లైమాక్స్ గుర్తుండిపోతుంది: డైరెక్టర్ మహి కోమటిరెడ్డి



రోహిత్ హీరోగా అబిద్ భూషణ్ పోలీస్ పాత్రలో నటించిన సినిమా "మిస్టీరియస్". రియా కపూర్ , మేఘనా రాజ్ పుత్ నటీనటులుగా, మహి కోమటిరెడ్డి దర్శకత్వంలో ఆశ్లీ క్రియేషన్స్ పై జయ్ వల్లందాస్ నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 19న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సందర్భంగా మూవీ హైలైట్స్ ను ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో దర్శకుడు మహి కోమటిరెడ్డి పలు కీలక అంశాలను తెలిపారు.ఇంటర్వ్యూలో డైరెక్టర్ మహి కోమటిరెడ్డి మాట్లాడుతూ...

మా "మిస్టీరియస్" సినిమా అన్నీ సినిమాల్లా రెగ్యులర్ ఫార్మెంట్ కాకుండా.. విభిన్నమైన పాయింట్‌తో తెరకెక్కించాం. ఈ సినిమాలో క్రైమ్‌తో పాటు లవ్, క్రష్ ఉంటాయి. వీటితో పాటు సినిమాలో థ్రిల్లింగ్ అంశాలు పుష్కలంగా ఉంటాయి. వీటికి ప్రేక్షకులు తప్పకుండా ఎంటర్‌టైన్ అవుతారు. ఇప్పటి వరకు ఇలాంటి థ్రిల్లింగ్ అంశాలను యే సినిమాలోనూ చూపించలేదు.చివరి వరకు సినిమాలో కిల్లర్ ఎవరు అనేలా.. సస్పెన్స్ గానే సాగుతుంది. ఇక క్లైమాక్స్ ఎపిసోడ్ అయితే ఎవరూ ఊహించిని విధమైన ఓ ట్విస్ట్‌తో సస్పెన్స్ ప్లస్ థ్రిల్లింగ్‌గా ఉంటుంది. సినిమా అయిపోయక అందరూ ఆ క్లైమాక్స్ ఎపిసోడ్ గురించి మాట్లాడుకునేలా ఉండబోతుంది. ఇలా మా "మిస్టీరియస్" సినిమాలో క్రైమ్, క్రష్, ప్రేమ, థ్రిల్, సస్పెన్స్, పాటలు, ఫైట్ సీన్స్ అన్నీ కలిపి ఉంటాయి. ప్రేక్షకుడు థియేటర్ వచ్చి వీటి అన్నింటినీ చూసి ఎంటర్‌టైన్ అయి బయటికి వెళ్తాడు. ముఖ్యంగా క్లైమక్స్ ఎపిసోడ్ గుర్తుండిపోయేలా ఉంటుంది.

# 'కాలం' మూవీ ట్రైలర్ లాంచ్



ఇఈ, రాజయోగం వంటి చిత్రాలతో దర్శకుడిగా ప్రతిభ చాటుకున్నారు రామ్ గణపతి. ఆయన హీరోగా నటిస్తున్న సినిమా 'కాలం'. ఈ సినిమాను శ్రీ నవబాల క్రియేషన్స్, 3 కీజ్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై మణి లక్ష్మణరావు నిర్మిస్తున్నారు. మిట్టపెల్లి రాజేష్ కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. రామ్ గణపతి ఈ చిత్రానికి స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. యంగ్ డైరెక్టర్ వెంకట సురేష్. ఆర్. రూపొందిస్తున్నారు. టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్‌తో రూపొందిన 'కాలం' సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ రోజు ఈ సినిమా ట్రైలర్ ను హైదరాబాద్ లో జరిగిన ఈవెంట్ లో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో యంగ్ హీరో సాయి రోనక్, మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం శ్రీలేఖ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగానిర్మాత మణి లక్ష్మణరావు మాట్లాడుతూ మా 'కాలం' సినిమా ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాం. ఈ రోజు మా ఈవెంట్ కు గెస్ట్ లుగా వచ్చిన ఎంఎం శ్రీలేఖ, సాయి రోనక్ గారికి థ్యాంక్స్. ఈ సినిమా టైమ్ ట్రావెల్ నేపథ్యంతో నిర్మించాం. ఉత్తరా ఖండ్ నైనిటాల్ లోని అందమైన లొకేషన్స్ లో చిత్రీకరణ జరిపాం. ఆద్యంతం థ్రిల్లింగ్ గా సాగే చిత్రమిది. మీరంతా 'కాలం' సినిమాను ఆదరిస్తారని కోరుకుంటున్నా. అన్నారు.

# 'ఓజి' మసక మసక సాంగ్ అలరిస్తుంది

నా లైఫ్‌లో 2026 మొత్తం మ్యూజిక్కే ఉంటుంది. దేశ, విదేశాల్లో లైవ్ షోస్ చేయబోతున్నాం: సాంగ్ లాంచ్ ఈవెంట్ లో పాప్ సింగర్ స్మిత



క్వీన్ అఫ్ పాప్ సింగర్ స్మిత ఓజి మసక మసక సాంగ్ గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. స్మిత, నోయల్ నటించిన ఈ సాంగ్ ని విజయ్ బిన్నీ అద్భుతంగా డైరెక్ట్ చేశారు. జార్జ్. సి. విలియమ్స్ అదిరిపోయే విజువల్స్ అందించారు. నాగేంద్ర తంగాల ఆర్ట్ డైరెక్టర్ గా చేసిన ఈ పాటకి అడెలె ఎడిటర్. ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో దర్శకుడు దేవాకట్టా పాల్గొన్నారు.సాంగ్ లాంచ్ ఈవెంట్ లో పాప్ సింగర్ స్మిత మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నాన్న ఒక థాట్ ని మొదలుపెట్టారు. అమ్మ నన్ను ఎంతగానో ప్రోత్సహించి తన ఫస్ట్ ఇన్వెస్ట్మెంట్ ని నా మీద పెట్టింది. హాయ్ రబ్బా ఆల్బమ్ అమ్మ ఇన్వెస్ట్మెంట్ తోనే వచ్చింది. దేశవ్యాప్తంగా పాపులర్ అయింది. ఆ తర్వాత అంతా హిస్టరీ. అదే ఇంటి పేరుగా మారింది. ఇప్పుడు ఇంటిపేరు మార్చుకుని 'ఓజీ' చేద్దామని అనుకున్నాం. 2026లో నా లైఫ్ లో కేవలం మ్యూజిక్ మాత్రమే ఉండబోతుంది. మీ అందరూ కూడా అందులో భాగం కావాలని కోరుకుంటున్నాను. ఈ సాంగ్ ని నాగార్జున గారు బిగ్ బాస్ స్టేజ్ మీద లాంచ్ చేశారు. ఆయన కూడా నా జర్నీలో అన్ని రకాలుగా భాగమై ఉన్నారు. ఆయన ప్రోత్సాహం ఎంతో బలాన్ని ఇస్తుంది. నార్త్ ఇండిపెండెంట్ మ్యూజిక్ చాలా పాపులర్ అవుతుంది.

## విజయనగరం పార్వతీపురం మన్యం వార్త



## ప్లాస్టిక్ అమ్మకంపై నోటీసులు..

చీపురుపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో ప్లాస్టిక్ గ్లాసులు కవర్లు విక్రయిస్తున్న అమ్మకపుదారులకు చీపురుపల్లి మేజర్ పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేశారు. పంచాయతీ పరిధిలో ఇటీవల ప్లాస్టిక్ కవర్లు గ్లాసులు వినియోగం ఎక్కువ కావడంతో కాలుష్యం కారణంగా పలువురు రోగాలు పడుతున్నట్లు గుర్తించిన పంచాయితీ పాలకులు ప్లాస్టిక్ వాడకం పైన నిషేధాన్ని విధించారు. ఈ మేరకు ప్లాస్టిక్ అమ్మకపుదారులకు వారం రోజులు వ్యవధి కల్పిస్తూ తమవద్దన్న ప్లాస్టిక్ కవర్లను గ్లాసులను నిర్వీర్యం చేయాలంటూ ఆదేశించారు. పలువురు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ నిర్మాణంలో నిబంధనలకు నీళ్లు..



చీపురుపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

పేదవానికి తక్కువ ధరతో పట్టెడు అన్నం పెట్టాలన్న కూటమి ప్రభుత్వం లక్ష్యానికి గుత్తేదారులు తూట్లు పొడుస్తున్నారు. చీపురుపల్లి పట్టణ ప్రధాన కేంద్రంలో సుమారు 61 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం జరుగుతున్న అన్న క్యాంటీన్ పనులలో గుత్తేదారులు నిబంధనలకు నీళ్ల వదలడంతో నిర్మాణం జరుగుతున్న క్యాంటీన్ సముదాయం ఎంత కాలం నిలుస్తుందని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ నుండి నిర్మాణం కొరకు 61 లక్షల రూపాయల నిధులు మంజూరు కాగా నిర్మాణములకు వాడవలసిన మట్టితో కాల్చిన ఇటుకులకు బదులు సిమెంట్తో తయారుచేసిన నాసిరకం ఇటుకులను వాడుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటనపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారిని కె.అలేఖ్యను వివరణ కోరగా, ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలోనే నిర్మాణం జరుగుతుందని ఆమె వివరణ ఇచ్చారు. అగ్రిమెంట్ ప్రకారమే ఎరుపు రంగు సిమెంటు ఇటుకలు వాడాలన్నారు. అగ్రిమెంట్లో మార్పు మేరకు సిమెంటు ఇటుకలు వాడుతున్నట్లు ఆమె వివరించారు.

## క్రీడల పోటీల్లో డిగ్రీ కళాశాల విద్యార్థులకు బహుమతులు



నెల్లిమర్ల డిసెంబర్ 16 ప్రభాతవార్త

మేరా యువభారత్- విజయనగరం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడల పోటీల్లో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి వాలీబాల్, షటిల్ బ్యాట్మెంటన్ రన్నింగ్ విభాగంలో ప్రథమ బహుమతులు సాధించారు. బహుమతులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డా.కే.రేఖ, అధ్యాపకులు అభినందించారు.

## రైతు సేవా కేంద్రాలు కాదు మిల్లర్ల సేవా కేంద్రాలు ఏపీ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గేదెల సత్యనారాయణ

బలిజిపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త



బలిజిపేట మండలంలో అన్ని గ్రామాల్లో రైతు సేవా కేంద్రాలు కావు మిల్లర్ల సేవా కేంద్రాలుగా పనిచేస్తున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రైతు సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గేదెల సత్యనారాయణ విలేకరుల సమావేశంలో తెలియపరిచారు. ప్రభుత్వం ప్రతి రైతు రైతు సేవా కేంద్రానికి, ప్రతి మిల్లుకు తూనిక పరికరం తేమ పరీక్ష యంత్రం నాణ్యత ప్రమానటువంటి ధాన్యాన్ని ఉండేటట్లు ప్రభుత్వం ఆదేశించిన అందుకు విరుద్ధంగా మండలంలో ప్రతి మిల్లర్లను కనీసం తేమపరీక్ష యంత్రం లేనట్టు తెలిపారు. తూనిక యంత్రం ప్రతి మిల్లులో ఉన్నప్పటికీ రైతు దగ్గర నుంచి సుమారుగా క్వింటాకు 5 కేజీల నుంచి 6 కేజీలు అదనంగా తూకం వేస్తున్నట్లు తెలిపారు. ఇదివరలో మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎం.ప్రభాకర్ రెడ్డి మండలంలో ఒక రైస్ మిల్ తనిఖీ చేయగా కళ్ళ ఎదుట బస్తాకి తూకం వేయగా బస్తా 42.500 కేజీల రావడం హవాకైనా కలెక్టర్ అప్పటికి అధికారులకు హెచ్చరించి తగు చర్య తీసుకోవాలని ఆదేశించిగా ఇప్పటికీ మిర్లర్లపై కానీ అధికారులపై అధికార చర్యలు తీసుకోలేదు గమనార్హం ఇప్పటికీ మండలంలో ట్రక్ సీట్లు కొట్టడంలో జాప్యం జరుగుతుందని సమావేశంలో తెలిపారు. జిల్లా రైతు కూలీ సంఘం అధ్యక్షుడు మామిడి సింహాద్రి నాయుడు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్స్ విద్యార్థుల్లో సృజనాత్మకతకు దోహదం చేస్తాయి : ఎంఈఓ 1 సామల సింహాచలం

బలిజిపేట డిసెంబర్ 16 ప్రభాతవార్త



సైన్స్ ఫెయిర్స్లో పాల్గొనడం వలన విద్యార్థుల్లో సృజనాత్మకత శాస్త్రీయ విజ్ఞానం పెంపొందుతాయని బలిజిపేట మండల విద్యా శాఖ అధికారి 1 సామల సింహాచలం అన్నారు. మంగళవారం మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను స్థానిక హైస్కూల్ హెచ్ఎం వి.వెంకటనాయుడుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్టు చాలా ఆకర్షణీయంగా ఉన్నాయన్నారు. విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో హైస్కూల్ ల ప్రదర్శనల్లో కేజీబీవీ పంతరాం ప్రథమ స్థానం, జడ్పీహెచ్ఎస్ బలిజిపేట ద్వితీయ స్థానం, జడ్పీహెచ్ఎస్ చిలకలపల్లి తృతీయ స్థానం, నారాయణపురం కస్తూర్బా స్థానాలను సాధించుకున్నారు. మండల స్థాయిలో ఎంపికైన ప్రాజెక్టులు 19న జిల్లా స్థాయిలో జరిగే సైన్స్ ఫెయిర్ కు పంపించడం జరుగుతుందన్నారు. సైన్స్ ఫెయిర్ కు జడ్జిలుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు జగన్, సురేష్ వ్యవహరించారు. ఇన్చార్జి హెచ్ఎం బి.వెంకటరమణ, స్టాఫ్ సెక్రెటరీ నారాయణస్వామి, రాజా గణేష్, బొత్స గణేష్ ఉన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

రామభద్రపురం, డిసెంబరు 16,ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని వన్స్టాప్ సెంటర్ కేస్ వర్కర్ తాన్య అనిత తెలిపారు. మండలంలోని పాతరేగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం వన్ స్టాప్ సెంటర్ సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న తనంలో వివాహం చేయడం వల్ల బాలికలు ఎంతో నష్టపోతారన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు వివాహాలు చేస్తే 366 చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే బాలికలకు ఏ సమస్య వచ్చినా 1098, 181, 112, 1930 టోల్ ఫ్రీ నెంబర్లకు ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బట్టి మగ వలసలో 'మా ఊరికి' మలేరియా వచ్చింది



కొమరాడ డిసెంబర్ 16 ప్రభాతవార్త

కొమరాడ మండలం చినకేర్లి గ్రామపంచాయతీ బట్టిమోగ వలస గ్రామంలో 'మా ఊరికి మలేరియా సోకింది' అనే కార్యక్రమాన్ని కొమరాడ ఎంపిడిఓ రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. గ్రామంలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపిడిఓ సూచించారు. ప్రతి ఇంటిలో డ్రైడే-ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించిన నాడే దోమలను అరికట్ట కలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో కొమరాడ పీహెచ్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు 'పవన్'

గజపతినగరం, డిసెంబర్ 16, ప్రభాతవార్త



మండలంలోని గంట్యాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న కొర్రా పవన్ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పి.వి.ఎస్. ఎన్ రాజు మంగళవారం తెలిపారు. ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు విజయవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రికెట్ పోటీల్లో విజయనగరం జిల్లా జట్టుకు పవన్ ప్రాతినిధ్యం వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అలమండ దూర్సి, ఫిజికల్ డైరెక్టర్ పీ.వీ.ఎస్.ఎన్.రాజు, ఉపాధ్యాయులు పవన్ని అభినందించారు.

## గృహ నిర్మాణ శాఖ పనితీరుపై తీవ్ర అసంతృప్తి :వేపాడ మండల సమావేశం



వేపాడ, డిసెంబరు 16, ప్రభాతవార్త

వేపాడ మండలంలో గృహ నిర్మాణ శాఖ పనితీరు బాగోలేదని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుతో పాటు పలువురు సభ్యులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. మంగళవారం ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. గృహ నిర్మాణ శాఖ ఏఈ గంగాధర్ శాఖాపరమైన సమాచారం వివరిస్తుండగా సమావేశంలో ఉన్న ఎమ్మెల్సీ స్పందిస్తూ మండలంలో ఇప్పటివరకు చేపట్టిన సర్వే ప్రకారం 540 గృహాలు డిమాండ్ ఉందని చెప్పడం కాదు అర్హులైన లబ్ధిదారుల జాబితాలను ప్రజాప్రతినిధులకు అందించాలని, ఆ జాబితా ఎక్కడ ఉందంటూ నిలదీశారు. గ్రామాల్లో జాబితాలను సర్పంచ్లకు ఇవ్వకుండా ఎందుకు గోప్యంగా ఉంచుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జడ్పిటిసి ఎస్.అప్పారావు, డిసిసిబి మాజీ చైర్మన్ చినరామునాయుడు, ఎంపీడీవో సిహెచ్ సూర్యనారాయణ, తహసిల్దార్ జే.రాములమ్మ, శాఖల అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## స్వామిత్వ సర్వే మూడు రోజుల్లో పూర్తిచేయాలి:ఎంపీడిఓ జె.ఉమామహేశ్వరి

కురుపాం, డిసెంబర్16, ప్రభాతవార్త



స్వామిత్వ సర్వే మూడు రోజుల్లో 100 శాతం పూర్తి చేయాలని ఎంపీడీవో జే.ఉమామహేశ్వరి అన్నారు. మంగళవారం కురుపాం మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు ఇంజనీరింగ్ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిసెంబర్ నెలఖరకళ్ళ ప్లాస్టిక్ వ్యర్థాలు నిషేధించి గ్రామాల్లో చెత్త కుప్పలు తొలగించి క్లిన్, గ్రీన్ విలేజ్ గ్రామాలుగా తయారు చేయాలని సిబ్బందికి సూచించారు.అలాగే ముస్తాబు కార్యక్రమంపై సచివాలయ మహిళ పోలీసులతో సమావేశం ఏర్పాటు చేసి జిల్లా కలెక్టర్ ప్రభాకర రెడ్డి ఆదేశాలపై గ్రామాల్లో, పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు ముస్తాబు కార్యక్రమంపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి సర్వేను 100శాతం పూర్తి చేయాలి పూర్తి చేయని సిబ్బందిపై తగు చర్యలు తీసుకుంటమని ఆమె అన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థులలో ఉన్న నైపుణ్యం తెలుస్తుంది..



కొమరాడ డిసెంబర్ 16 ప్రభాతవార్త

వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల్లో మరింత విజ్ఞానం పెంపొందుతుందని కొమరాడ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.రమేశ్ అన్నారు. మంగళవారం కొమరాడ జడ్పీ హైస్కూల్లో మండల స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీవో విద్యార్థులు ప్రదర్శించిన స్టాల్స్ను పరిశీలించారు.ఎంఈవోలు నారాయణస్వామి, చినతిరుపతిరావు, వివిధ పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్పంచ్లతో జిల్లా కలెక్టర్ ముఖా ముఖి, సమీక్షా సమావేశం

### సమీక్ష సమావేశంలో పాల్గొన్న మండల సర్పంచ్లు అంబటి రాంబాబు, ఉరిటి నిర్మల, బొత్స లక్ష్మి, ద్వారపురెడ్డి రజని

గరుగుబిల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త



గ్రామపంచాయతీల పరిధిలో ముస్తాబు కార్యక్రమం, పారి శుధ్యం, పరిశుభ్రతపై పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలోని రోయల్ కన్వెన్షన్ హాలులో మంగళవారం సర్పంచ్లతో జిల్లా కలెక్టర్ నిర్వహించిన ముఖా ముఖి కార్యక్రమంతో పాటు సమీక్ష సమావేశంలో మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్లు పాల్గొన్నారు. ఈ మేరకు ముఖా ముఖి కార్యక్రమం, సమీక్షా సమావేశంకు మండల పరిధిలోని సంతోషపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు (రాంబాబు), మరుపెంట గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉరిటి నిర్మల, కొత్తూరు గ్రామపంచాయతీ సర్పంచ్ ద్వారపు రెడ్డి రజని, బురదవెంకటాపురం సర్పంచ్ బొత్స లక్ష్మి, గరుగుబిల్లి సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి, ఉల్లిభద్ర సర్పంచ్ శెట్టి దివ్యలక్ష్మి, గొట్టివలస గ్రామపంచాయతీ సర్పంచ్ బోను చంద్రినాయుడు, సుంకి గ్రామ పంచాయతీ సర్పంచ్ కరణం రవీంద్ర పాల్గొన్నారు. సర్పంచ్లు గ్రామస్తులతో సమావేశం నిర్వహించి శుభ్రతపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర్ రెడ్డి కోరారు. పంచాయతీలకు ఆదాయం పెరగాలంటే పర్యాటక రంగాన్ని ప్రోత్సహించి అభివృద్ధిపరిచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సర్పంచ్లకు సూచించారు. ప్రతి పంచాయితీలో బంతి, చామంతి మొక్కలు పెంచడం వల్ల దోమలను నివారించవచ్చని పేర్కొన్నారు.

## ఇన్స్పైరింగ్ ఇండియన్స్ అవార్డు" అందుకున్న డా.సూర్యప్రకాష్

### ప్రముఖ కార్డియాలజిస్టా గుర్తింపు పొందిన డాక్టర్ సూర్యప్రకాష్ డాక్టర్ సూర్యప్రకాష్ సేవలను గుర్తించి అవార్డు అందజేత -ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్ అవార్డు అందజేత



గరుగుబిల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

భారతదేశంలోని వ్యక్తులకు వారి అద్భుతమైన కృషి, విజయాలు, స్ఫూర్తినిచ్చే కార్యాలకు గుర్తింపుగా స్ఫూర్తిదాయక భారత పురస్కారం (ఇన్స్పైరింగ్ ఇండి యన్స్ అవార్డు)ను అటు తెలంగాణ ఇటు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రముఖ కార్డియాలజిస్ట్గా గుర్తింపు తెచ్చుకున్న డా.గుల్ల సూర్యప్రకాష్ ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పద్మభూషణ్ అవార్డు గ్రహీత సైనా నెహ్వాల్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ మేరకు డిల్లీలో ఇన్ స్పైర్ మనక్ సంస్థ డాక్టర్ సూర్య ప్రకాష్కు "ఇన్స్పైరింగ్ ఇండియన్స్ అవార్డు"ను ప్రధానం చేసింది. కేవలం వైద్య వృత్తికే పరిమితం కాకుండా ఇటు సామాజిక అటు సేవా కార్యక్రమాలలో తనదైన ముద్ర వేసుకున్న... అదే విధంగా వైద్య రంగంలో డా.సూర్యప్రకాష్ చేస్తున్న విశేష ప్రతిభను గుర్తించి ఇన్స్పైరింగ్ ఇండియన్స్ అవార్డు వరించింది. ఇన్స్పైరింగ్ ఇండియన్ అవార్డును డాక్టర్ సూర్య ప్రకాష్ అందుకోవడం పట్ల ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడుతోపాటు గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్), గుల్ల కాశినాయుడు. గుల్ల అన్నపూర్ణమ్మ. డాక్టర్ గుల్ల రామ్ నరేష్, చింతాడ తవిటా చారి, కుసిరెడ్డి రమేష్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

## బాల్య వివాహ రహిత మండలంగా తయారు చేయాలి : సి.డి.పి.ఓ.నాగమణి

మెరకముడిదాం, డిసెంబర్ 16, ప్రభాతవార్త



బాల్యవివాహాలు అరికట్టే దిశగా మండల స్థాయి బాల్య వివాహ నిషేద అధికారుల సమావేశం మంగళవారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో జరిగింది. సి.డి.పి.ఓ పి.నాగమణి మాట్లాడుతూ బాల్యవివాహ మానిటరింగ్ కమిటీ సభ్యులకు బాల్యవివాహాలు జరగకుండా చూసేందుకు పెళ్లి సమాచారాన్ని అప్పుడప్పుడు పరిశీలించే పద్దతులు, పాఠశాలలు, కాలేజీలలో జరిగే అవగాహన కార్యక్రమాలు గురించి వివరించారు.అనంతరం ఇన్చార్జ్ ఎమ్.పి.డి.వో సుధాకర్ పట్నాయక్ మాట్లాడుతూ బాల్యవివాహాలు చేయడం వలన బాల బాలికలు ఉన్నత చదువు కొనసాగించ లేక శారీరక, మానసిక ,ఆర్థిక పరమైన ఇబ్బందులకు గురిఅవుతున్నారు. ఐ.సి.డి.యస్ సూపర్వైజర్స్ టి.శ్రీదేవి, సి.హెచ్.కృష్ణవేణి, సి.హెచ్.ఓ ఆర్ రామారావు మహిళా సంరక్షణ కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్ను తనిఖీ చేసిన డి.ఎస్.పి గోవిందరావు

నెల్లిమర్ల, డిసెంబర్ 16, ప్రభాతవార్త

విజయనగరం ఇంచార్జ్ డిఎస్పీ ఆర్. గోవిందరావు నెల్లిమర్ల పోలీస్ స్టేషన్ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా స్టేషన్లో ఉన్న వెహికల్స్ డిస్పోజల్ తొందరగా చేయాలని అలాగే ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలను డిస్పోజల్ చేయాలని సూచించారు. వీటితో పాటుగా పెండింగ్లో ఉన్న కేసులు పురోగతిని పరిశీలించారు. రికార్డులన్నీ పరిశీలించి స్టేషన్ ఎస్ఐ, సిబ్బంది పని తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే మహిళల రక్షణ, గంజాయి ఆకతాయిలపై నెల్లిమర్ల పట్టణం, పరిసర ప్రాంతాల గ్రామాలపై దృష్టి సారించాలని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిఎస్పి గోవిందరావు సూచించారు. కార్యక్రమంలో ఎస్సై బి.గణేష్, పాల్గొన్నారు.


## ఎల్ కోట మోడల్ స్కూల్లో జిల్లా జలస్థాయి బాల్ బ్యాడ్మింటన్ ఎంపికలు

లక్కవరపుకోట, డిసెంబర్ 16, ప్రభాతవార్త



మండలంలోని ఎల్.కోట మోడల్ స్కూల్ ఆవరణలో మంగళవారం జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో ఎల్ కోట మండల కోఆర్డినేటర్ పి.వెంకట్రావు, గాడి రవికుమార్, మండల వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో జిల్లా బ్యాడమెంటేన్ క్రీడాకారుల ఎంపికలు నిర్వహించడం జరిగింది. దీనిలో జిల్లా మొత్తం నుండి 17 పాఠశాల నుండి 173 మంది క్రీడాకారులు అండర్ 14 అండర్ 17 అండర్ 19 విభాగాల్లో బాలబాలికలు పాల్గొన్నారు ఈ పోటీలకు ఎల్ కోట మండలం ఎంఈఓ 1సి ఎచ్ కుర్మా రావు ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఎల్ కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపి మాస్టారు ఏపీ మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి జి.లక్ష్మణరావు జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి విజయలక్ష్మి ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇందులో 30 మంది బాలురు 30 మంది బాలికలు ఎంపికయ్యారు వీరు త్వరలో జరగబోవు రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని ఎస్.కోట నియోజకవర్గ కోఆర్డినేటర్, చందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డైరెక్టర్ డా.పొట్నూరు శ్రీరాములు తెలియజేశారు.

## చట్టభద్రత కల్పించకుండా ఎలా రిజిస్ట్రేషన్ చేశారు..నిర్వాసితులు సూటి ప్రశ్న..




శృంగవరపుకోట,డిసెంబర్16,ప్రభాతవార్త

అసైన్డ్ భూముల బదలాయింపులో ప్రభుత్వం,అధికార యంత్రాంగం అనుసరించిన తీరుపై జిందాల్ నిర్వాసితులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.మండలంలోని బొడ్డవరలో గత 186రోజులుగానిర్వహిస్తున్న నిరాహారదీక్షల కార్యక్రమంలో భాగంగా మంగళవారం నిర్వాసితులు మాట్లాడుతూ చట్టబద్ధమైన ప్రక్రియను పాటించకుండానే పేదల భూములను జిందాల్ సంస్థకు రిజిస్ట్రేషన్ చేయడం సరికాదని విమర్శించారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 892లో ప్రస్తావన లేని సుమారు 213 ఎకరాల భూమిని కూడా జిందాల్కు రిజిస్టర్ చేయడంపై రైతులు ప్రశ్నిస్తున్నారు. అసైన్డ్ భూములను వేరొకరికి బదలాయించాలంటే ముందుగా ప్రభుత్వం వాటిని చట్టపరంగా రైతుల నుంచి వెనక్కి తీసుకోవాల్సి ఉంటుందని కానీ ఎటువంటి రెజంప్షన్ ప్రక్రియ చేపట్టకుండానే నేరుగా ప్రైవేట్ సంస్థకు రిజిస్ట్రేషన్ చేయడం చట్ట విరుద్ధమని వారు ఆరోపించారు. నిబంధనలను అతిక్రమించి చేసిన రిజిస్ట్రేషన్లు చెల్లవని స్పష్టం చేశారు. నిర్వాసితులకు మద్దతుగా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పాల్గొన్నారు.

## తగ్గేదేలే...!! : చిన్న శ్రీను

విజయనగరం, డిసెంబర్ 16 ( ప్రభాతవార్త ప్రతినిధి )



వైద్య కళాశాలల విషయంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న పి పి పి విధానాన్ని ఇప్పటికీ, ఎప్పటికీ వ్యతిరేకిస్తూనే ఉంటామని, తగ్గేదే లేదని వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రజల తరపున పోరాడుతూనే ఉంటామని విస్పష్టంగా చెప్పారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలపై మండి పడ్డారు. ఆయన తీరుని దుయ్య బట్టారు. పేదల విద్యని, వైద్యాన్ని విమానాశ్రయ నిర్మాణాలతో శోచనీయం అని విమర్శించారు. గ్రామీణ ప్రాంతంలో పుట్టిన ఆయన ఇలా అవగాహన లేకుండా మాట్లాడడం సిగ్గు చేటని విమర్శించారు. ఇలాంటి వాళ్ళతో సవాళ్ళు, చర్చలు ఎందుకని చిన్న శ్రీను కొట్టి పారేశారు. పి పి పి విధానం పై మీకున్న అవగాహన ఏంటని, కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతాన్ని, అభివృద్ధిని గాలికి వదిలేసిన మీతో చర్చకు రావడం ఏంటని, ఎవడైనా వింటే నవ్వుతారని అపహాస్యం చేశారు. పిపిపి విధానం తప్పు అని సాక్షాత్తూ టీడీపీ వాళ్ళే అంటున్నారని, అయితే ఈ నిర్ణయం వెనక్కి తీసుకుంటే ఎక్కడ వైసీపీకి, జగన్కి పేరు వస్తుందో అనే భయంతో మల్ల గుల్లాలు పడుతున్నారని ఎద్దేవా చేశారు. పిపిపి అనేది కొత్త దోపిడీ అని చిన్న శ్రీను ఆరోపించారు. కోటి సంతకాల విషయాన్ని ప్రస్తావిస్తూ అవి నిజమో కాదో తేల్చుకోమని, కావాలంటే సంతకం పెట్టిన వాళ్ళ పేర్లు, ఫోన్ నెంబర్లు కూడా ఇస్తామని స్పష్టం చేశారు. ఇక జీతాల విషయంలో మంత్రి కొండపల్లికి అవగాహన లేదేమో అంటూ పద మూడు శాఖలకు పదో తారీకు వరకు జీతం పడడం లేదని ఆయా శాఖలను కూడా చిన్న శ్రీను చదివి మరీ వినిపించారు. మంత్రులు, అధికారుల మధ్య సమన్వయం లేదు, ఉండబోదు అనడానికి ఇంతకంటే సాక్ష్యం ఏం కావాలి అని ప్రశ్నించారు. మంత్రి లోకేష్ చేస్తున్న శంకుస్థాపనల్లో సగం రియల్ ఎస్టేట్ కి చెందినవేనని తీవ్ర ఆరోపణ చేశారు. వైసీపీకి చెందిన పలువురు నాయకులు పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

## సిఐటియు మహాసభలను విజయవంతం చేయండి

గరివిడి డిసెంబర్,16 ప్రభాతవార్త



డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరగనున్న అఖిల భారత సిఐటియు 18వ మహా సభలను విజయవంతం చేయాలని సీటు జిల్లా ఉపాధ్యక్షుడు అంబళ్ల గౌరినాయుడు కోరారు. ఈ మేరకు డిఎఫ్ఎన్ మైన్స్ కార్యాలయం ప్రాంగణంలో అరుణపతకాన్ని ఎగురవేశారు. మహా సభల్లో భాగంగా జనవరి 4 న విశాఖపట్నం ఆర్ కె బీచ్లో నిర్వహించనున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మైన్స్ నాయకులు సన్యాసి నాయుడు, పాపినాయుడు,ఫేకర్ కార్మిక నాయకులు ఉత్తరావల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాని పర్యాటక రంగంగా అభివృద్ధి చేయండి: ఎమ్మెల్యే విజయ్ చంద్ర



పార్వతీపురం, డిసెంబర్16, ప్రభాతవార్త :

నియోజకవర్గం కేంద్రంగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. ఏపీ పర్యాటక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్తో ఎమ్మెల్యే బోనెల విజయ్చంద్ర సమావేశమై, నియోజకవర్గంలో పర్యాటక రంగం అభివృద్ధిపై చర్చించారు. ఆయన పార్వతీపురంలో పర్యాటక రంగం అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. స్థానికంగా పర్యాటక శాఖకు సంబంధించి రిసార్ట్ ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని ఆయనకు వివరించారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర ప్రతిపాదనలపై పర్యాటకశాఖ సెక్రటరీ అజయ్ జైన్ సానుకూలంగా స్పందించారు. రిసార్ట్ ఏర్పాటుతోపాటు తోటపల్లి రిజర్వాయర్ ను పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి ఓ కమిటీని ఏర్పాటు చేసి నివేదిక రూపొందిస్తామని అజయ్ జైన్ ఎమ్మెల్యే విజయ్ చంద్రకు హామీ ఇచ్చారు.

## మండల సమాఖ్యలు ఆదర్శవంతంగా నిలవాలి: ఏపీడి సావిత్రి

గజపతినగరం, డిసెంబర్ 16, ప్రభాతవార్త



జిల్లాలో 17 మండల సమాఖ్యలు ఆదర్శవంతంగా తయారు కావాలని, అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించుకోవాలని వెలుగు అదనపు సంచాలకులు కే .సావిత్రి అన్నారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో "విజన్ బిల్డింగ్" పై రెండో విడత జిల్లాస్థాయి కార్యక్రమం ఏపీఎం నారాయణరావు ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సావిత్రి మాట్లాడుతూ, ఈ ప్రణాళికలను సెర్ప్, జాతీయ గ్రామీణ జీవసనోపాధుల మిషన్ కు పంపించడం జరుగుతుందని తెలిపారు. డిపిఎం చిరంజీవి,నియోజకవర్గ వెలుగు శాఖ ప్రత్యేక అధికారి జె.లక్ష్మినాయుడు,ఐబి ఏపీఎం విశ్వేశ్వరరావు, శిక్షకులు శేషగిరిరావు, అరుణ పాల్గొన్నారు.



## కోస్ట్ వలసలో పొలంబడి

పాచిపెంట, డిసెంబర్ 16, ప్రభాతవార్త

కోస్టు వలస గ్రామంలో పొలంబడి గ్రామసభ నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు మాట్లాడుతూ 14 వారాలపాటు జరగబోయే అంశములు గ్రామంలో నేల స్వభావం నీటి సదుపాయం మిత్ర పురుగులు శత్రు పురుగులు గుర్తింపు నిరంతర పంటల విశ్లేషణ ఎరువులు, పురుగుల మందుల వాడకంపై నియంత్రణ సహజ కీటకాల అభివృద్ధి సమగ్ర పంటల యాజమాన్యం వంటి ఆరోగ్యవంతమైన పంట పండించడంలో రైతులను నిష్ణాతులుగా చేయడమే పొలంబడి లక్ష్యము అని వ్యవసాయ అధికారి అన్నారు. గ్రామ సభలో ఉత్సాహం కలిగిన ఆసక్తి కలిగిన 30 మంది రైతులను ఎంపిక చేసి 14 వారాలపాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని గ్రామస్తులంతా పొలంబడిలో14 వారాలపాటు పాల్గొనాలని కోరారు. ఏఈఓ నాగమణి, రైతులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత -2025 ఎస్సయ్ రైటింగ్ పోటీల్లో విద్యార్థులకు బహుమతులు

సాలూరు డిశంబర్ 16 ప్రభాతవార్త



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛత- 2025 ప్రోగ్రాం లో భాగంగా స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ఉద్దేశించి మున్సిపాల్టీ పరిధిలో ఉన్న గాడివీధి కె.ఏ.ఎన్.మ్ హైస్కూల్లో 7 నుండి 9వ తరగతిలో చదువుతున్న విద్యార్థులకు ఎస్సయ్ రైటింగ్ పోటీలు నిర్వహించారు.అందులో భాగంగా శానిటరీ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ చేతుల మీదుగా విద్యార్థులకుబహుమతులు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతు అందరూ సామాజిక బాధ్యతగా పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు.అలాగే ఆంధ్రప్రదేశ్ను అత్యంత స్వచ్ఛమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని క్లారిటీ ఇచ్చారు. స్వచ్ఛంద్ర కార్పొరేషన్ కో-ఆర్డినేటర్ గణపతమ్మ, హెచ్.ఎం.టీచర్స్ సచివాలయ శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## పిచ్చికుక్క స్వైర విహారం -యువకునికి తీవ్ర గాయాలు

వేపాడ, డిసెంబరు 16, ప్రభాతవార్త

మండలంలోని నీలకంటరాజపురం గ్రామంలో పిచ్చికుక్క స్వైర విహారం చేసి ఒక యువకుడిని తీవ్రంగా గాయపరిచింది. మంగళవారం ఉదయం గ్రామానికి చెందిన భోజంకి అప్పలనాయుడు పై పిచ్చికుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. ఆ సమయంలో పరిసరాల్లో ఉన్న ప్రజలందరూ అప్రమత్తం కావడంతో పెద్ద ప్రమాదం తప్పిందని లేకుంటే చాలా మంది బాధితులు అయ్యే వారని తెలిపారు. తీవ్రంగా గాయపడిన అప్పలనాయుడుకు వేపాడ పీహెచ్సికి తీసుకు వెళ్లి చికిత్స చేయించడం జరిగిందని కుటుంబీకులు తెలిపారు. అలాగే నవుడు నూకాలమ్మ అనే మహిళపై దాడి చేయగా దుస్తులను పట్టుకొని వేలాడడంతో పెద్ద ప్రమాదం తప్పిందని గ్రామస్తులు తెలిపారు. అలాగే పిచ్చికుక్క కొన్ని కుక్కలపై దాడి చేసిందని వాటికి కూడా రేబిస్ వచ్చే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

దత్తిరాజేరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త

స్పందన చేయూత ఫౌండేషన్ విశాఖపట్నం వారు ఆధ్వర్యంలో కీర్తిశేషులు మహాదేవ సాంబమూర్తి మాస్టర్ కుమారుడు మహాదేవ కృష్ణమూర్తి దంపతులు దత్తిరాజేరు గ్రామంలో ఉన్నవృద్ధులకు మంగళవారం చలికి ఉపయోగ కోసం దుప్పట్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు. స్పందన ఫౌండేషన్ ద్వారా వివిధక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని చేయూత ఫౌండేషన్ అధ్యక్షులు బుచ్చిరాజు తెలిపారు విద్యా సహాయం మెడికల్ స్కూల్ సహాయం గిరిజన ఆశ్రమంలో ఉన్నవారికిసహాయం చేస్తామన్నారు. గ్రామంలో గవర్నమెంట్ పెన్షన్ అందనీ వారికి స్పందన ద్వారా 500 రూపాయలు ఇస్తున్నామని భవిష్యత్తులో కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవ పద్మావతి శంకర్ పాల్గొన్నారు.

## త్వరలో అందుబాటులోకి 100 పడకల ఆసుపత్రి.. సమీక్ష సమావేశంలో రాష్ట్ర మంత్రి "కొండపల్లి శ్రీనివాస్"వెల్లడి

గజపతినగరం, డిసెంబర్16, ప్రభాతవార్త



గజపతినగరం నియోజకవర్గ ప్రజలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శుభవార్త చెప్పారు. మరి కొద్ది రోజుల్లో గజపతినగరం ఏరియా ఆసుపత్రి అందుబాటులోకి రానున్నట్లు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తన క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులపై ఆసుపత్రి సూపర్డెంట్ డా.జగదీష్, కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్లో ఉన్న చిన్న చిన్న పనులను త్వరగా పూర్తి చేయాలని, అతి త్వరలో ఆసుపత్రి ప్రారంభానికి సిద్ధం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్రసూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు.ఆసుపత్రి సూపర్డెంట్ డా.జగదీష్, పాల్గొన్నారు.



## ఏవిషన్ ఎడ్యుసిటీ ప్రాజెక్టు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

శృంగవరపుకోట,డిసెంబర్16,ప్రభాతవార్త..

విశాఖలో రషికొండలోని రాడిసన్ బ్లూలో నిర్వహించిన జీఎంఆర్-మాన్సాస్ ఏవిషన్ ఎడ్యుసిటీ ప్రాజెక్టును రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు మంగళవారం ప్రారంభించారు. ప్రారంభ వేడుకల్లో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పాల్గొని మంత్రి లోకేష్ను కలిశారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విజయనగరం, నెల్లిమర్ల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, పాల్గొన్నారు.

## డ్రోన్ కెమెరాలతో గట్టి నిఘా..సీఐ వీఎన్ మూర్తి

శృంగవరపుకోట,డిసెంబర్16,ప్రభాతవార్త

ఎస్.కోట శివారులోని పుణ్యగిరి, రైల్వే స్టేషన్ అలాగే మండల పరిధిలోని శివరామరాజుపేట, ధర్మవరం శివారు గొస్తనీ బ్రిడ్జి పరిసర ప్రాంతాలలో డ్రోన్ కెమెరాలతో గట్టి నిఘా ఏర్పాటు చేశామని సీఐ వీఎన్ మూర్తి తెలిపారు.ఎవరైనా గంజాయి బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించడం అలాగే అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడకూడదని ఆయన హెచ్చరించారు.కఠినమైన చర్యలు తప్పవని తెలిపారు.

**పాస్‌పోర్ట్ పోయినది**

గరివిడి నుండి చీపురుపల్లి వెళుతున్న దారిలో 25-09-2025 తేదీన నా యొక్క పాస్‌పోర్ట్ పోయినది. పాస్‌పోర్ట్ నెంబర్ Y5012556. నా పేరు వరహాలరాజు సాగి S/o సాగి సాంబమూర్తిరాజు, గరివిడి (కొండపాలెం).

సెల్ : 9866540031

## బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం



కోటబొమ్మాళి, డిసెంబర్ 16 ప్రభాతవార్త: విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ వైశ్య, డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మరియు డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొని సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు మరియు డైరెక్టర్లు, వైశ్య వర్గ ప్రజలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ బలహీనవర్గాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదుగుదల వచ్చింది తెదేపాతోనే అని అన్నారు. కులాల వారీగా వారి వృత్తుల ఆధారంగా పనిముట్లను గతంలో అందచేశామని, 2019లో వచ్చిన ప్రభుత్వం అనగారిన వర్గాల అభివృద్ధిని పాతరేసిందన్నారు. గొప్పలు చెప్పుకోడానికి జగన్ 54 కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి నగదును దోచేసాడని, బీసీల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు ఆహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. ప్రతి కార్పొరేషన్‌కి జనాభా దామాస ప్రకారం కులాల వారీగా నిధులను కేటాయించి వారి అభివృద్ధికి ఉపయోగపడేలా కృషి చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. వెనుకబడిన వర్గాల వారికి గత తెదేపా ప్రభుత్వంలోనే ఉద్యోగాలు, మెడికల్ సీట్స్ అధికంగా వచ్చాయన్న విషయాన్ని గుర్తుచేసుకోవాలన్నారు. వైశ్యులను ఓబీసీలో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుగుతున్నాయని, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈ విషయమై ప్రధానితో కూడా చర్చించారని తెలిపారు.

## ఉచిత మంచి నీటి ట్యాంకర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గోవిందరావు



పాతపట్నం, డిసెంబర్ 16 ప్రభాతవార్త: పాతపట్నం నియోజకవర్గ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చే లక్ష్యంతో స్వర్గీయ బామిడి కుశాలమ్మ జ్ఞాపకార్థంగా వారి కుమారుడు బామిడి రాజు (ఎంపిహెచ్ డెవలపర్) ఏర్పాటు చేసిన ఉచిత మంచి నీటి సరఫరా ట్యాంకర్‌ను స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాలంలో తాగునీటి కొరత ఎదుర్కొంటున్న ప్రజలకు ఇలాంటి సేవలు ఎంతో అవసరమని, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. కుశాలమ్మ జ్ఞాపకార్థంగా చేపట్టిన ఈ సేవా కార్యక్రమం ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఆరోగ్యకరమైన జీవన శైలితో మెలగాలి

వీరఘట్టం, డిసెంబరు 16 ప్రభాతవార్త విద్యార్థులు ఆరోగ్యకరమైన జీవన శైలితో మెలగాలని, ఇందుకు ఇప్పటినుండే అలవాటు పడాలని బిటివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మానస అన్నారు. మంగళవారం మండలం లోని గిరిజన గ్రామమైన గంగమ్మపేటలోని ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య తనిఖీలను నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని దీనివల్ల ఆరోగ్యం ఎంతో మెరుగు పడు తుందని ఆమె అన్నారు. అంతేకాకుండా ఆరోగ్యంగా ఉండేందుకు రుచికరమైన పౌష్టికాహారం తినాలని ఆమె అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఆమె చెబుతూ, విద్యార్థులకు నిశితంగా వైద్యతనిఖీలు నిర్వహించారు. వారికి అవసరమయ్యే మందులను కూడా అందజేశారు.

## జాతీయ స్థాయి కళా ఉత్సవ్ పోటీలకు కవిటి విద్యార్థులు



కవిటి, డిసెంబర్ 16 ప్రభాతవార్త: మహారాష్ట్రలోని పూణే వేదికగా కేంద్ర ప్రభుత్వం ఎన్‌సిఈఆర్‌టి ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి విద్యార్థులకు ప్రతి ఏటా నిర్వహించే జాతీయస్థాయి కళ ఉత్సవ్ పోటీల లో పాల్గొనేందుకు రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన శ్రీకాకుళం జిల్లా కవిటి ప్రభుత్వం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం.అఖిల్, కె.వికాస్‌లు ఇండిజీనియస్ టాయ్స్ మేకింగ్ (కొబ్బరి పీచు బొమ్మలు) విభాగంలో ఎంపికై వెళుతున్నారు. వారిని కవిటి మండల విద్యాశాఖ అధికారి ధనుంజయం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వనాథం, ఎస్‌ఎంసి చైర్మన్ మోహన్‌రావు విద్యార్థులను, వీరికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు యు.గిరిబాబు, పి.బి.కె.శర్మలను అభినందించారు. జాతీయస్థాయిలో కూడా మంచి ప్రదర్శన ఇచ్చి బహుమతి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాసుదేవరావు, ఆనంద్, అరుణ కుమారి, ప్రకాశరావు, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## సాలినపుట్టుగ పాఠశాలలో తాగునీటి సమస్యకు పరిష్కారం

### స్వంత నిధులతో బోరు బావి పనులకు శంకుస్థాపన చేసిన వజ్జ మృత్యుంజయరావు



కంచిలి, డిసెంబర్ 16 ప్రభాతవార్త కంచిలి మండల పరిధిలోని మకరాంపురం గ్రామ పంచాయతీ, సాలినపుట్టుగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి సదుపాయం లేని విషయాన్ని గ్రామ పెద్దలు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు స్థానిక నేత, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు దృష్టికి తీసుకువచ్చారు. ఆయన తక్షణమే స్పందించి తన స్వంత నిధులతో సుమారు రూ.1 లక్ష 50 వేల అంచనా వ్యయంతో పాఠశాల బోరు బావి పనులకు భూమి పూజ చేసి, కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం, విద్యకు తాగునీరు ఎంతో అవసరమని,భవిష్యత్తులో కూడా పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తమ వంతు కృషి కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ ప్రతినిధి ఎలుసూరి అప్పారావు, వజ్జ కృష్ణారావు, సాలిన భాస్కరరావు, మద్దిల త్రినాద్, సాలిన బాలస్వామి, సాలిన తమ్మయ్య, తమరాల లక్ష్మణమూర్తి, సాలిన లక్ష్మణమూర్తి, లోళ్ళ రామమూర్తి, తమరాల జోగారావు, శమళ్ళ రాంబాబు, వజ్జ త్యాగరాజు, గార జగన్మోహన్, ఎలుసూరి విజయ్, గొండ్యాల వెంకటరమణ, బిరకట రమేష్, బొడ్డ అనీల్, సాలిన శివతో పాటు గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్సమ్ బాయ్‌లా ఉన్నారూ...!! ఎమ్మెల్యే ఎన్ఈఆర్‌కు లోకేష్ కితాబు



రణస్థలం, డిసెంబర్ 16 ప్రభాతవార్త హ్యాండ్సమ్ బాయ్‌లా ఉన్నారూ..!! ఏంటి సంగతి అంటూ రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వర రావును సరదాగా కితాబునిచ్చారు. మంగళవారం విశాఖ పట్నం బీచ్ రోడ్డులో గల రాడిసన్ హోటల్ జీఎంఆర్, మాన్సాస్ సంస్థల మధ్య ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు ఒప్పందంపై సమావేశం నిర్వహించడం జరిగింది. అదితి గజపతి రాజు ఆహ్వానం మేరకు ఈ సమావేశానికి మంత్రి లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశానికి హాజరైన మంత్రులు, ఎమ్మెల్యేలను ఆయన చిరునవ్వుతో పలకరిస్తున్న సమయంలో ఎమ్మెల్యే ఎన్ఈఆర్ చూసి ఏమిటండి హ్యాండ్సమ్ బాయ్‌లా చాలా ఫ్రెష్‌గా ఉన్నారంటూ సరదాగా కితాబు ఇచ్చారు. ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, కొండపల్లి శ్రీనివాస్, శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాస్, కోండ్రు మురళీమోహన్, కిమిడి కళా వెంకటరావు, అదితి గజపతిరాజు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలపై యధావిధిగా వాడి వేడి చర్చ



నరసన్నపేట, డిసెంబర్ 16 ప్రభాతవార్త: నరసన్నపేట మేజర్ పంచాయతీ పాలకవర్గ సమావేశం సర్పంచ్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఇటీవల పట్టణంలో పెరుగుతున్న అక్రమ కట్టడాలు, అదనపు నిర్మాణాలపై సభ్యులు ప్రశ్నలు వేశారు. అన్ని నిర్మాణాలకు నోటీసులు ఇచ్చామని, త్వరలో చర్యలు తీసుకుంటామని ఇన్‌చార్జ్ ఈఓ ద్రాక్షాయణి సమాధానం ఇచ్చారు. గ్రామ పంచాయతీ తాగునీటి అవసరాల వివరాలను సభ్యులకు తెలియజేయాలని ఉపసర్పంచ్ కృష్ణబాబు కోరారు.

## మనస్థాపంతో గిరిజన యువకుడు ఆత్మహత్య



సీతంపేట, డిసెంబర్ 16 ప్రభాతవార్త సీతంపేట మండలం చాకలిగూడకు చెందిన సవర ప్రేమ్ కుమార్ (23) మనస్థాపంతో మంగళవారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటనపై సీతంపేట ఎస్సై వై.అమ్మన్నారావు తెలిపిన వివరాలు మేరకు మృతుడు తల్లిదండ్రులు 10 సంవత్సరాలు క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. అన్నయ్య శాంత కుమార్ వద్ద మృతుడు తాతయ్య నాన్నమ్మ కుటుంబ సభ్యులు కలిసి ఉంటున్నారు. మంగళవారం ఉదయం కొండపోడుకు వెళ్ళమని చెప్పగా తాను వెళ్ళనని మృతుడు తెలిపారు. అయితే అన్నయ్య శాంతి కుమార్ కుమారుడు జ్వరంతో బాధపడుతున్నాడని పాలకొండ ఆసుపత్రికి తీసుకు వెళ్ళమని తాతయ్య చెప్పగా నేను వెళ్ళనని చెప్పడంతో శాంతి కుమార్ భార్య మృతుడు అన్నయ్య ఆసుపత్రికి కుమారుడు తీసుకువెళ్లారు. తాతయ్య కొండపోడుకు సిద్ధమవుతుండగా మనస్థాపంతో కత్తి తీసుకొని మృతుడు మెడపై కోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంటనే రక్తస్రావరం అధికంగా అవ్వడంతో పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా సవర ప్రేమ్ కుమార్ మృతి చెందాడు. ఈ సంఘటనపై కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మత్తు రహిత సమాజమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే కూన



ఆముదలవలస, డిసెంబర్ 16 ప్రభాతవార్త : మత్తు రహిత సమాజ నిర్మాణమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ స్పష్టం చేశారు. మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చేపట్టిన అభ్యుదయం సైకిల్ యాత్ర గొప్ప సామాజిక ఉద్యమమని ఆయన అభివర్ణించారు. జిల్లాలో పట్టణంలో మంగళవారం నిర్వహించిన అభ్యుదయం సైకిల్ యాత్రలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మత్తు పదార్థాలు వ్యక్తి జీవితాన్నే కాదు, కుటుంబం, సమాజం భవిష్యత్తునూ నాశనం చేస్తాయని హెచ్చరించారు. ప్రతి పౌరుడు మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత ఉందని, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు సహకరించాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు మత్తు వ్యతిరేక ఉద్యమం విస్తరించాలని అన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులు ప్రజాప్రతిని ధులు, విద్యార్థులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సైకిల్ యాత్రను విజయవంతం చేశారు.

## ఎల్ఐసి ఏజెంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



సంతబొమ్మాళి, డిసెంబర్ 16 ప్రభాతవార్త నరసన్నపేట ఎల్ఐసి బ్రాంచ్ ఏజెంట్స్ అసోసియేషన్ 13వ జనరల్ బాడీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా పాత బాడీ కాలం ఈరోజుతో ముగియడంతో కొత్త బాడీ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఏజెంట్ అసోసియేషన్ కార్యదర్శి ఉప్పాడ పూర్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో లియాఫీ డివిజన్ కార్యవర్గం నాయకత్వంలో నరసన్నపేట బ్రాంచ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యవర్గం నూతనపాదు అధ్యక్షులుగా పి.శ్యామలరావు, కార్యదర్శిగా పిరియా చంద్రశేఖరరావు, కోశాధికారిగా హెచ్.సత్య నారాయణగా ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షులుగా పంగ ముత్యాలు, జోగారావు, నీలం రాజులను ఎన్నుకున్నారు. అలాగే జాయింట్ సెక్రటరీగా బి.ఈశ్వరరావు పి.నారాయణరావు, పి.రమణలను ఎన్నుకోవడం జరిగింది. అలాగే ఆర్గనైజింగ్ సెక్రటరీగా గొద్దు లక్ష్మీనారా యణ రేషన్ కార్యదర్శిగా పి.పెంటబాబును, కోట బొమ్మాళి ఎస్ఓ బ్రాంచ్ కార్యదర్శిగా ఎం.చంద్రరావును ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యవర్గంనకు ఆన్ గౌరవ అధ్యక్షులుగా పి.నరసింహమూర్తిని, గౌరవ సలహాదారుగా వట్టి శ్రీనివాసరావు ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యవర్గం ఎన్నికకు ఎన్నికల అధికారిగా ఆలిండియా ఈసి మెంబెర్ కె.వి.రమణ వ్యవహరించగా విశాఖపట్నం డివిజనల్ ప్రెసిడెంట్ పి.తిరుమలరావు, కార్యదర్శి ఎన్.వి.రావు, కోశాధికారి కామేశ్వరరావు, జోనల్ కార్యదర్శి శివకుమార్‌లు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. అనంతరం సుబ్బారావుపేట తోటలో వనభోజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సీనియర్ బ్రాంచ్ మేనేజర్ నేతాజీ, ఏబిఎం నరేష్, ఏజెంట్‌లు పాల్గొన్నారు.



## పల్స్ పోలియోను విజయవంతం చేయండి

వీరఘట్టం, డిసెంబరు 16 ప్రభాతవార్త ఈ నెల 21 వ తేదీన జరుగబోయే పల్స్ పోలియో కార్యక్రమాన్ని పూర్తిగా విజయవంతం చేయాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి బి.ప్రదీప్ కుమార్, బిటివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మానసలు పిలుపునిచ్చారు మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ మీ పరిధిలో గల 5 ఏళ్ల పిల్లల తల్లిదండ్రులు తమ ఆరోగ్య సిబ్బందితో సహకరించవలసిందిగా వారు కోరారు.

## జగన్నాధస్వామి సన్నిధిలో ధనుర్మాసోత్సవ పూజలు -వేడుకగా ప్రారంభమైన ధనుర్మాసోత్సవాలు



ఇచ్ఛాపురం, డిసెంబరు 16 ప్రభాతవార్త: ధనుర్మాసోత్సవాలు వేడుకగా ప్రారంభమయ్యాయి. పట్టణంలో ఉన్న అన్ని విష్ణు ఆలయాలలోనూ ఈ ఉత్సవాలను వేకువజాము సుప్రభాత సేవతో ప్రారంభించారు. ధనస్సు సంక్రమణ పుణ్యకాల సమయంలో ఇచ్ఛాపురంలో ప్రధానమైన జగన్నాధస్వామి దేవాలయంలో ఆ గంటకు పూజలు చేసి, మండపంలో అలంకరించారు. ఈ ప్రాంతీయులు నెలగుంట పర్వదినాలుగా భావిస్తారు. జగన్నాథ స్వామి సన్నిధిలో భోగమండపంలో రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారిని ఆస్థానపరిచారు. మకర సంక్రాంతి వరకూ ఇక్కడే దేవేరులకు పూజాదికాలను జరుగుతాయి. భోగీ రోజున కళ్యాణంతో ఉత్సవాలు ముగుస్తాయి. తొలిరోజు నిత్యారాధన, అభిషేకాలు, మహాప్రసాద వితరణ జరిగాయి. ఆలయ మేనేజర్ బి.రామారావు పర్యవేక్షించగా, సేవాకర్తలు కాళ్ల శ్రీనివాసరావు, ధనుంజయరావు, కాళ్ల పద్మావతి, పత్తి సుధారాణి మోహిని, శారద తదితర మహిళా సంఘ భక్తులు పాల్గొని విష్ణుసహస్రనామ పారాయణ చేశారు. స్థానిక కోదండరామస్వామి దేవాలయంలో దర్శకర్త ప్రత్తి శ్రీలక్ష్మి తొలిరోజు పూజలలో పాల్గొని, ధనుర్మాసోత్సవాలను ప్రారంభించారు.

## సంక్రాంతిలోగా పోస్టల్ బాధితులకు చెక్కులు పంపిణీ



ఇచ్ఛాపురం, డిసెంబర్ 16 ప్రభాతవార్త రానున్న సంక్రాంతిలోగా పోస్టల్ బాధితులందరికీ చెక్కులు పంపిణీ చేస్తామని జిల్లా పోస్టల్ సూపరింటె ఒడెంట్ హరిబాబు హామీ ఇచ్చారు. ఈ మేరకు పోస్టాఫీసు వద్ద ఆందోళన చేస్తోన్న బాధిత ఖాతాదారు లతో మాట్లాడారు. గత రెండు రోజులుగా పోస్టాఫీసు ఎదుట బైఠాయించి పోస్టాఫీసు సిబ్బందిని లోపలకు వెళ్లనీయకుండా కార్యకలాపాలను అడ్డుకోవడంతో ఎట్టకేలకు సూపరింటెండెంట్ హరిబాబు చేరుకున్నారు. బాధితులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. 33 మంది బాధితులకు ఒకేసారి సంక్రాంతి నాటికి వడ్డీతో సహా చెక్కు రూపంలో చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు రీజనల్ ఆఫీస్ పోస్టల్ అసిస్టెంట్ డైరెక్టర్ నవీన్‌కుమార్‌తో ఫోన్‌లో మాట్లాడించి హామీ ఇప్పించారు. సీబీఐ విచారణ కొనసాగుతుండడం, ఇప్పటికే నిందితుల వద్ద రికవరీతో పాటు ఆస్తుల అటాచ్‌మెంట్ కూడా జరుగుతుండడంతో చెల్లింపుల విషయంలో ఆలోచన జరిగిందని అన్నారు. చెక్కులు అందించే నాటికి ముందురోజు తేదీతో ఉన్న వరకు వడ్డీతో సహా చెల్లిస్తామని ఖాతాదారు లెవ్వరూ ఆందోళన చెందవల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. దీంతో ఖాతాదారులు ఆందోళన విరమించడంతో పోస్టల్ కార్యకలాపాలు రెండోపూట నుంచి యధావిధిగా కొనసాగాయి.

## కొత్తూరు తహసీల్దార్‌గా వి.శ్యామ్‌కుమార్ బాధ్యతలు స్వీకరణ



కొత్తూరు, డిసెంబరు 16 ప్రభాతవార్త కొత్తూరు మండలానికి కొత్త తహసీల్దార్‌గా వి.శ్యామ్ కుమార్ మంగళవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయనను కార్యాలయంలో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్దార్ వి.శ్యామ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో చేరేలా కృషి చేస్తానని తెలిపారు. రెవెన్యూ సంబంధిత సమస్యలను వేగంగా పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, భూ సమస్యలు, సర్టిఫికేట్‌లు, ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకతతో పని చేస్తానని హామీ ఇచ్చారు. మండల అభివృద్ధికి అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేస్తామని తహసీల్దార్ స్పష్టం చేశారు.

## ఆంజనేయ స్వామి దేవాలయాల్లో హనుమాన్ చాలీసా పారాయణం



కోటబొమ్మాళి, డిసెంబర్ 16 ప్రభాతవార్త విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ శ్రీకాకుళం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో అనేక ఆంజనేయ స్వామి దేవాలయాల వద్ద హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తున్నామని అందులో భాగంగా మంగళవారం కోటబొమ్మాళి నేషనల్ హైవే పక్కన కిస్టుపురం గ్రామం దగ్గర రోడ్డుకి ఆనుకుని ఉన్నటు వంటి శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఉదయం 8:30 గంటల నుండి హనుమాన్ చాలీసా పారాయణం శ్రీరామ జయరామ విజయ మహా మంత్రం సుమారు 400 మంది భక్తులతో జరిపారు, ఈ కార్యక్రమంలో భాగంగా, దేవాలయ ముఖ ద్వారం ఎదురుగా ఆంజనేయ స్వామి దర్శనానికి అడ్డుగా ఒక రేకుల షెడ్డుతో నిర్మించిన చికెన్ షాప్ ఉంది. దీనివలన భక్తులకు దుర్వాసనతో దర్శనానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఆ దేవాలయ దర్శనానికి వచ్చే భక్తులు స్థానిక గ్రామస్తులు, దేవాలయం వద్ద హనుమాన్ చాలీసా చేస్తున్న విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ కార్యకర్తలకు తెలియజేసి, ప్రభుత్వ అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి దేవాలయానికి ఎదురుగా ఈ చికెన్ షాప్ అడ్డు తొలగించి, దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వినయ పూర్వకంగా తెలియజేశారు, ఈ సమస్యపై విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి గేదెల చంద్రశేఖర్ మాట్లాడుతూ విషయం ఈరోజే తెలియడంతో చట్టపరంగా, న్యాయపరం గా అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర, ప్రాంత సంయోజక్ రావాడ రాజశేఖర్, విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి జిల్లా ప్రముఖ్ వారణాసి సంతోషి, విశ్వహిందూ పరిషత్ కోటబొమ్మాళి ప్రకండ అధ్యక్షులు బమ్మిడి శ్రీరాములు, విభాగ్ సంయోజక్ సవర అనుపతరావు, శ్రీకాకుళం జిల్లా సంయోజక్ కొయ్యాన కిరణ్ కుమార్, సహ సంయోజక్ వంజల శ్రీనివాసరావు, జిల్లా గోరక్ష ప్రముఖ మెట్ట శ్రీనివాసరావు, శ్రీకాకుళం జిల్లా విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ కార్యకర్తలు, జిల్లా సురక్ష ప్రముఖ్ సుదర్శన్, రాజేష్, వంశీ, సురేంద్ర, సోమేశ్, గణపతి, రాజు, శివారెడ్డి విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ మాతృశక్తి, దుర్గా వాహిని, సమరసత సేవా ఫౌండేషన్ కార్యకర్తలు స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో పలు పాఠశాలల్లో గణిత దశావధానం



కంచిలి, డిసెంబర్ 16 ప్రభాతవర్త అగణిత ప్రతిభ, అగణిత సంపద కలిగిన గణిత మేధావి, గణిత బీజం శ్రీనివాస రామానుజన్ 139వ జయంతి పక్షోత్సవాలు సందర్భంగా శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో వివిధ పాఠశాలలో గణిత దశావధానం కార్యక్రమం నిర్వహించబడుతుందని గణిత అవధాని మద్దు తిరుపతిరావు మాస్టర్ తెలిపారు. గణితం అంటే భయపడే విద్యార్థులకు భయాన్ని తొలిగించి, గణితం పైన ఆసక్తి కలుగుటకు ఈ గణిత దశావధానం దోహదపడుతుందని అన్నారు. డిసెంబర్ 12న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బూరగాం, డిసెంబర్ 13న బాలకృష్ణ జూనియర్ కళాశాల, కొర్లాం, డిసెంబర్ 17న వినాయక విద్యానికేతన్, రాజాం, విజయనగరం జిల్లా, డిసెంబర్ 18 కుమార్ జూనియర్ కళాశాల, సోంపేట, శ్రీకాకుళం జిల్లా, డిసెంబర్ 19న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కె.శాసనం, ఇచ్ఛాపురం మండలం, శ్రీకాకుళం జిల్లా, డిసెంబర్ 21న ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ హాస్టల్, సోంపేట మండలం, శ్రీకాకుళం జిల్లా, డిసెంబర్ 22న ఉదయం పూట శ్రీసాయి జూనియర్ కళాశాల రణస్థలం, అదే రోజు మధ్యాహ్నం ఐరిష్ సాకల్య స్కూల్, రణస్థలం శ్రీకాకుళం జిల్లా డిసెంబర్ 23న కేజీబీవీ శాలిహుండం, గార మండలం, శ్రీకాకుళం జిల్లాలో నిర్వహిస్తున్న గణిత అవధానం కార్యక్రమాలకు ఆసక్తి గల గణిత ప్రియులు, గణిత అభిమానులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని గణితంలో ఉండే వినోదాయకమైన, విజ్ఞాన దాయకమైన విజ్ఞానంను ఆస్వాదించగలరని హృదయ పూర్వకంగా గణిత అవధాని మద్దు తిరుపతిరావు మాస్టర్ మనవి చేశారు.

## మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌లో విజేతలు వీరే



వీరఘట్టం, డిసెంబరు 16 ప్రభాతవార్త స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం మండల విద్యాశాఖాధికారి ఆర్.ఆనందరావు ఆధ్వర్యంలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో విజేతలను ఆయన ప్రకటించారు. మండలంలోని 13 ఉన్నత పాఠశాలలు, 7 ప్రాథమికోన్నత పాఠశాలలు పాల్గొనగా, ఇందులో 32 ప్రాజెక్టులను ప్రదర్శిం చారన్నారు. మండల స్థాయిలో విజయం సాధించిన ఈ ప్రాజెక్టులు జిల్లా స్థాయికి ఎంపికయ్యార న్నారు. ఇందులో స్థిరమైన వ్యవసాయం అనే ప్రాజెక్టుకు రేగులపాడు కేజీబీవీ ఎంపికైందన్నారు. అలాగే వ్యర్థాలు నిర్వహణ మరియు ప్రత్యామ్నాయలు అనే ప్రాజెక్టుకు నర్సిపురం గోర జిల్లా పరిషత్ హై స్కూల్ విజేతగా నిలిచిందన్నారు. అదేవిధంగా గ్రీన్ ఎనర్జీ పునరుత్పాదక శక్తి అనే ప్రాజెక్టుకు వండువ జిల్లా పరిషత్ హై స్కూల్ ఎంపిక కాగా, అభివృద్ధి చెందుతున్న సాంకేతికాలు అనే ప్రాజెక్టుకు నీలానగరం జిల్లా పరిషత్ హై స్కూల్ విజేతగా నిలిచిందన్నారు. అలాగే వినోద గణిత మోడలింగ్ ప్రాజెక్టుకు ఎంవీపురం యూపీ స్కూల్ ఎంపిక కాగా, ఆరోగ్యం మరియు పరిశుభ్రత ప్రాజెక్టుకు గంగంపేట గిరిజన ఆశ్రమం పాఠశాల ఎంపిక అయిందన్నారు. అదేవిధంగా నీటి సంరక్షణ మరియు నిర్వహణ ప్రాజెక్టుకు నడుకూరు యుపి పాఠశాల విజేతగా నిలిచినట్లు ఎంఈఓ ఆనందరావు తెలిపారు. ఇదిలా ఉండగా టీచర్స్ విభాగంలో ఎం.వి.పురం యూపీ పాఠశాల, వండువ జిల్లా పరిషత్ హై స్కూల్ లు ఎంపికయ్యావన్నారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన ప్రాజెక్టులు ఈ నెల 19వ తేదీన జిల్లా కేంద్రం పార్వతీపురంలో జరగబోయే జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌కు హాజరు కావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జే యు ఆర్ వై సభ్యులు జి.జేమ్స్‌కుమార్, బి.అచ్యుత్‌రావు, ఎ.కేశవరావు, 8, 9 తరగతుల విద్యార్థులతో పాటు సైన్స్ ఉపాధ్యాయులు ఎమ్మార్సీ సిబ్బంది సిఆర్‌ఎంటిలు పాల్గొన్నారు.

## కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా శాసనపురి మధుబాబు



పాతపట్నం, డిసెంబర్ 16 ప్రభాతవార్త: విజయవాడలోని బీసీ భవన్‌లో మంగళవారం కళింగ వైశ్య సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమంలో కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా పాతపట్నంకి చెందిన ప్రముఖ విద్యావేత్త, మహేంద్ర జూనియర్ కాలేజీ డైరెక్టర్ శాసనపురి మధుబాబు బాధ్యతలు స్వీకరించారు. ఈయన కళింగ వైశ్యుల బిసి సాధికారత కోసం గత 15 సంవత్సరాలకు పైగా విశేష సేవలు అందించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సాంస్కృతిక, విజ్ఞాన కార్యక్రమాలు నిర్వహించడంలో మధుబాబుది అందె వేసిన చేయి అని చెప్పవచ్చు. మృదుస్వభావిగా, స్నేహశీలిగా ఆయన మంచి పేరు సొంతం చేసుకున్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ జిల్లా తెలుగు యువత అధ్యక్షుడిగా, మండల స్పోక్స్ పెర్సన్‌గా, పార్టీలో పలు కీలక పదవులు గతంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భావోద్వేగంతో మాట్లాడుతూ ఈ పదవికి తనని ప్రతిపాదించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే మంత్రి అచ్చెన్నాయుడుకి, ముఖ్యమంత్రి చంద్రబాబుకి, మంత్రి నారా లోకేష్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కళింగ వైశ్యుల అభివృద్ధి, సంక్షేమం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, ఓబిసి సాధనే ధ్యేయంగా పనిచేస్తామని ఆయన అన్నారు. మధుబాబుకు పాతపట్నం కళింగ వైశ్య సంఘ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నాగార్జునకు డైరెక్టర్ రాము శుభాకాంక్షలు



రణస్థలం, డిసెంబర్ 16 ప్రభాతవార్త రెండవసారి తెలుగుదేశం పార్టీ విజయనగరం జిల్లా అధ్యక్షులుగా నియమితులైన కిమిడి నాగార్జునకు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము శుభాకాంక్షలు తెలియజేశారు. తెదేపా బలోపేతానికి నాగార్జున ఎంతో కృషి చేస్తారని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## అయ్యప్ప స్వాములకు సహాయం చేసిన రాందాస్



కంచిలి, డిసెంబర్ 16 ప్రభాతవార్త శబరిమల ప్రయాణం చేపట్టిన అయ్యప్ప స్వాములకు వైఎస్ఆర్ పార్టీ నాయకుడు మాజీ పిఏసియస్ అధ్యక్షుడు గుమ్మడి రాందాస్ సహాయం అందజేశాడు. మంగళవారం దూర్వాసులు గురుస్వామి సన్నిధానంలో గుమ్మడి రాందాస్ 4000 రూపాయలు ప్రయాణ ఖర్చుల కోసం స్వాములకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు. ఈ సంవత్సరంలో అయ్యప్ప మాలలు వేసిన స్వాములందరికీ తన వంతుగా ఆర్థిక సాయం చేయడంతో స్వాములందరూ ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

## ఉపాధి హామీ వేతనాల చెల్లింపులో కూటమి ప్రభుత్వం విఫలమైంది మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం, డిసెంబర్ 16 ప్రభాతవార్త: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పని చేసిన కూలీలకు వేతనాలు చెల్లించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మరియు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. రోజువారీ శ్రమపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది పేద ఉపాధి హామీ వేతనదారులను ఈ ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోవడం లేదన్నారు. ఉపాధి హామీ కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తోందని, దీనివల్ల పేద కార్మికులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వేతనాలు చెల్లించకుండా ఆలస్యం చేయడం పేద కార్మికుల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యాన్ని, నిరంకుశ వైఖరిని స్పష్టం చేస్తోంద న్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పని దినాలను గణనీయంగా తగ్గించడం వల్ల గ్రామీణ కుటుంబాలు ఆదాయాన్ని కోల్పోయాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 18.63 లక్షల ఉపాధి హామీ జాబ్ కార్డులను అకారణంగా తొలగించడం వల్ల సుమారు 7.48 లక్షల కుటుం బాలు ప్రభావితమయ్యాయన్నారు. పేద కార్మికుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించి, పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు.



ప్రముఖ డైరెక్టర్ ఆర్.నారాయణ మూర్తి మంగళవారం ఎమ్మెల్సీ నర్తు రామారావును ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభాతవార్త -కవిటి

17-12P8exHMNWJQE.qxd:17-12P8exHMNWJQE.qxd 1/1/02 6:24 AM Page 1





# బుగ్గపాడులో మౌలిక వసతులు పూర్తి చేయండి

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 16:** ఖమ్మం జిల్లా సత్తుపల్లిలోని బుగ్గపాడు పారిశ్రామిక వాడలో మౌలిక సదుపాయాలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన మంగళవారం టిజిఐఐసి అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్ కూడా పాల్గొన్నారు. బుగ్గపాడులోని 200 ఎకరాల్లో మెగా ఫుడ్ పార్కు, తెలంగాణా ఫుడ్ ప్రాసెసింగ్ జోన్, ఎంఎస్ ఎంఇ జోన్‌లను టిజిఐఐసి ఏర్పాటు చేసింది. ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి పెట్టుబడిదారులు ముందుకొస్తున్నందున త్వరితగతిన ఏర్పాట్లన్నీ పూర్తిచేయాలని శ్రీధర్ బాబు సూచించారు. ఫుడ్ ప్రాసెసింగ్ పార్కులో జనవరిలో పరిశ్రమల నిర్మాణాలు మొదలయ్యేలా చూడాలని ఆయన ఆదేశించారు. మెగా ఫుడ్ పార్కుకు కేటాయించిన 60 ఎకరాల్లో యూనిట్ల నిర్మాణాలను ప్రారంభించేలా భూకేటాయింపులు పొందిన వారిని కోరాలని తెలిపారు. తెలంగాణా ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ ను 80 ఎకరాలు, ఎంఎస్ ఎంఇ జోన్ ను 60 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ లో కొత్తగా వ్యవసాయ, అక్వారంగ పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ఇన్వెస్టర్లు ఆసక్తి చూపిస్తున్నారు. సమావేశంలో టిజిఐఐసి ఎండి శశాంక, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, డైరెక్టర్ (ఇన్ వెస్ట్ మెంట్స్) మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరులకు గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, డిప్యూటీ సిఎం భట్టి ఘన నివాళులు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), డిసెంబరు 16, ప్రభాతవార్త:** విజయ్ దివస్ సందర్భంగా సికిందరాబాద్ పెరేడ్‌గ్రౌండ్‌లోని అమరవీరుల స్తూపం వద్ద గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఘనంగా నివాళులు అర్పించారు.



త్రివిధదళాల అధికారులు నివాళులు అర్పించి అమరవీరులకు గౌరవ వందనం చేశారు. భారతదేశ ఔన్నత్యాన్ని కాపాడ డంలో ఆనాటి ప్రధాని ఇందిరా గాంధీ కీలక పాత్ర పోషించారని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పేర్కొ న్నారు. సాహసోపేతమైన నిర్ణయాలతో 1971 లో జరిగిన ఇండో పాక్ యుద్ధ రణరంగంలో భారత సైనికులు వీరోచిత పోరాటం మరువలేనిది అని కొనియాడారు. 1971లో ఈస్ట్ పాకిస్తాన్ గా కొనసాగిన బంగ్లాదేశ్ ను పాకిస్తాన్ నుండి విముక్తి కల్పించేందుకు జరిగిన భారత్ పార్క్ యుద్ధంలో భారత సైన్యం జన విజయాన్ని సాధించిన నేపథ్యంలో విజయ దివస్ జరుపుకుంటున్నట్లు తెలిపారు. విజయ్ దివస్ లో ఆనాడు యుద్ధ భూమిలో పాల్గొన్న మాజీ సైనిక అధికారులు సైనిక ఉద్యోగులు పాల్గొని నివాళులర్పించారు.

# విజిలెన్స్ ఆకస్మిక దాడుల్లో పిడిఎస్ బియ్యం పట్టివేత

## కరీంనగర్-పెద్దపల్లిలో వాహనాల తనిఖీలు

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణ విలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ హైదరాబాద్ యూనిట్ అధికారులు రాజీవ్‌గాంధీ ఇంటర్‌నెషనల్ ఎయిర్‌పోర్టు పోలీసుస్టేషన్ పరిధిలోని శంషాబాద్,తొల్ల బస్తీలో ఆకస్మిక తనిఖీ నిర్వహించి 80 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యంను పట్టుకొన్నారు. మహ్మద్ ఇంతియాజ్ అనే వ్యక్తి కాలనీలలో బియ్యం సేకరణ చేసివాటిని పెద్దమొత్తంలో వేరొక దళారికి విక్రయిస్తూ ఉంటారని విజిలెన్స్ అధికారులకు సమాచారం అందడంతో ఆయన షెడ్డులో తనిఖీ చేశారు. 80 క్వింటాళ్ళ సన్నబియ్యం లభించింది. స్వాధీనం చేసుకొన్న బియ్యం విలువ రూ.3,20,000 ఉంటుందని పిఆర్‌వో వెంకటేశ్వర్లు తెలిపారు.కరీంనగర్ యూనిట్ అధికారులు కరీంనగర్ -పెద్దపల్లి రోడ్డుపై ఆకస్మిక తనిఖీలు చేసి మోటారు వాహనచట్టం పన్నులు ఎగవేసిన వారికి జరిమానాను విధించారు. సుమారు 3,50,000 జరిమానా వసూలు చేసినట్లు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ, పిఆర్‌వో వెంకటేశ్వర్లు తెలిపారు. మొత్తంగా 15వాహానాలను వారు పెద్దపల్లి కరీంనగర్ రోడ్డుపై తనిఖీ చేశారు.

# రాష్ట్రంలో వక్ఫ్ భూముల రక్షణపై ప్రత్యేక దృష్టి

## ఉమ్మీద్ పోర్టల్ ఏర్పాటులో తలెత్తిన సాంకేతిక సమస్యలు

## మైనార్టీల బడ్జెట్ పెంచేందుకు కృషి చేస్తాం: మంత్రి అజారుద్దీన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 16:** తెలంగాణలో వక్ఫ్ భూముల పరిరక్షణపై తమ ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ స్పష్టం చేశారు. భూముల వివరాలను డిజిటలైజ్ చేసేందుకు ప్రత్యేకంగా 'ఉమ్మీద్ పోర్టల్' ఏర్పాటు చేస్తున్నామని, అయితే గత 10 రోజులుగా సాంకేతిక సమస్యలు తలెత్తాయని తెలిపారు. మంగళవారం సచివాలయంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వివరాలను వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 63,180 ఎకరాల వక్ఫ్ ఆస్తులు ఉండగా, ఇప్పటివరకు కేవలం 16,700 ఎకరాల వివరాలను మాత్రమే పోర్టల్‌లో నమోదు చేశారని మంత్రి వెల్లడించారు. ఇంకా 46 వేల ఎకరాలకు పైగా భూముల వివరాలు నమోదు కావాల్సి ఉందన్నారు.

తప్పుడు పత్రాలతో భూములను అప్‌లోడ్ చేస్తే వాటిని తిరస్కరిస్తామని హెచ్చరించారు. పోర్టల్‌లో సాంకేతిక సమస్యలు, యాప్ సరిగా పనిచేయకపోవడం వల్ల భూముల నమోదుకు మరింత సమయం ఇవ్వాలని కోరుతూ ప్రధాన మంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసినట్లు వివరించారు.

ఇటీవల గురుకులాల్లో జరిగిన ఫుడ్ పాయిజనింగ్ ఘటనలను మంత్రి దురదృష్టకరమని అభివర్ణించారు. ఈ ఘటనలపై విచారణకు ఆదేశించామని, నిరక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై ఇప్పటికే చర్యలు తీసుకున్నామని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా విద్యార్థులకు భోజనం అందించడానికి 30 నిమిషాల ముందే అధికారులు, సిబ్బంది పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. రాబోయే బడ్జెట్‌లో మైనార్టీల కోసం నిధులు పెంచేందుకు కృషి చేస్తున్నామని, గురుకులాల్లో కేవలం 40 పోస్టులు మాత్రమే ఖాళీగా ఉన్నాయని అజారుద్దీన్ పేర్కొన్నారు.

# మీ సేవ వాట్సాప్ సేవకు భారీ స్పందన

## 22 రోజుల్లో 2.7 లక్షల సార్లు

## వినియోగం: ఐటి, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 6:** రాష్ట్ర ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ డిజిటల్ సేవల వేదిక మీ సేవా కింద ప్రారంభించిన వాట్సాప్/చాట్‌బాట్ సేవను తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు 22 రోజుల్లోనే 2.7 లక్షల సార్లు ఉపయోగించారని రాష్ట్ర ఐటీ మంత్రి డి. శ్రీధర్‌బాబు తెలిపారు. నవంబరు 18న మీ సేవా కింద అదనపు డిజిటల్ ఛానల్‌గా ఈ సేవను ప్రభుత్వం ప్రారంభించింది. ఈ సేవ ద్వారా ప్రజలు ఇకపై మీ సేవా కేంద్రాలకు వెళ్లకుండానే ప్రభుత్వ సేవలు పొందగలుగుతున్నారు. ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేయవచ్చు. బిల్లుల వివరాలు తెలుసుకోవచ్చు. దరఖాస్తుల స్థితిని పరిశీలించవచ్చు. ఫిర్యాదులు కూడా నమోదు చేయవచ్చు.ఈ సేవ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడిందని మంత్రి తెలిపారు. ప్రజల కేంద్రిత డిజిటల్ పరిపాలనను మరింత విస్తరించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు.ప్రభుత్వ ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ (ఈఎస్‌డి) విభాగం వెల్లడించిన గణాంకాల ప్రకారం, నవంబర్ 18 నుంచి డిసెంబర్ 9 వరకు మీ సేవా వాట్సాప్ సేవను ప్రజలు మొత్తం 2,78,267 సార్లు వినియోగించారు. ఈ కాలంలో 2,09,084 వేర్వేరు మొబైల్ నంబర్ల నుంచి ప్రజలు ఈ సేవను ఉపయోగించినట్లు అధికారులు తెలిపారు.అదే సమయంలో 75,655 దరఖాస్తు ఫారాలు సమర్పించబడ్డాయి. వీటిలో 1,403 మాత్రమే నిజమైన దరఖాస్తులు కాగా, మిగిలినవి సేవల గురించి తెలుసుకునేందుకు లేదా విధానాన్ని అర్థం చేసుకునేందుకు చేసిన ప్రయత్నాలుగా అధికారులు పేర్కొన్నారు. అలాగే 45,829 సార్లు దరఖాస్తుల స్థితి పరిశీలించబడింది. మొత్తం విజయ శాతం 81.3 శాతంగా నమోదైంది.ప్రజలు ఎక్కువగా వినియోగిస్తున్న సేవల్లో జనన ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, పోలీస్ చలాన్లు, విద్యుత్ బిల్లుల సేవలు ఉన్నాయి. రోజువారీ పరిపాలనా అవసరాలకు వాట్సాప్ ఒక సులభమైన, నమ్మదగిన వేదికగా మారుతోందని మంత్రి తెలిపారు. భవిష్యత్తులోనూ మీ సేవా ద్వారా మరిన్ని డిజిటల్ సేవలను అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి చెప్పారు. వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తామని, ప్రజలకు సులభంగా, నిరం తరాయంగా సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# కెటిఆర్ పగటి కలలు..

## ఓటమిపాలైనా బుద్ధిరాని బిఆర్ఎస్ నేతలు

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికలలో గతంలో సారు కారు పదహారు అని దెబ్బతిన్నారు, అసెంబ్లీ ఎన్నికలలో వంద స్థానాలు గెలుస్తామని చెప్పి చిత్తుగా ఓడిపోయారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులు లేరు, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్‌లోనూ సీటును కోల్పోయి దెబ్బతిన్నారు అయినా 'మాదే అధికారం' అంటూ కెటిఆర్ పగటి కలలు కంటూ ఉన్నారు. బిఆర్ఎస్ నేతలకు బుద్దిరావడం లేదని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ విమర్శించారు. సిఎల్‌పిలో ఆయన మాట్లాడుతూ ప్రజలు పదేళ్లు అధికారం ఇస్తే వేలకోట్ల రూపాయలు దోచుకొని ఫామ్‌హౌజ్ కట్టుకొన్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక్క రోజు కూడా విరామం తీసుకోకుండా 18గంటలు పనిచేస్తున్నారని ఇది ప్రజాప్రభుత్వమని ఆయన తెలిపారు. రేవంత్ పాలనకు ఫిదా అయి కాంగ్రెస్ పార్టీకి రెండు విడుతల్లో 5,500 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ మద్దతుదారులను గెలిపించారని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలవడం ఇదే తొలిసారైనా వందల కోట్లతో వేములవాడలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాను వేములవాడకు నూలు డిపో తీసుకొచ్చానని ఆయన తెలిపారు. కెసిఆర్ వేములవాడ ఆలయంకు వందకోట్ల రూపాయలు కేటాయించి అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చి రాజన్నకు శఠగోపం పెట్టారని తాను ఇప్పుడు రూ.150కోట్లతో ఆలయాన్ని పునర్నిర్మాణం చేస్తున్నానని చెప్పారు. వచ్చే ఎన్నికలలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తోందని ధీమాను శ్రీనివాస్ వ్యక్తీకరించారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యేల బెదిరింపులకు భయపడవద్దు

## మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే: కొత్త సర్పంచ్‌లకు కెటిఆర్ భరోసా



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 16:** రాష్ట్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అధికార మదం తలకెక్కిందని, ప్రజలను, ప్రజా ప్రతినిధులను చంపేస్తామంటూ బరితెగించి మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఖానాపూర్, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలపై సుదీర్ఘంగా ప్రసంగించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తున్నారు. ఒక ఎమ్మెల్యే అయితే నన్ను ఓడించి చంపేస్తే.. నేను మిమ్మల్ని గెలిచి చంపేసా అని బహిరంగంగా బెదిరింపులకు దిగుతున్నారు. ఎమ్మెల్యేల ప్రవర్తన చూసి కాంగ్రెస్ కార్యకర్తలు కూడా గ్రామాల్లో అరాచకాలు చేస్తున్నారు. సర్పంచులు ఎవరూ ఇలాంటి బెదిరింపులకు లొంగవద్దు. ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వకపోవడానికి ఈ ఎమ్మెల్యేలు ఎవరు? ప్రజల పైసలతో కడుతున్న ఇళ్లకు అర్హులను ఎంపిక చేసే పూర్తి అధికారం గ్రామ సభలకు, సర్పంచులకే ఉంటుంది. ఎవడైనా అడ్డుతగిలితే తాట తీసి లైన్‌లో పెట్టండి' అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలకే నిధులు దిక్కులేక ప్రపంచబ్యాంకుకు ఉత్తరాలు రాస్తున్నారని, అలాంటి సర్పంచ్‌లకు ఏం ఇస్తారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రెండు సంవత్సరాల్లో ఒక్క రూపాయి కూడా గ్రామ పంచాయతీలకు ఇవ్వని కాంగ్రెస్, ఇప్పుడు ఎలా గ్రామాలకు నిధులు ఇస్తారని కేటీఆర్ అన్నారు. రాజ్యాంగం ప్రకారం ఐదు అంచెల పాలనలో గ్రామ పంచాయతీలకు స్వయం ప్రతిపత్తి ఉందని గుర్తు చేశారు. కేంద్ర ఫైనాన్స్ కమిషన్ నుంచి రావాల్సిన రూ. 3,500 కోట్ల నిధుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసి, రిజర్వేషన్లను 24 నుంచి 17 కి తగ్గించి హడావుడిగా ఎన్నికలు జరిపింది. ఫైనాన్స్ కమిషన్ నిధుల్లో 70 శాతం నేరుగా గ్రామ పంచాయతీలకే రావాలి. ఆ నిధులను ఆపే హక్కు ఏ ముఖ్యమంత్రికి గానీ, ఎమ్మెల్యేకు గానీ లేదు. మీ హక్కుల కోసం కొట్లాడండి, బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుంది' అని హామీ ఇచ్చారు. ఇందుకోసం జిల్లాకొక ప్రత్యేక లీగల్ సెల్ ఏర్పాటుతోపాటు, స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రత్యేక శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు.

కేసీఆర్ పాలనలో పల్లెలు పచ్చగా ఉండేవని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో అనాథలయ్యాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో ప్రతి గ్రామానికి ట్రాక్టర్, ట్యాంకర్, నర్సరీ, వైకుంఠ ధామం వచ్చాయి. తెలంగాణ పల్లెలు దేశానికే ఆదర్శంగా నిలిచి 30 శాతం జాతీయ అవార్డులు గెలుచుకున్నాయి. కానీ నేడు పరిస్థితి దారుణం. ట్రాక్టర్లకు డీజిల్ పోయించే దిక్కు లేదు. రైతులు యూరియా కోసం లైన్లలో నిలబడి బాధలు పడుతున్నారని కెటిఆర్ అన్నారు. సర్పంచ్ ఎన్నికల కోసం ముఖ్యమంత్రి స్వయంగా జిల్లాలు తిరుగుతూ ప్రచారం చేయడం చరిత్రలో ఎన్నడూ లేదని కేటీఆర్ విమర్శించారు. ఎన్టీఆర్,వైఎస్ఆర్, కేసీఆర్ వంటి నాయకులు ఏనాడూ సర్పంచ్ ఎన్నికల కోసం రోడ్ల మీద పడలేదన్నారు. రేవంత్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, అందుకే విజయోత్సవాల పేరుతో పరోక్ష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండేది ఇంకో రెండేళ్లే. మళ్ళీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే. మీరు ఐదేళ్ల కోసం గెలిచారు, మిగిలిన సగం కాలం మన ప్రభుత్వం లోనే అభివృద్ధి పనులు చేసుకుంటారు. ఖానాపూర్, షాద్ నగర్ గడ్డపై మళ్ళీ గులాబీ జెండా ఎగరడం ఖాయం' అని ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీ ఎన్నికల్లో ఐకమత్యంతో కలిసి పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, ఖానాపూర్ ఇన్‌చార్జి జాన్సన్ నాయక్, పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోఠి మహిళా వర్సిటీ మెస్ ఇన్‌చార్జి వినోద్ సస్పెన్షన్

**హైదరాబాద్ (గన్‌ఫౌండ్రి), డిసెంబరు 16, ప్రభాతవార్త:** చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటి మెస్ ఇన్‌చార్జ్ వినోద్‌ను ప్రిన్సిపల్ సస్పెండ్ చేశారు. యూనివర్సిటీలో విద్యార్థినులను వేధిస్తున్నాడంటూ మెస్ ఇన్‌చార్జ్ వినోద్‌పై ఆరోపణలు వచ్చాయి. హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థినులే షీ టీమ్‌కు ఫోన్ చేసి వినోద్ వేధింపులకు గురి చేస్తున్నారని ఫిర్యాదు చేశారు.అతడి పరివర్తన ఇబ్బందికరంగా ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. యాజమాన్యం కూడా అతడికే మద్దతుగా ఉందని ఫిర్యాదు చేసినా పట్టించుకోడంలేదని తెలిపారు. తమనకు పర్సనల్‌గా టార్గెట్ చేస్తారనే ఫిర్యాదు చేయలేకపోతున్నామని చెప్పారు.

# అసలు రైతులకు శిక్ష, కౌలు రైతులపై కక్ష

## యూరియా యాప్ విధానంపై మాజీమంత్రి సింగిరెడ్డి ధ్వజం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 16:** యూరియా పంపిణీ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్ విధానం సరికాదంటూ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఈ స్కీమ్ అసలు రైతులకు శిక్ష..కౌలు రైతులపై కక్ష అన్నట్లుగా ఉందని మండిపడ్డారు. ఆడలేక మద్దెలోడు అన్నట్లు .. ప్రభుత్వ యూరియా పంపిణీ వ్యవహారం ఉందని విమర్శించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలోనే యూరియా కొరత ఎందుకు వస్తోందని ఆయన ప్రశ్నించారు.ఈ యూరియా యాప్ టెనెన్సీ యాక్ట్ ప్రకారం.. అసలు రైతులు, కౌలు రైతుల మధ్య చిచ్చుపెట్టేలా ఉందని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. అసలు రైతులు ధైర్యంగా కౌలు ఇచ్చేందుకు ముందుకు వచ్చే సాహసం చేయకపోవచ్చని.. ఈ చర్య సాగును తగ్గించే కుట్రలా కనిపిస్తుందని అన్నారు. ఇంటి నుంచే యూరియా బుకింగ్ అనే నిర్ణయం కూడా అనుమానాస్పదంగా ఉందన్నారు. దళారులు రైతుల పేర్ల మీద యూరియా బుక్ చేసే అవకాశం ఉందని సందేహం వ్యక్తం చేశారు.



సిఎం ప్రజావాణిలో చిన్నారెడ్డిని కలిసి దరఖాస్తు అందజేస్తున్న ట్రాన్స్‌పోర్ట్ వాహనాల డ్రైవర్లు.

# ట్రాన్స్‌పోర్ట్ యాప్‌ను ప్రభుత్వమే నిర్వహించాలి

## గిగ్ వర్కర్స్‌గా గుర్తించాలంటూ చిన్నారెడ్డికి వినతి

**హైదరాబాద్ (బేగంపేట), డిసెంబరు 16, ప్రభాతవార్త:** టాన్స్‌పోర్ట్ యాప్ ను ప్రభుత్వమే నిర్వహించాలని,గిగ్ వర్కర్స్‌గా గురించాలంటూ మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్లు సీఎం ప్రజావాణీ ఇంచార్జి డా.జి.చిన్నారెడ్డి,స్టేట్ నోడల్ అధికారి దివ్యదేవరాజన్‌కి వినతి పత్రం సమర్పించారు.ప్రైవేట్ పోర్టర్ దోపిడీని అరికట్టాలని కోరుతూ భారీ ఎత్తున ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్లు సీఎం ప్రజావాణీకి తరలివచ్చారు.రాష్ట్ర వ్యాప్తంగా 30వేల మంది ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్లు రవాణా రంగంలో సరుకులను ప్రస్తుతం ప్రైవేటు పోర్టర్ యాప్ ద్వారా గమ్య స్థానాలకు చేరవేస్తున్నామని వారు తెలిపారు.డీజిల్ ధరలు పెరిగినా రవాణా ఛార్జీలు పెంచకుండా శ్రమ దోపిడీ చేస్తున్న ప్రైవేట్ పోర్టర్ స్థానంలో ప్రభుత్వమే ట్రాన్స్‌పోర్ట్ యాప్‌ను ఏర్పాటు చేయాలని, గిగ్ వర్కర్స్‌లాగా గుర్తించాలని కోరుతూ మరికొన్ని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇచ్చారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని చిన్నారెడ్డి, దివ్యలు వారికి హామీ ఇచ్చారు.

### ప్రజావాణికి అందిన దరఖాస్తులు 341

ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన సీఎం ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 341 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 98 దరఖాస్తులు, రెవెన్యూ శాఖకు సంబంధించి 38దరఖాస్తులు,ఇందిరమ్మ ఇండ్లకోసం 157 దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణీకి 2 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.సీఎం ప్రజావాణి ఇన్‌చార్జి డా.చిన్నారెడ్డి,స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.

# సాహితీ ప్రపంచంలో ఆరుద్ర, రామలక్ష్మి చిరస్మరణీయులు

## ఆరుద్ర స్మారక తపాలా బిళ్ల ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు


**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** కవి జంటగా ఆరుద్ర, రామలక్ష్మిమ్మ దంపతులు తెలుగు సాహితీ ప్రపంచంలో చిరస్మరణీయంగా నిలుస్తారని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. ప్రముఖ కవి, ఆరుద్ర శత జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఒక హోటల్‌లో మంగళవారం ఆయన స్మారక తపాల బిళ్ల ఆవిష్కరణ కార్యక్రమంలో వెంకయ్య నా యుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో పోస్ట్‌మాస్టర్ జనరల్ వీణాకుమారి, ఆరుద్ర కుమార్తె కవితా చింతామణి, మనవడు గౌతమ్ చింతామణి, సాహితీవేత్త లగడపాటి సంగయ్య సహా పలువురు సాహితీ ప్రముఖులు ఆరుద్ర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ వారసత్వం అంటే ఆస్తులు, పదవులు పంచు కోవడం కాదని, పెద్దలు చూపించిన మార్గాన్ని, వారి ఆలోచనలను భవిష్యత్ తరాలకు మరింత మెరుగైన మార్గంలో అందజేయడమే నిజమైన వారసత్వం అనిపించుకుంటుందని పేర్కొ న్నారు. 'తెలుగు సాహితీ, సినిమా ప్రపంచానికి 'ఆరుద్ర'గా కలం పేరుతో సుపరిచి తులైన శ్రీ భాగవతుల సదాశివ శంకరశాస్త్రి శత జయంతి సంద ర్భంగా ఆయన స్మృతికి నివాళిగా స్మారక తపాల బిళ్లను విడుదల చేయడం ఆనంద దాయకం అన్నారు. చొరవ తీసుకుని ఆరుద్రకు సముచిత గౌరవాన్ని కల్పించిన పోస్టల్ విభాగానికి అభినందనలు తెలిపారు. మెదడును చైతన్యం చేయడానికి పుస్తకాలు అత్యంత ముఖ్యమైనవని, పిల్లలకు పుస్తక పఠనం అలవాటు చేయాలని సూచించారు. 'ప్రతి పల్లెకూ గ్రంథాలయం, ప్రతి ఇంటికి స్వచ్ఛాలయం (శౌచాలయం) నినాదం కావాలి' అని ఆకాంక్షించారు. భాష ఎంత ముఖ్యమో భావం కూడా అంతే ముఖ్యం. ఈ విషయంలో ఆరుద్ర ఆదర్శప్రాయులు. సాహిత్యాన్ని బతికించడం కోసం ఆరుద్ర తన జీవితాన్నే అంకితం చేశారు. వారికి తోడుగా నిలిచిన వారి శ్రీమతి రామలక్ష్మిమ్మ స్మృతికి నివాళులు అర్పిస్తున్నాను. కవయిత్రిగా తెలుగు సాహితీ ప్రపంచంలో రామలక్ష్మిమ్మ ముద్ర ప్రస్ఫుటం. కలం పేరును 'రామలక్ష్మిమ్మ ఆరుద్ర'గా ప్రచురించి.. జీవిత భాగస్వామినే గాక సాహితీ భాగస్వామిని అని సగర్వంగా ప్రకటించారు.



ఆరుద్ర స్మారక తపాల బిళ్లను ఆవిష్కరిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, చిత్రంలో పోస్ట్‌మాస్టర్ జనరల్ వీణాకుమారి, ఆరుద్ర కుమార్తె కవితా చింతామణి

# ఎసిబికి చిక్కిన ఉస్మానియా వర్సిటీ బిల్డింగ్ డివిజన్ డిఇఇ

**హైదరాబాద్ (తార్నాక), డిసెంబరు 16, ప్రభాతవార్త:** ఎసిబి వలలో మరో అవినీతి చేప చిక్కింది. ఉస్మానియా యూనివర్సిటీ బిల్డింగ్ డివిజన్ విభాగంలో డిఇఇగా పనిచేస్తున్న రాకొండ శ్రీనివాస్ ఓ.యూ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యా లయంలో కాంట్రాక్టర్ నుంచి రూ. 6వేలు లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా ఏసీబీ అధి కారులకు పట్టుబడ్డా డు. ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీని ఓ వైపు ప్రభుత్వం వేల కోట్లతో అభివృది చేయా లని అన్ని విధాలుగా కృషి చేస్తుండగా కొందరి అధికారులు ఓ.యూకు మచ్చ తెస్తున్నారు. ఉస్మానియా యూని వర్సిటీలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో బిల్డింగ్ డివిజన్ డిఈఈ రాకొండ శ్రీనివాస్ ఓ కాంట్రాక్టర్ వద్ద నుండి రూ. 6వేలు లంచం తీసుకుంటుండగా పట్టుబడిన ఘటన ఓ.యూ లో తీవ్రకలకలం రేపింది. అవినీతి నిరోధక శాఖ హైదరాబాద్ డీఎస్పీ గంగసాని శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం. ఉస్మానియా యూని వర్సిటీ లోని మానేరు హాస్టల్ భవనం మరమ్మత్తు పనులను రూ. 14 లక్షలతో ఓ కాంట్రాక్టర్ ఇటీవల పనులను పూర్తి చేశాడు. బిల్లు కోసం సదరు కాంట్రాక్టర్ డిపార్ట్‌మెంట్‌కు ఆరీ పెట్టుకున్నాడు. ఇందుకు బిల్లు రావాలంటే తనకు రూ.11వేలు లంచం ఇస్తే బిల్లును క్లియర్ చేస్తానని డిఈఈ రాకొండ శ్రీనివాస్ చెప్పాడు. దీంతో కాంట్రాక్టర్ గత్యంతరం లేక ఈ నెల 12న డిఈఈకి ఫోన్ పే ద్వారా రూ. ఐదు వేలు చెల్లించాడు. మిగతా ఆరువేల కూడా ఇవ్వాలని డిఈఈ రాకొండ శ్రీనివాస్ అప్పటి నుంచి డిమాండ్ చేస్తూ వస్తున్నాడు. దీంతో తప్పని పరిస్థితులలో బాదిత కాంట్రా క్టర్ ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పక్కా సమాచారంతో మంగళవారం ఏసీబీ అధికారులు వలపన్ని డిఈఈ శ్రీనివాస్‌ను ఓ.యూలోని ఆయన కార్యాలయంలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని అరెస్టు చేశారు.



నగదుతో ఓయు డిఇఇ శ్రీనివాస్

# కక్ష సాధింపుతో రాహుల్, సోనియాపై ఇడి కేసు నమోదు

## ఉపాధి హామీ మార్పులపై దేశవ్యాప్త ఆందోళన

## ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** రాహుల్, సోనియా గాంధీలపై కక్ష సాధింపు రాజకీయాలే లక్ష్యంగా ఇడి కేసు నమోదు చేసిందని భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. న్యూఢిల్లీలో ఆయన విలేఖరులతో మాట్లాడతూ నేషనల్ హెరాల్డ్ కేసులో పోలీస్, ఆర్థిక నేరాల విభాగం దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టి వేసిందని తెలిపారు. ఈ కేసులో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు లేవని కోర్టు ధృవీకరించిందని ఆయన చెప్పారు.బలమైన ప్రతిపక్ష నాయకత్వాన్ని నిర్వీర్యం చేయడానికే కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేస్తోందంటూ బిజెపి పాలకులపై కిరణ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధిహామి పథకంకు మహాత్మా గాంధీ పేరు తొలగించి విబిజిరామ్‌జిగా మార్చడం ఆర్ఎస్ఎస్ - బిజెపి సంకుచిత ఆలోచన విదానంకు రుజవంటూ దుయ్యబట్టారు. మహాత్మా గాంధీ పేరును చరిత్ర నుంచి తొలగించాలన్న ఉద్దేశంతోపాటు ఈ పథకాన్ని బలహీనపరిచి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ మోదీ ప్రభుత్వంపై చామల ఆగ్రహం వ్యక్తంచేశారు.

కేంద్ర రాష్ట్ర నిధుల వాటా 40:60గా మార్చడంతో రాష్ట్రాలపై భారం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాల్లో నిధులు లేకపోతే పథకం అమలు కష్టమయ్యే పరిస్థితి ఉందన్నారు. 125 రోజులు అంటూనే ఉపాధి హామీని అస్పష్టంగా మార్చారంటూ కేంద్రంపై ఆవేదన వ్యక్తం చేశారు. పథకానికి దేవుడి పేరు పెట్టి ప్రజలను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారంటూ కేంద్రం తీరును తప్పుపట్టారు.ఈ పథకం పేరుతోపాటు అమలులో తీసుకు వచ్చిన మార్పులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలకు కాంగ్రెస్ పార్టీ దిగుతుందని ఎంపీ చామల స్పష్టం చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో 2005లో ఉపాధి హామీ పథకం ప్రారంభమైందని గుర్తు చేశారు.

గ్రామీణ పేద ప్రజలకు 100 రోజుల గ్యారెంటీ ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో అప్పటి కేంద్రం 100శాతం కేటాయించాలని నిధులు కేటాయించిందని రెడ్డి గుర్తు అన్నారు.

vsp - 12_vsp - 12.qxd 12/16/2025 11:28 PM Page 1






# డ్రగ్స్..గంజా నివారణపై యుద్ధ మొదలైంది..

- గాంజా నిర్మూల అవగాహన సైకిల్ ర్యాలీలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్





**పాడేరు,డిసెంబరు16, ప్రభాతవార్త**

16 జిల్లాలో గాంజాయ్ నిర్మూలనకు జిల్లా యంత్రాంగం అవిశ్రాంతిగా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం అంబేద్కర్ జంక్షన్ నుండి ఐటిడిఏ జంక్షన్ వరకు జరిగిన ఈ సైకిల్ ర్యాలీని సైకిల్ జెండా ఊపి ప్రారంభించి కలెక్టర్, ఎస్పీ, డీఎస్పీ సైకిల్ తొక్కి ప్రార్ధంభించారు. ఈ ర్యాలీ లో జిల్లా కలెక్టర్, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దర్, డి.ఎస్.పి మహమ్మద్ షేక్ సహాభాజ్ సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. డిగ్రీ, జూనియర్ కాలేజ్ విద్యార్థులు మరియు స్కూల్ విద్యార్థులతో నో డ్రగ్స్ నో టెన్షన్, ఇదే మీ సక్సెస్ మంత్రం, గంజాయి నుండి భవిష్యత్తును రక్షించుకొండి, బాల్యాన్ని బలి తీసుకుంటున్న డ్రగ్స్ మనకొద్దు, అనే నినాదాలతో సైకిల్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 9000 వేల ఎకరాలకు పైబడి గంజాయి సాగు చేసేవారిని గత రెండు సంవత్సరాల నుండి వాటిని ప్రజలు, రైతుల సహాయంతో పది,ఐదు సెంట్లల్లో గంజాయి సాగు అవుతుందని దీనిని పూర్తిగా నిర్మూలించడానికి చర్యలు తీసుకున్నామని ఈ స్థాయిలో నిర్మూలనకు అందరి సహకారంతో జరిగిందని కలెక్టర్ దినేష్ కుమార్ అభినందించారు. మన బోర్డర్ దాటి వేరే ప్రాంతాల నుండి మన బోర్డర్ కు చేరకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ప్రతిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ర్యాలీ అనంతరం గోడ పత్రిక వారు విడుదల చేసారు.ఈ ర్యాలీ కార్యక్రమంలో పాడేరు సిఐ దీనబంధు,స్పెషల్ బ్రాంచ్ సీఐ బి. అప్పలనాయుడు, ఎస్ ఐ సురేష్, ఎన్డిపి ఎస్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పోలీస్, డిగ్రీ, జూనియర్ కాలేజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ కుటుంబం వివరాలు యాప్‌లో అప్లోడ్ చేయాలి

**రాజవొమ్మంగి, డిసెంబరు 16, ప్రభాతవార్త**



ప్రతీ కుటుంబం జీవన పరిస్థితుల ను గుర్తించి యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే యాప్ లో అప్లోడ్ చేయాలని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు సచివాలయ వెల్ఫర్ అసిస్టెంట్స్ కు సూచించారు. మంగళవారం రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో వెల్ఫర్ అసిస్టెంట్స్ కు శిక్షణ జరిగింది. ఈ సందర్భంగా యం.. ఓ టి. ముర్ల, లయ చరణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ కుటుంబం వారి గృహాలు, సంక్షేమ పథకాలు, కొత్తగా వివాహం అయిన వారు వివరాలు, నిరుద్యోగులు, జీవన పరిస్థితులు, సామాజిక, ఆర్థిక పరిస్థితులు, ఇలా అన్ని నమోదు చేసి ఆన్ లైన్ చేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, జి. ఎస్. డబ్ల్యు ఆఫీసర్ పైడిరాజు, పదహారు సచివాలయాల వెల్ఫర్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు

## గిరిజన సంఘం ప్రజా ఆరోగ్య వేదిక ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**అరకులోయ, డిసెంబర్ 16, ప్రభాతవార్త**



అరకులోయ మండలంలోని మారుమూల బస్కి పంచాయతీ కేంద్రంలోకి వచ్చే గుగుడు గ్రామంలో మంగళవారం ఆదివాసి గిరిజన సంఘం ప్రజా ఆరోగ్య వేదిక ఆధ్వర్యంలో విశాఖకు చెందిన మెడి కవర్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. గిరిజన ప్రాంతంలో రక్తహీనత, కీళ్ల నొప్పులు, నడుము నొప్పి,కంటి సమస్య చర్మ వ్యాధులు తదితర వ్యాధులు ప్రబలు తుండడంతో ఆదివాసి గిరిజన సంఘం ప్రజా ఆరోగ్య వేదిక ఉచిత వైద్య శిబిరాన్ని, మెడికవర్ ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసింది. కార్యక్రమంలో వైద్యాధికారి కామేశ్వరరావు, ప్రజా వైద్యశాల నెల్లూరు మెడికవర్ ఆసుపత్రి నుండి డాక్టర్ భాగ్యరాజు, జనరల్ మెడిసిన్, డాక్టర్ రిషి జనరల్ మెడిసిన్, వి కిరణ్ కుమార్, మెడికల్ క్యాంపు కోఆర్డినేటర్ పుష్పగిరి, కంటి ఆసుపత్రి డాక్టర్ రాజు, నెల్లూరు వైద్య కళాశాల డాక్టర్ కామేశ్వరరావు, ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు బురిడీ దశరథ్, గిరిజన సంఘం నాయకులు కిండంగి రామారావు, పి.భీష్మ, పి.జయరాం తదితరులు పాల్గొన్నారు.

## చింతలవీధి గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

**పాడేరు,డిసెంబర్ 16, ప్రభాతవార్త**




పాడేరు మండలం చింతలవీధి పంచాయతి పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 3 వాలంటీర్లు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వి. రమేష్ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం మంగళవారం నిర్వహించారు. ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం ఉద్దేశాలను రమేష్ బాబు వివరించారు. ఈ కార్యక్రమంలో చింతలవీధి పంచాయతీ సర్పంచ్ వంతల సీతమ్మ, కళాశాల ఉపాధ్యాయులు జయలక్ష్మీ, రాధాకుమారి, వారిజ, సుమిత్,దామోదర రావు పాల్గొన్నారు. అనంతరం స్టూడెంట్స్ పర్యావరణ పరిరక్షణ మీద ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రత్యేక శిబిరం ఈనెల 22వ తారీకు వరకు జరుగుతాయని ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆదికారి రమేష్ బాబు పేర్కొన్నారు.

## ఉద్యోగినిపై విచారణ

**పాడేరు,డిసెంబర్16, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా కలెక్టర్ వారి ఆదేశానుసారం మిను ములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సచివాలయం గ్రేడ్ 3, ఏ.ఎన్.ఎంగా విధులు నిర్వహించిన ఉద్యోగినిపై మంగళవారం పి.హెచ్.సి వైద్యాధికారులు మరియు వైద్య సిబ్బంది సమక్షంలోవిచారణ చేపట్టినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్ తెలుయజేసారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నాయక్ మాట్లాడుతూ పి.హెచ్.సి వైద్యాధికారులు ఆరోగ్య పర్యవేక్షకులు, వైద్య సిబ్బంది, ఏ.ఎన్.ఎం.లు, హెల్త్ అసిస్టెంట్లను వ్యక్తిగతంగా పిలిచి విచారించి వివరాలను సేకరించడం జరిగిందని, పూర్తి నివేదికను త్వరలో జిల్లా కలెక్టర్ కి అందించనున్నట్టు ఆయన తెలిపారు.ఈ విచారణలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్ పి.హెచ్.సి వైద్యాధికారులు డా. వి సాయిశ్రీ, డా. జి మనోజ్ఞా, పర్యవేక్షకులు, వైద్య సిబ్బంది, ఏ.ఎన్.ఎం.లు, హెల్త్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

## వన్‌దన్ వికాస కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం

**గూడెం కొత్తవీధి, డిసెంబర్ 16, ప్రభాతవార్త**



మండలంలోనీ సంకాడ గ్రామపంచాయతీకి చెందిన నిమ్మలపాలెం గ్రామంలో వన్ దన్ వికాస కేంద్రం ( హబ్ బిల్డింగ్ ) ప్రారంభోత్సవం కార్యక్రమం వెలుగు సిసి సన్యాసమ్మ, సర్పంచ్ నాగులమ్మ ఆద్వార్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జీకే వీధి మండల టిడిపి మాజీ జనరల్ సెక్రెటరీ మామిడి నాగేంద్ర కార్యక్రమానికి పాల్గొనడం జరిగింది.ఆయన మాట్లాడుతూ ఈ హబ్ రావటం చాలా సంతోషకరమని దీని ద్వారా గ్రామీణ మహిళలకు ఉపాధితో పాటు చేతి వృత్తి పనులకు ఉపయోగపడుతుంది,మిషన్ కుట్టుట,ఇస్తరాకులు తయారు చేయుట మదలగు వాటిని నేర్చుకోవడం వలన ఆర్థికంగా మహిళలు అభివృద్ధి చెందుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమాని ఉద్దేశించి సన్యాసమ్మ ఈ హబ్ నిర్మించటానికి ఐదు లక్షల రూపాయలు మరియు మిషనరీ కొనుగోలుకి 15 లక్షలు రూపాయలు ఐటీడీఏ ఖర్చు పెట్టడం జరిగిందని వివరించారు. డ్వాక్రా సభ్యులు గ్రామ పెద్దలు, వెలుగు గ్రామ సభ్యులు పిఠ. ఆనంద్,సీసీ మోహన్, వివో లు, పెసా, కూటమి సభ్యులు మామిడి సుభద్ర ,మామిడి మురళీకృష్ణ, మామిడి బాలయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## పినకోటలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- 350 మంది గిరిజనులకు బట్టలు పంపిణీ

**అనంతగిరి, డిసెంబర్ 16, ప్రభాతవార్త**




మండలంలో గల మారుమూల పినకోట పంచాయతీ కేంద్రంలో మంగళవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గాలి నరేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ మళ్ళ అనూష ముఖ్య అతిథిగా పాల్గొనీ 350 మంది గిరిజనులకు బట్టలు పంపిణీ, భోజనాలు ఏర్పాటు చేశారు. క్రిస్మస్ సందర్భంగా పినకోట గ్రామానికి విచ్చేసిన మల్ల అనూష కు గిరిజన సాంప్రదాయ ప్రకారం ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన ప్రాంతం అంటే తనకు ఎంతో అభిమానం అని గిరిజనుల మధ్య క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం మా ట్రస్ట్ ద్వారా 600 మంది గిరిజనులకు సేవా కార్యక్రమాలు అందిస్తున్నామన్నారు. తమ గ్రామానికి వచ్చి మా మధ్య క్రిస్మస్ వేడుకలు జరుపుకున్న మేనేజింగ్ డైరెక్టర్ మల్ల అనూషకు పినకోట గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు ప్రసాదు, పాస్టర్స్ దావిదు ఇమ్మానుయేలు పాల్గొన్నారు.

## మ్యుటేషన్, రీ సర్వే ప్రక్రియ పూర్తి చేయాలి:జేసి

**పాడేరు,డిసెంబర్16, ప్రభాతవార్త**



జిల్లాలో రెవిన్యూ రీ సర్వే, మ్యూటేషన్, ప్రక్రియలో అలసత్వం చేయకుండా చూడాలని, మరల గ్రామ సభలు నిర్వహించే నాటికి రీసర్వే పూర్తి చేయాలని ఇంచార్జి జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ. సూచించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నుండి సబ్ కలెక్టర్స్, ఆర్డీవోస్, అన్ని మండలాల తహసిల్దార్, మండల సర్వే అధికారుల, గ్రామ రెవెన్యూ, సర్వే, పౌర సరఫరాల శాఖ అధికారులతో రెవెన్యూ సమస్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం ఇంచార్జి జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వే చేసినప్పుడు ప్రభుత్వ భూములు, డి పట్టా ల్యాండ్స్ పూర్తిగా పరిశీలించి వెబ్ ల్యాండ్ సబ్ డివిజన్ చేయాలని, ఎవరి భూమైతే వారి పేరును మాత్రమే సర్వే చేసి నమోదు చేయాలని భూమి ఉన్నవారికి లేనట్టుగా లేని వరకు ఉన్నట్టుగా నమోదు చేయరాదని వాటిపై తిరిగి కంప్లైంట్ రాకుండా చూడాలని, పట్టా చేసేటప్పుడు 1,2 సార్లు పరిశీలించి తర్వాత మాత్రమే పట్టాలు నమోదు చేయాలన్నారు. రెవెన్యూ రికార్డులకు సంబంధించిన ప్రతి రికార్డ్ వెబ్ లాండ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం, చింతూరు సబ్ కలెక్టర్స్, ఆర్డీవోలు, జిల్లా రెవెన్యూఅధికారి అంబేద్కర్, ఇంచార్జి ఆర్డీఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఏంవిఎస్ లోకేశ్వరరావు, ఏడి సర్వే కే.దేవేంద్రుడు, జిల్లా పౌర సరఫరాల అధికారి, మండల తహసిల్దార్స్, విఆర్వోస్, తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత మహాసభల జయప్రదం కొరుతు ప్రచారం

**వి.ఆర్.పురం,డిసెంబర్ 16, ప్రభాతవార్త**



సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని కొరుతు, ఆ సంఘం మహిళలు గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ నెల 27 నుండి జనవరి 4 వ తేది వరకు విశాఖపట్నం ఎగ్జిబిషన్ గ్రౌండ్, ఎయు కన్వెన్షన్ హాలు వెనక గల బీచ్ రోడ్డులో సిఐటియు అఖిల భారత మహాసభల జరుగనున్నాయి. కార్యక్రమాన్ని పురస్కరించుకొని మంగళవారం మండలంలోని గుల్లేటివాడ గ్రామంలో ఆ సంఘం జిల్లా నాయకురాలు ముసురు.రాజేశ్వరి సిఐటియు జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి, కరపత్రాలను పంపిణి చేశారు. కార్యక్రమంలో సిఐటియు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ నాయకులు చిచ్చుడి.దూలమ్మ, ధర్ముల.రాములమ్మ, సుబ్బు.సుబ్బలక్ష్మి, చంద్రకళ, కాంతమ్మ, రమాదేవి, నాగమ్మ పాల్గొన్నారు.

## ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించిన డిపిఓ

**రంపచోడవరం డిసెంబర్ 16 ప్రభాతవార్త**



రంపచోడవరం డివిజన్ లో ఉన్న డిప్యూటీ ఎంపీడీవో లు మరియు సచివాల సిబ్బంది తో జిల్లా పంచాయతీ అధికారి కె.పి చంద్రశేఖర్ రంపచోడవరం ఎంపీడీవో ఆఫీస్ నందు మీటింగ్ పెట్టడం జరిగింది. ముఖ్యంగా ఇంటి పనులు, ప్రతిరోజు జరిగే ఐవిఆర్ఎస్ కాల్స్ వాటికోసం మీటింగులో చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవో సుబ్బారావు రంపచోడవరం ఎంపీడీవో ప్రసాద్. మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా మహాసభలు విజయవంతం చేయాలి

**హుకుంపేట, డిసెంబర్ 16,ప్రభాతవార్త**



డిసెంబర్ 31 నుండి జనవరి 4 తేదీ వరకు విశాఖపట్నం లో జరిగే సీఐటీయూ ఆల్ ఇండియా మహాసభలు విజయవంతం చేయాలని గిరిజన గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిలో సురేంద్ర కోరారు. మంగళవారం మండల కేంద్రంలో సీఐటీయూ జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ, రాష్ట్ర టిడిపి కూటమి ప్రభుత్వలు 27 కార్మిక చట్టలను రద్దుచేసి, నాల్గు లేబర్ కోడ్స్ గా వాటిని మార్చి కార్మిక హక్కులను కాలరాస్తుందన్నారు. 8 గంటల పనిధినాన్ని 12 గంటలకు పెంచి కార్మికులను ఉల్లంఘించి వారిని బానిసలుగా మారుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి టి. కృష్ణారావు ఆశ యూనియన్ నాయకులు, అసంఘటిత కార్మిక నాయకులు జి ఆనంద్ కె శంకర్ పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ లకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన..

**ఏటపాక, డిసెంబర్ 16, ప్రభాతవార్త**



మండల పరిధిలోని ఏటపాక గ్రామంలో మంగళ వారం మండల వ్యాప్తంగా ఉన్న ఆటో డ్రైవర్‌లు అందరికి రోడ్డు ప్రమాదాల గురించి స్థానిక సి.ఐ కన్నపరాజు ఎస్సై అప్పల రాజులు కలిసి డ్రైవర్‌లకు రోడ్డు ప్రమాదాల పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లందరూ సరైన పత్రాలను తీసుకోవాలని, మద్యసేవించి వాహనాలు నడపడం మానుకోవాలని అన్నారు. యువత గంజాయికి బానిస కావద్దని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా అనుమానితులు గంజాయి రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ వారికి వెంటనే తెలియపరచాలని కోరారు.

## కింద్రకాలనీలో ప్రకృతి వ్యవసాయ పంటలను బృందాలు పరిశీలన

**రాజవొమ్మంగి, డిసెంబరు 16, ప్రభాతవార్త**



కింద్రకాలనీ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో వివిధ పంటలను సాగు చేస్తూ ఆదర్శ రైతు పురస్కారాన్ని అందుకొన్న గంపా నాగరాజు పొలాన్ని మంగళవారం అల్లూరి జిల్లా డి.పి. యం భాస్కరరావు ఆధ్వర్యంలో బృందాలు పరిశీలన చేశారు. ఏడాది అంతా ఆదాయం వచ్చే 10 రకాల కూరగాయలు, చేపలు పెంపకం, డ్రాగన్ పండ్లు, సీతాఫలం సాగును రాజవొమ్మంగి, అడ్డతీగల మండలాల ప్రకృతి వ్యవసాయ పరిశీలన సిబ్బంది చూసారు. కార్యక్రమంలో డి. యెల్. యం. పి శ్రీనివాస్, పి. ఇ. కొండ, ఎన్. ఎఫ్ ఏ గంగరాజు, బాబూజీ, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సొమ్ములు కోసం 60 వేల కుటుంబాలు ఎదురుచూపు

**రాజవొమ్మంగి, డిసెంబరు 16, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల 22 మండలాల్లో 60 వేల ఉపాధి హామీ పనులు చేసిన కుటుంబాల వారు సొమ్ములు కోసం ఆత్రంగా ఎదురు చూస్తున్నారు. ఐదు నెలలుగా ప్రతీ నెలా కుటుంబ పోషణకు ఉపాధి హామీ డబ్బులు వస్తాయని పనిచేస్తున్నామని వేతనదారులు అంటున్నారు. ఈ విషయంపై అల్లూరి జిల్లా డ్వామా పి.డి. డా.డి.వి. విద్యాసాగర్‌ను ప్రభాతవార్త ఫోన్ లో వివరణ కోరగా, ఐదు నెలలుగా పని చేసినందుకు రూ.74 కోట్లు పనిచేసినందుకు ఇవ్వాలన్నారు. ఈవారంలో నిధులు విడుదల అవుతాయని అన్నారు. పనిచేసిన వారి ఖాతాల్లో నేరుగా సొమ్ములు జమ అవుతాయని అన్నారు.

## అకాడమిక్ ఆక్టివిటీస్ మనుగడను దెబ్బతీస్తున్న టిడబ్ల్యూ సంక్షేమ అధికారులు

- ఎమ్మెల్సీ చిరంజీవికి సమస్యలపై ఫిర్యాదు

**పాడేరు,డిసెంబర్ 16, ప్రభాతవార్త**



రాష్ట్ర విభజన తర్వాత గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను సంస్కరించాల్సి ఉందని ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ మరియు ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవిరావుని ఏపీ గెజిటెడ్ హెచ్ఎంస్ అసోసియేషన్ కలిసి వైజాగ్ ఎమ్మెల్సీ క్యాంపు ఆఫీస్ లో కలుసి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల హెచ్ఎం లను, సిబ్బందిని, జిపిఎస్ ప్రైమరీ పాఠశాలల టీచర్స్ యొక్క అకాడమిక్ ఆక్టివిటీస్ మనుగడను దెబ్బతీస్తున్న టి డబ్ల్యూ సంక్షేమ అధికారుల బారి నుంచి కాపాడాలని ఎమ్మెల్సీ నీ కోరారు. గిరిజన సంక్షేమ హాస్టల్ పర్యవేక్షిస్తున్న అధికారుల జోక్యం ఆశ్రమ పాఠశాల వ్యవస్థలో ఎక్కువ ఉందన్నారు. ఇది ఆశ్రమ పాఠశాలలో అలాగే ప్రైమరి పాఠశాల విద్యాభివృద్ధికి విఘాతం కలుగుతుందన్నారు. గిరిజన సంక్షేమ హాస్టల్ వెల్ఫేర్ చూస్తున్న అధికారులు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల విద్యా వ్యవస్థ మీద పెత్తనం, అలాగే వారి వెల్ఫేర్ ఆక్టివిటీస్ పనులు హెచ్ఎం కు ఇచ్చి, హెచ్ ఎం లు చేయాల్సిన అకాడమిక్ పనులను దూరం చేస్తున్నారన్నారు ఎల్లపుడు వెల్ఫేర్ ఆక్టివిటీస్ మీద రివ్యూలు జరిపి హెచ్ఎంలకు, వారి సిబ్బంది ని బోధనేతర పనులకు వాడుతున్నారన్నారు. లోపాలను ఎత్తిచూపుతూహెచ్ఎంల, డిప్యూటీ వార్డెన్ లను క్రమశిక్షణ చర్యలు తీసుకోవటం ఆనవాయితీ మారిందన్నారు. రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారాలోకేష్‌ను గిరిజన సంక్షేమ హెచ్ఎంల అసోసియేషన్, ఏపీ టి డబ్ల్యుటియు కలిసి సమస్యలు విన్నవించుటకు అపాయింట్మెంట్ కొరకు ఎమ్మెల్సీ చిరంజీవి నీ కోరడం జరిగిందనీ ప్రభుత్వ గిరిజన సంక్షే మ గెజిటెడ్ హెచ్ఎంల అసోసియే షన్ రాష్ట్ర ప్రతినిధులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బావరాజు అప్పారావు, రాష్ట్ర ప్రతినిధులు కే.అప్పారావు,జిల్లా అద్యక్షులు పట్టాసి ప్రసాద్,అల్లూరి జిల్లా హెచ్ఎంల అసోసియేషన్ అధ్యక్షులు జి వి విప్రసాద్, జనరల్ సెక్రటరీ టి.నాగేశ్వరావు, అసోసియేషన్ గౌరవ. అధ్యక్షులు ఎస్.పూర్ణ చందర్, ఎపిటీఎఫ్ అల్లూరి జిల్లా అధ్యక్షులు అర్.జగన్మోహనరావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. సత్యనారాయణ పాల్గొన్నారు.

## దేశ ఆదివాసులకు స్వయంపాలన రాష్ట్ర పోరాట ఉద్యమలే శరణ్యం

- సమరెడ్డి మాణిక్యం దండకారణ్య ఉద్యోగ సమితి జాతీయ కార్యదర్శి పిలుపు!

**అరకులోయ, డిసెంబర్ 16, ప్రభాతవార్త**



భారత రాజ్యాంగాన్నినసరించి 5 వ షెడ్యూల్ భూబాగ ప్రాంతాన్ని స్వయంపాలన రాష్ట్రాలుగా ప్రకటించాలనే ఏకైక డిమాండ్ తో నేడు భారత దేశ ఆదివాసులంతా ఉద్యమాలు చేయటమే అనివార్యామని దండకారణ్య విమోచన సమితి సలహా దారులు, దండకారణ్య ఉద్యోగ సమితి జాతీయ కార్యదర్శి సమరెడ్డి మాణిక్యం ఆదివాసీ విద్యార్థి, ఉద్యోగ, ప్రజా సంఘాలకు పిలుపు నిచ్చారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ భూమి పుత్రులైన ఈ దేశవారసులు ఆదివాసులు సుమారు ఎనిమిది దశాబ్దాల స్వాతంత్ర భారతావనిలో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోగా కటిక పేదరికంతో కన్నీల్లు విడుస్తూ పాలకులతో జీవన పోరాటం చేస్తున్నారని మాణిక్యం అన్నారు. ఆదివాసీ ప్రజా సంఘాలు నేడు మనం దేని కోసం పోరాటం చెయ్యాలో తాము అనుసరిస్తున్న పద్ధతులను ఆలోచించాల్సిన అవసరం ఉన్నదని మాణిక్యం విజ్ఞాప్తి చేసారు. దేశ ఆదివాసులేదుర్కొంటున్న సకల సమస్యలకు ఏకైక మార్గం స్వయంపాలన రాజ్యాధికారంతో కూడిన స్వయంపాలిత రాష్ట్రలుగా 5వ షెడ్యూల్ భూబాగాన్ని ప్రకటించాలనే డిమాండ్ తో మనమంతా ఉద్యమం ఉదృతం చేయాలని అన్ని సంఘాలకు ఆయన చూసించారు.

## మాది పోరాటం ....మీది ఆరాటం

**పాడేరు, ప్రభాతవార్త**



భారత్ ఆదివాసీపార్టీ"మాది పోరాటం మీది రాజకీయ ఆరాటం" అంటూ పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరని ఉద్దేశించి భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అక్రమదారులకు అండగా నిలబడిన మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరిని ఉద్దేశించి రాజబాబు మాట్లాడుతూ జికె వీధి మండలం, జికె వీధి రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబర్ 87 లో 8ఎకరాల 40 సెంట్ల భూమిని ప్రభుత్వ అవసరాల కోసం ఒక గిరిజనుడు వద్ద గతంలో ప్రభుత్వం కొనుగోలు చేయగ, అందులో సగ భూమిలో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించారని, సగ భూమిని కొంతమంది గిరిజనులు, గిరిజనేతరులు ఆక్రమించుకొనగా, దానిలో సగానికి పైగా భూమిని ప్రభుత్వ ఉద్యోగి అయినా పసుపులేటి రామకృష్ణ భార్య పసుపులేటి దుర్గారాణి పేరు మీద ఆర్వోఎఫ్ఆర్ పట్టా వచ్చిందన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం సేకరించి, తహశీల్దార్‌కు పిర్యాదు చేయడంతో అక్రమార్కులందరికీ నోటీసులు జారీ చేసింది. చిగురు, మొదలు తెలియని గిడ్డి ఈశ్వరి గుడ్డిగా పసుపులేటి రామకృష్ణ ను నమ్మి కల్లు తాగిన కోతిలా రెవెన్యూ అధికారులపై చిందులు వేయడం సిగ్గు చేటని,ఆ భూమి ప్రభుత్వానిది కాకపోతే గిడ్డి ఈశ్వరిలాగ గుడ్డిగా అధికారులు వెళ్ళరు కదా,అంటూ ఈ విషయం గిడ్డి ఈశ్వరీ గుర్తు పెట్టుకోవాలని హితువు పలికారు.

## ఘనంగా ఆదివాసి రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సదస్సు

**అరకు రూరల్, డిసెంబర్ 16, ప్రభాతవార్త**



అరకులోయ టిటిడి కళ్యాణ మండపంలో మంగళవారం రాష్ట్ర ఆదివాసీ సమన్వయ కమిటి ఆధ్వర్యంలో ఆదివాసి రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మాజీ జడ్పీ చైర్మన్, ఆలిండియా ఆదివాసి జాతీయ సమన్వయ కమిటీ చైర్మన్ పి లింగయ్య దొర, మాజీ ఎమ్మెల్యే, ఆల్ ఇండియా ఆదివాసి సమన్వయ కమిటీ జాతీయ కన్వీనర్, ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాతీయ సమన్వయ కమిటీ చైర్మన్‌లకే రాజారావు ముఖ్యఅతిథి లుగా పాల్గొని ప్రసంగించారు. అలాగే గిరిజన మేధావులు,ఉద్యోగ, విద్యార్థి, ప్రజాసంఘాలు, గ్రామసభ నాయకులు, ఆదివాసి సమన్వయ కమిటీ నాయకులు సదస్సులో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానంగా 5, 6 వ షెడ్యూల్, 1/70 చట్టం, పెసా చట్టం, అటవీ హక్కుల చట్టం, జీవో నెంబర్ 3 గురించి వక్తలు మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు లింగయ్య దొర, లకే రాజారావులు మాట్లాడుతూ భారతదేశ జనాభాలో ఆదివాసీలు 8.2 శాతం ఉన్నారన్నారు. రాజ్యాంగాన్ని చట్టాలను అమలు చేస్తామని ప్రమాణం చేసి అధికారంలోకి వస్తున్న పాలకులు బాధ్యత మరిచారా అని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. ఆదివాసి చట్టాలపై అవగాహన ఏర్పరచుకొని చట్టాల రక్షణ మరియు అమలకై కార్యాచరణ రూపొందించడానికి సదస్సు ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు.. ఒకరికి తీవ్ర గాయాలు

**డుంబ్రిగుడ: డిసెంబర్ 16, ప్రభాతవార్త**



మండలంలోని పంతలచింత సమీప జాతీయ రహదారి మలుపులో ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొంది. ఈ ఘటనలో హుకుంపేట మండలం రంగోలీలా పంచాయతీ ఇరుకువలస గ్రామానికి చెందిన కొర్రా మధు అనే గిరిజనుడికి తీవ్ర గాయాలయ్యాయి. స్వగ్రామం నుంచి అరకువైపూ బైకులో తన మిత్రుడితో కలిసి బైకుతో ప్రయాణిస్తుండగా మార్గ మధ్యలోని పంతలచింత జాతీయ రహదారి మలుపులో గుర్తు తెలియని కారు బలంగా ఢీకొంది.బాధిత క్షతగాత్రుడికి తల, కాళ్ళు, ముఖం బాధలపై బలమైన గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో 108 అంబులెన్స్ లో అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.